నాటకముల సంపుటి

నాటకముల సంపుటి

ర చ న

గ రి క పా టి

న వ ర త్న బు క్ సెం ట ర్

ఏలూరురోడ్ — విజయవాడ-2.

మొదటి ముద్రణ : ఏప్రిల్ '79

డిజైన్ : బి ఎస్. ప్రకాష్

వెల: 10-00

ముద్రణ :

వెంకటరత్నా, విజయవాడ-2.

పాత్రలు

1 శ్రీమతి

2. అనిత

3. రవికాంత్

4. మురళీధర్

5. విజయేంద్ర భూపతి

6. నాగన్న

7. తిమన్న

8. బలరాం

9. రాజారాం

10. ఆనంద్

11. చంద్రశేఖర్

మరియు

ఇద్దరు కానిస్టేబుల్సు

ప్రార్థన

శ్లో॥ అంగికమ్ భువనమ్ యస్య
వాచికమ్ సర్వ వాఙ్మయమ్
ఆహార్యమ్ చంద్రతారాది తమ్
వందే సాత్వికమ్ శివమ్

ఓమ్ నమశ్శివాయః — ఓమ్ నమశ్శివాయః
ఓమ్ నమశ్శివాయ

పాట : స్వాగతమమ్మా శారద తల్లి
స్వాగతమమ్మా నవరస తల్లి ॥స్వాగ॥
నీ దీవెనలే మాకు నిండుగా
నీ శోభలలో శాంతి పండగా
అడుగు జాడలందైక మత్యమున
నడిచెదమమ్మా శారదా తల్లి
స్వాగతం - స్వాగతం - స్వాగతం - సుస్వాగతం
నీ పద సేవలే మాకు దీక్షగా
నీ చిరు నవ్వులే మాకు రక్షగా
నిరతము నిన్నే మదిలో నిలుపుచు
స్మరియించెదము చల్లని తల్లి
స్వాగతం - సుస్వాగతం - స్వాగతం - సుస్వాగతం
వాణీవీణా స్వర రాగిణివై
పరమాధుర్య విమోహన గుణివై
నవరస రంజన నాట్య భంగిమల
పొంగుచు పొరలే భువన మోహిని
స్వాగతం - సుస్వాగతం - స్వాగతం - సుస్వాగతం
స్వాగతం - సుస్వాగతం

రచన ; ఎం. ఎ. బాషా అండ్ వి. ఆర్. మోహన్

అగ్గిరాముడు

మొదటిరంగం ప్రారంభం

(అది విజయేంద్ర భూపతిగారి భవనంలో హాలుగది. ఉన్నత కుటుంబీకుల గృహాలంకరణతో ముచ్చటగా అలంకరించబడి వుంటుంది ఎడమవైపుగా బయటికి ఒక వాకిలి, కుడివైపుగా లోనికి ఒక వాకిలి, వెనుకగా లోనికి యింకొక వాకిలి ఉన్నాయి వెనుక వాకిలి ప్రక్కగా మేడమీదికి మెట్లు అమర్చబడి వుంటాయి. గదిమధ్యగా సోఫా వుంది. బయటి వాకిలివయిపు టేబుల్ వుంది. దానిమీద రేడియో, టెలిఫోను, పత్రికలు అలారంగడియారం వగైరా ఉన్నాయి, రేడియోమీద పూలకుండీ వుంది లోని వాకిలివైపు చిన్న టేబుల్ వుంది. దానిమీద గాజుకూజా, గాజుగ్లాసులు ఉన్నాయి.)

(తెరలేచింది)

(లోపలనుంచి అనిత హుషారుగా కూనిరాగం తీస్తూ ప్రవేశించింది. ఆమెచేతిలో చక్రవర్తిఫోటో వుంది. అనిత పాటపాడుతూ డాన్స్ చేస్తుంది.)

(పాట:- 1) (అనితపాట)

(పాట పూర్తయింది. లోపలనుంచి విజయేంద్ర భూపతి ప్రవేశిం చాడు.

విజ: అనితా!

అని: ఏం మామయ్యా?

విజ : చాలా హుషారుగా కన్పిస్తున్నావ్ .... ఏమిటమ్మా విశేషం?

అని : ఏమీలేదు మామయ్యా.

విజ : ఆఁ...నాకు తెలుసులే. మీబావ కలలోకన్పించి మారాంచేసుంటాడు:

అని : పో మామయ్యా.

విజ : నాకుతెలుసమ్మా. చక్రవర్తంటే నీకు పంచప్రాణాలు. నువ్వన్నా వాడికి అంతే.

అని : మామయ్యా!

విజ : అమ్మా?

అని : బావ ఎప్పుడొస్తాడు?

విజ : వస్తాడు.

అని : అదే...... ఎప్పుడొస్తాడు అని?

విజ : వస్తాడమ్మా. చదువు పూర్తిచేసుకొని, క్యాన్సర్ స్పెషలిష్టుగా పట్టాపుచ్చుకొని మరీ వస్తాడు. చూడమ్మా అనితా! వాడికోసం నువ్వు తాపత్రయపడుతున్నావని నాకు తెలుసు. అంతమాత్రాన పరుగెత్తుకు రావడానికి వాడు విజయవాడలో ఉన్నాడా, విజయ నగరంలో ఉన్నాడా? వాడున్నది అమెరికాలో?

అని : (బరువుగా నిట్టూర్చింది)

విజ : అనితా! నీకేగాదు .. వాడ్ని చూడాలని నాకూ తాపత్రయంగానే ఉంది. వాడి రాకకోసమే నేనూ ఎదురుచూస్తున్నాను.

అని : మామయ్యా!

విజ : నా పరిస్థితి నీకు తెలియనిదా అనితా! గుండెజబ్బుతో ప్రతిక్షణం మృత్యువులో పోరాడుతున్నవాడి, ఏ క్షణంలో నా ఆయువు పరి

సమా ప్తమై, ఆత్మ ఈ దేహాన్ని వీడి పరమాత్మలో లీనం అవు తుందో చెప్పలేను.

అవి : (ఆదుర్దాగా) మామయ్యా!

విజ : అవునమ్మా. నా జీవితం గాలికి రెపరెపలాడే చిన్నారి దీపం లాంటిది. నా ప్రాణజ్యోతి ఆరిపోయేలోగా నిన్నూ, పెదబాబును ఒకింటి వాళ్ళనుచేసి కళ్ళారాచూసి, నా బాధ్యతను నెరవేర్చుకొని వెళ్ళిపోవాలని నా కోరిక.

(బయటునుంచి రవికాంత్, మురళీధర్ వస్తారు.)

రవి : అయితే అనితవివాహం అన్నయ్యతో నిర్ణయించారన్నమాట.

విజ : అవును.

రవి : నాన్నా.... నేను అనితను ప్రేమిస్తున్నాను.

విజ : అఁ!

రవి : అవును. ప్రేమించడం తప్పుకాదనుకుంటాను.

అని : నేను నిన్ను ప్రేమించడం లేదు చినబావా!

రవి : అనితా!

అని : అవును. నేను ప్రేమిస్తున్నది, ఆరాధిస్తున్నది పెదబావను.

రవి : నిజంగానా;

అని : అవును.

విజ : అనిత అబద్ధం చెప్పడంలేదు. తన పంచప్రాణాలు వక్రవర్తి పైండే పెట్టుకున్నాది.

రవి : నా పంచప్రాణాలు అనితమీద పెట్టుకున్నాను.

విజ : చినబాబూ! మీ అన్నయ్యకు అనితకు వివాహం జరిపించాలనేది మీ అమ్మ అంతిమ కోరిక.

రవి : నాన్నా!

విజ : అవును రవిబాబు మీ అమ్మ మరణావస్థలో ఈ చిన్నకోరిక కోరింది. నేను మాటిచ్చాను.

ముర : అలాగని కోరుకున్నవారికిచ్చిన మాటకోసం ప్రేమించనివారిని బాధ పెట్టడం ధర్మంకాదు మామయ్యా.

విజ : మురళీధర్.

ముర : అవును మామయ్యా.

విజ : ఏమిటి నీ ఉద్దేశ్యం?

ముర : మామయ్యా! చెల్లాయిని రవిబావ మనసారా ప్రేమించాడు.

అని : అన్నయ్యా.

ముర : అవునమ్మా. నీమీద ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. నువ్వే తన జీవనజ్యోతిగా ఎంచి మురిసిపోతున్నాడు.

అని : ఆ!

రవి : ఏం అనితా, నన్ను ప్రేమించడం నేరమంటావా?

అని : అదికాదు బావా! మరి... మరి......

రవి : నీ ప్రేమకు అర్హుడ్ని కాదంటావా?

అని : అదికాదు బావా! నువ్వు ప్రేమించడం తప్పని అనడం లేదు. నన్ను ప్రేమించేముందు నా మనస్సు తెలుసుకోవడం నీ ధర్మం.

రవి : అనితా!

అని : అవును బావా. నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నది పెదబావనే. పెదబావే నా జీవనయాత్రలో తోడునీడ. ఆ నిర్ణయం నేను ఏనాడో చేసుకున్నాను.

విజ : విన్నావా రవిబాబు.

రవి : విన్నాను నాన్నా. అనితను నేను ప్రేమించానేగాని, ఆమె ప్రేమను పొందలేకపోయాను. నిజంగా అన్నయ్య అదృష్టవంతుడు. ఈ సుగుణాలరాశిని తన అర్ధాంగిగా అందుకోబోతున్నాడు.

అని : బాధపడుతున్నావా బావా?

రవి : బాధా! (నవ్వాడు)

అని : బావా!

రవి : లేదు అనితా! నీ అదృష్టానికి ఆనందిస్తున్నాను. నిజానికి నీకు అన్నివిధాలా తగినవాడు అనఘయ్యే. అదీగాక నాన్న అమ్మకిచ్చినమాట వృధా కాకూడదు.

విజ : చినబాబూ!

రవి : అవును నాన్నా! పరలోకంలోనున్న అమ్మకి ఆత్మ బాధ కలగకూడదు.

విజ : బాబూ రవీ! నీ మనసు అమృతకలశంతో సమానం. మీ అన్నదమ్ముల అన్యోన్యానురాగాలు కలకాలం శాశ్వతంగా వర్ధిల్లాలి.

రవి : మీ కోరిక నెరవేర్చమని దేవుడ్ని ప్రార్థిస్తున్నాను నాన్నా.

అని : మాటల్లో మర్చిపోయాను మామయ్యా! మీరు మందు తీసుకునే వేళయింది.

విజ : అవునమ్మా.... నేనూ మర్చిపోయాను, పదమ్మా .. తీసిపెడుదువు గాని.

(అనిత విజయేంద్ర భూపతి లోనికి వెళ్ళారు.)

రవి : (బరువుగా నిట్టూర్చి బయటకు వెళ్ళబోయాడు.)

ముర : బావా!

రవి : (ఆగాడు) ఏమిటి బావా?

ముర : వూఁ... గ్రద్ద కష్టపడి సంపాదించుకున్న ఆహారాన్ని కాకి తన్నుకుపోయిందంట.... పాపం!

రవి : అంటే?

ముర : పిచ్చిబావా! ఆహారాన్ని పోగొట్టుకున్న ఆ పక్షి, క్షణకాలం బాధపడి, మళ్ళీ ఆహారాన్వేషణలో మునిగిపోతుంది. కాని నువ్వు మనసారా ప్రేమించిన అనితను పోగొట్టుకొని జీవితాంతం బాధపడే దురదృష్టవంతుడ వయ్యావు.

రవి : బావా!

ముర : కాదంటావా?

రవి : కాదు.

మురళి : అనితతో వివాహానికి నీవు ఒప్పుకుంటావా?

రవి : బాధా ... ఎందుకూ

మురళి : అనితకి నిరాకరణ నీకు బాధ కలిగించటంలేదు.

రవి : ఎందుకు బాధ నాకు? తను మనసారా అన్నయ్యను ప్రేమించింది, అన్నయ్యగూడా అనితను ప్రేమించాడు. వారిద్దరూ భార్యాభర్తలు కావటం ధర్మం.

మురళి : ధర్మంకాదు నీ కర్మం

రవి : బావా!

మురళి : నీ ప్రేమ పవిత్రమైనదనుకున్నాను గాని, పాలపొంగులాంటిదని ఇప్పుడు తెల్సింది.

రవి : బావా!

మురళి : అవును రవిబాబు. తను మనసారా ప్రేమించిన ఆడది మరొకరి భార్య కావడం చూస్తూ చూస్తూ ఏమగాడూ సహించలేని సంఘటన, మీసమున్నవాడు రోషమున్నవాడు సహించడు ... సహించలేడు ... అదే నిజమైన ప్రేమకు అర్థం,

రవి : ఇంతకూ ఏమిటి నువ్వనేది?

మురళి : లోకాన్నే జాల్చి తెలియచేస్తున్నాను. నిజంగా నువ్వు మా చెల్లెల్ని ప్రేమిస్తున్నట్లైతే, అనాకోసం ఆమెకోసం నీ ప్రాణాన్ని సైతం ధారపోయడానికి వెనకాడేవాడివి కావు.

రవి : మురళీధర్.

మురళి : అవును, ఈ లోకం యావత్తూ నీకెదురైనా ఎదురు నిల్చినా గూడా ఎదిరించి ... చెల్లెలి మెడలో తాళి కట్టేవాడవి,

రవి : అలాగని... ... కన్నతండ్రి మాట కాదన్నమంటావా? అన్న మాటకు అడ్డుపడి ఆమె ఆత్మకు క్షోభ పెట్టమంటావా: కేవలం నా స్వార్థంకోసం అటు అన్నయ్యను, ఇటు అనితను బాధపెట్టి వారిదృష్టిలో కృతఘ్నుడను కావడం నాకిష్టంలేదు.

మురళి : రవిబాబు!

రవి : నో..... అలా జరగడానికి వీల్లేదు.

ముర : డాడ్!

రవి : అవును డాడ్! పవిత్రప్రేమ నా ధ్యేయం కోసం. న్యాయ్యం. అవితల సుఖం కోసం నా ప్రేమ కాదు, అవసరమైతే నా జీవితాన్నే త్యాగం చేస్తాను.

ముర : త్యాగమూర్తివి! (వ్యంగ్యంగా అన్నాడు.)

రవి : డాడ్! ఒక ఆడదాని శరీరం కోసం ప్రశాంత్ లాంటి వివాహమైన మా కుటుంబంలో కలతలు రేగనివ్వను. దానికి రెప్పలా కాపాడుతూ నా క్షేమాన్ని కోరే చెల్లి ప్రేమను తిరస్కరించలేను. నా సహధర్మచారిణిగా ఆ దైవం ఎవర్ని ప్రసాదిస్తే ఆమె నాకు దక్కుతుంది వస్తాను.

(చరచరా లోపలికెళ్ళాడు)

ముర : డామిట్.... కథ అడ్డం తిరిగింది.

(బయటనుంచి డాక్టర్ ఆనంద్, లాయర్ చంద్రం ప్రవేశించారు. ఆనంద్ చేతిలో మెడిసిన్ బ్యాగ్ ఉంది.)

ఆనం : హలో మురళీధర్.

చం : ఏమిటో దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లున్నావ్?

ముర : పక్షి పంజరాన్నుంచి యెగిరిపోయే లా ఉంది

ఆనం: ఏమంటున్నాడు రవికాంత్?

ముర : మన ప్లానంతా తారుమారు చేశాడు

చం, ఆ : ఆఁ

ముర : అవును. మా పెదబాబ చక్రవర్తి...నేడో రేపో క్యాన్సర్ స్పెషలిస్టు సర్టిఫికెట్ తోటి ఇండియాకు తిరిగివస్తాడు. ఈ లోగా మా చెల్లెలు అనితను వాడి కొడుకు రవికాంత్ కట్టబెట్టి, అతన్ని నా చేతి కీలుబొమ్మగా మార్చి, ఆస్తికి స్వాతంత్ర్యాధిపత్యం పొందాలనుకున్నాను. ఆ ప్లానంతా రవి సర్వనాశనం చేశాడు.

చం : ఎందుకని?

ముర : రవి అనితను పెళ్ళిచేసుకోవడానికి అంగీకరించలేదు.

చం : అఁ?

ఆనం : బంగారుబొమ్మలాంటి పిల్ల.

చం : అప్లాను కాదన్న రవిగూడా ఒక మగాడేనా?

ఆనం : కాశ్మీర్ యాపిల్ నోటికందించి రుచి చూడమంటే వాంతిచేసుకునే రోగిష్టిలా వున్నాడే.

చం : ఛీ ఛీ......

ఆనం : అఁ... చక్రవర్తినే మీచేతి కీలుబొమ్మగా మారిస్తే...?

ముర : అది అంత సులభంగాదు.

చం : ఏం?

ము : మక్కెలు విరగతంతాడు.

ఆ : అమ్మో.

ము : పెద బావ రవిబాబులాంటి అమాయకుడు గాదు. కాలాంతకుడు.... అవులిస్తే పేగులు లెక్కపెట్టే రకం. అతని ముందు మన ఆటలు సాగవు.

ఆ : అయితే ఏం చేదాము?

చం : అతను ఏం చేద్దాం?

ము : మనిషి మనిషిగా బ్రతకాలంటే సమాజంలో గౌరవాన్ని, సుఖాన్ని పొందాలంటే ముఖ్యంగా కావాల్సింది డబ్బు. దాని కోసం ఏమైనా చెయ్యాలి. అవసరమయితే తలకాయలే నరకాలి.

చం : అమ్మ బాబోయ్.

ఆ : ఏమిటయ్యో మురళీధర్.... తలకాయలంటే సొరకాయలను కున్నావా?

మం : భయపడకండి మనం పుట్టుకతో దరిద్రులం.... అలాగని దరి ద్రంలో బ్రతకలేం— దరిద్రాన్ని పారద్రోలి కలకాలం సుఖంగా బ్రతకాలంటే, అదున్న మనుష్యుల్ని తల నరకక తప్పదు,

వం : అవును.

ఆ : అదీ నిజమే.

ము : చూడండి ఫ్రెండ్స్— ఈ మూడు సంవత్సరాలుగా మనం దొంగ నోట్లు ముద్రించి కోటీశ్వరులం కావాలని ఎన్నో ప్రయత్నాలు చేశాం. మన ప్రయత్నాలకు ఫలితంగా అచ్చుయంత్రాన్ని, వంద రూపాయల కాగితాలు ముద్రించే బ్లాకులు వంద నోట్లు అచ్చు వేశాం, కొన్ని వేల రూపాయల నోట్లు చెలామణి చేశాం.

వం : అవును.... మొత్తం యాభై వేల రూపాయలు నోట్లు మార్చాం.

ఆ : అవును.

ము : మనం మార్చిన నోట్లు మన పెట్టుబడికే చాలలేదు. ఇంతలో ప్రభు త్వం మన చర్యలను కనిపెట్టి సి ఐ.డి.లను పంపించింది. ఫలితంగా అచ్చుయంత్రానికి. ముద్రించిన నోట్లకట్టలను తగుల బెట్టాం.

వరి : అవును మన కష్టానికి ప్రతిఫలం దక్కలేదు.

ము : ప్రభుత్వం దక్కకుండా చేసింది. కోటీశ్వరులం కావాలనుకున్న మన ఆశ ఆశలాగే మిగిలిపోయింది.

ఆ : అది మన అదృష్టం.

ము : వీలులేదు— మనం దురదృష్టవంతులం కావడానికి వీలులేదు. ఒక మార్గాన ముళ్ళకంచెలు వుంటే మరొక మార్గంలో పయనించ టం నేర్చుకోవాలి.

వం : అంటే?

ము : మా మామయ్య.... విజయేంద్ర భూపతి కోటీశ్వరుడు— కొన్ని కోట్లకు వారసుడు. తనయాపదాస్తిని ఇద్దరుకుమారులకు సమానంగా

పంచి యిస్తాము. రవిబాబుకు మా చెల్లెలునిచ్చి వివాహం చేస్తే ఆస్తికి అనిత అధికారిణి అవుతుంది. రవిబాబును గుట్టుచప్పుడు కాకుండా మట్టుబెట్టి అనితను ఆస్తికి సర్వాధికారిని చెయ్యాలను కున్నాను.

అ : ఆఁ! మీ చెల్లెలి మాంగల్యాల్ని తెంచి వెయ్యాలనుకున్నారా?

ము : అవును.... అన్నయినా చెలెలయినా మట్టుపెట్టక తప్పదు. వినోదంలో వున్న అనితను కీలుబొమ్మగా మార్చి ఆడించాలను కున్నాను కాని,

చం : రవిబాబు మీ ప్లానంతా సర్వనాశనం చేశాడు.

ము : అవును.

(లోపల్నుంచి విజయేంద్ర భూపతి ప్రవేశించాడు.)

అ : గుడ్ మార్నింగ్ సార్.

వి : గుడ్ మార్నింగ్

చం : గుడ్ మార్నింగు సార్.

వి : వెరీగుడ్ మార్నింగు లాయర్ చంద్రశేఖరంగారూ! మిమ్మల్ని నేనే పిలిపించాలనుకున్నాను. సమయానికి

చం : ఏమిటో విషయం

వి : ఆ విషయాన్ని మనం ఏకాంతంగా మాటాడుకుందాం.

అ మీ ఆరోగ్యం ఎలా వుంది?

వి : మీ హస్తవాసి అమూల్యం— మునుపటికన్నా నా ఆరోగ్యం మెరుగుగానే వుంది.

అ : వెరీగుడ్.

(ఆనందు స్టెత స్కోపుతో విజయేంద్ర భూపతిని పరీక్షించాడు నాడిని చూశాడు.)

అ : వెరీగుడ్— ఆ మందునే కంటిన్యూ చేయండి. రేపు కొత్త మందులు రాస్తాను.

వి : అలాగే
(డాక్టర్ ఆనంద్ మెడిసిన్ బ్యాగులోంచి సిరంజి తీసి. ఇంజక్షన్ బాటిల్ తీసి మందు ఎక్కించి, భూపతి చేతికి ఇంజక్షన్ ఇచ్చాడు.

ఆ : వేళకు మందు తీసుకోవడం మరచిపోవద్దు.

వి : నేను మర్చిపోయినా మా అనిత మర్చిపోదు.

ఆ : రాత్రిళ్ళు బాగా నిద్రపడుతోందా.

వి : ఆహా.....

ఆ : వెరీగుడ్ — (సిరంజి, బాటిల్ బ్యాగులో పెట్టుకొని) వెళ్ళొస్తాను.
(బ్యాగు తీసుకుని వెళ్ళిపోయాడు.

వి : మురళీధర్.

ము : ఏమిటి మామయ్యా.

వి : పది నిమిషాలు లాయర్ చంద్రశేఖర్‌గారితో మాట్లాడాలి.

ము : (బయటికి వెళ్ళాడు)

వి : కూర్చోండి లాయర్‌గారూ.

చం : (కూర్చున్నాడు.)

వి : నేను చెప్పిన ప్రకారం వీలునామా తయారుచేశారా.

చం : చిత్తం (కోటు జేబులోని వీలునామా తీసి యిచ్చాడు,
(విజయేంద్ర భూపతి వీలునామా తనలో చదువుకుని సంతకంచేసి చంద్రానికిచ్చాడు.

వి : అవకాశం చూసుకుని వీటిని రిజిష్టర్ చేయించండి.

చం : చిత్తం — భూపతిగారూ! నాదొక చిన్న అనుమానం

వి : నాకు తెలుసు మీరేమడగాలనుకుంటున్నారో,

చం : అవును. మీలో యింతటి పక్షపాతబుద్ధి ఏర్పడటానికి కారణం ఏమిటో ఎంత వెదికినా కన్పించడంలేదు.

వి : లాయరుగారూ.

చం : మన్నించండి నా సాహసాన్ని. పెదబాబు చక్రవర్తి — చిన బాబు రవికాంత్... ఇద్దరూ మీ రక్తాన్ని పంచుకుని పుట్టిన మీ

ప్రతిబింబాలే. ఇరవై కోట్ల విలువగల మీ యావదాస్తి, సంగం నంగా పంచటం న్యాయం, అలాకాకుండా... ఈ వీలునామా ప్రకారం.

వి : లాయరుగారూ.

చం : మీ అంతరంగిక వ్యవహారాలలో తలదూర్చటం భావ్యం కాదని నాకు తెలుసు, కాని, నేను మీ శ్రేయోభిలాషిని. రేపటిరోజున ఇదేమిటని మీ ఇద్దరు కొడుకులు అడిగితే నేను ఏం చెప్పాలి,

వి : అదా మీ సంశయం.

చం : అవును సార్,

వి : లాయర్‌గారూ! ఈ రహస్యాన్ని కొంతకాలం రహస్యంగానే వుంచటం మంచిది.

చం : అలాగే! వస్తాను [వెళ్ళబోయాడు]

వి : ఆగండి.

చం : [ఆగాడు]

వి – లాయర్‌గారూ, రెక్కలు రాని పసి కూన మీ పాదాల ముందు వాలితే మీరేం చేస్తారు!

చం – అయ్యో పాపమని జాలి తలిచి గూటికి చేరుస్తాం.

విజ : దానికొక గూడంటూ లేకపోతే ... ?

చం : రెక్కలు వచ్చేవరకూ ఆహారం పడేస్తాం... ఆ తర్వాత ....

విజ : తన భవిష్యత్తును వెతుక్కుంటూ ఆ పక్షికూన పక్షిగామారి ఎగిరిపోతుంది.

చం : అంటే?

విజ : అర్థంకాలేదా లాయర్‌గారూ. రవికాంత్ నా పాదాలముందువాలిన రెక్కలురాని పక్షికూన. అతని గూడేదో తెలియని స్థితిలో నా గూటికిచేరాడు. రెక్కలు వచ్చేవరకు పెంచాను. నా బాధ్యతగా చదువు చెప్పించాను. మనిషిగా తీర్చిదిద్దాను.

చం : అంటే .... రవిబాబు...

విజ : నా బిడ్డగాదు.

చం : ఏమన్నారు? రవికాంత్ మీ కన్నబిడ్డ కాదా?

విజ : కాదు.

చం : ఓ .... ఐసీ!

విజ : అవును లాయర్‌గారూ. సుమారు ఇరవయి సంవత్సరాలకు పూర్వం నేను నా భార్య హైదరాబాద్ నుంచి విజయవాడ వస్తున్నాం. కోదాడగ్రామం దాటే సమయానికి చీకట్లు కమ్ముకున్నాయి. నా భార్య ఒడిలోనున్న ఐదేళ్ళ పెదబాబు మంచినీళ్ళుకావాలని అడిగాడు. దూరాన బావి ఉండటం చూచి డ్రైవర్ టాక్సీఆపాడు. నా భార్య పెదబాబును తీసుకొని మంచినీళ్ళు త్రాగించడానికి బావి దగ్గరకు వెళ్ళింది. నేను టాక్సీలో కూర్చునివున్నాను. పదినిముషాల తర్వాత తిరిగివచ్చిన నా భార్య చేతులలో పెదబాబులేడు.

చం : మరి ....?

విజ : పెదబాబుకు బదులు కళ్ళు తెరవని పసికందు ఉన్నాడు. బావిసమీపంలో ఆ బిడ్డ దొరికాడని, తాను తీసుకొచ్చానన్నది నా భార్య. పరిస్థితి నా కర్థమైంది. ఎవరో కామోద్రేకంలో కాలుజారినఆడది తన పాపానికి రూపాన్ని ప్రసాదించి, తనబిడ్డగా లోకంముందు నిలబెట్టలేక, పసికందు ప్రాణం తీయడానికి ఆ మాతృహృదయం అంగీకరించక అలా వదిలి వెళ్ళిపోయిందని నిర్ణయించుకున్నాను.

చం : అలాగా!

విజ : ముక్కుపచ్చలారని ఆ పసికందును ఒంటరిగా వదిలివెళ్ళలేక నా భార్య, తన రెండవ కుమారుడుగా భావించి మా నివాసానికి చేర్పింది. ఆనాటినుండి రవికాంత్‌గా పేరుపెట్టి నా బిడ్డగా పెంచి లోకం ముందుంచింది.

చం : అదా విషయం?

విజ : అవును లాయర్‌గారూ. రవికాంత్ నా కన్నబిడ్డకాదు, నారక్తంతో సంబంధం లేనివాడ్ని ఆస్తికి వారసుడిని చేయలేక యావదాస్తి

పెదబాబు చక్రవర్తి పేర వ్రాశాను. నా భార్య ఒడిలో రెండవ బిడ్డగా పెరిగినపుణ్యానికి ఫలితంగా రవికాంత్ పేర యాభయివేలు ఖరీదుగల నిమ్మతోట మాత్రమే వ్రాసాను...... లాయర్ గారూ.

శం : సార్.

విజ : ఈ వీలునామాలో నాబిడ్డ భవిష్యత్తు దాగివుంది. దాన్ని నమ్మి మీ చేతులలో పెడుతున్నాను. నేను పోయిన తర్వాత దీన్ని పెదబాబుకు అందజేయండి. అంతవరకు దీన్ని మీ దగ్గరే ఉంచండి.

శం : అలాగే సార్.

విజ : మరొక్కమాట.

శం : ఏమిటది?

విజ : మీమీద నాకు నమ్మకముంది. అందుకే ఈ రహస్యాన్ని చెప్పాను. ఈ రహస్యాన్ని మీ అంతరంగంలోనే దాచుకోండి. ఎలాంటిపరిస్థితిలోను రవికాంత్ నాబిడ్డ కాదనేనిజాన్ని బయటికిరానివ్వకండి.

శం : అలాగే భూపతిగారూ, ఈ రహస్యాన్ని నా కడుపులో దాచుకుంటాను.

విజ : చాలా సంతోషం.

(లోపల్నుంచి రవికాంత్ నిరుత్సాహంగా సూట్ కేస్ తీసుకొని ప్రవేశించాడు)

విజ : రవికాంత్.

రవి : ఏమిటినాన్నా?

విజ : ప్రయాణమా?

రవి : అవును నాన్నా.

విజ : ఎక్కడికి?

రవి : నా గమ్యస్థానానికి.

విజ : అంటే?

రవి : నా ఆత్మకు రూపాన్నిచ్చి ఈ భూమిమీద వదిలేసిన నాకన్నవారిని వెతుక్కోడానికి.

విజ : (విభ్రాంతపోయి) బాబు.

రవి : విన్నాను నాన్నా. మీరు లాయర్‌గారితో చెప్పినదంతా విన్నాను. నేను మీ కన్నబిడ్డను కానని తెలుసుకున్నాను.

విజ : రవిబాబూ!

రవి : లాయర్‌గారూ, నేనెంత దురదృష్టవంతుణ్ణో చూశారా. నిత్యం ప్రేమానురాగాలు అందించిన ఈ పుణ్యమూర్తి నా జన్మకారకులని మురిసిపోయాను. ఈ పుణ్యమూర్తి కన్నబిడ్డగా పుట్టినందుకు దేవుణ్ణి ప్రార్థించాను. అదంతా అబద్ధమని తేలింది.

విజ : రవిబాబూ!

రవి : నాన్నా. (ఏడుస్తూ) దేవుడికి దయలేదు నాన్నా. నన్ను మీకొడుకుగానే పుట్టించకూడదా?

విజ : బాబూ!

రవి : నాన్నా ... (కాళ్ళమీద పడి) నాన్నా. (ఏడుస్తాడు)

విజ : (రెండుభుజాలు పట్టుకుని లేపి) బాబూ! (గుండెలకు హత్తుకున్నాడు.)

రవి : వస్తాను నాన్నా.

విజ : వద్దురవి .... నువ్వెళ్ళొద్దు

రవి : నాకీ యింట్లో స్థానం లేదునాన్నా.

విజ : వుందిబాబు ... నీకు ఇంట్లోనేగాదు, నా మనసులోగూడా స్థానముంది. నువ్వు నా బిడ్డవేనానా ... నువ్వు నా బిడ్డవే.

రవి : కాదు... నేను మీ బిడ్డనుకాదు... నాకా అదృష్టంలేదు.

విజ : లేదుబాబు ... నువ్వు నా బిడ్డగానే పెరిగావు. లోకం ముందు నా బిడ్డగానే పిల్చావు.

రవి : నాన్నా!

విజ : అవునుబాబూ. నిన్ను అర్థం చేసుకున్నానురా. నామీద నువ్వు పెంచుకున్న ప్రేమానురాగాలు అర్థం చేసుకున్నాను. నువ్వు నా

బిడ్డవేనాన్నా, నా బిడ్డవే. నువ్వు అన్నయ్యా నా రెండుకళ్ళురా. లాయర్ గారూ.

చం : సార్!

విజ : ఆ వీలునామా చింపేయండి.

చం : సార్!

విజ : అవును చింపేయండి. చక్రవర్తి, రవిబాబు యిద్దరు బిడ్డలు. ఆస్తి సమానంగా పంచుతూ కొత్త వీలునామా వ్రాయండి.

చం : అలాగే. (వీలునామా చింపేశాడు)

విజ : అరగంటలో వీలునామా వ్రాసి పట్టుకురండి. సంతకం చేస్తాను.

రవి : ఒద్దు నాన్నా... నా కెందుకీ ఆస్థి ... యింతకాలం నువ్వే నాకన్న తండ్రిగా యెంచి, అంతు తెలియని ప్రేమ పెంచుకున్నాను. ఆ ప్రేమానురాగాలు శాశ్వతంగా ఉంటే అంతేచాలు.

విజ : కాదుబాబూ. స్వార్థంతో నీ కన్యాయం చేయబోయాను. యింతలో దైవం నాకళ్ళు తెరిపించాడు. కన్నవాడే గాదు, పెంచినవాడు గూడా కొడుకేనని తెలుసుకున్నాను. ధర్మంగా, న్యాయంగా ఆస్తి మీ యిద్దరికీ చెందాలి. లాయర్ గారూ! వీలునామా తయారుచేయండి.

చం , అలాగే సార్.

విజ : పదబాబూ. లోపలికి పద.

(రవికాంత్ సూట్ కేస్ తో లోపలికెళ్ళాడు. విజయేంద్రభూపతి వెను కగా వెళ్ళాడు.)

(చంద్రశేఖర్ జేబులోని పాకెట్ టేప్ రికార్డ్ బయటికి తీసి దాని వంక చూసి ఎకటంగా నవ్వాడు.)

(బయట నుంచి మురళీధర్, ఆనందు వచ్చారు. మురళి చంద్రం చేతిలోని టేపురికార్డర్ తీసుకున్నాడు.

చం : [ఉలిక్కిపడి] ఆఁ... అది.... అది....

ము : ఏమిటో నాకు బాగా తెలుసు

చం : మురళీధర్.

ము : అవును చంద్రం— మామయ్య చెప్పిన రవికాంత్ పిపెళ కహా
స్యావ్ని రవి పాకెట్ టేప్ రికార్డులో టేప్ చేశావు. అవునా?

చం : అవును.

ము : దీనితో నాకు చాలా పనివుంది.

చం : అంటే,

ము : చక్రవర్తి నేడో రేపో చస్తాడు. మా అనితకు భర్త అవుతాడు
తాళికట్టిన మూడవరోజున హనీమూన్‌కు బయలుదేరుతాడు.
ఇంతలో యాక్సిడెంట్ జరుగుతుంది.

చం : ఆఁ!

ము : ఆ యాక్సిడెంట్‌లో చక్రవర్తి శాశ్వతంగా లోకానికి దూరమవు
తాడు. ఆస్తి యావత్తు మా చెల్లాయి అనిత పరమవుతుంది అనిత
నా చేతిలో కీలుబొమ్మవుతుంది.

చం : ఆస్తి యావత్తూ నీకు దక్కదు.

ము : ఎందుకని?

చం : రవికాంత్ బ్రతికే ఉన్నాడు.

ము : ఉన్నా నిష్ప్రయోజనం రవి టేప్ రికార్డులోని మామయ్య స్టేట్
మెంటు చాలు. అతడు ఆస్తికి వారసుడు కాడని నిరూపించడానికి

చం : మరి వీలునామా?

ము : మాయమవుతుంది.

ఆ : భూపతిగారు బ్రతికున్నంత వరకూ మీ ఆటలు సాగవు.

ము : అయితే భూపతిగారిని భూమ్మీద ఉండనివ్వం.

ఆ : ఏ ప్లాను.

ము : మన క్షేమం కోసమే. (టేబులును సమీపించి, టెలిఫోను రిసీవర్
ఎత్తి నెంబర్ డయల్ చేశాడు) హలో— యస్.... మురళీధర్
హియర్....ఆఁ... బలరాంను ఒకసారి పిలవండి.... [కొన్ని

క్షణాల తర్వాత) ఫోన్లో బల... నేను మురళీధర్‌ని సీతో
చాలా ముఖ్యగ విషయం మాట్లాడాలి... సీక్రెట్.... యస్....
యస్... బిజినెస్... త్వరగా రావాలి ... ఇంటి దగ్గరే ఉంటాను.
ఓకే..... (రిసీవర్ పెట్టేశాడు]

ఆ : బలరాం గుండెలుతీసిన బంటు.

చం : రక్తపిపాసి.

ఆ : మత్యుదేవత మరోరూపం.

ఆ : వాడితో మనకేం పని?

ము : వివరాలు మీకే తెలుస్తాయి. నేను చెప్పినట్లు మీరు నడుచుకోవాలి ఇది బాస్ ఆర్డర్. అర్థమైందా కాదంటే మీ తలకాయలు ఎగిరి పోతాయి. అర్థమైందా?

ఆ : ఊఁ—

చం : బాస్ ఆర్డరు కాదంటే నాకలు చెల్లి నట్టే.

ము : కమాన్... బలరాం రావటానికి అరగంట పట్టవచ్చు— ఈలోగా బాస్‌ను కలుసుకుందాం.

(మురళీధర్, చంద్రం, ఆనందు బయటికి వెళ్ళారు]

(కొన్ని క్షణాల తర్వాత బయట్నుంచి పోస్టుమేన్ కేక వినిపించింది)

పో : [బయట్నుంచి] సార్! టెలిగ్రాం.

అనిత: [లోపల్నుంచి వచ్చింది]

పో : టెలిగ్రాం సార్-

[అనిత బయటికెళ్ళి కొన్ని క్షణాలలో టెలిగ్రాంతో తిరిగొచ్చింది. టెలిగ్రాం ఓపెన్ చేసి తపతో చదువుతుంది. ఆమెతో ఆనంద రేఖలు వెల్లివిరిసాయి.]

అనిత: ఆఁ. మవా! బావ వస్తున్నాడు. చక్రవర్తి బావ వస్తున్నాడు. మామయ్యా. మామయ్యా. [పిలుస్తుంది]

వి : [లోపల్నుంచి వస్తూ) ఏమిటమ్మా? ... ఏిహడావుడి?

అని . చక్రవర్తిబావ వస్తున్నాడు.

విజ . ఆఁ.... నిజంగానా?

అని . అవును మామయ్యా... ఇదిగో టెలిగ్రాం (ఇచ్చింది)

విజ . (తనలో చదువుతూ) బాబూ, ఎన్నాళ్ళకు వస్తున్నావు బాబూ! నిన్ను చూడాలని కళ్ళు కాయలుకాచేలా ఎదురుచూస్తున్నాను. నా ఆశ ఈ నాటికి నెరవేరింది నా హృదయం ఆనంద తరంగాలపై తేలిపోతుంది

రవి . ఏమిటినాన్నా? (లోపల్నుంచి వచ్చాడు)

అని . పెదబావ వస్తున్నాడు.

రవి . అన్నయ్య వస్తున్నాడా? నిజంగానా!

విజ . అవునుబాబూ, నిజంగానే వస్తున్నాడు... ఒరేయ్... ఎల్లయ్యా... మల్లయ్యా... బుల్లెయ్యా...(పిల్చి)... ఎక్కడ చచ్చార్రా?

రవి . వాళ్ళంతా తోటపనిలో ఉన్నారు నాన్నా.

విజ . అవునవును అమ్మా అనిత, రేపీపాటికి మీబావ వచ్చేస్తాడు... వచ్చేసరికి అన్ని ఏర్పాట్లు జరగాలి. ఎన్నోరకాల పిండివంటలు చేయాలి. ఘనంగా పార్టీ ఏర్పాటుచేయాలి అనితా, వాడికి నేతి గారెలంటే చాలా యిష్టం, అవన్నీ నువ్వే స్వయంగా చెయ్యాలి.

అని . చేస్తాను మామయ్యా.

విజ . (టెలిగ్రాం అనితకిచ్చి) ఒరేయ్, ఎల్లయ్యా, మల్లయ్యా, బుల్లెయ్యా, ఎక్కడ చచ్చారురా (అంటూ బయటకెళ్ళాడు)

రవి . అనితా. ఈవార్త మా ఫ్రెండ్స్ అందరికి చెప్పి, రేపు పార్టీకి ఆహ్వానించి వస్తాను. (బయటికి వెళ్ళాడు)

(అనిత ఉత్సాహంగా టెలిగ్రాంను ముద్దు పెట్టుకుని సోఫాలో కూడును వాల్చింది)

అని . [ఫోటో చూస్తూ] బావా, ఎప్పుడో ఆరుసంవత్సరాల క్రితం అమెరికా వెళ్ళావు. ఇంత కాలానికి క్యాన్సర్ స్పెషలిస్టుగా తిరి

అవి . చక్రవర్తిబావ వస్తున్నాడు.

విజ . ఆఁ.... నిజంగానా?

అవి . అవును మామయ్యా... ఇదిగో టెలిగ్రాం (ఇచ్చింది)

విజ . (తనలో చదువుతూ) బాబూ, ఎన్నాళ్ళకు వస్తున్నావు బాబూ! నిన్ను చూడాలని కళ్ళు కాయలుకాచేలా ఎదురుచూస్తున్నాను. నా ఆశ ఈ నాటికి నెరవేరింది. నా హృదయం ఆనంద తరంగాలపై తేలిపోతుంది

రవి . ఏమిటినాన్నా? (లోపల్నుంచి వచ్చాడు)

అవి . పెదబావ వస్తున్నాడు.

రవి . అన్నయ్య వస్తున్నాడా? నిజంగానా!

విజ . అవునుబాబూ, నిజంగానే వస్తున్నాడు... ఒరేయ్... ఎల్లయ్యా... మల్లయ్యా... బుల్లెయ్యా...(పిల్చి)... ఎక్కడ చచ్చార్రా?

రవి . వాళ్ళంతా తోటపనిలో ఉన్నారు నాన్నా.

విజ . అవునవును. అమ్మా అనిత, రేపీపాటికి మీబావ వచ్చేస్తాడు... వచ్చేసరికి అన్ని ఏర్పాట్లు జరగాలి. ఎన్నోరకాల పిండివంటలు చేయాలి. ఘనంగా పార్టీ ఏర్పాటుచేయాలి అనితా, వాడికి నేతి గారెలంటే చాలా యిష్టం, అన్నీ నువ్వే స్వయంగా చెయ్యాలి.

అవి . చేస్తాను మామయ్యా.

విజ . (టెలిగ్రాం అనితకిచ్చి) ఒరేయ్, ఎల్లయ్యా, మల్లయ్యా, బుల్లెయ్యా, ఎక్కడ చచ్చార్రా (అంటూ బయటికెళ్ళాడు)

రవి . అనితా. ఈవార్త నా ఫ్రెండ్స్ అందరికి చెప్పి, రేపు పార్టీకి ఆహ్వానించి వస్తాను. (బయటికి వెళ్ళాడు)

(అనిత ఉత్సాహంగా టెలిగ్రాంను ముద్దు పెట్టుకుని సోఫాలో [illegible]డును వాల్చింది)

అవి . [ఫోటోలో చూస్తూ] బావా, ఎప్పుడో ఆరుసంవత్సరాల క్రితం అమెరికా వెళ్ళావు. ఇంత కాలానికి క్యాన్సర్ స్పెషలిస్టుగా తిరి

గొస్తున్నావు. నీమీదే ఆశలు పెట్టుకొని బ్రతుకుతున్నా. ఈ మర
దలి గుర్తుపట్టగలవా బావా. ఏమో, నువ్వు మారిపోయావేమో
ఏమైనా ఆనాటి నీ రూపాన్ని నా గుండెల గుడిలో పదిలంగా
చం : దాచుకొని ఆరాధిస్తున్నాను. [మెల్లగా గుండెలకు హత్తుకుని]
విజ : బావా! [అంటూ తన్మయత్వంగా కళ్ళు మూసుకుంది]

[స్టేజీమీదున్న రంగురంగుల లైట్లన్నీ ఒక్కసారిగా ఆరిపోయి
బ్లూలైట్లు వెలిగాయి]

చం :
విజ : [బయటనుంచి చక్రవర్తి ప్రవేశించి వాకిలిదగ్గ ఆగాడు.)

చం చక్ర . అవితా.
జవి అవి . [కళ్ళుతెరచి చూచింది]
చక్ర . అవితా!
అవి . [లేచి కూర్చొని] ఎవరూ?
చం చక్ర . నీలోని ప్రణయరాగాన్ని, నీ ప్రేమకు అమరాగాన్ని, నీగుం
డెల్లో దాచిన తరంగాన్ని.
విజ
అవి . [వింతగా చూస్తూంది]
చక్ర . ఇంతకాలంగా నా రాకకోసం ఎదురుచూస్తున్నావు గదూ! అందుకే
వచ్చాను. రా అవితా, నా కౌగిలిలో చేరి నాలో కరిగిపో. అమర
విజ సౌఖ్యాన్ని అందించి తనివితీర్చుకో. నీబావ కౌగిలే నీకు భూలోక
రవి స్వర్గం.
విజ అవి . [సంతోషంగా) బావా!
రవి చక్ర . అవితా!
విజ అవి . బావా, [అంటూ పరుగెత్తుకెళ్ళి కౌగలించుకుంది]
రవి చక్ర . అవితా [అంటూ గుండెలకు హత్తుకున్నాడు]
విజ అవి . బావా.
చక్ర . ప్రియా.
రవి
అవి . ప్రియతమా.

[చక్రవర్తి అనిత గడ్డంక్రింద చేయిపెట్టి మొ హాన్ని పైకెత్తి, తన పెదిమలతో ఆమె పెదిమలను ముంబించబోతాడు. అనిత సిగ్గుతో దూరంగా వెళ్ళబోతుంది. చక్రవర్తి ఆమె చీరకొంగు పట్టుకున్నాడు. చక్రవర్తి పాట పాడతాడు అతనితోడా పాడుతుంది]

[పాట - 2] [చక్రవర్తి అనితడూయెట్]

(పాట పూర్తయింది. చక్రవర్తి సోఫాలో కూర్చున్నాడు. అతని ఒడిలో తలపెట్టి అనిత సోఫాలో పడుకుంది]

అని . బావా!

చక్ర . వూఁ.

అని . మన అనురాగం ఇలాగే శాశ్వతం కావాలి.

చక్ర . అవుతుంది.

అని . బావా: [తన్మయత్వంగా కళ్ళు మూసుకుంది)

[చక్రవర్తి మెల్లగాలేచి బయటికి వెళ్ళిపోయాడు)

అని . బావా, బావా, బావా, వెళ్ళిపోతున్నావా, నన్నొదిలి వెళ్ళిపోతున్నావా. బావా, [కళ్ళు మూసుకునే కలవరిస్తుంటుంది]

[స్టేజిమీదున్న బ్లూలైట్లు ఆరిపోయి రంగురంగుల లైట్లన్నీ వెలిగాయి]

అని . బావా, బావా, ఒద్దువెళ్ళకు. నన్నొదిలివెళ్ళకు [కలవరిస్తుంటుంది]

[బయటున్నించి మురళీధర్, చంద్రం, ఆనంద్ వచ్చారు.

ముర . అనితా, అనితా!

అని . ఒద్దుబావా, నన్నొదిలి వెళ్ళకు.

ముర . అనితా, అనితా!

అని . బావా, [లేచి కూర్చుంది] బావ ఏడీ?

ముర . బావా!

అని . అవును, పెదబావ, చక్రవర్తిబావ, ఏడీ?

ముర . ఏడీ? ..., అనితా, కలగన్నావా?

అని . కల, అవును, కలే. నిజంగా కలే.

ముర , పిచ్చిపిల్లా, పట్టపగలే కలలుగంటున్నావన్నమాట.

అవి . అన్నయ్యా, బావవస్తున్నాడు.

ముర . పెదబావే?

చం : అవి . అవును. (సోఫాలో టెలిగ్రాం తీసి) ఇదిగో టెలిగ్రాం

విజ (ఇచ్చింది)

ముర , (తనలో చదువుకొని) ఎంత సంతోషకరమైన వార్త...

అవి , వస్తున్నాడు. మాబావ రేపిపాటికి వచ్చేస్తాడు. (ఉత్సాహంగా

చం గంతులేస్తూ లోనికెళ్ళింది)

విజ (సీరియస్‌గా చూసి) వస్తున్నాడు, చక్రవర్తి వస్తున్నాడు.

చం (టెలిగ్రాం ముక్కలు ముక్కలుగాచింపి) పిచ్చిదానా, బావ

జవి వస్తాడు, నిన్ను పెళ్ళిచేసుకుంటాడు, మూడే మూడురోజులునీతో

కాపురం చేస్తాడు, ఆ తర్వాత. హ్హా, హ్హా, హ్హా, హ్హా,

చం . స్వర్గానికి వెళ్తాడు, హ్హా, హ్హా, హ్హా, హ్హా

చం ఆ . మళ్ళీ తిరిగిరాడు, హ్హా, హ్హా, హ్హా, హ్హా.

విజ (బయటునుంచి బలరాం వచ్చాడు)

(అతన్నిచూచి అందరూ నవ్వు ఆపారు)

బల . నవ్వు నాలుగు విధాలానష్టం మైడియర్ ఫ్రెండ్.

ముర . యస్.... బలరాం.... కమాన్... కమాన్.

విజ బల . (ముందుకొచ్చాడు)

రవి ముర . కూర్చో. (సోఫా చూపించాడు)

విజ బల . మర్యాదలతో కాకా పట్టాలని ప్రయత్నించకు. పిల్చిన కారణం

రవి చెప్పు.

విజ ముర . నీతో ముఖ్యమైన పని వుంది.

రవి బల . నువ్వు ఫోన్ చేసినప్పుడే అనుకున్నాను పని ముఖ్యమైందని.

విజ ఏమిటాపని?

రవి ముర . అదే ... మరి... మరి....

బల . నసిగే నాయాళ్ళంటే నాకుమంట. పనిచెప్పు. రేటు నిర్ణయిస్తాను.

ముర . నిలువునా ఒక ప్రాణాన్ని తీయాలి.

బల . కష్టమైన పనే.

ముర . నీకు గూడానా?

బల . అంటే?

ముర . నీ పేరు చెపితే పక్షులుకూడా నీళ్ళు త్రాగవు...అలాంటి నీకు కష్ట సాధ్యమయిన పనికూడా వుందా?

బల . మూర్ఖుడా? పని కష్టమైందన్నానుగాని, నాచేతకాదని అనలేదు.

ముర . రేటు చెప్తావా?

బల . నువ్వే చెప్పు.

ముర . పాతికవేలు.

బల . చాలా తక్కువ

ముర . మరో ఐదువేలు చేసుకో.

బల . ఆయువు తీరిన అభాగ్యుడెవరు?

ముర . మా మామయ్య.

బల . ఎవరా మామయ

ముర , రాజా విజయేంద్ర భూపతి.

బల . ఓ, కోటీశ్వరుడన్నమాట, మిస్టర్ మురళీధర్ నీప్లాన్ నాకర్థ మయింది, ఆకాశానికి నిచ్చెన వేయాలని ప్రయత్నిస్తున్నావ్. ఫలితం కఠినంగా ఉంటుందేమో.

ముర . ఆ విషయం నీకనవసరం.

చం . నీ పనివరకు నువ్వుగాని.

ఆ . అదే మాకు చాలు.

బల . ఓకే, రేటు చాలా ఎక్కువగా వుంటుంది.

ముర : ఎంత?

బల , లక్ష.

ఆ : అమ్మబాబోయ్ లక్షరూపాయలే.

చం : ఒక ప్రాణంవిలువ లక్షరూపాయలా?

బల : (నవ్వి) మెడియకర్ పూర్ ఫెలో. అది అతిసామాన్యుడి ప్రాణం కాదు. కోటీశ్వరుడి ప్రాణం, దాని వెనుక కొన్ని కోట్ల విలువగల ఆస్తి వుంది. పోయేవాడి ఆస్తివిలువ బట్టి వుంటుంది వాడి ప్రాణంవిలువ ఏమంటావ్?

ముర : ఇటీజ్ టూ మచ్.

బల : వస్తాను (వెళుతుంటాడు)

ముర : ఆగు.

బల : ఏం?

ముర : నీ కోరిక ప్రకారం లక్షరూపాయలు యిస్తాను. గుట్టుచప్పుడు కాకుండా పని జరగాలి.

బల : ఆ విషయాన్ని గురించి నీకు భయంలేదు. చీకటివ్యవహారాలు మునుగులో చేయడం నా అలవాటు.

ముర : (కోటుజేబులోంచి డబ్బుతీసి) యిందు అడ్వాన్సు, పదివేలు. (యిచ్చి) పని ముగిసినతర్వాత మిగతా పైకం.

బల : ఓకే...వస్తాను .. ఆలస్యం అమృతం విషంఅన్నారు. ఈ రాత్రికే పని ముగిస్తాను.

ముర : ఓకే.

బల : బై బై... (వెళ్తూ ఆగి) మిస్టర్ మురళీధర్. పని ముగిసిన వెంటనే పైకం నాకందాలి. జాప్యం చేయడం నీ ప్రాణహానికి మూలమవుతుంది.

ముర : ఆ భయం నీకక్కర్లేదు. నీడబ్బు పువ్వుల్లోపెట్టి యిస్తాను ఓకే.

బల : ఓకే... వస్తాను (బయటికి వెళ్ళాడు)

చం : కరుణలేని కసాయివాడు.

ఆ : యమకింకరుడు.

ముర : కమాన్. మా మామయ్య పనిమీద బలరాంను నియమించినట్టు బాస్‌కు తెలియజేయాలి. మన రహస్య మందిరానికి వెళ్దాం పదండి.

చం : పదపండి.

(మురళీధర్, చంద్రం, ఆనంద్ బయటికెళ్ళారు. కొన్ని క్షణాల అనంతరం బయటనుంచి విజయేంద్రభూపతి వచ్చి సోఫాలో కూర్చునాడు)

విజ : (సిగార్ ముట్టించాడు)

అవి : (లోపలనుంచి వచ్చి భూపతి కాలుస్తున్న సిగార్ లాక్కుని పారేస్తుంది)

విజ : అవితా!

అవి : మామయ్యా, పొగత్రాగడం మీ ఆరోగ్యానికి అంత మంచిదికాదని డాక్టర్‌గారు చెప్పారు.

విజ : డాక్టర్లకేమమ్మా .... అలాగే చెప్తారు.

అవి : మీ ఆరోగ్యాన్ని మీరు చూసుకోవాలిగా.

విజ : అందుకు నువ్వున్నావుగా.

అవి : రండి మామయ్యా చాలా పొద్దుపోయింది. నిద్రపోదురుగాని.

విజ : కాస్సేపు యిక్కడే నిద్రపోతానమ్మా.

అవి : అలాగే (లోపికెళ్ళిపోయింది)

విజ : అవితా!

అవి : ఏమిటి మామయ్యా.

విజ : ఇలారా.

అవి : (దగ్గరగావచ్చింది)

విజ : పెదబాబు రేపే వస్తున్నాడుగదూ.

అవి : అవును.

విజ : వాడ్ని చూచి ఆరు సంవత్సరాలయింది. వాడ్ని చూడాలని నామనసు తహతహలాడుతుంది. నా బాబు ఎలా వున్నాడో!

అవి : రేపీపాటికి బావ మనింట్లో ఉంటాడు.

విజ : అవునమ్మా ... విందులు వినోదాలతో యిల్లు కళకళలాడాలి. రేపు జరగబోయే వైభవం నా బాబు కన్నుల విందుగాఉండాలి.

అవి : చాలా పొద్దుపోయింది. నిద్ర వస్తో మావయ్యా.

విజ : ఏదమ్మా ... నీ తియని కంఠంతో ఒక పాటపాడు.

అవి : అలాగే మామయ్యా.

(భూపతి సోఫాలో నడుంవాల్చి కళ్ళు మూసుకున్నాడు. అవిత పాట పాడుతూ భూపతిని నిద్రపుచ్చుతుంది)

(పాట : - 3) (అవిత పాట)

[పాట పూర్తవుతుంది. అవిత మెల్లగాలేచి లోపలికి వెళ్ళిపోయింది. కొన్నిక్షణాల తర్వాత తలుపుకొట్టి చంద్రం ప్రవేశించాడు)

చం : సార్. సార్.

విజ : [మేలుకోలేదు)

చం : సార్! సార్!

విజ : [మేలుకొని] ఎవరూ?

చం : నేనేసార్... లాయర్ చంద్రశేఖరావ్ని.

విజ : మీరా?

చం : అవునుసార్. మీరు చెప్పిన ప్రకారం మీ ఆస్తియావత్తూ రెండు భాగాలుగా విభజించి చక్రవర్తి, రవిబాబు పేర్లతో వ్రాశాను.

విజ : మంచిది, ఏదీ వీలునామా?

చం : యిదిగో [యిచ్చాడు]

విజ : (చదువుకొని] వెరీగుడ్ ... [వీలునామామీద సంతకంచేసి చంద్రానికిస్తాడు] దానిని సాధ్యమైనంత త్వరగా రిజిష్టర్ చేయించండి?

చం : అలాగేసార్.

విజ : వెళ్ళండి.

చం : [బయటికి వెళ్ళాడు]

(విజయేంద్రభూపతి సోఫాలో నడుంవాల్చి కళ్ళుమూసుకున్నాడు, భయంకరమైన సస్పెన్స్ మ్యూజిక్ ప్రారంభమైంది. కొన్ని క్షణాలు గడిచాయి. బయటనుంచి నిలువెల్లా ముసుగు ధరించిన ఆగంతకుడు ప్రవేశించాడు. కాళ్ళుతప్ప అతని శరీరంలోని యే భాగము బయటికి కన్పించడంలేదు అతని చేతిలో కత్తి తళతళ మెరుస్తూంది]

[ముసుగుమనిషి నలువైపులా చూశాడు పిల్లిలా విజయేంద్ర భూపతిని సమీపించి కత్తితో గుండెల్లో పొడిచాడు]

విజ : అమ్మా [బిగ్గరగా అరిచాడు]
ముసు : [బయటకి పారిపోయాడు)
విజ : అమ్మా (అంటూ గాయాన్ని చేత్తో పట్టుకొని తూలుతూ పడి పోయాడు)
అని : (లోపల్నుంచి వచ్చి భూపతిని చూచి కెవ్వున అరిచింది]
విజ : అమ్మా .... అనితా. (బాధగా అన్నాడు)
అని : మామయ్యా ... (ఏడుస్తూ అతన్ని సమీపించింది)
విజ : అ..ని..తా, బావ, జాగ్రత్త, (ప్రాణం విడిచాడు)
అని : మామయ్యా (మీదపడి ఏడుస్తుంది)
(బయట్నుంచి మురళీధర్, రవికాంత్ ప్రవేశిస్తారు)
ముర : ఆఁ హత్య!
రవి : నాన్నా (విభ్రాంతిపోయి) నాన్నా! (మీదపడి ఏడుస్తాడు)
(మురళీధర్ టేబుల్‌ను సమీపించి రిసీవర్ఎత్తి నెంబర్ డయల్ చేశాడు.

అని : మామయ్యా (ఏడుస్తుంది)

రవి : నాన్నా (ఏడుస్తాడు)

ముర : (ఫోన్‌లో) హలో, పోలీస్‌స్టేషన్. విజయేంద్రభూపతిగారి ఇంటిదగ్గర్నుంచి మాట్లాడుతున్నాను ఇన్‌స్పెక్టర్ నాకారాం

గారా! నమస్కారం సార్... మా మామయ్యను యెవరో హత్య
చేశారు, అవును సార్, మీరు వెంటనే రావాలి. [రిసీవర్ పెట్టేశాడు)

అవి : మామయ్యా! (ఏడుస్తుంది)

రవి : నాన్నా (ఏడుస్తుంటాడు)

ముర : ఊరుకో రవీ, ఊరుకో! యిలా జరుగుతుందని ఎవ్వరూ అనుకో లేదు.

రవి : చూడు బావా. (ఏడుస్తూ) నిష్కళంక ప్రేమమూర్తియైన నాన్నను చంపడానికి ఏ దుర్మార్గుడికి చేతులు వచ్చాయో.

ముర : బావా!

రవి : చీమకయినా అపకారం చేయని శాంతమూర్తిని చంప పగసాధించా అనుకున్నాడా కిరాతకుడు.

ముర : ఏ పాపాత్ముడు యీ కిరాతకానికి పాల్పడ్డాడో.

రవి : నిజంగా వాడు కిరాతకుడే బావా.... నాన్నా (మీదపడిఏడుస్తాడు)
(బయటునుంచి ఇన్‌స్పెక్టర్ రాజారాం, కానిస్టేబుల్ వస్తారు)

ముర : రండి ఇన్‌స్పెక్టర్‌గారూ! రండి,

రాజా. (శవాన్ని పరీక్షించి) వూఁ. పెద్ద ఘోరమే జరిగింది. మిస్టర్ మురళీధర్ మీకెవరిమీదన్నా అనుమానంగా ఉందా?

ముర : లేదుసార్. మామయ్యంటే మంచికి మారుపేరు. నౌకరు మొదలు కన్నబిడ్డల వరకు అందరూ మామయ్యను అభిమానించే వాళ్లే. ప్రాణంతో సమానంగా చూచేవాళ్ళు.

రాజా; ఐ, సీ, మరి, హత్యకు కారణం ఊహించగలరా.

ముర : ఊఁ హుఁ.

రవి . ఇన్‌స్పెక్టర్ .... వాణ్ని వదలకండి ... మా నాన్నను చంపిన ఆ కిరాతక చక్రవర్తిని పట్టి ఉరితీయండి,

రాజా, రవిబాబు.

రవి . అవును యిన్‌స్పెక్టర్ .... ఎంతడబ్బు ఖర్చయినా సరే... వాడు శిక్షింపబడాలి.

రాజా: రవిబాబు .... ఆవేశపడకండి.... మా డ్యూటీ మేము చేస్తాం.

రవి : నాన్నా (ఏడుస్తాడు మీదపడి)

రాజా: రవిబాబు. మీ నాన్నగారిమీద మీకున్న ప్రేమాభిమానాలు మాకు తెలియనివి గావు. మీరు శాంతించండి.

రవి : శాంతి. యింకెక్కడి శాంతి.... రేపు అన్నయ్య వస్తాడు... తమ్ముడూ అని అడిగితే ఏం సమాధానం చెప్పాలి

రాజా: రవిబాబూ. విధివిలాసం విచిత్రమయింది దాన్ని మార్చేశక్తి ఎవ్వరికి లేదు. మా కర్తవ్యాన్ని మేము పాటిస్తాం. సాధ్యమయినంత త్వరగా హంతకుడ్ని పట్టి శిక్షింపచేస్తాం.

రవి : ఇన్‌స్పెక్టర్! వాడు ఉరికంబమెక్కిన మరుక్షణంలో మీ డిపార్ట్‌మెంట్ ఫండ్‌కు ఐదులక్షలు బహుమానం యిస్తాను.

రాజా: థాంక్స్.

(బయట్నుంచి చంద్రశేఖరం, ఆనంద్ వచ్చారు]

ఆ . ఎంత ఘోరం జరిగింది.

చం . ఇంతటి ఘోరం జరుగుతుందని కలలోగూడా అనుకోలేదు.

రాజా. మీరు? (ఆనంద్‌ను ప్రశ్నించాడు]

ఆ . నా పేరు ఆనంద్ .. భూపతిగారి ఫ్యామిలి డాక్టర్‌ని.

రాజా. మీ నివాసం?

ఆ . భూపతిగారి ఔట్‌హౌస్‌లోని ఒక గదిలో ఉంటున్నాను.

రాజా. మీరు.

చం . నేను లాయర్‌ని. నా పేరు చంద్రశేఖరం. నేనుగూడా అదే ఔట్ హౌస్‌లోని మరొక గదిలో ఉంటున్నాను. మీ జీపు రావటంచూచి ఏమయిందోనని ఇలా వచ్చాను.

రాజా. ఫోన్.... (టెలిఫోను రిసీవర్ ఎత్తి) హలో.... గవర్నమెంట్ హాస్పిటల్.... ఇన్‌స్పెక్టర్ రాజారాం హియర్... భూపతిగారు హత్య చేయబడ్డారు.... వెంటనే శవాన్ని పోస్టుమార్టం చేయాలి. అంబులెన్స్ పంపించండి, థ్యాంక్స్. [రిసీవర్ పెట్టి శవాన్ని సమీపించాడు)

రాజా. కానిస్టేబుల్

కాని. యస్ సార్

రాజా. యిక్కడే వుండు నేను పదినిముషాల్లో వస్తాను.

కాని. యస్ సార్.

[రాజారాం గబగబా బయటికెళ్ళాడు]

రవి. నాన్నా (ఏడుస్తుంటాడు)

అని. మామయ్యా [ఏడుస్తుంది)

[తెర వాలుతుంది]

(రెండవరంగం - ప్రారంభం)

[అది ఉద్యానవనం. రంగురంగుల పూలమొక్కలతో, వివిధజాతుల పూల తీగెలతో ముచ్చటగా ఉంటుంది. స్టేజిమధ్యగా సిమెంట్ బెంచీవుంది. నీలాకాశపు వీధిలో అర్ధచంద్రుడు చిరునవ్వుతో పరుగెడుతున్నాడు. తారలు మిలమిలలాడుతూ చంద్రునితో సరసాలాడుతున్నాయి. మధ్యమధ్యన మబ్బు తునకలు చంద్రుణ్ణిదాచి, మళ్ళీ తమదారిన తాము వెళ్ళిపోతున్నాయి.]

[తెరలేచింది]

[అగ్గిరాముడు బెంచీమీద కుడికాలుమోపి నిలబడి వున్నాడు. అతని ఎడమచేయి బెంచికి ఆన్చివుంది. కుడిచేయి కుడికాలుమీద పెట్టాడు. అతని మెడలో బులెట్స్ బెల్టువుంది, వీపుకు తుపాకీ వుంది. కుడిచేతిలో హంటర్ వుంది. చూడగానే అతనొక బందిపోటు దొంగని గుర్తించవచ్చు]

[స్పాట్ లైట్ అతనిమీదకు ఫోకస్ చేయబడింది]
[తెరలో వ్యాఖ్యానం వినిపిస్తుంది]

మనిషిని మనిషిగా బ్రతుకనివ్వని ఈసంఘంలో ఎందరో ఎదురు తిరిగి సమాజాన్ని ఎదిరించారు. సమాజ శక్తికి తట్టుకోలేక నిరంకుశ ప్రభుత్వాన్ని, సమాజాన్ని చాటుదెబ్బ తీయాలని దొంగలుగా, బందిపోటు దొంగలుగా, విప్లవకారులుగా మారిపోయారు. మన గుండెల్లో చిరస్థాయిగా నిల్చిన అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, సుభాస్ చంద్రబోస్ వంటి మహావీరులు గూడా

వున్నారు. స్వాతంత్ర్యం కావాలని, సర్వమానవ సౌభ్రాతృత్వం రావాలని, దేశంలో శాంతి, అభ్యుదయం నెలకొల్పాలన్నదే వారి ధ్యేయం. సర్వ మానవాళికోసం ప్రాణాలర్పించిన మహనీయులు వారు. కాని మననాయకుని ఆశలు, ఆశయాలు వేరు. దారిద్ర్యాన్ని రూపు మాపాలని, మన సంపదపై ప్రతి భారతీయునికి అనుభవించే హక్కు ఉందని, ధనిక పేదవర్గాలు ఉండరాదనేదే ఇతని లక్ష్యం. అందుకే ప్రజానాయకుల ముసుగులో దాగిన రాజకీయ నాయకులు స్వార్థతత్వాన్ని వ్యాపారం పేరుతో దేశంలో జరిగే అన్యాయార్జనను అరికట్టాలని సమాజాన్ని ఎదిరించాడు. ధనవంతుల భవనాలు కొల్లగొట్టాడు. ధనాగారాలు దోచుకున్నాడు. పేద ప్రజానీకాన్ని ఆదుకున్నాడు.

ఫలితం?

దొంగగా ముద్రవేసింది సమాజం. బందిపోటుగా బిరుదు ఇచ్చింది ప్రభుత్వం, ఇతని ఆశయాన్ని విరోధించాలని ప్రయత్నించిన ఎందరో అతని తుపాకి గుళ్ళకు ఆహుతయ్యారు. అతని కత్తికి తమ కుత్తుకలు బలి ఇచ్చారు. ఒక చోటునుండి మరొక చోటుకు ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి తరలుతూ భారతదేశాన్ని గడ గడ లాడిస్తున్న అగ్గిరాముడు అతడే.

రాము: హ, హ, హ, హ, హ, [వికటంగా నవ్వాడు]

తెరలో: ఆ నవ్వులో క్రూరత్వం దాగివుంది అతని చూపులో అగ్ని జ్వాల రేగుతుంది. భారతదేశ సిరిసంపద సమానంగా అందరికి అందించాలన్నదే అతని న్యాయమయిన కోరిక.

రాము: అవును వంతులు వేసుకొని వాటాలు పంచుకోడానికి ఎవరబ్బ సొమ్ము ఈ సంపద. భారతమాత అనుగు ముద్దుబిడ్డల సైన

మాలో కొందరు ధనవంతులా? కొందరు దరిద్రులా? ఎందుకీ తేడా? పంచభక్ష్యపరమాన్నాలను భుజిస్తూ మెత్తని పట్టుపాన్పుమీద పవళించి గిర్రున తిరిగే గాలిపంకాల క్రింద స్వర్గ సౌఖ్యాన్ని అందుకునే వారు కొందరయితే, గుప్పెడు మెతుకులకు నోచుకోక. అరతుగుల స్థలం అందుబాటులో లేక ఆకలాకలని అరుస్తూ ప్లాట్ ఫారంమీద దొర్లాడే దరిద్రులు కొందరా? ఎందుకీ తేడా? వీలులేదు. భారతజాతి అంతా ఒకటే. సస్యశ్యామలమయిన మన సంపద అనుభవించే హక్కు అందరికీ వుంది, ఈ సమాజం మారే వరకూ, తేడా తొలగే వరకూ, నిద్రపోను. ఐశ్వర్యవంతుల ఇనప్పెట్టెలలో బంధీగా మగ్గుతున్న ధనలక్ష్మిని చెరవిడిపించి, స్వేచ్ఛనిస్తాను, పాతరలలో పాతుకుపోయిన్న ధాన్యలక్ష్మిని బానిసత్వం నుండి విముక్తి చేస్తాను హా—హా—హా— అదే ఈ అగ్గిరాముడు లక్ష్యం— అదే ఈ అగ్గిరాముడు లక్ష్యం— అదే ఈ అగ్గిరాముడు లక్ష్యం— హా—హా—హా—

[వికటంగా నవ్వుతూ వుంటాడు. తెరలో టైటిల్స్ ప్రారంభ మవుతాయి]

[రాముడు స్టిల్ గా మారిపోతాడు.)

శ్రీ ———————— సమర్పించు.
నవ్వెన్ను మరియు డిటెక్టివ్ నాటిక ప్రదర్శనం.
"అగ్గిరాముడు"
రచన : యం. ఏ. బాషా.
ఇందలి పాత్రలు – పాత్రదారులు
రవికాంత్ –
మురళీధర్ –
విజయేంద్రభూపతి–
నాగన్న –
భీమన్న –

బందిపోటు బలరాం -
డాక్టర్ ఆనంద్ -
లాయర్ చంద్రశేఖర్ -
ఇన్స్పెక్టర్ రాజారాం -
కానిస్టేబుల్ -
అనిత -

మరియు

అగ్గిరాముడుగా, డాక్టర్ చక్రవర్తిగా, ద్విపాత్రాభినయంలో మీ అభిమాన నటుడు. - - - - - -

సాంకేతిక బృందము :

డ్రస్ -
మేకప్ -
మైక్ -
లైటింగ్ -
ప్లేబాక్ -
అలంకరణ -
నిర్వహణ -
సమర్పణ -
సంగీతం -
డైరెక్షన్ -

[టైటిల్స్ పూర్తయినయి. రాముడు వికటంగా నవ్వుతుంటాడు)

రాము: హా...హా...హా...హా..

[నాగన్న, భీమన్న డాక్టర్ చక్రవర్తిని బంధించి లాక్కొస్తారు. అతని ముఖం కన్పించకుండా ముసుగు వుంటుంది.]

నాగ : సర్దార్.

భీమ : సర్దార్.

రాము: వూఁ
నాగ : దొరికాడు సర్దార్.
భీమ : చిక్కాడు సర్దార్.
నాగ : దొరికాడు
భీమ : చిక్కాడు
నాగ : కాదు దొరికాడు.
భీమ . కాదు చిక్కాడు
నాగ . దొరికాడురా అంతే
భీమ , చిక్కాడురా అంతే
నాగ : ఒరేయ్ దొరికాడురా
భీమ : ఒరేయ్ చిక్కాడురా
నాగ : చి వెధవా దొరికాడు.
భీమ , చీచీ వెధవా చిక్కాడు.
రాము. ఏవడ్రావాడు.
నాగ ; చక్రవర్తి
భీమ : డాక్టర్ చక్రవర్తి అమెరికా నుంచి వచ్చారట సర్దార్ పీడి ఖర్మ కాలి మనకు దొరికాడు.
రాము: నీపేరు [ముసుగులో వున్న వ్యక్తిని అడిగాడు)
ముసు: చక్రవర్తి.
రాము: నీ తండ్రి పేరు.
ముసు: విజయేంద్ర భూపతి
రాము. ఓ..., కోటికి పడగెత్తిన కోటీశ్వరుడు విజయేంద్రభూపతి గారి ముద్దుల కుమారుడివా? అమెరికాలో ఆరు సంవత్సరాలు శిక్షణ పొంది క్యాన్సర్ స్పెషలిస్టుగా ఇండియాకు తిరిగొచ్చిన డాక్టరు చక్రవర్తివి నువ్వేనన్నమాట.
ముసు: అవును.
నాగ : సర్దార్ చిత్రం

భీమ : సర్దారు విచిత్రం
నాగ : అయ్యారే విచిత్రం
భీమ : భళారే విచిత్రం [పాతతాడు]
రాము: ఏమిట్రా విచిత్రం
నాగ : ముమ్మూర్తులా మీరు వీడిలాగే వున్నారు చిత్రం
భీమ : ముమ్మూర్తులా వీడు మీలాగే వున్నాడు చిత్రం,
రాము: ఏమన్నారు?
నాగ : అవును సరదార్ వీడు అచ్చం మీలాగే వున్నాడు
భీమ . వీడ్ని చూసి మీరే అనుకున్నాం.
నాగ . అనుకుని వవ్వులో కాలేశాం!
భీమ . కాలేసి తీసుకోలేక చచ్చాం.
నాగ . కావలిస్తే చూడండి

[రాముడు ముఖం వరకు ముసుగ తొలగించి నిముషంపాటు అతని ముఖంలోకి చూశాడు! యధాప్రకారం ముసుగేశాడు.]

[రాముడు ముసుగులోంచి చంద్రవర్తి ముఖం చూచే సమయంలో అతని ముఖం ప్రేక్షకులకు కనిపించరాదు]

రాము. అవును వీడు అచ్చం నాలాగే వున్నాడు,
నాగ . ఉన్నాడు
భీమ . కాదురా దద్దమ్మా
నాగ ; ఏమిట్రా వాజమ్మ
భీము : మన సర్దారే వాడిలాగ వున్నాడు.
నాగ : అవున్రోయ్.
రాము: [ఆలోచిస్తూ అటూ యిటూ తిరిగి] హ్హా, హా, హ్హా, హ్హా, [వికటంగా నవ్వాడు.
నాగ : సర్దార్ నవ్వుతున్నార్రా.
భమ . ఏడుస్తున్నాడని నేనన్నానా,

రాము. నాగన్నా.
నాగ . సై సరదార్.
రాము. భీమన్నా.
భీమ . సై సరదార్.
రాము. అవకాశం దొరికింది. వీన్ని మనం ఆధారం చేసుకోవాలి. వీడ్ని బంధించి చక్రవర్తిగా వీళ్ళ భవనంలో పాగావేయాలి. కోట్లకొలది ఆస్తి హస్తగతం చేసుకోవాలి ఏమంటారు.
నాగ . ఏమంటావురా?
భీమ ? నువ్వేమంటావురా?
నాగ . సై.
భీమ . సై.
రాము. వీడివి తీసుకెళ్ళి మన రహస్య గృహంలో బంధించండి. పూఁ
ముకు, వదలండి... నన్ను వదలండి... దుర్మార్గులారా? వదలండి [గింజా కుంటుంటాడు.]
నాగ . రారా భడవా.
భీమ . పదరా ఉడతా.

[స్టేజీ మీదున్న లైట్లు ఆరిపోయాయి.]

. . .

[స్టేజీ మీదున్న లైట్లు వెలిగాయి.]

[అనిత నిరుత్సాహంగా బెంచిమీద కూర్చుని దీర్ఘంగా ఆలోచిస్తుం టుంది, ఆమె ముఖంలో విచారరేఖలు అలముకొని వున్నాయి.

[అనిత నిరుత్సాహంగా పాటపాడుతుంది.) [పాట 4]

[పాట పూర్తయింది. ఒక ప్రక్కగా రవికాంత్ ప్రవేశించాడు]

ర . అనితా,

అనిత. [పరధ్యానంగా పలకలేదు]

ర . అనితా.

అనిత. [ఉలిక్కిపడి] ఆఁ. నువ్వా బావా.

రవి . ఏమిటి పరధ్యానం.

అనిత. ఏమీలేదు.

రవి . ఇల్లొదిలి యిలా వచ్చావేం?

అనిత. ఇంటి దగ్గర ఏమీ తోచక ప్రశాంతికోసం వచ్చాను.

రవి . నువ్విలా విచారంగా వుంటే నాకెంతో బాధగా వుంది అనితా.

అనిత. విచారంగాక ఏముంది బావా. కన్నబిడ్డగా ఆదరించిన మామయ్య అకస్మాత్తుగా మరణించారు. వస్తున్నానని టెలిగ్రాం యిచ్చిన పెద బావ ఇంత వరకూ రాలేదు.

రవి . నేడో రేపో అన్నయ్య తప్పక వస్తాడు.

అనిత. ఆ నమ్మకంతోనే పదిహేనురోజులుగ ఎదురు చూస్తున్నాను. టెలిగ్రాం అంపి పదిహేను రోజులు దాటాయి. బావ యింకా రాలేదు.

రవి , మార్గమధ్యంలో ఏదన్నా పనుండి ఆగాడేమో.

అనిత ఏమో.

రవి . సరే రా వెళదాం.

అనిత. నువ్వెళ్ళు బావా. నేను తర్వాత వస్తాను

రవి . చూడు అనితా గతాన్ని మర్చిపోయి నవ్వుతూ త్రుళ్ళుతూ గాని ఇలా బాధపడుతూ కూర్చుంటే నిష్ప్రయోజనమే. నువ్వు ప్రతి క్షణం నవ్వుతూ, అందర్నీ నవ్విస్తూ వుండాలి. అప్పుడే అన్నయ్య నిన్ను చూసి మురిసిపోతాడు.

అనిత బావా

రవి , నేను చెప్పేది యదార్థం. నాన్న మరణవార్త తెలియగానే కృంగి పోతాడు. నువ్వు నవ్వుతూ అతన్ని మురిపించాలిగాని, నువ్వే యిలా అశోక వనంలో సీతా దేవిలా వుంటే...

అనిత. లేదు బావా. పెదబావకోసం నా ప్రాణాల్నయినా యిస్తాను. బావ బాధపడకుండా చూస్తాను.

రవి . నేను వస్తాను

అనిత. అన్నట్టు నువ్విలా వచ్చావేం?

రవి . మా ప్రేహితుడొకడ్ని ఇంటి దగ్గర డ్రాప్ చేసి వస్తున్నాను. ఇంతలో నీ కారు ఇలా రావడం చూశాను ఎక్కడికెడుతున్నావో అర్థం కాలేదు. ఒంటరిగా రావడం మంచిది కాదని ఇలావచ్చాను.

అనిత. ఓ!

రవి : నేను వెళుతున్నాను. ప్రొద్దుగూకముందే వచ్చేయ్.

అని : అలాగే

రవి : వస్తాను . (వెళ్ళిపోయాడు

(అనిత బెంచిమీద కూర్చుంది. తెరలో పోలీస్ విజిల్స్ వినిపిస్తాయి. అనిత ఉలిక్కిపడి ఆ ప్రక్కగా చూస్తుంది. రాముడు పరుగెత్తుకొచ్చి అనితను చూస్తాడు....మళ్ళీ విజిల్స్ వినిపిస్తాయి. పరుగెత్తుకెళ్ళి పూలచెట్లలో దాక్కుంటాడు అనిత కళ్ళప్పగించి చూస్తుంటుంది. విజిల్స్ ఊదుకుంటు కానిస్టేబుల్స్ ఇద్దరు వస్తారు. నలువైపులా చూస్తారు)

1వ కాని : (అనితను చూసి) దొంగ! దొంగ! దొంగ!

2వ కాని ; దొంగ దొంగ దొంగా!

1వ కాని : ఏడిరా దొంగ?

2వ కాని : ఏడీ?

(అంతలో ఇన్‌స్పెక్టర్ రాజారాం ప్రవేశించాడు)

రాజా : ఓ...అనితగారా!

అని : మీరే ఇన్‌స్పెక్టర్

రాజా : ఇలా వచ్చారేం?

అని : మనసు చికాకుగా ఉంది. గాలికోసం వచ్చాను

రాజా : ఐసీ! అనవ్విట్టు మర్చాను...ఇటుగా ఒక దొంగ పరుగెత్తు
కొచ్చాడు. ఎటువెళ్ళాడో చూశారా!

అని : దొంగా!

1వ కాని : అవును దొంగే

2వ కాని : అక్షరాలా దొంగే

అని : అదిగో...అటుపారిపోయాడు. (ఒక్క ప్రక్కగా చూపుతుంది)

రాజా : హూఁ... పదండి... వాడ్ని వదలకండి.

1వ కాని : 2వ కాని : యస్‌సార్ (అంటు అనిత చూపిన వైపు
వెళ్ళారు)

రాజా : వస్తానండీ (అంటూ తనూ వెనుకగా వెళ్ళాడు)

(అంతవరకు దాగివున్న రాముడు అనితను సమీపించాడు)

రాము : ఎవరున్నావు?

అని : అది నేనడగాల్సిన ప్రశ్న

రాము : ఏమిటా దిరావణం ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా?

అని : ఒక దొంగతో

రాము : నోర్ముయ్... మంచి మర్యాద లేకుండా ఏమిటా వాగుడు.

అని : మంచి... మర్యాద (వెళ్తుంటుంది)

రాము : ఆగు!

అని : (ఆగింది)

రాము : నువ్వు ఎవరయినా నాకనవసరం. పోలీసుల బారినుంచి నన్ను రక్షిం
చావు. ప్రత్యుపకారంగా ఏం కావాలో కోరుకో.

అని : అడిగింది ఇస్తావా?

రాము : అడిగిచూడు నీకే తెలుస్తుంది.

అని : ఏకలవ్యుడు ద్రోణుని కిచ్చిన గురుదక్షిణ ఏమిటో తెలుసా?

రాము : బొటన వ్రేలు

అని : నువ్విప్వ్వ గలవా?

రాము : (కత్తితీసి బొటనవ్రేలు కోసుకో బోయాడు)

అవి : ఆగు

రాము : (ఆగాడు)

అవి : మాట తప్పని మనిషిలా ఉన్నావే

రాము : మాటిచ్చి తప్పడం ఈ అగ్గిరాముడి జాతకంలో లేదు.

అవి : ఆఁ! నువ్వు అగ్గిరాముడివా

రాము : అవును,

అవి : ఐందిపోటు దొంగ అగ్గిరాముడివి నువ్వా

రాము : అవును.

అవి : ఆఁ (భయంగా వెళ్ళిపోయింది)

రాము : ఆగు. నావల్ల నీ కెటువంటి ప్రమాదము రాదు. నా ప్రాణదాతకు హాని చేసేటంతటి నయవంచకుడ్ని కాను. నీకేం కావాలో కోరుకో.

అవి : నాకేం వద్దు.

రాము : అలా వీల్లేదు. కోరుకో కలసింది

అవి : సమయం వచ్చినప్పుడు కోరుకుంటాను.

రాము : సరే!

(నాగన్న, భీమన్న చక్రవర్తిని లాక్కొస్తారు. అతనికి ముసుగు వుంటుంది)

నాగ : సర్దార్! ఈ భడవ పారిపోవాలని ప్రయత్నించాడు,

భీమ : మళ్ళీ పట్టుకున్నాం.

రాము : ఏరా? పారిపోవాలనుకున్నావురా?(అంటు ముసుగుమనిషి చెంప మీద కొట్టాడు)

నాగ : రోగం కుదిరిందా?

భీమ : తిక్క వదిలిందా?

నాగ : పారిపోతావా (లాగి చక్రవర్తిని కొట్టాడు ఆ దెబ్బ భీమన్నకు తగిలింది)

భీమ : పారిపోతావట్రా (లాగి చక్రవర్తిని కొట్టాడు. ఆ దెబ్బ నాగన్నకు తగిలింది)

రాము : వూఁ వీడి కాళ్ళుచేతులు కట్టి, కటకటాల వెనుక పడేయండి.

నాగ : సైఁ సర్దార్.

భీమ : సైఁ సై సర్దార్

(చక్రవర్తిని లాక్కెళ్ళారు)

అవి : ఎవరతను?

రాము : ఒక నిర్భాగ్యుడు

అవి : ఎందుకతన్ని బంధించారు.

రాము : వాడి అదృష్టాన్ని అందుకోవాలని

అవి : అంతటి అదృష్టవంతుడా!

రాము : అవును.

అవి : నాకు మాటిచ్చావు గుర్తుందా?

రాము : మర్చిపోలేదు. నీకేది కావాలో ఎప్పుడు కోరుకున్నా ఇస్తాను.

అవి : ఇప్పుడే కోరుకుంటాను.

రాము : ఏం కావాలి.

అవి : ఆ నిర్భాగ్యుణ్ని వదిలేయ్.

రాము : అమ్మాయ్.

అవి : అగ్గిరాముడు మాట తప్పడు గదూ.

రాము : (అవిత ముఖంలోకి సూటిగా చూస్తాడు)

అవి : ఏమిటలా చూస్తున్నావు. వద్దంటున్నా మాటిచ్చావు...ఏమంటావ్?

(నాగన్న, భీమన్న వచ్చారు)

నాగ : నాయాల్ని కట్టి పడేశాం.

భీమ : నాయాల్ని కటకటాల వెనుక తోసేశాం.

అవి : ఏం మాట్లాడవేం.

రాము : వూఁ.... సరే.... ఏమైనా ఇచ్చిన మాట తప్పను. నాగన్నా,
భీమన్నా... చక్రవర్తిని వదిలెయ్యండి.

నాగ : భీమ ; సర్దార్

రాజా . వూఁ...వదిలేయండి.

అని : అతని పేరేమిటన్నావ్?

రాము : చక్రవర్తి

అని : చక్రవర్తా?

రాము : అవును...డాక్టర్ చక్రవర్తి...విజయేంద్ర భూపతి కుమారుడు.

అని : బావా?

రాము : ఏమిటి- చక్రవర్తి నీ బావా?

అని అవును

రాము : సక్కను తొక్కొచ్చావ్? (నవ్వి) నాగన్న, భీమన్న చక్రవర్తిని
పంపించే వరకు ఈ అమ్మాయిని జాగ్రత్తగా చూస్తుండండి.
అతను రాగానే మన విడిదికి వచ్చేయండి.

నాగ : పై సర్దార్

రాము : అనితా! మీ బావను పంపుతాను. తీసుకెళ్ళు

అని : అలాగే

(రాముడు వెళ్ళిపోయాడు....నాగన్న భీమన్న అనితకు చెరొక
ప్రక్క నిలబడి ఆమె ముఖంలోకి చూస్తుంటారు)

అని . ఏమిటలా చూస్తున్నారు?

నాగ . మా సర్దార్ ఇలాగే చూస్తుండమన్నారు.

భీమ : నీ పేరేమిటమ్మా?

అని : ముక్కోటి ముత్తమ్మ. [కోపంగా అంది)

నాగ : బాలా బాగుంది.

భీము. ముత్తమ్మా .... నీకు పెళ్ళయిందా?

అని : కాకపోతే మీరు చేస్తారా?

నాగ : హూఁహూఁ .. వెయ్యం ... హేహే చేసుకుంటాం. ఏదా,

బీమ. అప్పుడు చేసుకుంటాం.

నాగ : నీకు పెళ్ళయిందా?

అవి : లేదు.

బీమ : పిల్లలున్నారా?

అవి : ఉన్నారు.

నాగ : మోసముంది.

అవి : కలిసొచ్చింది.

బీమ : నీ వయసెంత?

అవి : ఇరవై.

బీమ : వయసు ఇరవై పిల్లలు అనేకులు కలరు.

నాగ : అంటే సంవత్సరానికి ఇద్దర్ని కన్నావన్నమాట. నూటికో నరు కన్నమాట.

అవి : ఏయ్.

బీమ : ఓయ్.

అవి : మీకు బుద్ధుందా?

నాగ : ఒకప్పుడుండేది. దాన్ని మా నాన్నకిచ్చాను.

బీమ : నేనూ మా అన్నకిచ్చాను.

అవి : పెళ్ళికాని ఆడపిల్లను యిలా అడగటానికి సిగ్గులేదు.

నాగ : పెళ్ళయిన వాళ్ళను అడిగితే మక్కెలు విరుగుతయి.

అవి : పెళ్ళికాకుండా పిల్లలు యెలా పుట్టారనుకున్నారు.

బీమ : ఓస్ ఓస్ ... ఊరుకోవమ్మా ముత్తమ్మా... భారతంలో కుంతీదేవి పెళ్ళికాకుండా కర్ణుడ్ని కనలా.

నాగ : ఊర్వశి డాన్స్ చేసి శకుంతలను కనలా.

అవి : మీతో చచ్చేచావు వచ్చిపడిందే

నాగ : నామాట విని నన్ను చేసుకో. సుఖపడిపోతావ్.

భీమ : ఏదీకావ్. ఆడదాన్ని సుఖపెట్టడం నీకేం తెలుసురా దద్దమ్మా.

నాగ నీకు తెలుసంట్రా వాజమ్మా, ఇడిగో ముత్తమ్మా ... నాకూటివిది
నన్నే చేసుకో.

భీమ : ఒద్దొద్దు .... నన్నుచేసుకో.... నన్ను చేసుకున్నావంటే రోజూ
కిలో శనక్కాయలు యిప్పిస్తాను.

నాగ : నన్ను చేసుకున్నావంటే కిలో బటానీలు యిప్పిస్తాను.

అని : పిల్లెము: నేను చేసుకునేది మా బావనే.

నాగ : వాడెవడ్రా మధ్య.

భీమ : అన్నది వినబడలా .... వాళ్ళబావ ....ట.

నాగ : నాకంటే అందగాడా.

అని : అవును.

భీమ : నాకంటే సాహసవంతుడా?

అని : అవును.

నాగ : నాకంటే బాగా పాడగలడా?

అని : గలడు.

భీమ . నాకంటే బాగా ప్రేమించగలడా?

అని : గలడు.

నాగ . నాకంటే బాగా ఏడ్వగలడా?

అని . గలడు.

నాగ అయితే వాడ్ని ఏడ్వమను.

అని : అందుకు నీకు మువ్వేసాటి.

(యింతలో రాముడువెళ్ళిన వైపునుండి చక్రవర్తి ప్రవేశించాడు)

నాగ . చక్రవర్తి వచ్చాడురోయ్.

భీమ . మనం పెళ్దాం పదరోయ్.

నాగన్న, భీమన్న వెళ్ళిపోయారు.

అవి . బావా!

చక్ర. బావా! .... ఎవరున్నావ్?

అవి . నేనే బావా.

చక్ర. అంటే?

అవి . నన్ను గుర్తించలా ... నేనే బావా ... నీ అవితను.

చక్ర. నువ్వు .... అవితవా?

అవి . అవును బావా.... నేను నీ అవితనే.

చక్ర. (పరీక్షగా చూచి) అవును... నువ్వు నా అవితవే.... అవితా

(చేతులు చాచాడు)

అవి . బావా! (సమీపించింది)

చక్ర. అవితా! (దగ్గరగా తీసుకున్నాడు]

అవి . బావా [అంటూ అతని గుండెల్లో చేరింది)

చక్ర. ఎంతగా మారిపోయావ్ అవితా! ఆరుసంవత్సరాల క్రితం నేను అమెరికా వెళ్ళినప్పటి అవితకు, ఈనాటి అవితకు వేషంలో ఎంత మార్పు. ఆనాటి అవిత లంగాఓణీలు వేసేది. ఈనాటి అవిత చీరెలు కడుతుంది.

అవి . ఆమార్పు నీలోగూడా వచ్చిందిబావా! ఆనాటి బావ లాల్చీ పైజమా వేస్తే, ఈనాటి బావ సూటు వేస్తున్నాడు.

చక్ర. మార్పు నా వేషానికే గాని మనసుకుగాదు.

అవి . నేను అంతేబావా! నా మనసులో ఉన్నది నీ రూపమే.

చక్ర. నా మనసులో దాగింది నీ రూపమే.

అవి . అవిత నీ కోసమే.

చక్ర. బావ నీ కోసమే.

(దగ్గరగా లాక్కున్నాడు. అవిత సిగ్గుతో దూరంగా వెళ్ళింది. చక్రవర్తి పాట పాడతాడు. అవిత అతన్ని అనుసరించింది)

(పాట - 5)   [చక్రవర్తి, అనిత డ్యూయెట్)

[పాటపూర్తయింది. అనిత చక్రవర్తి హృదయంపై వాలింది.)

అని . బావా!

చక్ర. హూఁ.

అని : నన్ను యిలాగే శాశ్వతంగా గుండెలో దాచుకుంటావుగదూ!

చక్ర: అందుకు అనుమానమా?

అని : నమ్మకముంది.

చక్ర: అలాంటప్పుడు అనుమానాలకు తావుండరాదు.

అని : బావా (విచారంలోకి దిగజారింది)

చక్ర: ఏమిటి అనితా?

అని : మరి .... మరి ....

చక్ర: చెప్పడానికి సంకోచిస్తావేం? చెప్పు.

అని : ఎలా చెప్పమంటావు బావా?

చక్ర : ఏమిటది?

అని : ఆరుసంవత్సరాల తర్వాత తిరిగొచ్చిన నీ గౌరవార్థం, విందులు వినోదాలు ఏర్పాటుచేయడానికి బదులుగా కన్నీటిలో నింపే విషాద దుస్సంఘటన తెలియపర్చవలసి వచ్చింది.

చక్ర : ఏమిటి అనితా?

అని : మామయ్య .... (బాధగా అంటుంది)

చక్ర : విన్నాను అనితా! రాముడు తన అనుచరులతో చెప్తుండగా విన్నాను. ఆ రోజునుంచి నా మనసు నా స్వాధీనంలో లేకుండా పోయింది. నా భవిష్యత్తుకోసం పునాదివేసి అమెరికా పంపి నన్నొక మనిషిగా తీర్చిదిద్దిన నా దైవాన్ని ఏ కిరాతకుడు దూరం చేశాడో.

అని : బావా!

చక్ర : అనితా! చదువు ముగించుకొని నాన్నను చూడాలని పరుగు పరుగున వచ్చాను. నా ఆత్రానికి అర్థం, పరమార్థం లేకుండా పోయాయి. (కళ్ళలో తిరిగిన నీళ్ళు తుడుచుకున్నాడు)

అని : విచారించకు బావా,

చక్ర : మాతృభూమిపై కాలు పెట్టగానే దుర్ఘటన వార్త విన్నాను.

అని : నువ్విలా విచారిస్తూవుంటే మామయ్య ఆత్మ శాంతించదు.

చక్ర : అవును ... అనితా! నాన్నను అంతంచేసిన ఆ కిరాతకుడ్ని ప్రాణాలతో వదలను. గాలించి గాలించి వెంటాడి వేటాడ్తాను.

అని : బావా,

చక్ర : అవును అనితా! అంతవరకు నాకు శాంతి, విశ్రాంతి లేవు. అనితా! నువ్వింటికెళ్ళు.

అని : మరి నువ్వు?

చక్ర : ఇన్‌స్పెక్టర్‌గారిని కలుసుకొని మాట్లాడివస్తాను.

అని : ముందు యింటికెళ్దాం బావా! ఆతర్వాత యిన్‌స్పెక్టర్‌గారిని కలుసుకోవచ్చు.

చక్ర : లేదు అనితా. ముందు కన్నకొడుకుగా నా కర్తవ్యాన్ని సాధించాలి,

అని : బావా:

చక్ర : అంతవరకు నిద్రపోను ... అనితా. నువ్వెళ్ళు.

అని : నేనూ నీతోనే వస్తాను బావా.

చక్ర : వద్దు ... వివరాలన్ని రహస్యంగా సేకరించి రహస్య పరిశోధన సాగించాలి,

అని : త్వరగా వస్తావుగదూ!

చక్ర : వెళ్ళినపని కాగానే వచ్చేస్తాను. నువ్వెళ్ళు.

అని : అలాగే ... (వెళ్ళబోయి తిరిగొచ్చి) బావా: మళ్ళీ ఆ రాముడు చేతిలో పడితే ......

చక్ర : ఫర్వాలేదు అవితా! నీ తెలివి వినియోగించి నన్ను కాపాడావు. రాముడు మాటతప్పని మనిషని గ్రహించావు. నీకు మాటిచ్చి నన్నొదిలినట్లు తనే చెప్పాడు మళ్ళీ నన్ను పట్టుకుంటాడని అనుకోను.

అవి : జాగ్రత్తసుమా.

చక్ర : నాకేం భయంలేదు.

అవి : నన్నుగూడా నీతో తీసుకెడితే బాగుంటుంది.

చక్ర : ఒద్దు అవితా నిన్ను శ్రమపెట్టడం నాకిష్టంలేదు.

అవి : యిందులో శ్రమేముందిబావా! నీ కష్టసుఖాలు నావికావా?

చక్ర : (నవ్వి) అప్పుడే జీవితంలో భాగాన్ని అడుగుతున్నావన్నమాట. నా ప్రియమైన మరదలా, పెళ్ళయినతర్వాత యెలాగూ తప్పదు. అంతవరకూ కొంత ఒంటరిగా తిరగనివ్వు.

అవి : పో బావా.

చక్ర : అబ్బో ... సిగ్గు ముంచుకొచ్చిందా?

అవి : రాదా మరి.

చక్ర : [వాచీచూసి) అవితా, చాలా పొద్దుపోయింది నువెళ్లు. నేను గంటలో వస్తాను.

అవి . గంటలో రావాలి!

చక్ర : వస్తానన్నానుగా.

అవి : వస్తాను [ఒకపక్కగా వెళ్ళింది]

చక్ర : అవిత వెళ్ళిన మార్గంవంక చూస్తూ వికటంగా నవ్వాడు]

[నాగన్న, భీమన్న ప్రవేశించారు]

నాగ : పిచ్చివాడు .... నవ్వుతున్నాడు.

భీమ : నవ్వుతున్నావా పిచ్చివాడా.

చక్ర : పిచ్చివాడిని నేనుకాదురా, మీరు, నాగన్నా.

నాగ : సర్దార్

చక్ర : భీమన్నా

భీమ : సర్దార్.

చక్ర : యెలా వున్నామురా.

నాగ : సర్దార్, మీరా.

భీమ : మీరేనా సర్దార్.

చక్ర : అవునురా, యెలావున్నాను?

నాగ : అబ్బా, అచ్చంగా డాక్టర్ చక్రవర్తిలాగే ఉన్నారు సర్దార్.

భీమ : చిత్రం, అయ్యారే విచిత్రం, భళారే విచిత్రం. [పాడతాడు]

చక్ర : చక్రవర్తి మరదలు నన్ను గుర్తించలేకపోయింది. నేనే తనబావ చక్రవర్తి ననుకుంటుంది. అనిత నన్ను గుర్తించలేకపోయిం దంటే ఆ ఇంట్లో ఎవ్వరూ గుర్తింపలేరు.

నాగ : గుర్తించలేరు.

భీమ : లేరు.

చక్ర : కనకాన్ని ఆశించి కార్యరంగంలో దూకిన నాకు కాంతగూడా లభి స్తుంది. ఇక కాంతా కనకాలు నా సొంతం. మీరుగూడా వేషాలు మార్చండి గంటలో మనం విజయేంద్రభూపతి భవనంలో ఉండాలి.

నాగ : సై, సర్దార్,

చక్ర : డాక్టర్ చక్రవర్తిని మట్టుబెట్టి మనం ముందుకు సాగాలి, వాడు ప్రాణాలతో ఉంటే మనకే అపాయం.

భీమ : అందుకు ఉపాయం.

చక్ర : వాడ్ని తొలగించడమే, మంచినీళ్ళలో విషంకలిపి చక్రవర్తి కివ్వండి.

నాగ : సై సర్దార్

[నాగన్న, భీమన్న వెళ్ళారు]

చక్ర : రామూ, నీ జాతకచక్రం తిరిగింది. కోటీశ్వరుడివి కాబోతున్నావు కాంతా కనకాలు లభించబోతున్నాయి. హ, హ్హా, హ్హా, హ్హా, హ్హా, [వికటంగా నవ్వుతుంటాడు)

మూడవ రంగం

[అది కోటీశ్వరుడు విజయేంద్రభూపతి భవనంలో హాలుగది. అలంకరణంతా మొదటిరంగం మాదిరిగానే ఉంటుంది. మార్పేమీ ఉండదు.]

[తెరలేచింది]

[డాక్టర్ ఆనంద్, లాయర్ చంద్రశేఖర్, మురళీధర్ కూర్చొని వుంటారు. రవికాంత్ అటూ యిటూ తిరుగుతూ ఉంటారు. అనిత బయటి వాకిలివద్ద నిల్చొని బయటికి చూస్తూంటుంది కొన్ని క్షణాలు అలా గడిచాయి]

రవి ॥ అనితా! [అంటూ తిరుగుతున్నవాడు ఆగాడు]

అని . ఏమిటి బావా?

రవి . ఏడీ? అన్నయ్య యింకా రాలేదే,

అని . ఈపాటికి రావాల్సిందే.

రవి . అసలు నువ్వు కల్సుకున్నది అన్నయ్యనేనా?

అని , అదేమిటి బావా! పెదబావను నేను గుర్తించలేననుకున్నావా?

ముర . పొరపాటు అయ్యిందేమోచ్చుగా.

అ . అవును.

చం . పొరపాటు పడటం మానవ సహజమైనది.

అని . కాదు. అతను అక్షరాలా చక్రవర్తి బావే నాకుతెలుసు.

రవి . పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేస్తే, ?

ము . అదే మంచిది.

[రవికాంత్ టెలిఫోను సమీపించి టెలిఫోను ఆపరేటర్‌కు నెంబర్ డయల్ చేశాడు)

రవి . హలో, పోలీస్ స్టేషన్, రవికాంత్ హియర్, ఆఁ, మా అన్నయ్య అక్కడున్నాడా? ఆఁ, ఆఁ, ఓకే, థాంక్యూ. [ఫోన్ పెట్టేశాడు]

అవి . (ఆత్రంగా] ఏమైంది బావా?

రవి . ఇన్‌స్పెక్టర్ రాజారాంగారూ, అన్నయ్య కలిసి ఇక్కడికే బయలుదేరారట,

మా . అయితే మరికాసేపట్లో రావచ్చు.

(బయటునుంచి నాగన్న, భీమన్న వచ్చారు)

నాగ . వస్తున్నారు.

భీమ . వచ్చేస్తున్నారు.

మ . యెవరు?

నాగ : వారే.

భీమ : అక్కగాలా వారే.

అ : యెవరు వారు?

చం : ఇంకెవరు? చక్రవర్తిగారే అయ్యుంటారు ఏమంటా..?

నాగ : ఏమీ అనం.

భీమ : ఏమీ అనలేము.

[బయటునుంచి చక్రవర్తి, రాజారాం వచ్చారు)

చం : గుడ్‌మార్నింగ్ సార్.

శ : గుడ్‌మార్నింగ్

అ : గుడ్‌మార్నింగ్ సార్.

ః : గుడెమార్నింగ్

రవి , అన్నయ్యా, [ఆప్యాయంగా పిల్చాడు]

చ ॥ ఏరా రవి .... ఎలావున్నావ్?
రవి ॥ నాకేమన్నయ్యా .... బాగానే వున్నాను. మరి నువ్వు...?

చ . కవ్విస్తూనే ఉన్నానుగదరా.

ము : బావా, ఈ ఆనంద సమయంలో విందులు, వినోదాలు ఏర్పాటు చేయడానికి, నీకు ఘనంగా స్వాగతంచెప్పి అదృష్టానికి మేము నోచుకోలేక పోయినందుకు చాలా విచారిస్తున్నాం.

చ : అందుకు నేను బాధపడడం లేదు. నాన్నగారి హత్యా వార్త నా హృదయంలో ఆరని ఆవేదనను రగిలించింది. అదే నా హృదయాన్ని క్షోభ పెడుతుంది.

ము : నీకేగాదు బావా, ఆ విచారం అందరిదీను,
చ : (బరువుగా నిట్టూర్చి) బావా,
ము : ఏమిటి బావా?

చ ॥ నాన్నగారి హత్యను గురించి నువ్వేమన్నా చెప్పగలవా?
ము : లేదు బావా!

చ : లాయర్‌గారూ.
చం : యస్ సార్.

చ : గత ఏడెనిమిది సంవత్సరాలుగా మా వ్యాపార వ్యవహారాలు, ఆస్తి వ్యవహారాలు మీరే చూస్తున్నారుగదూ?

చం : అవునుసార్.
చ ॥ ఈమధ్య నాన్నగారేమన్నా వీలునామా వ్రాసారా?

చం ॥ వ్రాసారు.
చ : ఏమని?

చం . తమ యావదాస్తి మీకు రవిబాబుకు సమానంగా సంక్రమించేటట్లు వ్రాశారు.

చ : అందులో అవగాహనం ఏమీలేదు రవిబాబుతో ఏకాంతంగా మాట్లాడాలి. అన్యథా తల్చక మీరంతా బయటికి వెళ్ళండి.

(చంద్రం, అనంత్, మురళీధర్ బయటికెళ్ళారు)

అని . [లోనికి వెళ్ళింది)
రాజా॥ [బయటికి వెళ్ళాడు]

నాగ . సార్! మమ్మల్ని ఉండమంటారా వెళ్ళమంటారా?
భీమ . మనతో ప్రత్యేకంగా చెప్పాలా?
నాగ : రారా
భీమ . పదరా

[నాగన్న భీమన్న బయటికెళ్ళారు)

చ : రవిబాబూ.
రవి . ఏమిటన్నయ్యా?

చ : అనుకోని దుస్సంఘటన జరిగిపోయింది. నాన్నగారు మనకు శాశ్వతంగా దూరమయ్యారు.

రవి . అవునన్నయ్యా, ఆలోటు మనకు తీరనిది.
చ . నాన్నగారు అందరితో సఖ్యంగా మెలిగేవారు కదూ?
రవి ॥ అవును

చ : ఆయన హత్యకు వ్యక్తిగత భేదాలు కారణంకాదు. ఆయన అందర్నీ ప్రేమించేవారు. అయితే నాన్నగారు చనిపోవడానికి బహుశ హత్య చేయబడడానికి ఒకేఒక కారణం కన్పిస్తుంది.

(బయట్నుంచి రాజారాం వచ్చాడు)

రవి ॥ ఏమిటది?

చ : మన ఐశ్వర్యం.

రవి . నాన్నగార్ని హత్య చేసినందువల్ల అస్థి మనకు దక్కుతుందిగాని మరొకరికి ఎలా దక్కుతుంది. ఆయన్ని చంపినందువల్ల ఏమిటి వుపయోగం.

చ . నాన్నను చంపగలిగిన వాడికి మనల్ని చంపడం కష్టం కాదు.

రవి : ఆఁ! మనల్నా?

చ . అవును, మనమీదగూడా హత్యాప్రయత్నం జరపవచ్చు, యేమంటారు ఇన్‌స్పెక్టర్.

రాజా . అవును, నా అనుమానంగూడా అదే.

రవి . మామీద హత్యాప్రయత్నం జరగవచ్చుని మీ ఊహామాత్రమే.

చ . కాదురవీ, నామీద హత్యాప్రయత్నం జరిగింది.

రవి . ఆఁ! నీమీదా?

చ . అవును. అమెరికానుంచి నేను బయలుదేరినవిమానం ప్రేల్చడానికి ప్రయత్నాలు జరిగాయి. ఇన్‌స్పెక్టర్ రాజారాం రానున్న ప్రమాదాన్ని పసిగట్టి విమాన ప్రమాదం జరగకుండా తన సిబ్బందితో రక్షించగలిగారు.

రవి . నిజంగానా?

చ . అవును, కాని ఆ దుండగులు తప్పించుకొని పారిపోయారు.

రవి . ఎంత ప్రమాదం తప్పింది.

చ : ముందుముందు ఇటువంటి ప్రమాదాలు జరిగే సూచనలు కన్పిస్తున్నాయి. నీ ఆత్మరక్షణ నువ్వు చూసుకోవాలి.

రా . పాల్, మీ ఇంటిచుట్టు బందోబస్తు పెట్టించమంటారా?

చ . నోనో, ఆ ప్రయత్నం చేయకండి, హంతకుడు జాగ్రత్తపడతాడు.

రా . అదీ నిజమే.

చ . రవిబాబూ, ఒక రహస్యం.

రవి : ఏమిటన్నయ్యా?

చ , మన భవనంలో సుమారు పదికోట్లరూపాయల విలువగల వజ్రాలు భూస్థాపితం చేయబడి వున్నాయి. ఈ విషయాన్ని నాన్నగారు ఈ మధ్యనే లెటర్‌ద్వారా నాకు తెలియజేశారు అవి మన వంశ పారంపర్యంగా వస్తున్న అమూల్యసంపద.

రవి ; అలాగా.

చ ; అవి మన భవనంలో ఉన్నాయేగాని ఎక్కడున్నాయో నాకుగూడా తెలియదు, నాన్నగారి హత్యకు ఈ వజ్రాలుకూడా ఒక ముఖ్య కారణం కావచ్చు.

రవి : అవునన్నయ్యా, అస్థివిషయం ఎలావున్నా, ఈ వజ్రాలరహస్యం తెలిసిన వాళ్ళెవరో నాన్నగార్ని బెదిరించివుండాలి. నాన్నగారు ఈ రహస్యాన్ని వెల్లడి చేయనందుకు హత్యచేయబడి వుండాలి.

రాజా: అవును, అదొక కారణం కావచ్చు.

చ : ఈ దురాగతాల వెనక ఒక ముఠా వుండివుండాలి.

రాజా. అవును, ఏమయినా మీ జాగ్రత్తలో మీరు ఉండాలి.

రవి : అలాగే యిన్‌స్పెక్టర్

రా : వస్తాను [వెళ్ళిపోయాడు)

చ . రవిబాబూ, ఇవి ఎవర్నీ నమ్మేరోజులు కావు. మన మిత్రులెవరో శత్రువులెవరో గుర్తించటం కష్టం.

రవి . అవునన్నయ్యా

చ : మన కుటుంబరహస్యాలు బయటి కెళ్ళాయంటే మనలో యెవరో ఆ ముఠాతో సహకరిస్తున్నారన్నమాట. పూర్, సరే, వీళ్ళ ఆట కట్టించి మన సంపదను కాపాడుకోవాలి.

రవి : అలాగే అన్నయ్యా.

చ : మవ్వేళ్లు, నన్ను ప్రశాంతంగా ఆలోచించుకోని. నేను చెప్పేసుకో వాలి.

రవి : అలాగే (బయటికి వెళ్ళాడు)

చక్ర : అనితా!

అని : (వస్తూ) పిల్చావా బావా?

చక్ర: లేదు. అరిచాను.

అ : ఎందుకో?

చ : గలగలలాడే గాజుల గందరగోళం చేసే నీ సున్నితమైన హస్తాలతో అరకప్పు కాఫీ అమాంతం తెస్తావని.

అ : ఇప్పటికే ఆలస్యమయింది .... భోజనానికి రా బావా!

చ : ఒద్దు అనితా, కాఫీచాలు.

అ : అలా వీల్లేదు. నీకోసం నేతిగారెలు చేశాను.

చ : నిజంగానా?

అ : అవును బావా!

చ : వంటచేసి మొహాన్కి వేసుకోక పొయ్యావా?

అ : పో బావా!

చ : (అనితను దగ్గరగా లాక్కొని) కోపమొచ్చిందా?

అ : ఎందుకూ?

చ : పరిహాసం చేశానని.

అ : అది మాబావ జన్మహక్కు.

చ : (మరీ దగ్గరగా లాక్కున్నాడు)

అ : ఒదులు బావా.

చ : వదలను.

అ : ఎవరన్నా చూస్తారు.

చ : చూస్తే చూడని.

అ : ఛీ .... సిగ్గులేని మేళం. చూస్తే ఏమనుకుంటారు.

చ : ఏమనుకుంటారు?

అ : పెళ్ళికాక ముందే ఇలా ది తెగించావేమిటా అవి మాటలు ముదుమకుంటారు.

చ : అంతేగదా ఇదే అమెరికాలో అయితే ఏంచేస్తారో తెలుసా?

అ : ఏం చేస్తారు?

చ : గట్టిగా కౌగిలించుకొని ముద్దులు పెట్టుకుంటారు. ఎలాగో చూపించమంటావా?

అ : ఒద్దొద్దు .... ఆ పనిమాత్రం చేయకు.

(అంటూ చక్రవర్తి చేతుల్లోనుంచి తప్పుకొని పాట పాడుతుంది. చక్రవర్తిగూడా పాట పాడతాడు)

(పాట - 8) (అవిత, చక్రవర్తి డ్యూయెట్)

(పాట పూర్తయింది. అవిత చక్రవర్తి బాహువులో చేరుతుంది]

(బయటున్నించి నాగన్న. భీమన్న వచ్చారు. అవిత, చక్రవర్తిని చూచి ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు)

నా : ఒరేయ్ భీమన్నా

భీ : ఏమిట్రా నాగన్నా!

నా : మనసార్ ... ఈ లోకంలో లేరురా.

భీ : అవునురా.

నా : సార్, (బిగ్గరగా అరిచాడు]

(అవిత, చక్రవర్తి ఉలిక్కిపడి దూరమయ్యారు]

చ : మీరా?

నా : మేమె సార్.

అ : వీళ్ళు రాముడి అనుచరులు గదూ?

చ : అవును.

అ : వాళ్ళనెందుకు తీసుకొచ్చావు బావా!

నా ; సార్ తీసుకురాలేదు.

భీ : మేమే వచ్చాం

అ : యెందుకూ?

నా : ఆ విషయం సార్‌ని అడగండి.

వ : అవును అనితా, వీళ్ళు వట్టి అమాయకులు. అగ్గిరాముడి మాయా జాలంలో చిక్కి తమ భవిష్యత్తును పాడుచేసుకుంటున్న దౌర్భాగ్యులు. గౌరవంగా కష్టపడి బతుకుతామన్నారు తీసుకొచ్చాను

నా : అవునండి కష్టపడతాం.

భీ : నీతిగా బ్రతుకుతాం.

అ : మీరా, బ్రతకాల్సిందే...అయినా ముగ్గురు నౌకర్లున్నారు వాళ్ళకే పనిలేదు. ఇంకా వీళ్ళెందుకు నాన్నా?

వ : ఉందనీ, చూడు అనితా. తప్పుచేయడం మానవ సహజం. చేసిన తప్పు తెల్సుకొని మంచి మార్గాన్ని నడవాలనుకోవడం ఉత్తమ లక్షణం. మనిషిమారడానికి అవకాశం ఇవ్వాలేగాని వారిని శిక్షించినందువల్ల ప్రయోజనం లేదు.

నా : అవునండి.

భీ : నిజమండి

వ : నిజానికి వీళ్ళిద్దరూ దొంగలు, మామూలు దొంగలుగాను. అగ్గిరాముడితోపాటు ఎందర్నో కొల్లగొట్టిన బందిపోటు దొంగలు. ఈనాడు తమతప్పు తెల్సుకొని మంచి మనుషులుగా మారడానికి వచ్చేశారు.

నా : అవునండి.

భీ : నిజమండి.

అ : నీ ఇష్టాన్ని కాదనను, పాతఅలవాటు ప్రకారం మనింట్లో వస్తువులు కాజేస్తే......?

నా : మేము డబ్బుతప్ప వస్తువులు ముట్టుకోమండి.
బీ : అవకాశం దొరికితే డబ్బుమాత్రమే కాజేస్తామండి.

అ : విన్నావా బావా.

చ : వాళ్ళమొహం ... అయినా ఇనప్పెట్టెలోనున్న డబ్బు వీళ్ళకెలా అందుతుంది,

నా : ఆ భయం మీకక్కరలేదు.
బీ : మారుతాళాలతో ఇనప్పెట్టెలు తెరవడం మాకువెన్నతోపెట్టినవిద్యండి

అ : మనకొద్దు ... పంపెయ్‌బావా.
చ : పంపితే యెక్కడికెళతారు?

బీ : అవునండి.
నా : నిజమండి.

చ : మీకు వంటపని తెలుసా?
నా : తెలుసండి

బీ : ఇంతకుముందు ఇన్‌స్పెక్టర్ జనరల్‌గారింట్లో వంటపని చేశామండి.

నా : పనిచేసిన నాలుగురోజులలో ముగ్గుర్ని పంపామండి.
అ : పైకేనా?

నా : కాదండి, హోటల్ భోజనానికి.
చ : ఏడ్చారు లెండోయ్.

నా : మేము ఏడ్వలేదండి .... ఏరా నువ్వేమన్నా ఏడ్చావా?
బీ : లేదురా ... నువ్వేడిచావేమోనని నేననుకుంటున్నాను.
చ : ఆవితా!
అ : ఏమిటి బావా?
చ : మనం అలా లాయరీగారి ఇంటికి వెళ్ళొద్దాం రా.
అ : ఇప్పుడా?

శ : అవును? ఆయనతో చాలా విషయాలు మాట్లాడాలి.

ఆ : సరే పద.

[బయటికి వెళ్ళబోయారు. బయట్నుంచి రవికాంత్ ప్రవేశించాడు]

శ . ఎక్కడికన్నయ్యా?

చ : లాయర్ గారింటికి ... అన్నట్టు ... ఇనప్పెట్టె తాళాలు మీ దగ్గరే ఉన్నాయిగదూ.

ర : అవును.

చ . ఇలా ఇవ్వు.

(రవి ఇనప్పెట్టె తాళాలు చక్రవర్తికిచ్చాడు. అవిత, చక్రవర్తి బయటికెళ్ళారు. రవికాంత్ బయటికి వెళ్ళాడు. నాగన్న, భీమన్న లోపలికి వెళ్ళారు)

(కొన్ని క్షణాలు మ్యూజిక్‌తో గడిచాయి. బయట్నుంచి యుడిశేఖర్, చంద్రం, ఆనంద్ వచ్చారు)

ము: (సోఫాలో కూర్చుని సిగరెట్ దమ్ము లాగుతుంటాడు)

(చంద్రం, ఆనంద్ అటూయిటూ తిరుగుతుంటారు)

చం: (ఆగి) నువ్వన్నది అక్షరాలా నిజం. చక్రవర్తి సామాన్యుడుగాడు. అవులిస్తే ప్రేవులు లెక్కపెట్టేరకం.

ఆ : అవును. అతన్ని ఆడించడం మనవల్లగాదు.

చ : అతడే మనల్ని ఆడించగలడు.

ము : అటువంటివాడితో నేస్తం చాలాప్రమాదం అందుకేవాడ్ని తొలగించాలి.

చ : అదే మంచిది.

అ : మనవ్యాపారం నిరాటంకంగా సాగి పోవాలి. ఆస్తి మనం దక్కించు కోవాలంటే వాడ్ని సఫా చేయక తప్పదు.

చ : అవును.

(బయట్నుంచి ముసుగుమనిషి ప్రవేశించాడు)

ము : బాస్ .... మీరా?
చ : గుడ్ మార్నింగ్ బాస్
అ : గుడ్ మార్నింగ్ బాస్

ము : బాస్ .... మీరిలారావడం ప్రమాదం... ఎవరయినా చూస్తే కొంప మునుగుతుంది.
ము : (మురళిని దగ్గరగా రమ్మని సిగ్నల్ ఇచ్చాడు)
మురః (ముసుగుమనిషి దగ్గరగా వచ్చాడు)
ముసు:(మురళిచెవిలో ఏదో చెప్పాడు)
ము : అలాగేబాస్ .... అలాగే చేస్తాను.

(ముసుగుమనిషి బయటికి వెళ్ళిపోయాడు)

చ : ఏమంటున్నారు బాస్?

ము : అనడానికేముంది. రవికాంత్ ను ఎలాగయినా లొంగదీసి అనితతో పెళ్ళి జరిపించాలట. బలరాంను పిలిపించి చక్రవర్తిని అడ్డు తొలగించాలట.

అ : ఇంకా ఆలస్యం దేనికి? ఊఁ ... కానివ్వు.

(మురళీధర్ టెలిఫోను రిసీవర్ ఎత్తి నెంబర్ డయల్ చేశాడు]

ము : (ఫోనులో) హలో! త్రీస్టార్ నైట్ క్లబ్. మిస్టర్ బలరాంకావాలి. ఒకసారి పిలుస్తారా?

బ : (వస్తూ) నేను వచ్చేశాను మురళీధర్.

ము : బలరాం ... నువ్వా ...? [వాడివంక చూచాడు)

బ : వచ్చేశాను. నాతో నీకు అవసరం ఉంటుందని నాకు తెలుసు అందుకే పిలవని పేరంటానికి వచ్చేశాను నీ పరిస్థితులు నాకు తెలుసు. డాక్టర్ చక్రవర్తి అమెరికానుంచి తిరిగివచ్చాడు. నువ్వూ నీబాస్ అతను వస్తున్న విమానాన్ని ధ్వంసం చేయాలని ప్రయత్నించారు. రానున్న ప్రమాదాన్ని గ్రహించిన ఇన్‌స్పెక్టర్ రాజారాం తనసిబ్బందితోదూకి ప్రమాదాన్ని తప్పించాడు అవునా?

ము : ఇదంతా నీకెలాతెలుసు?

బ : బలరాంకు వెయ్యికళ్ళు మురళీధర్.

ము : నీ తెలివి అమోఘం.

బ : చక్రవర్తిని అడ్డు తొలగించడానికి నా అవసరం నీకుంటుందని తెలుసు. అందుకే వచ్చాను. ఏమంటావ్?

ము : తొలగించగలవా?

బ : అదినాకు వెన్నతో పెట్టినవిద్య.

ము : వాడ్ని ఎలాచంపుతావ్?

బల : విజయేంద్రభూపతిని చంపినట్టే.

ము : అంత సులభంగాదు

బల : నాకు అసాధ్యమన్నది లేదు.

ము : నువ్వు పట్టుబడితే?

బల : కలలోని మాట.

ము : ఒకవేళ చక్రవర్తి నిన్నుగుర్తించి పట్టుకుంటే....?

బల : జరగనివని... ఒకవేళ జరిగినా మీ రహస్యాలు బయటికిరావు.

చం : అదీ అలావుండాలి.

అ : పొరపాటునన్నా మా పేర్లు బయటికి రాగూడదు.

ము: ఏమంటావ్?

బిల: మీ రహస్యాలు రహస్యంగానే ఉంచబడతాయి.

ము: వెరీగుడ్, మరి ... నీ ప్రతిఫలం

బిల: ఐదులక్షలు

ము: ఆ(. ఐదులక్షలా?

బిల: అవును ఐదులక్షలు ... ఫైవ్‌లాక్స్

ము: ఇటీజ్ టూమచ్.

బిల: [నవ్వి] కోట్లకొలది ఆస్తి, పదికోట్ల విలువగల వజ్రాలు కొంత గోరేవారు ఐదులక్షలు పారేయడం సముచితం. చక్రవర్తి ప్రాణం విలువ కోట్లసంఖ్యలో వుంది.

ము: ఆల్‌రైట్. పని ఈరాత్రికే జరగాలి.

బిల: చెప్పలేను. ఈరాత్రి? ప్రయత్నం జరుగుతుంది. తప్పితే రేపు చక్రవర్తి తల తెగుతుంది

ము: (పాకెట్‌లోని నోట్లకట్టలు తీసి ఐదుకట్టలు బిలరాంకిస్తూ] అడ్వాన్సు

బిల: ఎంత?

ము: పాతికవేలు. మిగతాది పనిముగిసిన తర్వాత.

బిల: ఓకే.

ము: నువ్వెళ్ళొచ్చు.

బిల: [నవ్వి] ఓకే ... (అంటు పాకెట్‌లోనుండి బ్రాండీ బాటిల్ తీసి త్రాగబోయాడు)

ము: స్టాపిట్.

బిల: (ఆగాడు]

ము: ఆ బాటిల్ కావాలి.

బిల: దీని వెల 12 రూ॥లు

ము: (జేబులోని వందకాగితం తీసియిస్తూ) ఇదిగో తంత

(విశాలం వంక కాగితాన్ని అందుకొని బ్రాందీబాటిల్ మురళీధర్
కిచ్చి బయటికి వెళ్ళిపోయాడు)
[మురళీధర్ బాటిల్ వంక ఒకసారి చూశాడు)

అ : ఈ బ్రాందీబాటిల్ దేనికో?

చ . త్రాగడానికి.

అ : అంతేనా?

ము : కాదు.

చ . మరి?

ము . ఊబిలో రవికాంత్ను బంధించడానికి.

చం
అ . ఆఁ! [కళ్ళు తెరిచాడు]

[మురళీధర్ లోని వాకిలి వద్దనున్న టేబుల్ మీదిగ్లాసులలో బ్రాందీ నింపాడు. బయట్నుంచి రవికాంత్ ప్రవేశించాడు)

ము . [రవిని చూచి నవ్వాడు]

రవి. ఏమిటా నవ్వు? ఎందుకలా నవ్వుతావ్?

ము . నీ దురదృష్టాన్ని చూచి,

రవి. ఏమన్నావ్?

ము , అవును బాబా! మీ అన్నయ్య తిరిగివచ్చాడు ఈ ఆస్తికి సగభాగ
స్తుడివై ఉంటేగూడా మీఅన్నయ్య అధికారంతో దానిన[illegible]

రవి. నేనంటే అన్నయ్యకు ప్రాణం.

ము . అదంతా నటన.

రవి. ఏమన్నావ్?

ము . అవును. తన ఆస్తితోపాటు నీ ఆస్తిమీద గూడా అధికారాన్ని చెలా
యించాలని మీ అన్నయ్య ప్లాను.

రవి. నీకెలా తెలుసు.

ము . (నవ్వి] రవిబాబు అమాయకుడవి, సునాయాసంగా తనను నమ్ము

తాను, ఆ అవకాశాన్ని ఆధారం చేసుకొని నీ ఆస్తినిగూడా తనే దక్కించుకోవాలని ప్లాన్ వేశాడని అనితతో చెప్పడం నా చెవులారా విన్నాను.

రవి, ఆఁ,

ము. నేనేగాదు, లాయర్ చంద్రశేఖర్‌గారు, డాక్టర్ ఆనంద్‌గారు గూడా విన్నారు. ఏమంటే మాట్లాడరేం?

చం : అవును మేము విన్నాం.

ఆ. తమ్ముడ్ని అన్యాయం చేయాలనుకోవటం అన్యాయం.

రవి : ఇదంతా నిజమా?

ము. అబద్ధం చెపితే నాకొచ్చేదేమిటి?

రవి. అన్నయ్య ఇంతటి స్వార్థపరుడా?

చం : కాకుంటే నీకింతటి అన్యాయంచేయ సంకల్పిస్తాడా?

ము : రవిబాబూ. నీమీదున్న అనురాగంకొద్ది మామయ్య తన ఆస్తిలో నీకు వాటా యిచ్చాడు। దాన్ని పోగొట్టుకొని అనామకుడివి కాకు.

రవి ; నమ్మలేక పోతున్నాను,

ము. మీ అన్నయ్యమీద నీకున్న అనురాగం నమ్మనీదని మాకుతెలుసు, పిచ్చివాడా। నీస్వాధీనంలో వున్న ఇనప్పెట్టె తాళాలు తీసుకున్నాడా లేదా?

రవి. తీసుకున్నాడు.

ము. ఎందుకు తీసుకున్నాడంటావ్ .... ఏం? ఆ తాళాలు నీ దగ్గర ఉండకూడదా?

చం : ఉండకూడదనే చక్రవర్తి అభిప్రాయం.

ము. యిప్పటికయినా కళ్ళుతెరు. నీఆస్తిని పంచుకొని దూరంగావెళ్ళిపో.

రవి : వెళతాను. కన్నకొడుకును కాకపోయినా నాన్న నామీదున్న ప్రేమతో ఆస్తిలో సగభాగం వ్రాసిచ్చారు. దాన్ని కాజెయ్యడానికి అన్నయ్యకు హక్కులేదు. ఇప్పుడే తెగతెంపులు చేసుకుంటాను.

ము. భయపడకు: మేమంతా నీ క్షేమాన్ని కోరేవాళ్ళం. మా అండ నీకె ప్పుడూ ఉంటుంది, వస్తాం.

[మురళీధర్, చంద్రం, ఆనంద్ బయటికెళ్ళారు]

రవి. (అటూయిటూ తిరుగుతూ] అన్నయ్యా, నువ్వింతటి స్వార్థపరుడివా నీ కోసం, నీ క్షేమంకోసం అనితమీదున్న ప్రేమను త్రెంచు కున్నాను, తండ్రి తరువాత తండ్రి అంతటివాడివని గౌరవించాను. నా మనసులో దేవుడిగా నిల్పి ఆరాధించాను. అందుకు ప్రతిఫలం ఇదా? వీల్లేదు. ఆస్తిలో నా వాటా నాకు కావాలి. అనిత నా సొంతం కావాలి. దక్కించుకుంటాను, ఆస్తిని, అనితనుదక్కించుకుంటాను నువ్వెలా అడ్డు పడగలవో చూస్తాను.
[అంటూ టేబుల్ మీదున్న బ్రాందీని చూసి అన్నిగ్లాసులూ ఖాళీ చేశాడు. కొద్దిమైకంలో ఉంటాడు]

రవి: అన్నయ్యా.... కాదు, నువ్వు అన్నయ్యవుకాదు. నా శత్రువివి. నా కన్యాయం చేయ సంకల్పించిన నిన్ను సర్వనాశనం చేస్తాను.

[బయట్నుంచి అనిత ప్రవేశించింది)

రవి: అనితా!
అని. ఏమిటి బావా?
రవి. రా అనితా (చెయ్యిపట్టుకున్నాడు)
అని. బావా... ఏమిటిది? [చెయ్యి లాక్కుంది]
రవి. నామనసు నీ కర్థంకాలేదా అనితా. ఐలవ్‌యూ.
అని. నో .... ఐ డోంట్ లవ్యూ.
రవి. వాట్?
అని. యస్.
రవి. అనితా, నన్నెందుకు ప్రేమించలేవు?
అని. పెదబావను ప్రేమించాను గనుక.
రవి. వీల్లేదు, నువ్వు వాడ్ని ప్రేమించడానికి వీల్లేదు.

అని : అది నా ఇష్టం.
రవి. నీ యిష్టంతో నిమిత్తం లేదు.
అని. వదలడానికి నువ్వెవరు?
రవి. నీకు కాబోయే భర్తను.
అని. తాగి మాట్లాడుతున్నావా?
రవి. తాగినా తాగకపోయినా జరిగేది అదే. నీ మెళ్ళో తాళిగట్టి నీ మొగుణ్ణి అవుతాను.
అని. అనిత బలిపశువు గాదు.
రవి. అనితా, నాలో రాక్షసత్వాన్ని రెచ్చగొట్టి లేపకు. మర్యాదగా నన్ను పెళ్ళిచేసుకోడానికి ఒప్పుకో. రేపీపాటికి నీమెడలో తాళికడతాను.
అని. జరగనిపని.
రవి. అంతేనా?
అని. అంతే:
రవి. నన్ను పెళ్ళిచేసుకోడానికి ఒప్పుకోవా?
అని. ఒప్పుకోను.

రవి: సరే, నాకు దక్కని నువ్వు వాడికిగూడా దక్కకూడదు, నన్ను మోసంతో నాశనం చేయజూచిన అనయవంచకుడు నీ భర్త కావడానికి వీలులేదు. రా [అంటు చెయ్యి పట్టుకున్నాడు]

అని. వదులు, వదులు (తప్పించుకో జూస్తుంది]
రవి. పట్టుకున్నది వదలడానికిగాదు నీ అంతు చూడడానికి. నిన్ను లొంగదియ్యడానికి.

అని. [చెయ్యిలాక్కొని] బలవంతం చేస్తావా, పశువా?
రవి. మంచిగా వినకపోతే బలవంతం తప్పదు రా. (అంటూ అనిత రెండుచేతులూపట్టుకొని దగ్గరగా లాక్కోవాలని ప్రయత్నిస్తాడు)
అని, వదులు, రవిబాబు, వదులు, [తప్పించుకో చూస్తుంది]
రవి. హ్హా, హ్హా, హ్హా, హ్హా..
అని. వదులు. బాబా,. నీకు పుణ్యముంటుంది వదులు.

రవి. వదలను: నిన్ను నాదానిగా చేసుకునేవరకూ వదలను. హా,
(అంటూ గుండెలకు హత్తుకోబోయాడు)

అని. [రవి చెయ్యి కొరికింది)

రవి. అబ్బా (అంటూ అనితను వదిలాడు)

అని. [దూరంగా వెళ్ళింది]

రవి. కాటు వేసినంతమాత్రాన కనికరిస్తానని అనుకోకు. (ముందుకు రాబోయాడు)

అని. ఆగు.

రవి. [ఆగాడు)

అని. రావ్, మర్యాదగా నీ మరణప్రాయాన్ని చూసుకో. లేదా సర్వ నాశనమవుతావు.

రవి. శాపంతో శిక్షించక తాపాన్ని చల్లార్చు మరదలా. రా [అంటూ చెయ్యిపట్టుకొని ముందుకు లాగాడు]

(లాగిన ఊపులో అనిత రవి కాంత్ గుండెలమీద వాలింది]

(రవి అనితను రెండుచేతులతో బంధించాడు)

అని. వదులు, దుర్మార్గుడా, వదులు, (తప్పించుకో చూస్తుంది)

రవి. హా, హా, , హా, హా, (వికటంగా నవ్వాడు)

అని, తప్పించుకొని పారిపోబోయి సోఫాలో పడిపోయింది)

రవి. (వికటంగా నవ్వుతూ ఆమెపై ఒరగబోయాడు)

(బయటనుంచి చక్రవర్తి ప్రవేశించాడు)

చ. (కోపంగా) రవీ! (అరిచాడు)

రవి. (ఆగాడు)

అని, (పరుగెత్తుకెళ్ళి చక్రవర్తి వాటేసుకొని ఏడుస్తుంది) బావా.

చ. భయపడకు అనితా... రవీ! ఏమిటిది?

రవి. తెలియడంలేదా. అనితను బలవంతం చేస్తున్నాను.

చ. ఏమన్నావ్ [కోపంగా దగ్గరిగా వచ్చి) ఒరే, ద్రోహా! (చెంప మీద కొట్టాడు)

రవి , (విశ్రాంతిగా ఊపిరి పీలుస్తున్నాడు)

చ . ఛీ దౌర్భాగ్యుడా... మన కుటుంబంలో ఎవరయినా ఇలాంటి పాడు పని చేశారా?

రవి , నేను చేస్తున్నాగా.

చ . షటప్,

రవి . (రెండు చేతులతో నోరు మూసుకున్నాడు]

చ . దుర్మార్గుడా.. తప్పత్రాగి పిషాలో జూదమాడినందుకు బలాత్కారి ప్రావా.. నిన్నేంచేసినా పాపం లేదు. వెళ్లు ... నీ పాడుముఖం నాకు చూపించకు.

రవి . (అలాగే విలపిస్తున్నాడు)

చ . యింకా నిలబడ్డావేం... వెళ్ళు .,

రవి . (మౌనంగా బయటికెళ్ళాడు)

చ : ఛీ .... వీడిలా పాడై పోతున్నాడేమిటి ? అనితా : మనం చెప్పినా ఇలా చేశాడా ?

అ : లేదునాన్నా : ఇలాంటి స్థితిలో మిమ్మల్ని నేనుఎప్పుడూ చూడలేదు

చ : వీడికి వికృతిక బుద్ధులు పెరుగుతున్నాయి. ఎవరో వీణ్ణి కావాలని అవి పెరగనిస్తున్నారు.

అ : అవునునాన్నా :

చ : హ్హాఁ ... ఈ విజయేంద్రభూపతి ముద్దుల కన్నబిడ్డ చక్రవర్తి అర్థమిందాడు. పెంచిన బిడ్డ దురంధాట్లను నావిన కాబోతున్నాడు హ....హ... హ ... హ.... ఇదీ మనమంచికే. త్వరలోనే అనిత మెడలో తాళిబొట్టు అన్నికే సర్వాతికారిని అవుతాను. హ ...హ... హ.... హ— (ఆలోచిస్తూ సోఫాలో నడుమువాల్చి కళ్ళు మూసుకున్నాడు. తెరలో భయంకరమైన మ్యూజిక్ ప్రారంభమయింది.)

(కొన్ని క్షణాలు గడిచాయి. బయటనుంచి నల్లని ముసుగు ధరించిన ఆకారం ప్రవేశించింది. ఆ ఆకారం చేతిలో కత్తి మెరు

స్తూంది ఆ ఆకారం పిల్లిలా చక్రవర్తిని సమీపించి చంప బోయింది. చక్రవర్తి గమనించి ముసుగుమనిషి చెయ్యి పట్టుకొని మెలితిప్పాడు.)

ము : (చేతిలో కత్తి వదిలాడు)

చ : (ముసుగుమనిషి ముఖంపై కొట్టాడు.)

ము : (దూరంగా పడ్డాడు)

చ : (కిందపడిన కత్తి అందుకొని బయటికి అడ్డంగా నిల్చున్నాడు

ము : (లేచి నిల్చున్నాడు)

చ : ఎవర్నువ్వు ?

ము : నీ ప్రాణం తీయవచ్చిన పిశాచ్ని.

చ : భేష్ ! ఉత్తేజితవు

ము : అనుమానమా ?

చ : అందుకే నిరాయుధంగా నిద్రిస్తున్న నన్ను చంప వచ్చావు. ఇది వీర లక్షణమా ?

ము : శత్రువులను తొలగించడమే నా ధ్యేయం.

చ : దానివల్ల ఉపయోగం.

ము : అది లక్ష్యం.

చ : నా ప్రాణం తీయడానికి నియమించబడ్డావన్న మాట.

ము : అవును, కాచుకో.

(అంటూ చక్రవర్తి మీద కలబడ్డాడు. కొన్ని నిముషాలు ఇద్దరిమధ్య ఫైట్ జరిగింది. ముసుగుమనిషి ముఖానికున్న ముసుగు చక్రవర్తి చేతిలోకి వచ్చింది.)

చ : (ముసుగు మనిషి ముఖం చూసి) బలరాం.... నువ్వా !

బ : ఎవరూ ?

చ : నేనే.. నన్ను గుర్తించలా ?

బ : ఆఁ... అగ్గిరాముడు.

చ : అవును బలరాం. అగ్గిరాముడ్ని.

బ : సర్దార్ ! ఏమిటీవేషం ?

చ : ఆస్తి కోసం. అదిసరే... ఇంతకాలం ఏమయ్యావ్... ఇక్కడికి ఎలా వచ్చావ్?

ఐ : అదొక కథ. [illegible]లో ఆ రోజు పోలీసులు మనమీద దాడి చేశారు, మనం తలోదిక్కూ పారిపోయాం. మన రహస్య స్థావరం దగ్గరికి మీకోసం వచ్చాను. అంతకుముందే పోలీసులు మన స్థావరాన్ని ముట్టడించారు. పోలీసుల బారినుండి తప్పించుకునే ప్రయత్నంలో మనం విడిపోయాం. సంవత్సరంపాటు మీకోసం గాలించాను. ఎంత గాలించినా మీజాడ తెలియలేదు. మీరు కన్పిస్తారనే ఆశ గూడా అంతరించింది. అందుకే బొంబాయి రాష్ట్రాన్ని వదిలి ఆంధ్ర రాష్ట్రానికి వచ్చాను. అదిసరే... చక్రవర్తి స్థానంలో మీరు... చక్రవర్తి ఏమయ్యాడు?

చ : స్వర్గంలోనో నరకంలోనో ఉంటాడు.

ఐ : అఁ!

చ : ఆఁ! నేనే చంపేశాను చక్రవర్తినై ఆస్తి కోసం వచ్చాను.

ఐ : అలాగా!

చ : బలరాం... నన్ను చంపమని నిన్నెవరు పంపారు?

ఐ : మురళీధర్.

చ : అయితే అన్నయ్య...

ఐ : అప్పుడు ప్రతిఫలం ఐదు లక్షలిస్తానన్నాడు.

చ : హ్హాఁ అంటే... విజయేంద్ర భూపతిని గూడా వాడే చంపించి ఉంటాడు. (బలరాం ముసుగు పూర్తిగా విప్పి చేతిలో పట్టుకున్నాడు)

ఐ : అవును.

చ : భూపతిని నువ్వే చంపావా?

ఐ : లేదు. భూపతిని చంపమని మురళీధర్ నన్ను నియమించినమాట నిజం. అతన్ని చంపాలని వచ్చాను. నేను వచ్చేసరికి భూపతి హత్య చేయబడి ఉన్నాడు.

చ : ఆఁ!

బ : ఇప్పుడు సర్దార్ ! అడవి శవాన్ని పోస్టుమార్టంకోసం పంపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. చాటుగా చూచి నేను తప్పుకున్నాను.

వ : అలాగా !

బ : అయితే భూపతిని ఎవరుచంపి ఉంటారు ?

వ : ఇంకెవరు ? ఆ మురళీధరే చంపి ఉంటాడు. వాడు చాలాప్రమాదకరమైన వ్యక్తి.

బ : మానకన్నానా ?

వ : కీడెంచి మేలెంచమన్నారు, బలరాం.... అనితను నాభార్యగాచేను కొని ఆస్తి స్వాధీనపర్చుకునేవరకు మత్యు మురళీధర్ అనుచరుడిగానే నటించు.

బ : అలాగే సర్దార్.

(లోపల్నుంచి అనిత వచ్చింది)

అ : బావా ! నువ్వింకా నిద్రపోలేదా... (బలరాంను చూచి) ఇతనెవరూ

వ : నా స్నేహితుడు. నేను అమెరికానుంచి వచ్చానని తెలిసి చూడడానికి వచ్చాడు.

అ : కాఫీ తెస్తాను కూర్చోండి

బ : వద్దు మేడం. రేపు ఎలాగూ మావాడిపార్టీకి ఇవ్వక తప్పదుగా. వస్తానురా చక్రం వెధవా.

అ : అదేమిటి

వ : ఓ... అదా.... ఈ వెధవకు నన్ను వెధవాఅని పిలవడం ఒక వెధవ అలవాటు

బ : వస్తానురా (బయటికి వెళ్ళాడు)

అ : దొరగారికింకా నిద్ర రాలేదా ?

వ : దొరసాని జోల పాటలేదుగా (దగ్గరగా లాక్కున్నాడు)

అ : ఛీ ! వదులు బావా !

చ : వదలను మరదలా.

(అనిత తప్పించుకుని పోతోంది. చక్రవర్తి ఆమె చీరచెంగు పట్టుకున్నారు)

(చక్రవర్తి పాట పాడ్తారు. అనిత అతన్ని అనుసరించింది)

(పాట : 7) (చక్రవర్తి, అనితద్యూయెట్)

(పాట పూర్తయింది అనిత చక్రవర్తి హృదయంపై వాలింది ఇద్దరూ ఏకమై విల్పిపోయారు)

[తెర జారుతుంది]

నాలుగవ రంగం

[అది విజయేంద్ర భూపతి భవనంలో హాలుగది. అలంకరణంతా మొదటిరంగం లోదిగానే ఉంటుంది; మార్పేమీ వుండదు. రేడియోముందు టేబుల్ మీద భూపతి ఫోటో వుంటుంది.]

[తెరలేచింది)

[రవికాంత్ భూపతి ఫోటోముందు నిలబడి విలపిస్తుంటాడు]

రవి : నాన్నా! నీ కన్నబిడ్డను కాకపోయినా ఎంతో ఆప్యాయంగా పెంచావు. ఆస్తిలో భాగమిచ్చావు. నాకు జన్మనిచ్చిన నా తల్లిదండ్రులు కఠిన పాషాణులై పారవేసిన నన్ను ఆప్యాయతతో ఆదరించావు. మనిషిగా తీర్చిదిద్దావు. ప్రేమానురాగాలు రంగరించి పోశావు. నీ ప్రేమకు ప్రతిఫలంగా నీ బిడ్డనే అవమానించావు. అన్నయ్యను నిందించాను. నిజానికి నేనెవర్ని. ఏమో, దిక్కులేని దరిద్రనారాయణుడ్ని. నన్ను క్షమించు నాన్నా. చూశావా నాన్నా. మళ్ళీ నాకిచ్చిన ఆస్తికోసం అన్నయ్య నన్ను మోసం చెయ్యాలనుకుంటున్నాడు. నిజానికి ఈ యావదాస్తి అతనిదేగా. నన్నడిగితే నేను కాదంటానా? అందుకే యావదాస్తి అన్నయ్యకు వదిలి కట్టుబట్టలతో వెళ్ళిపోబోతున్నాను. అన్నయ్యకు నా ముఖాన్ని చూపలేను. నావల్ల ఏదైనా అపరాధం జరిగితే నన్ను క్షమించు నాన్నా.

(లోపల్నుంచి అనిత, చక్రవర్తి వస్తారు)

రవి : వెళ్ళొస్తాను నాన్నా.

చ : ఎక్కడికి?

ర : అన్నయ్యా!

చ : ఎక్కడికెళుతున్నావురా?

ర : నా గమ్యస్థానానికి.

చ : రవీ! నిజంగా వెళుతున్నావా?

ర : అవును.

అ : బాబా!

రవి : అవును అనితా. నాకీ ఇంట్లో స్థానంలేదు.

శ : అలాగని నువ్వనుకుంటున్నావు.

రవి : నిజంగూడా అదే.

శ : ఏమిటా నిజం?

రవి : నేను ఆ రక్తాన్ని పంచుకుపుట్టిన తమ్ముణ్ణి కాదు.

శ : ఆ విషయం నాకు తెలుసు.

రవి : అన్నయ్యా.

అ : అవునురాబాబా. పెదబాబుకు అంతా తెలుసు. రాత్రి పిన్ని మైకం వల్ల జరిగిందేనని తెలుసు.

రవి : అనితా!

శ : అవీ, అనిత నీ కాదాయే పనిన. కాబట్టి నువ్వా మెను రాత్రి అవమానించలేదు, నిన్ను అవమానించినదిషా అలాచేయించింది. అంతే. కాబట్టి నువ్వు అలా ప్రవర్తించవు. ప్రవర్తించలేవు. నిన్ను నతో చెడుమార్గాన పుట్టించాలని అలాచేశాడు.

రవి : అన్నయ్యా!

శ : రక్తం పంచుకొని పుట్టినంతమాత్రాన నా తమ్ముడు కాలేవు. ఒరేయ్. ఏతల్లి తల్లివిఒడిలో పెరిగానో, ఆతల్లి ఒడిలోనే నువ్వూ పెరిగావు. అది చాలురా మనం అన్నదమ్ములమనిపించుకోడానికి.

రవి : అన్నయ్యా (అంటూ శక్తి కాళ్ళమీద పడ్డాడు)

శ : లేరా (లేపాడు)

రవి : నన్ను క్షమించన్నయ్యా ... నిన్ను అపార్థం చేసుకున్నాను.

శ : పొరపాటు మానవత్వంలో సహజం.

రవి : అనితా!

అ : ఏమిటి బాబా?

రవి : చెప్పాడు. మా ఇంటి మనుషులు ఇట్టే లొంగుతారన్నది నిజం. నీ పట్ల నా ప్రవర్తన అతినీచం. నన్ను మన్నించు అనితా.

అ : పశ్చాత్తాపపడితే బావా

చ : రవీ!

రవి : ఏమిటన్నయ్యా!

చ : నువ్వు నాకొక మాటివ్వాలి.

రవి : చెప్పన్నయ్యా. నీమాట పాటించలేకపోతే నా జీవితానికి అర్థంలేదు!

చ : మళ్ళీ ఏనాడూ త్రాగనని మాటివ్వు.

రవి : త్రాగుడువల్ల జరిగే అనర్థాలు ఎలాంటివో నాకు తెలుసన్నయ్యా. కాని — మంచితనాన్ని చూచి ఓర్వలేని దుష్టుల మాటలకు లొంగి ఆ పాడుపని చేశాను. మళ్ళీ జీవితంలో ఏనాడు త్రాగను.

చ : నిజంగానా!

రవి : అవునన్నయ్యా. (చేతిలో చెయ్యివేసి) ఇదిగో ప్రమాణం చేస్తున్నాను.

చ : తమ్ముడూ!

రవి : అన్నయ్యా ... నేనలా బయటకు వెళ్ళొస్తాను.

చ : మంచిది.

రవి : (బయటికెళ్ళాడు)

చ : అనితా.

అ : ఏమిటి బావా?

చ : తమ్ముడు దూరమైపోయాడని బాధపడ్డాను. మన కుటుంబగౌరవం బజారు పాలవుతుందని భావించాను. లక్షలలో నా తమ్ముడు ఒకడు, మా అనుబంధం రామలక్ష్మణుల అనుబంధం.

అ : అవును బావా! చినబాబుకు నువ్వంటే పంచప్రాణాలు.

చ : మరి నీకో?

అ : నాకూ అంతే.

చ : (దగ్గరగా లాక్కొని) నిజంగానా?

అ : అనుమానమా?

చ : నిజంగా నువ్వు స్వార్థపరురాలివి.

అ : బావా!

చ : కాదంటావా? నేను కోటీశ్వరుడినని నన్ను ప్రేమిస్తున్నావు గదూ!

అ : బావా.

చ : నీతండ్రి పుట్టుకతో దరిద్రుడు. నీ వంశంలోని వారందరూ అలా మనుషులు ఒక్కసారిగా అందలమెక్కాలని, ఐశ్వర్యాన్ని అందుకోవాలని నన్ను ప్రేమిస్తున్నావు

అ : బావా! (ఏడుస్తుంది)

చ : ఆహా .... ఎంతబాగా నటిస్తున్నావు అనితా. నువ్విలా సినిమాలలో నటిస్తే ఆ చిత్రాలన్నీ సెంచరీ సృష్టిస్తాయి.

అ : బావా బావా బావా. నిజంగానే నేను నటిస్తున్నాను. నీ ఐశ్వర్యాన్ని అందుకోవాలని ఆశ పడ్తున్నాను. నా దరిద్రాన్ని నిర్మూలించుకోవాలని నీ భార్యను కావాలనుకున్నాను. నా అంతర్యాన్ని అర్థం చేసుకున్నావు. (ఏడుస్తుంది)

చ : అనితా.

అ : అవును బావా. నువ్వన్నది నిజం. అయినా నువ్వెక్కడ? నేనెక్కడ? ఉల్లిపూవు మల్లెపూవు అవుతుందా? వస్తాను (కన్నీళ్ళు తుడుచుకుంటూ లోనికెళ్ళబోయింది]

చ : అనితా!

అ : (ఆగింది)

చ : ఏడుస్తున్నావా?

అ : లేదు. నువ్వన్నమాటలను ఆనందిస్తున్నాను. బావా బావా! నువ్వన్న మాటలకు నామనసు ఆనందంతో మునిగిపోయింది.

చ : అనితా!

అ : వస్తాను [వెళ్ళబోయింది]

చ : (ఆమె చీరకొంగు పట్టుకున్నాడు)

అ : (చక్రవర్తి కళ్ళల్లోకి చూస్తుంది)

చ : (నవ్వి) తమాషాకు అన్నమాటలకు ఏడుస్తున్నావా?

అ : బావా,

చ : నీ మనసు నాకు తెలియదా అనితా, నిన్ను ఉడికించాలని అలా అన్నాను. యింతమాత్రానికే కన్నీరా?

అ : నువ్వుతూ అన్నా యిలాంటిమాటలు హృదయాన్ని గాయపరుస్తాయి బావా!

చ : పిచ్చిదానా. నీ బాధను అర్థం చేసుకున్నాడి ఉంటేనా?

అ : బావా!

చ : ఈ బావ ఏనాటికీ నీతోడు నీడనే కోరుకుంటాను అనితా,

అ : బావా!

చ : అనితా (దగ్గరగా లాక్కున్నాడు]

అ : మళ్ళీ ఎప్పుడూ అలా అనకు బావా. నేనేమైపోతానో.

చ . ఏమైపోతావ్?

అ : చచ్చిపోతాను,

చ : అనితా!

అ : అవును బావా. నువ్వు కాదంటే నాకు మృత్యువే మార్గం.

చ : నిన్ను కాదనేదిలేదు, నువ్వు మృత్యువును కోరుకునేది లేదు.
(అంటూ దగ్గరగా లాక్కున్నాడు అనిత సిగ్గుపడుతుంది)

[చక్రవర్తి పాటపాడతాడు. అనిత అతన్ని అనుసరించింది]
[పాట- 7] [చక్రవర్తి అనిత డ్యూయెట్]
[పాటయిపోయింది. అనిత చక్రవర్తి ఒడిలో వాలిపోయి ఉంది]

చ : అనితా.

అ : వూఁ.

చ : నీ మనసు యేమంటుంది?

అ : ఈ జీవితం ముగిసేవరకూ ఇలాగే నీకౌగిలిలో కరిగిపొమ్మంటుంది

చ : మరి నా మనసేమంటుందో తెలుసా?

అ : యేమంటుంది?

చ : సాధ్యమయినంత త్వరగా నీమెళ్ళో తాళి కట్టమంటుంది.

అ : నేను కాదన్నానా? వద్దన్నానా?

చ : అంటే నేనే ఆలస్యం చేస్తున్నానంటావ్?

అ : అవును.

[విసురుగా వచ్చి ఇన్‌స్పెక్టర్ రాజారాం ప్రవేశించాడు)

చ : కమాన్ యిన్‌స్పెక్టర్.

రా : మీతో ఒక విషయం మాట్లాడాలి.

చ : యేమిటది?

రా : చాలా రహస్యం.

చ : పర్వాలేదు చెప్పండి.

రా : అనాదిగా మీ వంశం పరువు ప్రతిష్ఠలతో గౌరవ మర్యాదలతో విరాజిల్లుతుంది. దాన్ని నామరూపాలు లేకుండా విక్రయిస్తున్నాడు.

చ : ఎవరు?

రా : యింకెవరు? మీ తమ్ముడు రవిబాబు.

చ : ఆఁ!

రా : అవును.

చ : మళ్ళీ త్రాగుడు ప్రారంభించాడా?

రా : అంతవరకే ఆగితే సరిపోయేది. ఇలారండి. [చెవిలో ఏదో చెప్పాడు]

చ : ఆఁ!

రా : అవునండి, తెలియజేయటం నా బాధ్యతగా ఎంచి వచ్చాను.

చ : తమ్ముడు హద్దు దాటిపోయాడు యిన్‌స్పెక్టర్ గారూ.

రా : అవును.

చ : వాడిప్పుడు యెక్కడున్నాడు?

రా : యింకెక్కడుంటాడు. ఉండాల్సిన చోటే. ఆ కొంపలోనే. అక్కడ .... ఆ జల్సాలు.... గానాబజానాలు ... విందులు ... వినోదాలు .... చెప్పలేం.

అ : యేమయింది బావా?

రా . ఏమౌతుంది ఉడుకు రక్తం గదూ. ఏదైనా చేయిస్తుంది.
చ . ఇన్‌స్పెక్టర్ పదండి .... వాడెక్కడున్నాడో నాకు చూపించండి.
రా . కమాన్.

(చక్రవర్తి, రాజారాం బయటికి వెళ్ళారు)

అ . (నిట్టూర్చి కూర్చుంది]

[లోపలనుంచి నాగన్న, భీమన్న వచ్చారు]

అ . వచ్చారా?
నా . వచ్చాం.
భీ . వచ్చేశాం.
అ . ఏమిటో చెప్పండి.
నా . నాకొక సందేహం.
భీ . అదే జబ్బు నాకు గూడా.
నా . ఇవ్వాళేం చేయమంటారు వేపకాయ ఇగురా?
భీ . కుంకుడుకాయల పులుసా?
నా . పందికొక్కు పులుసా?
అ . ఛీ!
నాగ . ఛీ అనకండి. భారతదేశంలో కోట్లాది ప్రజలు అతి ఆప్యాయంగా ఆరగించే పులుసు. ఇచికి నుచికి మారుపేరు.
భీమ . పోనీ నల్లులచారు చేయమంటారా?
అని . ఛి ఛీ.
భీమ . మీరు అలా అనకూడదు. పదిరూపాయలు పారేస్తే కిలో చక్క మాంసం దొరికే ఈ రోజుల్లో వెయ్యిరూపాయలు యిచ్చినా కిలో నల్లులు దొరకడం కష్టం.
నాగ . మీ కోసం ....
భీమ . మీ మీదున్న ప్రేమకోసం.
నాగ . మీ మీదున్న అనురాగం కోసం.
భీమ . మీ ఆరోగ్యం కోసం.

నాగ : నారాయణపురం నల్లులపాలెం నుంచి పదికేజీలు తెప్పించాను.
ప్రత్యేకంగా మీ కోసం.

అని : [కోపంగా] ఛీయ్.

నాగ : [భీమన్న చొక్కా పట్టుకుని] ఏయ్ ఏమిట్రా పక్షి జాగ్రత్తగా పిలు.

భీమ : [నాగన్న చొక్కా పట్టుకుని] పక్షి ఏమిట్రా పక్షి జాగ్రత్తగా పిలు.

నాగ : హూం. [చొక్కా వదిలాడు]

భీమ : హూం. [అంటూ చొక్కా వదిలాడు]

నాగ : చెప్పండి. ఏం చెయ్యమంటారు?

భీమ : మీరు ఊఁ అంటే చాలు రష్యా నుంచి కప్పలు తెప్పించి దాచుకుంటాం.

అని : ఛీ ఛీ ... మీరేం చేయనక్కర్లేదు. క్యారేజి తెప్పించుకుంటాం.

నాగ : మీరు తెప్పించుకుంటారు సరే. మరి మేమేం తినాలి?

అని : ఆ పందికొక్కుల పులుసు ఒకరు నల్లుల చారు ఒకరు తినండి వెళ్ళండి

నాగ : నల్లుల చారు నీకు.

భీమ : పందికొక్కుల పులుసు నీకు.

[ఇద్దరూ లోపలికెళ్ళారు]

అని : అబ్బా, ఇద్దరూ ఇద్దరే. ఖర్మ. దొరికినందుకు చెప్పుకోవాలి.
[అంటూ లోపలికెళ్ళింది]
మెట్లనుంచి బలరాం, చక్రవర్తి వచ్చారు]

బల : ఏది ఏమైనా మిమ్మల్ని చంపాలని ప్లాన్ వేస్తున్నారు సర్దార్.

చక్ర : బలరాం.

బల : సర్దార్.

చక్ర : మీ సర్దార్ పేరేమిటి?

బల : అగ్గిరాముడు.

చక్ర : అగ్గి అంటే నిప్పు. తెల్సిందా. అగ్గిరాముడుతో శత్రుత్వాన్ని కోరుతున్నారంటే నిప్పుతో చెలగాటమాడుతున్నారని తెల్సుకో.

బల : అదికాదు సర్దార్. కీడెంచి మేలెంచడం మంచిదని ....

చక్ర. ఆ సంగతి నాకు తెలుసు, ఈ దుష్టసమూహం అంతా మూక
మలు ఎదురువచ్చినా ఈ అగ్గిరాముడ్ని ఏమీ చెయ్యలేరు.

బల . మీరు జాగ్రత్తగా ఉండండి, వస్తాను.

చక్ర. భయపడకు. నాకొచ్చిన భయం ఏమీలేదు.

బల . వస్తాను .... మళ్ళీ కలుస్తాను [వెళ్ళాడు]

[లోపలనుంచి అవిత సీరియస్‌గా వచ్చింది]

అవి : [కోపంగా చక్రవర్తిని చూస్తుంది]

చక్ర: రా అవితా!

అవి , నోర్ముయ్ .... నిజంచెప్పు ... ఎవరునువ్వు?

చక్ర: అవితా!

అవి . మాట్లాడవే .... చెప్పు .... నువ్వు అగ్గిరాముడివి గదూ!

చక్ర . అవితా!

అవి . చెప్పు, నిజంచెప్పు. నువ్వు అగ్గిరాముడివి గదూ.

చక్ర. కాదు.

అవి . అవును నువ్వు అగ్గిరాముడివే, బలరాంతో నువ్వు చెప్పిందంతా
వినాను.

చక్ర. విన్నావా?

అవి . అవును. యిప్పటికయినా నిజాన్ని ఒప్పుకో.

చక్ర. నిజమే, నేను అగ్గిరాముడ్ని.

అవి , యెందుకొచ్చావు?

చక్ర: ఆస్తికోసం, పదికోట్లరూపాయలు విలువగల వజ్రాంకోసం నీ
ప్రేమకోసం.

అవి . నోర్ముయ్. వాటిని పొందడం అతి సులభమనుకున్నావా?

చక్ర . పొందుతాను.

అవి . నీ తరంగాదు.

చక్ర. చూస్తుంటు, నీకే తెలుస్తుంది.
అవి. మా నాన ఎక్కడ?
చక్ర. పరలోకంలో రెస్ట్ తీసుకుంటున్నాడు.
అవి. ఆఁ! మ.... మ.... మా నాన్నను చంపేశావా?
చక్ర. అవును.
అవి. నాన్నా! [ఏడుస్తుంది]

చక్ర. చచ్చిపోయిన వాడికోసం ఏడ్చి ఏం లాభం. బ్రతికున్న వాడ్ని నీకోసం వేసున్నాను, రా, భార్యాభర్తలమై మరో లోకంలో తేలిపోదాం [చెయ్యి పట్టుకున్నాడు]

అవి. ఛీ (చెయ్యిలాక్కొని) కిరాతకుడా! మా నాన నీకేమపకారం చేశాడని. చంపావు.

చక్ర. ఆస్థికోసం తొలగించక తప్పలేదు.
అవి. నిన్ను, నిన్ను, (తెలివిని సమీపించి టెలిఫోను రిసీవర్ ఎత్తి నెంబర్ డయల్ చేసింది) హాలో, పోలీస్ స్టేషన్, నేను అనితను మాట్లాడుతున్నాను. మా నాన హత్య చేయబడ్డాడు. అప్పన చేసింది చక్రవర్తి బావే. మీరు త్వరగా రావాలి.

చక్ర. వస్తున్నాడా యిన్స్పెక్టర్.
అవి. వస్తున్నాడు. నీ అంతు చూస్తాడు.
చక్ర (వికటంగా నవ్వుతాడు)
అవి. నవ్వు. యింకా బిగ్గరగా నవ్వు. దుర్మార్గుడా, మా నాన్నను చంపిన. పాపం ఊరికే పోదు, సర్వనాశనం అవుతావు.
చక్ర. [మళ్ళీ నవ్వాడు]
అవి. (ఏడుస్తూ) నాన్నా! [సోఫాలో కూలబడింది]
[బయట్నుంచి రాజారాం వచ్చాడు]
అవి. రండి ఇన్స్పెక్టర్, వీడే.. మా నాన్నను చంపిన హంతకుడు వీడే.
రా. [నిర్ఘాంతపోయి] ఆఁ!

అవి . వీడ్ని అరెస్టు చేయండి.

రా . చక్రవర్తిగారూ, యేమిటిది?

చక్ర. మన్నించండి యిన్‌స్పెక్టర్. కొద్ది రోజులుగా మా అనిత ఆరోగ్యం బాగుండడం లేదు. మతి స్థిమితంగా ఉండడం లేదు యేదో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతుంది.

అవి : ఆc, నయవంచకుడా?

చక్ర. చూశారా! ఆ చూపు చూడండి యివి పిచ్చిలక్షణాలు.

అవి . ఆc! (కోపంతో ముందుకొచ్చింది)

చక్ర. అనితా, శాంతించు.

రా . యేదనా స్పెషలిస్టుకు చూపించకపోయారు.

చక్ర. నేనూ అదే అనుకుంటున్నాను.

అవి : ఎంత నాటకమాడుతున్నావురా నయవంచకుడా. యిన్‌స్పెక్టర్ వాడ్ని నమ్మకండి. వీడు మా బావగాడు. వీడు అగ్గిరాముడు

రా . ఆc! అగ్గిరాముడా?

అవి . అవును. బందిపోటు అగ్గిరాముడు వీడే.

చక్ర. చూశారా చూశారా ఆ ఉన్మాదం. నేను అగ్గిరాముణ్ణా?

రా . అదేమిటి అనితాదేవిగారూ! బందిపోటు దొంగ అగ్గిరాముడు ప్రస్తుతం మా కస్టడీలో ఉన్నాడు.

అవి . ఆc!

రా . అవునండి.

అవి . అబద్ధం, మీరిద్దరూ ఏకమై నాటకమాడుతున్నారు. వీడుఅగ్గిరాముడే

రా . అనితాదేవిగారూ! మా దేశభక్తిని శంకిస్తున్నారు.

అవి : కాదు, నిజం చెప్తున్నాను. మీరిద్దరూ ఒకటే.

చక్ర. నాగన్నా, భీమన్నా (పిలిచాడు)
(యిద్దరూ పరుగెత్తుకొచ్చారు)

నాగ : వస్తాం.
భీమ : వచ్చేశాం.
చక్ర : అనితను లోపలికి లాక్కెళ్ళండి, పిచ్చిముదిరినట్టుగా వుంది.
నాగ : అమ్మో పిచ్చి
భీమ : పట్టుకోరా.
నాగ : కరుస్తుందేమోరా,

చక్ర : ఊఁ. లాక్కెళ్ళండి.
నాగ : (అనిత చెయ్యి పట్టుకున్నాడు)
అని : (నాగన్న చెంపమీద కొట్టింది)
నాగ : అమ్మో (చెంప పట్టుకున్నాడు)
భీమ : చచ్చువెధవా. ఆడదానిచేతిలో దెబ్బ తింటావా? నువ్వూ మీసమున్న మగాడివేనా? తప్పుకో.

నాగ : (తప్పుకున్నాడు]
భీమ : (అనిత చెయ్యి పట్టుకున్నాడు)
అని : (భీమన్న చెంపమీద కొట్టింది)
భీమ : అమ్మో [చెంప పట్టుకున్నాడు)
నాగ : బయలుదేరాడు మీసమున్న మగాడు. ఛీ ఛీ
చక్ర : ఊఁ. లాక్కెళ్ళండి,
నాగన్న, భీమన్న అనిత చెరోరెక్క పట్టుకొని లోపలికి లాక్కెళుతుంటారు)

అని : ఓరేయ్ .... అగ్గిరాముడు .... నీ పాపం పండింది .... నువ్వు సుఖంగా బ్రతకలేవు.

[అనితను లాక్కెళ్ళారు లోపలికి]

రా : అమావాస్య దగ్గరికొస్తూంది గదూ. పిచ్చి ముదిరినట్టుగా వుంది.
చక్ర : సారీ ఇన్‌స్పెక్టర్. పిచ్చిలో మీకు శ్రమకలిగించింది మన్నించండి
రా : పర్వాలేదు. ఏదయినా మంచి స్పెషలిస్ట్‌కు చూపించండి.

చక్ర . అలాగే.

రా : వస్తాను [బయటికెళ్ళాడు]

చక్ర : (వికటంగా నవ్వి) పాపం, పిచ్చి అవిత! ఈ అగ్గిరాముడ్నే యెదిరించాలనుకుంటున్నావా? నీ ప్రయత్నం కొండతో ఢీకొనడం. హా ... హా ... హా ... హా ... హా...

[నాగన్న, భీమన్న లోపల్నుంచి వచ్చారు]

నాగ : హా, హా, హా, హా,

భీమ : హా, హా, హా, హా,

చక్ర : రేయ్. ఎందుకురా అలా నవ్వుతున్నారు?

నాగ : మీరు నవ్వుతున్నారని.

భీమ : అంతే.

చక్ర : అవితను యేం చేశారు?

నాగ : లోపల కట్టిపడేశాం.

చక్ర : వెరీగుడ్ .... రండి. మీతో పనివుంది. [బయటికి నడిచాడు]

నాగ : పదరా.

భీమ : పదపదరా.

(యిద్దరూ బయటికి వెళ్ళారు]

(లోపల్నుంచి అవిత చేతికున్న కట్లు విప్పదీసుకుంటూ వచ్చింది)

అవి : దుర్మార్గుడా ... నీ ఆట కట్టిస్తాను.

[టెలిఫోను సమీపించి రిసీవర్ ఎత్తి నెంబర్ డయల్ చేసింది]

అవి : (ఫోనులో) హలో. విజయేంద్ర ఇండస్ట్రియల్ ఎస్టేట్... నేను అవితను మాట్లాడుతున్నాను. అన్నయ్యా. నువ్వేనా. ఘోరం జరిగిపోయిందన్నయ్యా. అనుకోని ఘోరం జరిగింది. నువ్వెంటనే బయలుదేరిరా. త్వరగా రావాలి. (రిసీవర్ పెట్టేసింది]

అవి : అగ్గిరాముడా .. నీ అంతుచూస్తాను. [అంటూ ఆవేశంగా అటు యిటు తిరుగుతూ ఉంటుంది)

[బయట్నుంచి రవికాంత్ వచ్చాడు]

రవి : [అనితను చూచి] అనితా!

అని : [ఆగి రవివంక చూసింది]

రవి : ఏమిటలా ఉన్నావ్?

అని : ద్రోహం, వంచన, దగా, మోసం.

రవి : మోసమా? , ఏమయింది?

అని : బావా నిజం చెప్పు. నువ్వు నన్ను ప్రేమిస్తున్నావు గదూ.

రవి : అవును.

అని : నన్నే పెళ్ళిచేసుకోవాలని నీ మనసులో ఉందిగదూ.

రవి : అవును.

అని : చేసుకుంటాను. నిన్నే పెళ్ళిచేసుకుంటాను.

రవి : [విభ్రాంతిపోయి] ఆ!

అని : అవును బావా. మనస్ఫూర్తిగా నేను నిన్నే పెళ్ళి చేసుకుంటాను.

రవి : అనితా. నీకేమన్నా మతిపోయిందా?

అని . లేదు.

రవి . కాకుంటే ఏమిటి నువ్వు అనేది? అన్నయ్యను ప్రేమించావు. మనసారా ఆరాధించావు. అన్నయ్యే దైవంగా నీ మనసులో నిలుపుకున్నావ్. యిప్పుడు యిలా మనసు మార్చుకుంటావా?

అని . బావా!

రవి . నువ్వు మనసు మార్చుకున్నా నేను మార్చుకోలేదు. అన్నయ్యకు ద్రోహంచేసి భాతృద్రోహిని కాలేను. నన్ను మన్నించు.

అని . అన్నయ్యా, యింకెక్కడి అన్నయ్య

రవి . ఏమిటనితా, ఏమయింది?

అని . పెదబావ చచ్చిపోయాడు.

రవి . [భయం, ఆశ్చర్య మిశ్రమయిన స్వరంతో) ఆ! అన్నయ్య చచ్చిపోయాడా?

అవి : హత్య చేయబడ్డాడు.

రవి : అవితా, ఏమిటి నువ్వనేది?

అవి : నిజం బావా! బావ అమెరికా నుండి రావడంతోనే మృత్యువాత పడ్డాడు. బావ యింటికి రానేలేదు.

రవి : ఏమిటి నువ్వు మాట్లాడేది, నీ మాటలు వింటుంటే నాకు మతి పోతుంది, అవితా! యేమిటిది?

అవి : అవును బావా.

రవి : మరి, యింటికివచ్చింది అన్నయ్య కాదా?

అవి : కాదు.

రవి : యేమన్నావ్ .... అతనెవరు?

అవి : వాడే .... పెదబావ రూపంలోనున్న అగ్గిరాముడు.

రవి : అగ్గిరాముడా!

అవి : అవును

రవి : బందిపోటు దొంగా?

అవి : అవును. వాడే పెదబావను చంపి, బావలా నటిస్తున్నాడు.

రవి : యిదంతా నీ కెలా తెలుసు?

అవి : వాడి అనుచరుడితో మాట్లాడటం నా చెవులారా విన్నాను.

రవి : యెంతటి నయవంచన.

అవి : బావా! వాడ్ని ప్రాణాలతో వదలగూడదు.

(బయటున్నుంచి మురళీధర్, చంద్రం, ఆనంద్ వస్తారు]

ముర: యెవర్నమ్మా?

అవి : వాడ్నే...బావగానటిస్తూ మనందరినిమోసంచేస్తున్న అగ్గిరాముడ్ని.

ముర: ఆ! అగ్గిరాముడా?

ఆనం: అగ్గిరాముడా?

చం : అగ్గిరాముడా?

అవి : అవునన్నయ్యా. పెదబావను హత్యచేసి ఆస్తికోసం తను మా బావగా యీ యింట్లో ప్రవేశించాడు.

ముర. నిజమా?
రవి : అవును.
మురి: పాపం అగ్గిరాముడా?
అని : అవును.
రవి : బావా! వెంటనే పోలీసులకు ఫోన్ చెయ్యి.
అని : లాభంలేదు. నిజం చెప్పినా యీ పోలీసులు నమ్మడంలేదు.
రవి : మరెలా?
ముర: ఇంక మనకు ఒకటే మార్గం. వాళ్ళ పని చెయ్యాలి.
రవి : [illegible]
ముర: చెప్పకతప్పదు రవిబాబు లేకుంటే మనందర్ని హత్యచేస్తారు
రవి : ఆఁ!
ముర: అనితా. దీనికి నువ్వే పునాది వేయాలి.
అని : అంటే?
ముర: అతన్ని నమ్మించి విషం త్రాగించాలి.
అని : త్రాగిస్తాను. బావనుచంపిన ఆ కిరాతకుడ్ని నామరూపాలు
లేకుండా నాశనం చేస్తాను.

ముర: హుఁ. మీరంతా నాతోరండి.
(మురళీధర్, చంద్రం, రవికాంత్, ఆనంద్ బయటికెళ్ళారు)
అని. బావా, (ఏడుస్తూ [illegible]) బావా, ఇంతటితోనే నీ
ఆయువు తీరిపోయిందని అనుకోలేదు. మనజీవిత భవిష్యత్తును
గురించి ఎన్నెన్నో కలలుగన్నాము. అన్నీ నాశనమయ్యాయి
బావా [యేడుస్తుంది]
[అనిత ఏడుస్తూ పాట పాడుతుంది]
(పాట - 8) (అనిత సారోసాంగ్)
[పాట పూర్తయిందో లేదో మురళీధర్ ప్రవేశిస్తాడు,
అనిత చేతిలో పాయిజన్ సీసావుంది]
ముర. అనితా!

అవి. అన్నయ్యా! (కౌగిలించుకుని ఏడుస్తుంది)

ముర. ఏడవకమ్మా ... నీ బాధ నాకు తెలుసు, కాని మనకిక లేదు. గతించిన దానికి ఏడ్వటం వ్యర్థ ప్రయాసం. జరగాల్సిన దాన్ని గురించి ఆలోచించాలి.

అవి. అదే, ఆ కసాయివాడి ప్రాణం తీయడమే జరగాలి. వాడు గిలగిలా తన్నుకోవడం నా కళ్ళారా చూడాలి.

ముర. అందుకే దీన్ని తెచ్చాను [సీసా చూపిస్తాడు]

అవి. యేమిటిది?

ముర. విషం.

అవి. (బాటిల్ తీసుకుంది)

ముర. యెలాగయినా యీ విషాన్ని వాడిచేత నువ్వే త్రాగించాలి,

అవి. త్రాగిస్తాను. వాడి ప్రాణం తీస్తాను.

ముర. జాగ్రత్తసుమా!

అవి. నాప్రాణంపోయినా భయంలేదు వాడిప్రాణంతీయడమే నాకుకావాలి

ముర. మేము బయటే ఉంటాము

అవి. సరే,

(మురళి బయటికివెళ్ళాక అవిత బాటిల్‌వంక క్రూరంగాచూస్తుంది)

అవి. బావా! నిన్ను చంపిన ఆ దుర్మార్గుణ్ణి నీ దగ్గరకే పంపబోతున్నాను. (సీసా జాకెట్లో దాచిపెడుతుంది)

(కొన్ని క్షణాల అనంతరం బయటనుంచి చక్రవర్తి ప్రవేశించాడు)

చక్ర. ఓ .... కుమారి అవితాదేవిగారా! ఏమిటలా ఉన్నారు? బహుశా స్వర్గవాసి మీ బావగారు గుర్తుకువచ్చారా?

అవి. అవును,

చక్ర. చూడు అవితా! ధర్మదేవత ప్రస్తుతం నా పక్షాన ఉండి నేను అనుకున్నది జరుగుతుంది. చనిపోయిన మీ బావకోసం తాపత్రయపడటం అనవసరం. ప్రార్థిస్తున్న నన్ను వరించి నీ జీవితాన్ని సార్థకం చేసుకో.

అని , నేనూ అదే ఆలోచిస్తున్నాను.

చక్ర. యేమని?

అని . ధర్మం నీ పక్షాన వుంది. ఆస్తియావత్తు నీపరం కాబోతుంది, కోరి కోరి ఇంతటి ఆస్తి నీ ఒక్కడికే సంక్రమించడం నా కిష్టంలేదు.

చక్ర , అందుకని?

అని . అందుకని....

చక్ర . ఏం చెయ్యాలనుకుంటున్నావు?

అని , నిన్ను పెళ్ళాడి యావదాస్తికి అధికారిణి కావాలనుకుంటున్నాను

చక్ర , అందుకు నా కభ్యంతరం లేదు

అని : ఆస్తి నీ హస్తగతం కాగానే సగం నాపేర వ్రాయాలి.

చక్ర . వ్రాస్తాను.

అని . అలాగయితే నిన్ను పెళ్ళి చేసుకుంటాను.

చక్ర . కలుపు చెయ్యి.

అని : (చెయ్యి కలిపింది)

చక్ర . [చెయ్యి పట్టుకొని దగ్గరగా లాక్కున్నాడు]

అని : రామూ,

చక్ర : అనితా

[అనిత ఉత్సాహంగా పాటపాడుతుంది. చక్రవర్తిగూడా పాడ్తాడు]

(పాట - 8) [అనిత, చక్రవర్తి డ్యూయెట్]

(పాట పూర్తయింది. అనిత చక్రవర్తిచేతులలో ఇమిడిపోయింది)

అని : (తప్పించుకొని) వస్తాను.

చక్ర : యెక్కడికి?

అని : కాఫీ తెస్తాను.

చక్ర : త్వరగా రావాలి.

అని : ఒక్క క్షణం (లోపికెళ్ళింది)

చక్రవర్తి సోఫాలో కూర్చుని సిగరెట్ ముట్టించాడు లోపలినుంచి అనిత కాఫీకప్పుతో వచ్చింది)

అని : కాఫీ (అంటూ చక్రవర్తికిచ్చింది)

(కప్పులో కాఫీ సాసర్లో సగంపోసాడు చక్రవర్తి)

చక్ర : పిష్టీ పిష్టీ (యువ్వపోయాడు)

అని : [ఉలిక్కిపడి) ఉహూఁ ... నాకొద్దు.

చక్ర : అలా వీల్లేదు. అమృతమైనా విషమైనా చెరిసగం త్రాగినప్పుడే మన ప్రేమకు పరమార్థం ఊఁ తీసుకో.

అని : నాకొద్దు. నేనింతకు ముందే త్రాగాను.

చక్ర : పర్వాలేదు. నాచేతితో త్రాగిస్తాను.

అని : ఒద్దు రామూ, నేను త్రాగను,

చక్ర : అయితేనాకూవద్దు, [కప్పు సాసర్ టేబిల్ మీదుంచి లోనికెళ్లాడు]

అని : (వాకిలివంక చూస్తూ) తాగుతాను రామూ: మాటాన పోయిన తర్వాత నేనున్నా లేకున్నా ఒకటే త్రాగుతాను. నేను చచ్చిపోయినా పర్వాలేదు. కాని– నువ్వు బ్రతికుండడానికి వీల్లేదు.

(లోపలినుంచి చక్రవర్తి వచ్చాడు)

అని : రామూ.

చక్ర : ఊఁ.

అని : (టేబుల్ మీదున్న సాసర్ తెచ్చి చక్రవర్తికిస్తూ] ఊఁ.. తీసుకో.

చక్ర : మరి నువ్వూ ....

అని : తీసుకుంటాను. (సాసర్ చక్రవర్తికిచ్చింది)

చక్ర : (సాసర్‌లోని కాఫీత్రాగి సాసర్ క్రింద పెట్టాడు)

అని : [కప్పు చేతిలోనికి తీసుకుంది]

చక్ర : ఊఁ .... త్రాగు.

అని : త్రాగను. అగ్గిరాముడూ,(సీరియస్‌గా మారి)త్రాగను (కప్పులోని

కాఫీ (క్రిందపోసి) అగ్గిపాముసా, మళ్ళీ (క్రాగి)రేమ బోరలపా

చక్ర . కాఫీ.

అవి . కాదు. కాపీలో మిళితమైన కాలకూట విషం.

చక్ర . ఆఁ.

అవి . అవును, దుర్మార్గుడా! మా బావను చంపిన మనిషి బ్రతకకూడదు.
(చక్రవర్తి గుండెల్లో బాధతో మెలితిరుగుతుంటాడు)

చక్ర . అమ్మా! [బాధపడతాడు]

అవి . ఏం? మా బావకూడా యిలాగే బాధపడి మరణించాడు కదూ?

చక్ర . అమ్మా ... నమ్మించకి ... నమ్మించి మోసంతో నన్ను చంపా లనుకుంటావా, విష్ప్రుబ్రతుకవివ్వను. (అవితనుపట్టుకోబోయాడు)

అవి . [దూరంగా వెళ్ళింది]

చక్ర . [నిలబడలేక పడిపోయి బాధపడుతుంటాడు]

అవి . (అతనివంక చూస్తుంటుంది)

చక్ర . [క్రిందపడి బాధతో పొర్లాడుతూ] అమ్మా .... అమ్మా .... అ..
(ప్రాణం విడిచాడు)

అవి . పీడా విరగడయింది.
[బయటనుంచి మురళి, చంద్రం, రవికాంత్, ఆనంద్ వస్తారు)

రవి . ఆఁ! (భయంగా] చంపేశావా అనితా?

అవి . చచ్చిపోయాడు.

రవి . వెరీగుడ్, ఆ శవాన్ని పట్టండి, రహస్యంగా కారులో తీసుకెళ్ళి ఊబిలో పారవేద్దాం.

ఆనం. అవును

చం . పట్టండి,
[మురళి, చంద్రం, ఆనంద్ చక్రవర్తిశవాన్ని బయటికి మోసుకుని వెనుకగా రవిగూడా వెళ్ళారు]

అవి . (విరగబడి నవ్వుతుంది)
[ఆ నవ్వు విషాదంగా మారి యేడుస్తుంది]

అవి . బావా! (అంటూ ఏడుస్తూ సోఫాలో కూలబడింది)

ఐదవ రంగం

(అది విజయేంద్రభూపతిగారి భవనంలో హాలుగది. అలంకరణంతా మొదటిరంగం మాదిరిగానే ఉంటుంది. మార్పేమీ ఉండదు)

(తెర లేచింది)

[అనిత సోఫానానుకొని క్రిందకూర్చొని ఏడుస్తూ వుంటుంది. ఏడుస్తూ తన బావ చక్రవర్తిని తల్చుకుంటూ పాట పాడుతుంది]

(పాట - 10) (అనిత సాడ్ సాంగ్)

(పాట పూర్తయింది బయటనుంచి బలరాం వచ్చాడు]

బల, చక్రవర్తీ .... ఒరేయ్ చక్రవర్తి [పిల్చాడు]

అని. వచ్చావా ... రా ... నరహంతకా ... నీ కపటనాటకం బట్టబయలైంది. అందుకే వాడ్ని నీ అనుచరుణ్ని ... ఆ అగ్గిరాముడ్ని కామరూపాలు లేకుండా చేశాను.

బల. ఏమన్నావ్? అగ్గిరాముడ్ని కామరూపాల్లేకుండా చేశావా?

అని: అవును, [బయటనుంచి రాజారాం వచ్చాడు]

బల. ఏం చేశావు అతన్ని?

అని. కాలకూట విషాన్ని త్రాగించి వాడి ప్రాణం తీశాను.

బల / రాజా : ఆఁ! [నిర్ఘాంతపోయారు]

అని: అవును ఆ దయా దాక్షిణ్యాలులేని కఠిన పాషాణహృదయుడు మా బావను హత్యచేశాడు. అందుకు ప్రతీకారంగా విషమిచ్చి ప్రాణం తీశాను.

రాజా: అవితా! యెంతపని చేశావ్.

అవి: కావాలనే చేశాను ఇన్స్పెక్టర్. ప్రభుత్వం నన్ను శిక్షిస్తుందని తెలుసు ఉరికంబం ఎక్కిస్తుందని తెలుసు నా ప్రాణం తీస్తుందనీ కూడా తెలుసు. అయినా మా బావలేని ఒంటరి జీవితం నాకు నిష్ప్రయోజనం. అందుకే నేనూ మా బావదగ్గరకే వెళ్లాలనుకున్నాను.

బల: అవితా.

అవి: అవును. వెళ్తూ పగ సాధించాలనుకున్నాను... సాధించాను. అగ్గిరాముణ్ణి అంతంచేశాను. ఇన్స్పెక్టర్ రండి...నన్ను అరెస్టుచేయండి

రా: ఎంతపని చేశావు అవితా.

బల: చివరికి నీ వ్రేలితో నీకన్నే పొడుచుకున్నావు.

అవి: యేమన్నావు?

బల: తొందరపాటుతో నీ భవిష్యత్తునే సర్వనాశనం చేసుకున్నావు.

అవి: కాదు. నా పగ చల్లార్చుకున్నాను.

రా: యెలా?

అవి: మా బావను చంపిన అగ్గిరాముణ్ణి అంతంచేసి.

బల: కాదు, నువ్వు విషమిచ్చి చంపింది అగ్గిరాముణ్ణి గాదు

అవి: మరెవరిని?

రా: మీ బావనే.

అవి: ఆఁ మా బావనా? ఏమిటి మీరంటున్నది?

బల: అవునమ్మా. అగ్గిరాముడిలా నటిస్తున్నది ఎవరో గాదు. మీ బావ చక్రవర్తి.

అవి: ఆఁ! బలరాం నువ్వు .. నువ్వుగూడా నాటకమాడి నన్ను నమ్మించాలనుకుంటున్నావా? నువ్వు అగ్గిరాముడి తొత్తువి.

రాజా: అవితా, ఏమిటా మాటలు?

అవి: అవును ఇన్స్పెక్టర్. ఈ బలరాం అగ్గిరాముడి అనుచరుడు.

రాజా: కాదు వీరు సి. ఐ. డి. ఇన్స్పెక్టర్ బలరాం.

అని : ఆ!

రాజా: అవును అనితా. కొందరు దుండగులు దొంగనోట్లు ముద్రించి చెలామణి చేస్తున్నారని తెలిసి, ప్రభుత్వం వీరిని పరిశోధనకు నియమించింది.

బల. వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి. దొంగను దొంగగానే పట్టుకోవాలి అందుకనే దొంగగా, హంతకుడిగా వేషం మార్చి కార్యరంగంలోకి దూకాను.

రాజా. ఇంతలో మీ మామయ్య హత్య చేయబడ్డారు. మీ బావ అమెరికా నుండి వచ్చారు.

బల. ఆయనకెటువంటి ప్రమాదం జరగకుండా అగ్గిరాముడిగా మార్చి పరిశోధన కోసం నాటకమాడాం. ఇంతలో నువ్వు మీ బావే అగ్గిరాముడని తెలియక ప్రాణం తీశావు.

అని : ఆ! బావా [ఏడుస్తూ] నేను చంపింది మా బావనా? ఇన్‌స్పెక్టర్ ఇది నిజమా? నేనెంత పాపిష్టిదాన్ని. చేజేతులా బావను చంపాను. మా బావను చంపాను. (ఏడుస్తుంది]

రాజా. నువ్వింతటి సాహసానికి పూనుకుంటావనుకోలేదు అనితా.

అని. బావా. [ఏడుస్తుంది] ఎవరికోసం ఆరుసంవత్సరాలుగా కలలు గంటూ బ్రతికానో, ఎవరికోసం క్షణమొకయుగంగా గడిపానో ఎవరికోసం నా జీవితం అంకితమనుకున్నానో ఆ బావనే ఈ చేతులతో విషమిచ్చి చంపాను. బావా [ఏడుస్తుంది]

బల. ఇన్‌స్పెక్టర్.

రాజా, యస్ సార్.

బల, మన ప్లానంతా తారుమారయింది.

రాజా. అవును సార్.

బల . చక్రవర్తిని కావాలని యిన్ని ప్రయత్నాలు చేసిగూడా కాపాడలేక పోయాం. ఇది మన డిపార్టుమెంట్‌కే తీరని అవమానం,

రాజా. అది మన దురదృష్టం సార్.

అని . కాదు, దురదృష్టవంతురాలిని నేను. అందిన అదృష్టాన్ని కాలతో తన్నుకున్న నిర్భాగ్యురాలిని నేను [ఏడుస్తుంది)
బయట్నుంచి కానిస్టేబుల్ యూనిఫాంలో నాగన్న, భీమన్న వచ్చారు]

నాగ . సార్ సార్.

రాజా. యేమిటోయ్?

భీమ . రహస్యం సార్.

బల . యేమిటది?

నాగ . చెవిలో రహస్యం సార్. [అంటూ బలరాం చెవిలో ఏదో చెప్పాడు)

భీమ . (రాజారాం చెవిలో చెప్పాడు]

బల
రాజా : [ఇద్దరూ ఒక్కసారిగా] అఁ! నిజంగానా?

భీమ
నాగ . (ఒక్కసారిగా] అవునుసార్

బల . కమాన్ [అంటూ గబగబా బయటికి నడిచాడు]

[నాగన్న, భీమన్న, రాజారాం అతన్ని అనుసరించారు)

అని . బాధా ఏడుస్తూ కూలబడింది)

[బయటున్నుంచి మురళీధర్, ఆనంద్, చంద్రశేఖర్ వస్తారు]

అవి. అన్నయ్యా ... ఘోరం జరిగిందన్నయ్యా...

ము. ఏమిటమ్మా?

అవి. నేను విషమిచ్చి చంపిన అగ్గిరాముడు మరెవరోగాదు అన్నయ్యా. పెదబావ చక్రవర్తే.

ము. నేను కాదన్నానా?

అవి. అంటే? పెదబావే అగ్గిరాముడని నీకు తెలుసా?

ము. తెలుసు.

అవి. ఆఁ ... తెలుసా?

ము. అంతేగాదు చెల్లెమ్మా. సి. ఐ. డి. ఇన్‌స్పెక్టర్ బలరాం, ఇన్‌స్పెక్టర్ రాజారాం కలిసి ఈ నాటకం ఆడించారని ముందే తెలుసు. వారిఎత్తులు చిత్తుచేయడానికి, ఆస్తికి సర్వాధికారి కావడానికి నీచేత చంపించాను.

అవి. దుర్మార్గుడా.

ము. అనాల్సి పర్వాలేదు.

అవి. నువ్వూ ఒక మనిషివా... ఏ పాపమెరుగని పెదబావను నా చేత చంపించావు.

ము. నువ్వు చంపుతానన్నావు. నేను విషం తెచ్చిచ్చాను అంతే.

అవి. ఛీ. నువ్వు స్వామిద్రోహివి. తిన్నయింటి వాసాలు లెక్కించే స్వామిద్రోహివి.

ము. అన్నం తినిపిస్తే కంచానికి కన్నం వేయడం నా అలవాటు కాకుంటే ఆస్తి మొతా దక్కించుకుని వెళ్లేవాణ్ణి.

అవి. ఆస్తికోసం యింతటి కిరాతకానికి పాల్పడతావా?

ము. చేసింది చేసి నేరం నామీద వేస్తావా?

అవి. బావా (ఏడుస్తూ] నన్ను క్షమించుబావా! క్షమించు.

ఆ, అదిరాదేవి. నిన్ను క్షమించడానికి మీ బావ బ్రతికి లేడు.

చం. బ్రతికి రాలేడు.

ము. రాలేడు.

(ముగ్గురు వికటంగా నవ్వుతారు, అవిత బిగ్గరగా యేడుస్తుంది)

ము. హైడియర్ ఫ్రెండ్ .... మనకున్న అడ్డుకాస్తా తొలగిపోయింది. ఇక ఈ యావదాస్తి మనదే. హ.... హ.... హ.... హ....

ఆ. హ.... హ... హ.... హ....

చం. హ.. హ.. హ.. హ..

అవి. బావా [ఏడుస్తూ లోనికి పరుగెత్తింది)

ము. మైడియర్ ఫ్రెండ్స్. ఈ ఆనంద సమయంలో ఘనంగా విందు చేసుకోవాలి. ఏమంటారు?

చం. యా,

ము. బాటిల్స్.

(చంద్రం, ఆనంద్ తమ పాకెట్లలోని బ్రాందీ బాటిల్స్ బయటకు తీసారు]

[వాటిని అందుకొని మురళీధర్ గ్లాసులను నింపాడు]

తలా ఒక గ్లాసు అందుకొని తాగబోయారు. ఇంతలో బయట్నుంచి రవికాంత్ ప్రవేశించాడు. అందరివంకా ఆశ్చర్యంగా చూశాడు. బ్రాంది తాగబోయిన ముగ్గురు అతన్నిచూసి ఆగారు. కొన్ని నిముషాలు మౌనంగా ఒకర్నొకరు స్థిర్పుగామారి చూసుకున్నారు. ఆ కాలమంతా మ్యూజిక్‌తో గడిచింది)

[లోపల్నుంచి అనిత వచ్చింది)

అని . బావా.. రవిబావా,

రవి . ఏమిటి అనితా,

అని . నేను చంపింది ఎవర్నో తెలుసా?

రవి : తెలుసు.. అగ్గిరాముడ్ని.

అని : కాదు, కాదు, నేను చంపింది మీ అన్నయ్యను.

రవి : [నిర్ఘాంతపోయి] అనితా ఏమన్నావ్- నువ్వు విషమిచ్చి చంపింది మా అన్నయ్యనా?

అని : అవును బావా.

రవి : యెంత పొరపాటు జరిగింది.

అని . బావా! నేను తెలిసి తెలిసి ఈ పాపాన్ని చేయలేదు. తెలిస్తే నా ప్రాణసమానంగా ప్రేమించినబావను చంపుకుంటానా? (ఏడుస్తుంది
[రవి బాధగా మౌనంగా బ్రాందీతో నిండివున్న గాజుగ్లాసు తీసుకున్నాడు)

రవి : మురళీధర్! ఇంతటి ఘోరాన్ని అనిత చేస్తుందని నేననుకోలేదు మా అన్నయ్యను, నా ప్రాణంతో సమానంగా ప్రేమించిన మా అన్నయ్యను. నాకోసం, నా క్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన ఆ పుణ్యాత్ముని ఈ అనిత... ఈ నయవంచకి.. ఈ మానవరూప కాలసర్పం విషమిచ్చి ప్రాణం తీసింది.

అవి : (బాధగా) బావా!

రవి : విశ్వశ్రీకాంత ప్రేమమూర్తి, అనురాగమూర్తి అయిన మా అన్నయ్య మమ్మల్ని వదిలి వెళ్ళిపోయాడు. ఈ ఆనంద సమయంలో మనం జల్సా చేసుకుందాం.

ము : హిప్ హిప్

అందరం : హుర్రే

ము : హిప్ హిప్

అందరం : హుర్రే.

ము : హిప్ హిప్

అందరం : హుర్రే

అవి : బావా,

రవి : (నవ్వి) విచారించకు చిట్టి మరదలా. ఆస్తికోసం అన్నయ్యను చంపాలని ప్లాను వేసింది నేను. నాకు తోడుగా ఈ ముగ్గురు నిల్చి చక్రవర్తిని. అదే మా అన్నయ్యను నీ చేత చంపించారు అంతే.

ము : బావా!

రవి : ఏమిటి బావా!

ము : వూఁ కానివ్వు.

అందరూ గ్లాసులు "ఛీర్స్" అంటూ ఎత్తిపట్టి నోటికందించారు.

క్షణంలో నాలుగుగ్లాసులు ఖాళీ అయ్యాయి)

శం · ఆటాపాటా లేని పార్టీ మజాగా లేదు.

అ . మధువుతో పాటు మగువకూడా అవసరం.

రవి . అనితా, విన్నావా మా మిత్రుల కోరిక. ఆడు, పాడు.

అని : నో ర్యుయ్.

రవి : (అనిత చెంపమీద కొట్టాడు)

అని . [సోఫాలో పడింది)

రవి . (నవ్వి) అనితా, చెప్పింది చెయ్యకపోతే మీ మామయ్యను పంపిన చోటుకే పంపుతాను.

అని : ఆఁ.

రవి : అవును డియర్. ఒక ప్రాణం తీసినవాడికి మరొక ప్రాణం తీయడానికి జంకను.

అని : మీ నాన్నను చంపింది నువ్వా?

రవి . అవును,

అని . దుర్మార్గుడా. కన్నతండ్రిని చంపడానికి నీ చేతులెలా వచ్చాయి?

రవి . కన్నతండ్రి (నవ్వి] ఎవరు కన్నతండ్రి? విజయేంద్ర భూపతి నా కన్నతండ్రా? నో. మురళీధర్. వాడు నా కన్నతండ్రా?

ము . నో

శం . నో, నో.

అ నో. నో, నో

రవి . అసలు భూపతిని ఎందుకుచంపానో తెలుసా? మొట్టమొదటిసారిగా వీలునామాలో ఆస్తియావత్తు తనకొడుకు చక్రవర్తి పేర వ్రాశాడు. నమ్మకంగా నటించి ఆ వీలునామాను రద్దు పరిపించాను రెండవ సారి వీలునామాలో మా యిద్దరికీ చెరిసగం ఆస్తి వ్రాయమని లాయర్ చంద్రశేఖరంతో అన్నాడు.

చం : రవిబాబు క్షేమంకోసం ఆస్తి మొత్తం రవిబాబు పేర వ్రాసాను.

ఆ . ముసలాడు పూర్తిగా శ్రద్ధగా చదువకుండానే వీ దకళ్ళతో సంతకం పెట్టాడు.

రవి . ఆ వీలునామా మారగూడదని ఆ క్షణం ఆస్తి నా వశం కావాలని ముసలాణ్ణి చంపాను.

అవి . ద్రోహి

రవి . అంతేగాదు. చక్రవర్తి వస్తున్న విమానాన్ని కూల్చివేయమని కొందరు అనుచరుల్ని నియమించాను. ఇన్స్పెక్టర్ ఆ ప్రమాదాన్ని తప్పించాడు.

చం . అందుకే నీచేత విషమిచ్చి చంపించాం.

అవి . అయితే బావే అగ్గికాముడని మీ అందరికీ తెలుసన్నమాట

రవి . (నవ్వి) తెలుసు అవితా, నా ఆనందం కోసం ఇదు సంతోషంగా పాడు

అవి , ఆడను... పాడను.

రవి . ఆడు

అవి . ఆడను

రవి . పాడు

అవి . పాడను.

రవి . (బెల్టుతీసి అవితను కొట్టాడు]

అవి . బావా!

రవి . ఊఁ. ఆడు, పాడు.

(అవిత డాన్సుచేస్తూ పాట పాడుతుంది. నలుగురు బ్రాందీ సేవిస్తుంటారు)

[పాట - 11] [అవిత డాన్సుసాంగ్]

[పాట పూర్తయింది. అవిత ఆడలేక పడిపోతుంది)

అవి . బావా! [బిగ్గరగా అరిచి పడిపోయింది)

చక్ర . [వస్తూ వాకిలి వద్ద ఆగి] వచ్చాను అవితా [అతని చేతిలో పిస్తోల్ వుంది]

రవి . ఆఁ, అన్నయ్యా.

ము : బావా!

దం . చక్రవర్తి

ఆనం. ఆఁ..... చక్రవర్తి.

అవి . బావా [అంటూ పరుగెత్తుకెళ్ళి కౌగలించుకుంటి)

కవి . నువ్వు బ్రతికే ఉన్నావా?
చక్ర నీ ఆట కట్టించనిదే మరణిస్తాననుకున్నావా?
ము . పూఁ వాడ్ని పట్టుకోండి.

(చంద్రం ఆనంద్ ముందుకు రాబోయారు]

చక్ర . ఆగండి! అడుగు ముందుకేసారా? మీ గుండెలు చీలుస్తాను జాగ్రత్త.

ము . చక్రవర్తి!

చక్ర . నో య్మాన్. తిన్నయింటి వాసాలు లెక్కపెట్టే స్వామిద్రోహాలు!

[బయటునుంచి రాజారాం, బలరాం, నాగన్న, భీమన్న. వచ్చారు. రాజారాం, బలరాం చేతులలో పిస్తల్స్ ఉన్నాయి]

బల . పూఁ... ముఠా అంతా యిక్కడే ఉందన్నమాట.

రాజా. కానిస్టేబుల్స్.

నాగ
భీమ . యస్ సార్.

రాజా. పూఁ. బేడీలు వేయండి.

[నాగన్న, భీమన్న నలుగురు చేతులకు బేడీలు వేసారు]

రాజా. పూఁ. పదండి.

(నాగన్న భీమన్న నలుగురినీ బయటికి తీసుకెళ్ళారు. వెనకగా రాజారాం వెళ్ళాడు]

బల . మిష్టర్ చక్రవర్తి! విషానికి ముందే విరుగుడు మంత్రాగి మీ

ప్రాణాన్ని రక్షించుకున్నారు. మా డిపార్టుమెంట్ కు అపకీర్తి రాకుండా కాపాడారు.

చక్ర. ఇటువంటి సంఘటన జరుగుతుందని అనుమానం వచ్చే నా జాగ్రత్తలో నేనున్నాను.

ఇం . ఏది ఏమయినా మీ సహాయ సహకారాలవల్ల కేసు ముగిసి నేరస్తులు పట్టుబడ్డారు.

చక్ర. ధర్మానికే అంతిమ విజయం.

ఇం . వస్తాను [వెళ్ళాడు]

చక్ర. అనితా!

అని . (ఏడుస్తూ) బావా నిజం తెలియక నీకు విషమిచ్చాను. నా తప్పు క్షమించు బావా. (కాళ్ళమీద పడింది)

చక్ర . తెలియక చేసిన తప్పు తప్పుకాదు. లే అనితా [భుజాలు పట్టుకొని లేవదీసాడు]

అని . బావా!

చక్ర . అనితా (అంటూ హృదయానికి హత్తుకున్నాడు)

[అనిత ఉత్సాహంగా పాట పాడుతుంది, చక్రవర్తి ఆమెను అనుసరిస్తాడు]

[పాట - 12] [అనిత, చక్రవర్తి డ్యూయెట్]

[పాట పూర్తయింది. అనిత చక్రవర్తి ఒడిలో చేరి లతలా అల్లుకుపోయింది)

[తెర జారుతుంది]

ఐదవరంగం - సమాప్తం

రైల్వే యువజన సంఘం జరుపు వార్షికోత్సవ సందర్భమున విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆడిటోరియం యందు ప్రదర్శించిన విజ్ఞానాభ్యుదయం [illegible]

నటీ నటవర్గం :

కథాకారం : శ్రీ పి. వెంకటేశ్వరరావు
విధు : శ్రీ జి. వి. శైలేశ్వరరావు
సైన్స్ : శ్రీ పి. వై. రత్నం (బి. ఎస్‌సి.)
సత్యం : శ్రీ కె. విజయ పాల్
రమణ : శ్రీ ఎస్. బాబూరావు
మాస్టారి : శ్రీ టి. వి. రత్నాకర్
రక్షకుడు : శ్రీ జె. బిహారీ (జి. జి. హెచ్. గుంటూరు)
డాక్టర్ : శ్రీ ఎం. డి. నసురుల్లా బి. ఖాం
గీత : శ్రీమతి శైలజ (తెనాలి)

సాంకేతిక నిపుణులు :

దర్శకత్వం : శ్రీ టి. జోసఫ్ బి. ఏ.

ఆర్గనైజర్ : శ్రీ టి. సుబ్బరామయ్య
[వి. ఆర్. ఆర్. ఇన్‌స్పెక్టర్]

సంగీతం : మాస్టర్ బాబు, కు|| కె. అన్నపూర్ణ (వీణ)

నేపథ్య గాయకులు : శ్రీ సంజీవరావు, శ్రీ డేవిడ్,
శ్రీమతి రాధ.

పర్యవేక్షణ : శ్రీ కె. వెంకటేశ్వరరావు
(రైల్వే టెలిగ్రాఫ్ ఆఫీస్ ఇన్‌ఛార్జి)

ది. 25-5-76 వ తేదీన మొట్టమొదట ప్రదర్శించిన
శ్రీ నవోదయ యూనిట్, రావెలవాడు

నటవర్గం :

రత్నాకరం : శ్రీ టి వి రెడ్డి
మధు : " ఇ. భరతా రెడ్డి బియస్‌సి. బియిడి
మదన్ : " ఆర్. నారనాథ్, బియస్‌సి.
సత్యం : " యం. సుధాకర రెడ్డి
రమణ : పి. వి. యస్ రామకృష్ణ (డ్రాయింగ్ టీచర్)
మహర్షి ; " యం. సాంబయ్య
కైలాసం : " ఆర్. పుల్లారావు
డాక్టరు ; " వీరమోహనా రెడ్డి
గీత : " శ్రీమతి శైలజ [తెనాలి]

సాంకేతిక నిపుణులు ;

దర్శకత్వం ; నవోదయ యూనిట్
సంగీతం ; వెంకటేశ్వరా మ్యూజికల్ యూనిట్ (తెనాలి)
సెట్టింగ్స్ ; కె. కె. రావు
నిర్వాహ ; శ్రీ టి. వి. రెడ్డి

మీ ముందు నిలిచే పాత్రలు

కరుణాకరం — [న్యాయవాది] వయస్సు 45 సం.

మధు - (న్యాయవాది కొడుకు) " 20

మదన్ - (కసితో చెరుణిని వెలుగును చూసినవాడు) " 18

సత్యం — (విప్లవజ్వాలగా రగిలి చీకటిగా మిగిలినవాడు) " 25

రమణ — (మహానటుడు కావాలని ఊహల్లో తిరిగినవాడు) " 25

మహర్షి — (అభ్యుదయ భావాలు ఇతని ఆభరణాలు) " 25

రత్నాలు - (న్యాయవాది ఇంట్లో దీపం) " 25

డాక్టర్ - (సత్యం తెలిసినవాడు) " 40

గీత - (సత్యానికి చెల్లెలు కావటంతో అభాగిని అయింది) " 18

శ్రీ నవజ్యోతి నాట్యకళాసమితి, వంగుపాలెం పొన్నూరు

నటవర్గం :

కరుణాకరం - శ్రీ వై. పుష్పరాజు

మధు - శ్రీ బి. బ్రహ్మప్రసాద్

మదన్ - శ్రీ పి భాస్కరరావు [టీచర్]

సత్యం - శ్రీ సిహెచ్. శ్రీజన్సన్

రమణ - శ్రీ సిహెచ్. మాణిక్యరావు

మహర్షి - శ్రీ సిహెచ్. నాగేశ్వరరావు [బి కాం]

రత్నాలు - శ్రీ యం. ఏసురత్నం

డాక్టర్ - శ్రీ యం ఎల్లమంద

గీత - కుమారి జి. విజయ (తెనాలి)

సాంకేతిక నిపుణులు -

దర్శకత్వం - శ్రీ సిహెచ్ శ్రీజన్సన్

నిర్వహణ - శ్రీ సిహెచ్ మాణిక్యరావు

ఆర్గనైజర్ - శ్రీ సిహెచ్ ప్రేమయ్య

పర్యవేక్షణ - శ్రీ పి భాస్కరరావు

మ్యూజిక్ - శ్రీ సైదారావు అండ్ కృష్ణ పార్టీ (పొన్నూరు

సెట్టింగ్స్ అండ్ మేకప్ - శ్రీ కె కె రావు (గుంటూరు)

శీలానికి శిక్ష

మొదటి రంగం

[అది పెంకుటిల్లు, ముందుహాల్లో గోడలకు దేశనాయకులఫోటోలు, విశ్వకవుల కాలెండర్లు, ప్రకృతిచిత్రాలు తగిలించారు. రెండు కుర్చీలు, ఒక డ్రాయరు, పాతటీపాయ్ ఆ ఇంటి అలంకరణలు. తెర తొలగేసరికి గీత, మధూలు వీపులు ఆనించుకుని మౌనంగా కూర్చునివున్నారు. మౌనం పెదాలపై చిరునవ్వులా విరిసింది. ఆ చిరునవ్వులు దిక్కులు పిక్కటిల్లేలా చేశాయి. కళ్ళలో మెరిసే ఆనందాన్ని, పెదవులపై పూరే కోరికల్ని తృప్తిగా తుడుచుకునాన్నరు గతంనుండి తేరుకుంటూ]

మధు : మాట్లాడు.

గీత : నిన్నుచూస్తుంటే మాటలే రావడంలేదు.

మధు: మూగదానివై పోతావ్ సుమా!

గీత : (కిలుక్కున నవ్వి అతని బుగ్గమీద వ్రేలితో పొడిచింది. అతనూ నవ్వాడు ఇద్దరూ కలిసి ఆనందంగా పాడుకునాన్నరు)

మధు: నాకో బహుమానం ఇస్తావా?

గీత : మనసే ఇచ్చానుగా.

మధు: అంతకన్నా మధురమయింది కావాలి.

గీత : నువ్వడిగితే ఏది కాదనాన్ని నేను?

మధు. అయితే ఇంకేం? ఒక తియ్యనిముద్దు పారేయి మరి – (అ ప్రయత్నం చేశాడు)

గీత : ఆగండాగండి– ఇంత ఆత్రం మంచిదికాదు.

మధు: అందాలు పూరించడం – అందకుండా పారిపోవడం– మీ ఆడవాళ్ళకు అలవాటేలే.

గీత : అందిన అందాలను వాడినమందారాలుగా చేయడం మీ మగవాళ్ళకు మాత్రం అలవాటు కాదా ఏమిటి?

మధు: పూలు విరియగనే సరికాదుగీతా! వాటిపరిమళం బయటపడాలంటే జడలోనో– ముడిలోనో చేరాలి.

గీత : పాపం—ఎంతాశ (సిగ్గుతో తలొంచింది)

మధు: ఆశ మానవుడిసొత్తు గీతా, హక్కు కూడా.

గీత : ఇంకా నయం. ఆస్తి అనలేదు.

మధు: అవును గీతా: ఆస్తికూడా అందుకే మనిషి ఆశను నమ్ముకుంటాడే గాని హృదయాన్ని అమ్ముకోడు గీతా, పరువానికీ పరవశానికీ పగ్గం కావాలి. ఊహలకూ, ఊపిరికీ పూరటకావాలి, అందుకే... అందుకే.... నన్ను నీలోకి చేర్చుకో గీతా!

గీత : మధూ! (ఆనందంతో నోరు నొక్కేసింది)

మధు: నిజం గీతా! జీవితంలో సుఖానికి నన్నొక్కణ్నే వారసుణ్ని చేశావు! కమ్మని కౌగలింతల పులకింతలలో నన్ను నేను మరచిపోయేంత మధురమయిన మత్తు కలిగించావు.

గీత : లేదు మధూ: మత్తయిన కోరికల్ని, మెత్తనిఆశల్ని నువ్వే కలిగించావు.

మధు: అవును గీతా! ఏ దూరతీరాలలోనో అనురాగం పెంచుకుందామని,
అనందం పంచుకుందామని. తీయనికలలు గన్నాం. మనకలలన్నీ
తీపి గురుతులుగా తొలకరి మెరుపులుగా మిగిలిపోగూడదని ఏ
దేవుణ్నయినా కోరుకుందాం గీతా!

గీత : మధూ! (తన్మయత్వంతో సకమతం చేసింది)

మధు: చదువుల పరిచయం హృదయాలను కలిపింది. కళలూ కవితలూ
మన స్నేహానికి ఊపిరిపోశాయి గీతా! ఈ చదువూ సంస్కృతి
ఇలాగే వుండాలనీ ఈ బంధం జన్మజన్మల అనుబంధం కావాలనీ
నేననుకుంటున్నాను. మరి నువ్వేమంటావు?

గీత : తిరిగి జన్మంటూ వుంటే నీనీడనే ఇంతచోటు ప్రసాదించమని
దేవుణ్ని వేడుకుంటాను మధూ

మధు: మరి నేనడిగింది? (ముద్దు కావాలని సైగ చేశాడు)

గీత : ముందు నాకో మాటివ్వాలి?

మధు: వెంటనే ఆ మూడుముళ్ళు వేసి...

గీత : నన్నోతల్లినిచేస్తావు... అంతేగా?

మధు : అంతకన్నా ఆడదానికి కావలసింది మాత్రం ఏముంది గీతా?
"అమ్మా" అనిపించుకునే అపురూపవరం భగవంతుడు మీకు ప్రత్యే
కంగా ప్రసాదించాడు.

గీత : మీ మగవాళ్ళు యెప్పుడూ ఇంతేలే ఆడవాళ్ళను ముసలివాళ్ళను
చేయాలనే చూస్తారు

మధు: అదేమిటి గీతా! పిల్లల్ని కనడం – వాళ్ళచిరునవ్వుల దివ్వెలు వెలి
గించడం ఇష్టంలేదా నీకు?

గీత : పిచ్చిమధూ! కలలుగంటే, కరగిపోతాయి చెరిగిపోతాయి కూడా

మధు: చూడుగీతా! బ్రతుకుచుట్టూ నీవలపుతీగలే అల్లుకుపోతాయి. గుండెల
నిండా కన్నులనిండా నీ మమతలమల్లెలే విరిశాయి. నీ అడుగులో
అడుగువేసి, ఎదలో యెదనుకలిపి, నవ్వులోనవ్వుగా చూపులో

రూపుగా అసలు నీలోన నేను పండిపోయినతర్వాత జీవితమే మధు
రం గీతా! నేను బ్రతికేదే అందుకు-

గీత : నేనంటే—నీకెందుకింత ప్రేమ.

మధు: తొలిసారిగా నిన్ను చూసినప్పుడు నాలో చెలరేగిన మధురభావాలకి
రూపకల్పన చేయాలనే నీకు దగ్గర అయ్యాను. జాబిల్లిగా, జలతా
రుగా మెరుస్తూ- సెలయేరులా గలగలా - చిరుగాలిలా కిలకిలా -
జల్లులా- వెల్లువలా నా అణువణువులో నిండిపోయావు. స్వర్గ
సోపానాలమీ-కి నన్ను నడిపించుకువెళ్ళావు గీతా! నేను చాలా
అదృష్టవంతుడిని,

గీత : లేదుమధు: ఈ అదృష్టం నాది, అదృష్టమంతా నాదే మధూ.

మధు: మనిద్దరిదీ గీతా! భగవంతుడు ప్రసాదించిన వరానివి నువ్వు. అం
దుకే. నా దోసిట్లో పడ్డావు. పరిమళాలు విరజిమ్మే మరుమల్లె
పువ్వు నువ్వు. అందుకే, సుడిగాలికో- చిరుగాలికో- రాలి నా
పాదాలముందు నిలిచావు.

గీత : విధి విచిత్రంగా మనల్ని కలిపింది. ఇంత ఆనందాన్ని పంచి
పెట్టింది, కానీ మధూ, మనమధ్య వంశం, సాంప్రదాయం అడ్డు
తున్నాయి.

మధు: ఈ అడ్డంకులు దాటినవాళ్ళు- సాంప్రదాయ సరిహద్దులమీద
సంస్కృతిని మొలిపించినవాళ్ళు నిజమైన ప్రేమికులు గీతా!

గీత : హెచ్చు తగ్గుల అడ్డుగోడలున్నాయిగా?

మధు: అడ్డుగోడల్ని పడవేసేఅంతరాత్మలు మనకున్నాయి గీతా!

గీత : నిజమే మధూ! పెళ్ళయ్యేదాకా మనిద్దరం వేరువేరుగా వుంటేనే
ముద్దుముద్దుగా వుంటుంది. తాళిగట్టి తలంబ్రాలుపోసి — ఏడడుగులు
నడిచిన తర్వాత.... నన్ను ఏ లోకానికి తీసుకువెళ్ళినా ఎవ్వరూ
మనకు అభ్యంతరం చెప్పరు. అప్పటిదాకా మనం ఇలాగే వుంత
టం మంచిది.

మధు: అలాగే గీతా, అలాగే నీ కోసం — ఎన్నిజన్మలైనా ఎదురు
చూస్తూవుంటాను. ముందు నేనుమారి, నిన్ను నావాన్ని చేసుకుని

తరతరాలుగా పేరుకుపోయిన ఈ మూఢాచారాలను ముక్కలు చేస్తాను. వంక్క తిని మరచి — సాంప్రదాయాల ముసుగులో బతికించే యువతిలాన్ని కళ్ళు తెరిపిస్తాను. దేశప్రయోజనానికి జాతి ప్రగతికి ఆదర్శప్రాయంగా నిలుద్దాం గీతా. వస్తా. (అంటూ వెళ్లాడు. గీత బై బై చెప్పింది. అతను దూరమయ్యేకొద్దీ ఆమె అంతరాత్మ స్వాధీనంతప్పింది. అంతలో రమణ హఠాత్తుగా బయటనుంచి వచ్చి గీతపరిస్థితి గ్రహించాడు.)

రమ : గీతా. గీతా. [చేతితో తట్టాడు కొత్త భయంగా]

గీత : [తేరుకుంది] ఓ.... మీరా? బావా?

రమ : ఎంతటి కళ్ళకావరము! ఎంతటి అహంకారము!

గీత : ఎవరికి?

రమ : ఎండిన పెదాలపై నాలుగు చిర్నవ్వులు చిందించిన అంతమైన ముఖాన్ని — నామాగుమీసాన్ని చూసి, సర్వంమరిచి, దూరిని, "బీవా — బావా" అనుచుంటివా సుందరీ?

గీత : (నవ్వుకుంది) ఏమిటిబావా నువ్వనేది?

రమ : ఎవడా మదోన్మత్తుడు?

గీత : ఏది? (దిక్కులు వెదికింది)

రమ : యింతకుముందు ఇక్కడేనిలిచి — యింతలేపి కన్నులలో విస్మయింతగాచూసి, ఇబ్బకములాడి, ఇప్పుడే మాయమైన ఆ దుర్మార్గుణ్ని రెండుకళ్ళతో చూసినసమ్మ పిచ్చివాణ్ని చేయాలని ఎదువేస్తున్నా, నువ్వెంత పిచ్చదానివో నేనెరుగకపోలేదు సుందరీ!

గీత : బావా!

రమ : మహిళాలోకం నిన్ను క్షమించదు సుందరీ. క్షమించబోదు క్షమించదు.

గీత : అయ్యో భగవాన్. (తల పట్టుకుంది)

రమ : పదునాలుగు భువనమ్ములు నొక్కపెట్టున నె త్తివచ్చినమా, లేక చేసుక, ఒక్క గదాదండపుచేత, మగ్గడింపజేయగల, కౌరవ సామ్రాజ్యాధిపుండు — సుయోధన సార్వభౌముడంత నినయుంత

నగు నన్నే ధిక్కరించి - ఎవరినో నమ్మి హృదయాన్ని అమ్మి దారితప్పిన నిన్ను క్షమించనే క్షమించను సుందరీ!

గీత : చూడు బావా,

రమ : బావ ... ఎంత మధురము ఎంత మార్దవము. ఎంతమాధుర్యము, సుందరీ, ఏదీ, మరొక్కసారి. మమ్ములను "బావా" అనితీయగా పిలూ..

గీత : బావా.

రమ : ఆహా. జన్మ తరించినది సుందరి అమృతము పేనించినంత తీయగావుంది మరొక్కసారి...

గీత : బావా.

రమ : అహో, ఇంకొక్కసారి.

గీత : బావా.

రమ : ఆ, బావా అని బాంధవ్యము కలిపినంత మాత్రమున చేసిన అప రాము అదృశ్యమగుననియా నీ అభిప్రాయము లేదుసుందరీ లేదు. అవక్ర పరాక్రమశాలి - అఖండ - ప్రచండ - ప్రతాప - ప్రభా వోపేతుడు- నవరత్న ఖచిత సింహాసనాధికారము- హస్తగతము చేసుకుని - అంతరంగిక భటులతో - అంతఃపుర కాంతలతో - రేయి పగళ్ళుమరిచి - పాపపుణ్యాలు విడిచి - రక్తరాజ విరుదాం కితుడకావాలని - పూరట చెందుచున్న నన్ను కించపరిచి - కం చించిన నేరానికి - నిన్ను కఠినముగా శిక్షింపకుండిన - ఖ్యాతి మేమెందులకు? మా రాజరికమెందులకు? మా కౌరవ వంశ గౌరవ ప్రతిష్ఠలెందులకు?

గీత : అబ్బబ్బ ఏమిటిబావా ఈ గోల?

రమ : అవమానము. సహించరాని అవమానము. ఎవరక్కడ? ఈ సీత రాలిని, బంధి చండి.

గీత : నేమచేసిన అపరాధమేమిటో శలవిస్తారా మహారాజా?

రమ : పంచభర్తృయైన - ద్రౌపది వలువలు నిండుకొలువులో ఒలిపించిన ద్యూత క్రీడా ప్రవీణ్యులైన - దుర్యోధన చక్రవర్తి కుమారుం

తనే - మోసముచేయ సాహసించిన విన్ను విలువునా పాతెయ్యకుందిన - మహారాజులమైన మాకు సిగ్గుచేటు - అయినా, మాకు కోపమొచ్చినా - తాపమొచ్చినా - అవజాలమనీ - నీకుమునుపటి సరసక్రీడా సమయమ్మున - విన్నవించలేదా సుందరీ.

గీత : నేనుచెప్పేది వింటావా? లేక, ఇలాగే గోంచేస్తావా,?

రమ : ఏమిటా అహంకారము, సభ్యతలేకుండా.

గీత : యిప్పుడేం జరిగిందని?

రమ : [నవ్వాడు హాస్యంగా] అవును, ఇప్పుడేంజరిగింది? ఐయాంసారీ గీతా! అనవసరంగా మూడొచ్చింది.

గీత : నాటకాలగొడవలో - నా ఊపిరి తీస్తున్నావు బావా.

రమ : నన్ను పట్టి నాటకాలరాయుడు క్రిందే జమకట్టావన్నమాట. ఇన్సల్టు. గ్రేట్ ఇన్సల్టు మహానటుణ్ని పట్టుకుని - మరీచులకనగా మాట్లాడితే కళామతల్లి క్షమించదు.

గీత : కళనూ - కళాకారుల్ని అవమానించటం నా ఉద్దేశ్యం కాదు.

రమ : మరేమిటి నువ్వనేది?

గీత . జీవితానికి కావలసిన కనీస వసతులు - కల్పించుకోకపోతే సంఘం మనల్ని గౌరవించదు బావా. అప్పుడు మానవతకు దూరమై పోతాడు మనిషి.

రమ : గీతా, ఏమిటి నువ్వు మాట్లాడేది?

గీత : బజారున పడ్డ - కళాకారుల బరువు బ్రతుకుల్ని గురించి.

రమ : హాం, బ్రతుకులు, అన్నీ అతుకులు. గతుకులు

గీత : చూడు బావా. జీవితాన్ని తెగిన గాలిపటం చేసుకుంటావా?

రమ : గాలిపటాలైతే ఏ గమ్యానికయినా చేరుకుంటయ్ గీతా. కాని, కళాకారుల జీవితాలు, సముద్రంలో పొంగే తరంగాల వంటివి.

గీతా : ఇవన్నీ తెలిసి, ఈ అకలిజీవితాన్ని ఎందుకు కోరుకుంటున్నావ్.

రమ , అ. క. లి యిది కళాకారుల తపస్సుకి, మేధస్సుకి, భగవంతుడు మిగిల్చిన ఆస్తిగీతా.

గీత : బావా.

రమ : అవును గీతా. ఉత్తమ కళాకారులంతా ఏనాడు చరిత్రకందని కన్నీటి ప్రవాహాలు. ఆఫ్‌కోర్స్ సమాజం మారలేదనీ. దరిద్రం తీరలేదనీ అలయాల్ని చంపుకుంటావా? రేపు, నేను చనిపోతే. నా సమాధి మీద ఓ పూలదండ వేస్తారు. సంతాపసభ చేస్తారు గీతా.

గీత : ఆ– అడగడమే మర్చిపోయాను. వెంకటావ పేరుమార్చుకున్నాడు టగా?

రమ . పేరు మార్చుకోవడం – మనిషికో ప్రత్యేకమయిన సరదా గీతా.

గీత . ఏదో నాటకాలు రాస్తున్నాడుగా.

రమ : పెద్దసనాటకాలు నేనూ రాస్తాను. ఏం చేయను.

గీత . ఇంతకీ "మహర్షి" గా మారిపోయాడన్నమాట?

రమ . మహర్షిగడాని మనసిచ్చేవు మమా. మట్టిపాలుచేసి ఊడుకుంటాడు.

గీత . అడిగిన ప్రతివాడికి ఇవ్వడానిక్కాదు బావా– మనసుంది, నచ్చిన వాడికి అడగకుండా ఇవ్వడానికి.

రమ . మరి, నేను నీకు నచ్చినవాణ్ని కాదా గీతా.

గీత . నీకేం బావా? చాలా అందంగా వుంటావు?

రమ . అందాల పోటీపెడితే, నేనే మొదటివాణ్ని అవుతావని. మొన్న ఒకమ్మాయి చెప్పింది గీతా.

గీత . అందుకే బావా. నువ్వంటే .... నాకు చాలాఇష్టం.

రమ . నీకేమిటి గీతా. అందరికీ ఇష్టమే. ఎందుకంటే, వటుత్నకమేక అసలు నేను బజారునపడితే, అంతా చేతులెత్తేవాళ్ళే గొడ్డు దానిక్కాదు. నమస్కారాలు పెట్టడానికి.

గీత . ఆ, వెంకటావు గూడ .... ఇలాగే చెబుతాడు.

రమ . రంగురంగుల మాటలుచెప్పి ... మనసుకు రంగుపూస్తాడు గీతా. జాగ్రత్త.

గీత . నేనంత తెలివితక్కువదానేమ్ం కాదులే బావా.

రమ . తెలివి ఎక్కువయినా ప్రమాదమేలే– ఎందుకంటే, నాలాంటివాళ్ళు కాలు ఆతుకునేవాళ్ళను నమ్ముకుంటే– నాలుగురోజులు హాయిగా బ్రతకొచ్చు. కాని ... నాటకాలు రాసేవాణ్ని నమ్ముకుంటే –

పగలూ, నాలూకటూతివి, పడిపిడిలో పడిలేసి.. గుర్తొస్తె చెబుతాను గుర్తురానుకో — వస్తా. (అంటూ బయటికి వెళ్ళబోయాడు. గిత లోనికి వెళ్ళబోయింది. బయటనుండి మదన్ సిగరెట్ తాగుతూ వచ్చాడు)

మ . గితారాణి.

గిత . (వెనక్కి తిరిగింది. అతనెవరో తెలీక నుదురు మూపేసింది)

మ . ఏమిటి అలాచూస్తున్నావు?

గిత . మీరు ఎవరో గుర్తులేక.

మ . (నవ్వాడు) నాపేరు.... మదన్.

గిత . మీరేనన్నమాట?

మద. నా జాతకం తెలిసిందన్నమాట?

గిత . కొందరి జీవితాలు — జాతకాలు చెప్పకుండానే తెలిసిపోతాయ్ —

మద. అయితే ఇంకేం? నేనెందుకొచ్చానో చెప్పండి చూద్దాం.

గిత . మీరు చెబితేనే బాగుంటుంది.

మ . చెప్పటం నాకెప్పుడూ అలవాటులేదు గితా.

గిత . మీరు చాల తమాషయినవారే.

మ . నాపనులు ఇంకా తమాషాగా వుంటయ్.

గిత . గారడీ చేస్తారా?

మ . గంగిద్దుల్ని ఆడిస్తాడు.

గిత . అర్థమైంది. ఇంతకీ మీరెందుకొచ్చారో?

మ . నీ కోసమే.

గిత . ఏమిటి మీరనేది?

మ . నన్ను మరీఅంత గౌరవంగా సంబోధించడం నాకు నచ్చదు గితా. కట్‌కటుగా మాట్లాడటం — పట్‌పట్‌గా పనిచేసుకోవటం. నాకు తెలేమోజా.

గిత . నేనడిగింది.... మీరెందుకొచ్చారని?

మ . నేను ఎవర్ననుకున్నావు గితా?

గిత . ఇప్పటిదాకా మనిషిననుకున్నాను.

మ . కోరవస్తావు గీతా. అందాలు వెదికేవాణ్ణి.

గీత . తెలిసింది.

మ . ఆనందాలు పదిమందికి పంచిపెట్టేవాణ్ణి.

గీత . ఇంకేమీ చెప్పక్కరలేదు.

మ . నాకు తెలుసు గీతా. చాలామంది ఆడవాళ్ళు నన్ను అసహ్యించుకుంటారు కౌగిలిరుచితెలిశాక స్వర్గానికే దారిచూపిన తర్వాత...వాళ్ళను వాళ్ళే మరిచిపోయి నా గుండెలమీద నిద్రపోతారు. చెరగనిముద్ర వేస్తారు.

గీత . చాలు... ఇకమీరేం మాట్లాడకండి.

మ . నీకు అసలువిషయం చెప్పనేలేదు కదూ?

గీత . దయచేసి వెళ్ళితేచాలు .

మ . మదన్ వచ్చినతర్వాత – పని పూర్తికాకుండా వెళ్ళడం చరిత్రలో లేదు గీతా!

గీత . అంటే... అంటే...? మీరు,

మ . అనవసరంగా ఎందుకు నన్నింత గౌరవంగా పిలుస్తావు? అందంగా మదన్ అంటేచాలు, అసహ్యంగా మాట్లాడితే చాలు. కసితో ద్వేషిస్తేచాలు. నోటికొచ్చినట్లు తిడితేచాలు. నన్ను నిజంగా ప్రేమిస్తున్నావని సంతోషంగా వెళ్ళిపోతాను,

గీత . ఓ మైగాడ్! ముందిక్కడనుండి వెళ్ళిపో.

మ . వెళ్ళకపోతే?

గీత . నాకు కోపంతెప్పించకు మదన్.

మ . కోపంలో ఎరుపెక్కిన నీ బుగ్గలు చూడాలనివుంది గీతా.

గీత . ఛీ. ఏమిటా మాటలు? మర్యాదగా బయటికివెళ్ళు– నేను తలుచుకుంటే – ఏమైనా చేయగలను.

మ . (నవ్వుతూ హేళనగా) మరి, నేను తలుచుకుంటే – నిన్ను – నీ అందాన్ని – ఏం చేయగలనో – తెలుసా గీతా.

త . మదన్.

మ . చూడుగీతా. ఆశలతో యెదిగినవాళ్ళు, ఆవేశాలతో ఎదిగిన ఆడవాళ్ళు ఆఖరికి ఈ మదన్ కౌగిలిలో కరిగిపోయారు.

గీత . వాళ్ళంతా నిస్సహాయులు, నిర్భాగ్యులు.

మ . కాదుగీతా. నీలాంటి అహంకారులు. యవ్వనపు బిగిసినవారు ఐనా తలొంచారు యెందుకంటావ్?

గీత . నీలో మానవత్వం చచ్చిందని.

మ . కాదుగీతా, మమత, అనురాగం హెచ్చిందని.

గీత . మదన్.

మ . గీతా, బెట్టుచేయడం ఆడవాళ్ళకేం కొత్తగాదు. అప్పుడే మగవాడయిన ప్రతివాడికీ — ఓ పట్టుపట్టాలని ఉబలాటం పుడుతుంది. రా గీతా. జీవితాన్ని చీకటిచేసుకుంటే మనసు వేదన పడుతుంది. గుబులుగావున్న గుండెల్ని చిరునవ్వులో [illegible]. రా గీతా. (అంటూ మీదికెళ్ళాడు. ఆమె భయంగా దూరంగా వెళ్ళింది)

గీత . మదన్ వెళ్ళిపో నా పవిత్రతను కలుషితం చేయకు, నా భవిష్యత్తులో ముళ్ళుచల్లకు నీకు పుణ్యముంటుంది వెళ్ళు మదన్. వెళ్ళిపో.

మ . నేనేం పాపంచేశానని పుణ్యంకావాలి నాకు; ఏం గీతా జీవితంలో అనుభవించలేనిదీ, కూడనిదీ ఏదీలేదు అందులో [illegible]లో వున్న ఆడది, నవరసాలు నాట్యంలో ప్రదర్శించగలిగే. నవనవలాడే ఆడది యెదురుగా వున్నప్పుడు - యెదను తడుతున్నప్పుడు తిరిగి వెళ్ళడమే మహాపాపం.

గీత . మదన్

మ . యేం కావాలి నీకు?

గీత . ముందు నువ్వెళ్ళితే చాలు.

మ . ముద్దుగా నాలుగుముద్దులు అందించుమరి.

గిత, అదీ జన్మలో జరిగేపని కాదు.

మ . నాకోసం మరోజన్మకూడా యెత్తుతావా?

గిత . ముందిక్కడనుంది వెళ్తావా లేదా?

మ . వెళ్ళలేను గీతా. వెళ్ళిపోలేను. నా కళ్ళముందు. నగ్నంగానాట్యం చేస్తున్నట్లు నువ్వు కన్పిస్తుంటే - ఎలా వెళ్ళగలను? ఎటు వెళ్ళ గలను? అందుకేగీతా? నువ్వే రా. నాగుండెలదాకా రా. నా హృదయం చల్లారేదాకా రా. నా కోరిక తీరేదాకా రా. రా గీతా రా: (అంటూ చేతులుచాపుతూ ఆమెమీదకు వెడుతుంటే - ఆమెతప్పుకుంది.)

గిత . యేమిటీదౌర్జన్యం? పిశాచి న్యాయంకాదు. దయచేసివెళ్ళిపో మదన్.

మ . చూడు గీతా! వెళ్లూ వెళ్ళూ వెళ్ళూ అంటే నాకు చాలాకోపం వస్తుంది. అయినా నన్ను అవమానించడం నీ వుద్దేశ్యం అయితే నిన్ను బలవంతం చేయడం నా సిద్ధాంతం అవుతుంది,

గిత . మదన్.

మ . మర్యాదగా మాటవినని నీలాంటి రంగురంగుబొమ్మల్ని ఎలాలొంగ దీసుకోవాలో ఈ మదన్‌కు కొత్తేమీగాదు. రా.

గిత . నామ యో.

మ . ఒక్కసారేగా.

గిత . వీల్లేదు.

మ . గీతా!

గిత . వెళ్ళిపో.

మ . ఎంత అణకువగా చెప్పినా - అర్థం చేసుకోలేకపోతే - నేనేం చేస్తానో తెలుసా? భవిష్యత్తులోకి సాగిపోయే నీ బ్రతుకు తీగెను త్రెంచివేస్తాను.

గీత . మదన్.

మ . నీ రాతను తుడిచివేస్తాను.

గీత . వోర్మయ్.

మ . నీ రాతకాపీని మార్చేస్తాను.

గీత . మదన్, మదన్, నామీద నీకేమిటి పగ?

మ . పగకాదు గీతా! ప్రేమ, అభిమానం.

గీత . నీకు హృదయం లేదూ?

మ . ఉందిగనుకనే.... మనిషిలా అడుగుతున్నాను. నాకున్న ఒక్క మనసులో .... ప్రేమ... అనురాగం ... మమత మానవత నిండి ఉన్నాయిగనుకనే నువ్వింకా మాట్లాడగలుగుతున్నావుగీతా. నేను నువ్వనుకునేంత నీచుణ్ణి కాదు. ఒక కమ్మని కౌగిలింతలో పులకించిపోనీ అంటున్నాను, ఒక్క తీయ ముద్దుతో నన్ను ముగ్ధుణ్ణి చేయమంటున్నాను. ఎర్రని బుగ్గల్ని ఒకే ఒకసారి నా పెదాలకు అందించమంటున్నాను. ఇవన్నీ తప్పులయితే నీ ఇష్టమొచ్చినంతసేపు నన్ను నీ చేతుల్లో బంధించు బిగించు, [illegible]చేయి. నేను సిద్ధంగావున్నాను. కమాన్ గీతా. కమాన్. (చేతులు చాపాడు)

గీత . యూ ఫూల్ (కోపంతో పళ్ళుబిగించింది)

మ . గీతా. పెదాలపై పూరే మధువులూ. సిగలో విరిసిన మల్లెలు-యవ్వన పరువాలు- అమృత కలశాలూ - అన్నీ వృధా చేసుకుంటావా? వద్దుగీతా. నామీద నీకు ప్రేమ లేకపోయినా కసితోనయినా కౌగలించుకో కైపెక్కించి ముద్దుచేసి కక్ష తీర్చుకో రా గీతా. రా (అంటూ ఆమె వద్దంటున్నా వినిపించుకోకుండా కావులించుకున్నాడు. గీత పెనుగులాడి చెంపమీద కొట్టింది. మదన్ చెంప చేతితో పట్టుకున్నాడు, యింతలో బయటనుండి మహర్షి వచ్చాడు.

గిరీశ [illegible] మదన్, మహర్షి ఒక నౌకరు చూస్తున్నాడు.

మహా. దెబ్బ తగిలిందా?

మద లేదు ఆమె వేసిన ముద్రలు చెరుపుకుంటున్నాను.

మహా జీవితంమీద ... కాలం ఎన్నో చెరగని ముద్రలు వేస్తుంది.

మద . వాటిని చెరుపుకుంటున్నది నేను కాదు, ఈ సంఘం, ఈ మనుషులూ, ఈ పరిస్థితులూ.

మహా. సంఘంలో నువ్వూ ఒక మనిషివేగా?

మద . మనిషినే... కాని నన్ను [illegible] మారంవేసింది ఈ సంఘం.

మహా (నవ్వుతూ) నువ్వే దూరమైపోతున్నావు.

మద . దానికి కారణం తెలుసా?

మహా. నీ అంతరాత్మ నడిగి చూడు.

మద . అదీ చచ్చిపోయింది ఇప్పుడు, ఎప్పుడో, ఎప్పుడో చచ్చిపోయింది [illegible] నాశనమైపోయింది. అందుకే దారి మార్చుకున్నాను.

మహా. ముళ్ళదారుల్లో నడిస్తే — బ్రతుకునిండా గాయాలవుతాయి.

మద . గుండెపగిలి ముక్కలై పుండుగా మారినతర్వాత బ్రతుకుమీద గాయాలకు భయపడనవసరం లేదు.

మహా. మనిషిలా జీవించడం నీ కిష్టంలేదన్నమాట?

మద . జీవితాన్ని కసిగా అనుభవించడం నాలాంటివాళ్ళకు చాలా అవసరం.

మహా. నీ అవసరాలకోసం యితరుల బ్రతుకులమీద నిప్పులు పోస్తావా?

మద వాటిని [illegible] దొరికితే అదృష్టవంతుడవుతాడుగా.

మహా. యిది ఒక అదృష్టమే: నిముష నిముషానికీ తలొంచి ... మనిషి మనిషికి పేజాపి- చట్టానికి సంఘానికీ, భయపడుతూ- నరకాన్ని ప్రత్యక్షంగా అనుభవించటం కూడా - ఒక అదృష్టం దాన్నిమళ్లా కరు పంచుకోవాలి,

మద . గీతను ప్రేమిస్తున్నావా?

మహా. ప్రేమించటం సరదాకాదు.

మద . యేమిటి నువ్వు మాట్లాడేది?

మహా. విషాదాన్నీ, విశీదాన్నీ ఇతరుల బ్రతుకులమీద చల్లకు అంటు న్నాను.

మద . మదన్‌కు యెదురుచెప్పినవాళ్ళు యింతవరకూ యెవ్వరూలేరు.

మహా. బ్రతుకుమీద ఆశ - భవిష్యత్ మీద తీపి నాకు లేదు.

మద . నువ్వు అబద్ధాలు నిజాలుగా మార్చేవాడివి,

మహా. యేమిటి నీ ఉదేశ్యం?

మద . నీ అంతరాత్మ నడిగిచూడు వస్తా. (వెళ్ళబోయాడు)

మహా. యింకెంతకాలం సాగిస్తావు ఈ అరాజకాలు.

మద , బ్రతుకు స్వర్గం అయ్యేదాకా.

మహా. స్వర్గాన్ని చేతులారా నువ్వే నరకం చేసుకుంటున్నావు?

మద. కాంతివిలువ తెలిసేదాకా చీకటి వుండాలిగా,

మహా చావు సిద్ధంగా వుందనే మనం బ్రతుకుతున్నామా?

మద . బ్రతుకులన్నీ యెప్పుడోసారి చావు తన్నుకుపోతుంది మ గార్షి! వస్తా. (వెళ్ళబోయాడు)

మహా . మళ్ళినా?

మద , ఇప్పుడు నువ్వు రాకుండావుంచే మళ్ళి నేను రావలసిన పని ఉం దేదికాదు వస్తా [అంటూ చరచరా బయటికి వెళ్ళాడు గీతఎదురు బయటికొచ్చింది.]

మహా. ఏమనుకున్నావా గీతా?

గీత . నాకు మిగిలింది ఏమీ మిగలేదుగా బావా. [దుఃఖం ఆగలేదు]

మహా. శరామూ_ర్తి కన్నీళ్ళు భూమాత భరించలేదు గీతా.

గీత . బావా!

మహా. తరతరాల పాపపంకిలంతో తడిసి - ముద్దయి పసిడిపంటలు పండే తెలుగుగడ్డ - విస్ఫారమై విశ్వేశ్వర్యమై మట్టిగానే మిగిలిపోతుంది గీతా.

గీత నీ సానుభూతికి యెలా కృతజ్ఞతలు తెలుపను బావా ఎలా అభినందించను?

మహా. నాకో సహాయం చేస్తావా గీతా?

గీత . నీకూ మనసుకావాలా బావా?

మహా. ఇష్టంలేని మనసును అడిగి పుచ్చుకునేంత అవివేకినికాదులే గీతా.

గీత , ఏం చేయమంటావు బావా?

మహా. మెరిసే కన్నుల్లోనుండి కురిసే కన్నీళ్ళకు - అర్థం చెప్పాలని వుంది.

గీత . నా బ్రతుకును బజారుపాలు చేస్తావా బావా!

మహా. గీతా.

గీత . నీ అభ్యుదయ భావాలకూ - కవితావేశాలకూ నన్నో కథావస్తువును చేసి - సాహిత్యంతో - చైతన్యంతో - వళ్ళంతా గాయాలు చేస్తావా, నేనేం తప్పుచేశాను బావా? ఆడదానిగా పుట్టిన నేరం కన్నా - యింకేం చేశాను?

మహా. రావణుడు గడ్డతోనహా పెకలించుకుని లంకకు మోసుకెళ్ళిన సీత కూడా ఆడదే గీతా.

గీత . అందుకే బావా. అవమానాలూ, అనుమానాలూ సహించలేక అగ్నిలో దూకింది,

మహా. నిండు కొలువులో వలువలు వూడదీస్తుంటే కురులు విప్పుకుని మానాభిమానాలు కాపాడుకున్న ద్రౌపదిగూడా ఆడదేగా,

గీత . ఐదుగురు భర్తలున్నా అడవుల పాలుగాక తప్పలేదుగా.

మహా, వయసు తరిగిపోతున్న కొలదీ వచ్చేది ముసలితనమే గీతా.

గీత . అయినా ఆడదానికి అగ్నిపరీక్షలు భగవంతుడు ఎందుకు పెట్టాడు బావా?

మహా. నీ ప్రశ్నకు సమాధానం లేదు గీతా.

గీత . నా బ్రతుక్కిగూడా పరిష్కారం లేదు బావా?

మహా. ఉంది గీతా. అందుకే నేను కలంపట్టాను,

గీత . ఏపనీ లేనప్పుడు ఏదో ఒకటి చేయాలిగా.

మహా . నాకెంత పేరుందో నీకేం తెలుసు?

గీత : ప్రతి మనిషికి.... ఏదో ఒక పేరు ఉంటుంది బావా.

మహా: అయితే ... మనుష్ల్ని చంపేవాడు - మానవతను పెంచేవాడు ఒకటేనంటావా?

గీత. మంచి చెడ్డులమధ్య దూరం నాకుతెలుసు బావా.

మహా: తెలిస్తే... నువ్విలా మాట్లాడవు గీతా చంద్రమండలం వెళ్లేవాడికి తిరుపతికొండ మెట్లు ఎక్కేవాడికీ - పెద్దతేడాలేదంటే - నిన్నే మనాలో అర్థం గావటంలేదు.

గీత : నన్నింతవరకే జమ కడుతున్నావన్నమాట.

మహా; లేదుగీతా. నువ్వునటివి. మహానటివి, నీలో ప్రకాశించే కళా తేజం.... ప్రపంచపు అంచులదాకా ... ప్రసరించాలి.

గీత : స్వార్థానికి హద్దుండాలి బావా.

మహా, ఆకాశానికి అంతుందా గీతా?

గీత : బావా.

మహా: అవునుగీతా, మనిషి బ్రతకాలంటే - స్వార్థం కావాలి. కూడబెట్టడానికి - కుబేరుడు కావడానికి స్వార్థం కావాలి. ప్రేమించడానికి-

పేరు గడించడానికి స్వార్థం కావాలి. అసలు భవిష్యత్తులో పయనిస్తున్న మనిషి ప్రతి అడుగూ స్వార్థమన్నదే .. పడుతుంది. ఎంతోమంది జీవితాలు ఈ స్వార్థపు సోపానాలమీదే స్థిరపడ్డాయి. చిగురించాయి కూడా.

గీత : గుండెల్ని బద్దలుచేసే .... స్వార్థానికి లొంగి - అంతరాత్మను మోసం చేసుకోలేను బావా. వస్తా! (వెళ్ళబోయింది)

మహ: ఆ.... గీతా అసలువిషయం చెప్పడమే మర్చిపోయాను మొన్న "కొంపలు తగలడాయ్" అనే గేయం రాశాను... విన్నావుగా!

గీత : "కొంపలారి పోతున్నాయ్" అనికూడా చెప్పావుగా-

మహ: అవునవును... నిప్పు రాజుకున్న తర్వాత - నీళ్ళుపోయటం — ఆరిపోవడం జరుగుతుందిగా- ఇవ్వాళ గుళ్ళో సాహితీసదస్సు వుంది. వస్తావుగదూ!

గీత : సారీ బావా! నేను ఆడదాన్ని.

మహ: నేను నాగరికతాలోకంలో ... నీదే పై చేయి.

గీత : వేయిదాటిన తర్వాత ... మనం కావాలనుకున్నవి, కోరుకున్నవి ఏమీ తిరిగిరావు బావా. నువ్వెళ్ళిరా-

మహ: చూడుగీతా. మొన్న గుళ్ళో ఉపన్యాసంచెబితే, చెప్పకూడదు గానీ ... ఎన్నిచప్పట్లు- ఎన్నిదండలు— అబ్బ మల్లెపూలతో గుచ్చినదండలు - తల మునిగిపోయిందంటే- నమ్ము—

గీత : ఇప్పుడు నాకు తలమునిగిపోయేంత పనుంది బావా. వెళ్ళిరా- (అంటూ లోపలికివెళ్ళింది. మహర్షి నిట్టూర్చి బయటికి వెళ్ళాడు. తెర జారింది)

రెండవ రంగం

(అలంకరణ మొదటిరంగంమాదిరేవుంది, గీత విచారంగాకూర్చుని వుంది మధు గులాబి తీసుకుని బయటనుండి వచ్చాడు)

మధు : గీతా.

గీత : (చూసింది - విరాళవిండిన ప్రేమతో)

మధు : ఈ గులాబి ఎంత అందంగావుందో చూడుగీతా.

గీత : దేవుని పాదాలవరకు చేరినప్పుడు ఇంకా అందంగా వుంటుంది మధూ కాని.... గండు తుమ్మెదలు దాని విందుజీవితాన్ని కలుషితం చేయకముందే కాపాడటం మంచిది.

మధు : ఏమిటి గీతా? పరధ్యానంగా మాట్లాడుతున్నావు

గీత . రక్షణలేని పువ్వులాగా .... నా జీవితం ...

మధు : అదేమిటిగీతా. మధు జీవించివుండగా నీకేమీ అన్యాయం జరగదు జన్మజన్మలకూ ... నువ్వు- నేను భార్యాభర్తలం గీతా.

గీత : మధూ!

మధు: చూడుగీతా. పరీక్షలు పూర్తికాగానే ఇంటికి వెళ్ళి నాన్నను ఒప్పించి పెళ్ళిఏర్పాట్లు చేస్తాను అప్పటిదాకా ... నిన్ను నా గుండెల్లోదాచుకుంటాను.

గీత : మధూ.

మధు: నువ్వు నాకు తోడుగావుంటే - అన్నిసంపదలూ ఉన్నట్లే. నీ నవ్వుల పువ్వులు వికసిస్తేచాలు, నా హృదయం పరవశించి పోతుంది,

గీత : నిజంగా నేనంటే నీ కెందుకింత అభిమానం?

మధు: నీకు నిండయిన హృదయం ఉందిగీతా. ఆ హృదయంనిండా నేను న్నాను. అందుకే - అందుకే గీతా నువ్వంటే నాకిష్టం. (అంటూ ఆమెబుగ్గ గిల్లాడు)

గీత : అబ్బ. ఏమిటి చిలిపిచేష్టలు-

మధు: అందమయిన ఆడపిల్ల - అందుబాటులో వుంటే- మగవాళ్ళు ఏం చేస్తారో మరి?

గీత హద్దులు దాటితే - పెద్దలు కోప్పడతారు. దయచేసి.... వెళ్ళండి.

మధు: మరి ... మన మామూలు...

గీత : మామూలా- అదేమిటి?

మధు: (ముద్దు అన్నట్లు తెలిపాడు)

గీత : అబ్బాయిగారికి ఎంతాశ (ఆతని బుగ్గమీద చిటికెవేసి వెళ్ళబో యింది- మధు.... ఆమెపైట లాగాడు) అబ్బ యెవరయినా చూస్తారు.

మధు: చూడనీ - తొందరగా వెళ్ళయినా చేస్తారు.

గీత : మరీ అకతాయివై పోతున్నావు.

మధు: నువ్వు ఆకురాయివై పోవడంలేదు?

గీత : ఛీ పో- మొండి (అంటు వెళ్ళబోయింది - మధు అడ్డగించాడు. ఇదరూ డ్యూయెట్ పాడుకున్నారు. పాటచివర విడిపోతారు. క్షణం నిశ్శబ్దం.. బయటనుండి మహర్షి వచ్చాడు. ఓ మహాకవి పోజులో నిలబడి ఆలోచిస్తున్నాడు. ఇంతలో రమణ వచ్చాడు.)

రమ : ఏమిట్రోయ్ కవి దీర్ఘాలోచనలో వడ్డావు?

మహా: యేం లేదురా. మద్రాస్ వెళదామని-

రమ చూడు మహాన్. అక్కడ మానవతలు చచ్చిపోయాయి. చచ్చిన వాళ్ళంతా బ్రతుకుతున్నారు. శీలాన్ని ఎరవేసేవాళ్ళు. సిగ్గును విరజిమ్మేవాళ్ళు- ఆత్మగౌరవాన్ని అమ్ముకునేవాళ్ళు - ఆమహా నగరంలో ఖరీదులేని వస్తువులు. అందుకే మహాన్. కళామతల్లి కుళ్ళికుళ్ళి ...ఏడుస్తూంది.

మహా: వ్యక్తిత్వం లేనివాళ్ళు- ఇక్కడావున్నారు రమణా?
రమ : వాళ్ళగొడవ మనకెందుకులే-

మ : నీ గొడవేమిటో చెప్పు-

రమ : నేనోకథ చెవుతాను. నాటిక రాసిపెడతావా?

మ : ట్రై చేదాం చెప్పు.

రమ : అయితే నన్ను పూర్తిగా మూడ్‌లోకెళ్ళిపోని- (అంటూ ఆలో చిస్తూ రెండడుగులు నడిచాడు) ఆ.... వచ్చినది మహాన్. మూడ్ వచ్చినది- ఇప్పుడు మా నటన ప్రశంసనీయం. నటులూ - మహా నటులూ అందరూ మనకు తల వంచవలసిందే ఆహా. మూడ్ వచ్చినదిగాని ఏదో మాటాడుచుంటిని- మహాన్. నేనో చిన్నకథ చెబుతానంటిగదా చెప్పితిని.

మ : అవును మహాశయా చెప్పితిరి, చెప్పితిరి.

రమ , అది ఒక ఉద్యానవనము.

మ : ఆ వనమందొక మేడ. మేడపైన,

రమ : కాదు మహాన్. ఆ ఉద్యానవనమున కొంచెము విశ్రమించుదమని జని- అచ్చటి పూ పరిమళాలు తృప్తిగా నాఘ్రాణించి—

తిరిగి అంతఃపురమున కదుగుమండగా - నడివీధిలో ఒక అడుది
వచ్చినది మహర్షి.

మహ: (నవ్వుచు) ఒరేయ్ నాటకాలు ఆడేవాళ్ళను చూసి నవ్వక-నాగరి
ఏడ్చేవాళ్ళను చూసి నవ్వుతారా ఆడవాళ్ళు నీ పిచ్చిగాని.

రమ: ఊరకే నవ్వుకొనిన మాకింత వేదన- ఆవేదన యేల కలుగును
ఆ సమస్తాంగి మమ్ములను చూసియే నవ్వింది.. వాడి వాడి
అమ్ములను రువ్వినది మహర్షి.

మహ: చాలా అదృష్టవంతుడివి

రమ: ఏమో మ ర్షి తలచుకున్న కొలదీ- గుండెను తొలిచినట్లే అవు
తున్నది. ఏలనో మనసంతా. వెర్రిగంగులెత్తుచున్నది. అవగలాడి
వాలుచూపులు మదీయ హృదయ కుసుమాన్ని గాయము చేసి
నవి.

మహ: ఇంతకూ మందేమీ వేయలేదా?

రమ: కొంచము ఊరట కలిగినపిమ్మట - వళ్ళంతా తడుముకుని- చూసు
కుంటిమిగదా - మా అవయవాలలో చిన్న లోపము కానవచ్చి
నది మహర్షి.

మహ: అదేమిట్రా?

రమ: అవును మహర్షి ఉన్నవి, ఉన్నచోట వున్నవిగాని గుండె
మాత్రము.. మొరటి గురుతులో లేక - యెక్కడో వేగిపోవు
చున్నట్టు అయినది అందుకే.. మేము ఆ పూబోడివెంటకు చేరి
తిమి ఆ సుకుమారి.. సగౌరవంగా తన మందిరానికి ఆహ్వానించి
నది కూడ

మహ: ఆమె అందంగా ఉందన్నమాట?

ర . ఆహా, ఆ వయ్యారి అందము గురించి - ఒక ప్రబంధము వ్రాయ వచ్చు మహర్షీ.

మ రంభ - ఊర్వశి - మేనక - తిలోత్తమలు ....

ర అమె కాలిగోటికి సరితూగరు మహర్షీ, అంతఃపుర కాంతలతో సరి తూగవలసిన నెచ్చెలి, ఒక సామాన్యురాలు ఇంత తనసౌందర్యానికి ముసుగు వేసుకోవటం, ఎంత పిగ్గుచేటు. ఎంతశోచనీయం.

మ : ఇంతకూ ఏం చేశావో చెప్పరా.

ర : ఆ అందాలబాలను అక్కున చేర్చుకుని - ముచ్చట తీర్చుకోవాలని - ముచ్చటపడిపోయాను.

మ ॥ ఒప్పుకుందా మరి.

ర : మహర్షీ, ఏల నీకీ తొందర? నీకూ, నాకు పులకరించి పోవుట లేదుగదా.

మ : లేదులేవోయ్ - త్వరగా ఆ మోరించు -

ర : సుందరీ, మమ్ములను చూసి - తలవుచాటున వేని - ఎందుకు నిల్చితివి? మా గుండెలను ఎందుకిలా లాగితివి? అవి, ముందుగా వేసితివి. ప్రశ్న.

మ : నిన్ను ప్రేమించానందా?

ర : ఆ లేతపెదవులనుండి, ఆ తీయనిమాట వస్తుందనే, ఆశ కాని, ఆ బేల కన్నీరు కార్చినది.

మ : ఎందుకురా?

ర : నేనూ ఆ ప్రశ్న వేసితిని ఆమె మరీమరీ, వెక్కి వెక్కి ఏడ్చినది. అప్పుడు మాకు ఆ జవరాలుమీద జాలి కలిగినది. దేవీ! ఏమిటా

కన్నీరు? ఎందుకిలా వెక్కి వెక్కి ఏడ్చుచుంటివి? అని గుచ్చి గుచ్చి అడిగితిమి.

మ : ఏం చెప్పింది?

ర : హృదయం ఒకసారే ముక్కలయ్యే మాట చెప్పినది. యువరాజా. నేను అందరినీ చూపి నవ్వుతాను మా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే వుంటయ్. అని చెప్పినది.

మ : అప్పుడు గదా, మా చిత్రము చిత్రవధ అయినది; అవలు మేము విశ్రాంతికొరకు ఆ ఉద్యానవనమ్మునకు ఏల పోవలె? పోయితిమి పో - గృహోన్ముఖులమై - పట్టణ మధ్యంబున కేల నేగవలె? ఏగితిపో, ఒక వలపుకింత, ఏకాంతముగా మమ్ములను చూసిఏల నవ్వవలె?

మ : నవ్వెనుపో- ఆ సుకుమారి పుట్టుపూర్వోత్తరాలు గుర్తింపకయే ఇంటిలోని కేల నరుగవలె?

ర : అరిగితిపో - ఆ వయ్యారి ఏల వెక్కి వెక్కి ఏడ్వవలె?

మ : ఏడ్చెనుపో-

ర : మేము యుక్తాయుక్త విచక్షణ విస్మరించి ఆమెను గుచ్చి గుచ్చి ఏల....

మ : [నవ్వాడు. రమణ శృతికలిపాడు]

ర : ఎలావుంది మనకథ?

మ : బాగుందిరా- చాలా బాగుంది- నా కలంలో బిందు నాభావం లో జీవం ఇప్పుడు చూపిస్తాను. తప్పకరాస్తాను.

ర : ఓ, ఐయాంసారీ మహర్షి వస్తా! [వెళ్ళబోయాడు]

మ : ఒరేయ్ రమణా!

ర : అన్నట్లు నీకేమీ చెప్పలేదు గదరా?

మ : ఎందుకు చెప్పలేదు? ఉద్యానవనము-నడివీధి- వాలుచూపులు- వీధి వాకిలి- నవ్వులూ - పువ్వులూ- తర్వాత ఏడ్పులు—

ర : అవేం కాదురా, ఇవ్వాళ నాకు సన్మానం.

మ : యెవర్రా చేస్తుంది?

ర : ఎవరోచేస్తే నోరు మూసుకుని కూర్చుని చేయించుకో దానికి- నేను మామూలునటుణ్ని కాదు మహర్షీ మహానటుణ్ణి.

మ : నువ్వే ఏర్పాటు చేసుకున్నావన్నమాట.

ర : షేకూ- శాలువా- పూలదండలూ యిచ్చిమరీ చేయించుకుంటున్నాను అంతేకాదు — చప్పట్లు కొట్టడానికి కాఫీ ఇప్పించి - ఓ పాతిక మందిని రెడీచేశాను కూడ.

మ : [నవ్వాలని ప్రయత్నించాడు] ఒరేయ్ రమణా ఇప్పుడిప్పుడే నీలో మిడిప్పరయ్యే సూచనలు కన్పడుతున్నాయి రా—

ర : ఒరేయ్ మహర్షీ, మొన్న పరిషత్తులో గెల్చుకున్న రెండు వెండి కప్పులూ, షీల్డూ- మార్వాడీ షాపులో మర్యాదగా తాకట్టుపెట్టి- చేయించుకుంటున్నామరా వస్త్రా [అంటూ రెండడుగులు లోనికి వేసి శాలువా భుజంమీదుగా కప్పుకుని వచ్చాడు] చూడు మహర్షీ, ఇప్పుడు నేనెలా వున్నాను?

మ : ఓ మహాకవిలా వున్నావు?

ర : కవులతో పోల్చకురా బాబూ. కాఫీనీళ్ళు కూడా దొరకవు.

మ : అదిసరే— ఇవ్వాళ మేము ఫోటో తీయించుకోబోతున్నాం- ఆ శాలువా— —

ర : కావాలా?

మ : కావాలని కాదు. మొనన్ని నాకు చేసిన సన్మాన సందర్భంగా- దీన్ని

కప్పాడు. ఇవ్వాళ ఫోటో తీయించుకుందాం అని చెప్పారు.

ర : ఒరే మహర్షి ఓకే ...తీసుకో. [శాలువా తీశాడు] ఒరేయ్ హంగుల కోసం- అందంకోసం - నేనీ శాలువా కప్పుకోలేదురా - చొక్కా చిరుగులూ- అతుకులూ- బయటపడకుండా వుండాలని కప్పుకు న్నాను. ఇంకో గంటఆగితే.... బ్రహ్మాండమైన కాశ్మీరుశాలువా నా భుజాలమీద వుంటుందిరా- తీసుకో మహర్షీ [మహర్షి మీదకు విసిరేశాడు]

మ : (శాలువా సర్దుకున్నాడు) రమణా.

ర : ఒరేయ్ సభలో పాల్గొనడానికి- సన్మానాలు చేయించుకోవడానికి- యీ బోడిశాలువాలు అక్కరలేదురా, ప్రజాభిమానం, కళాప్రతిభ కావాలి. వస్తా (రెండడుగులు వేశాడు బయటికి)

మ : కోపం వచ్చిందా రమణా.

ర : [నవ్వాడు] చూడు మహర్షీ ఎన్నో ఏళ్ళుగా కాఫీలు తాగితాగి— కోపాన్ని కరిగించి- కరిగించి, కరుణారసంగా మార్చుకున్న మన లాంటి వుత్తమ కళాకారుల కళ్ళల్లో, యింకా కోపాలూ, తాపాలూ యెక్కడున్నాయిరా.

మ : ఎందుకురా అలా బాధపడతావ్?

ర : మొదటిసారిగా నేను వేదికమీద నటించినప్పుడు నాప్రతిభకు మెచ్చుకుని మ్రోగించిన చప్పట్లు విన్నప్పుడు నా కోపం చల్లారిపోయింది. ఒరేయ్ ఇప్పుడు కోపంవచ్చి, గుండెను పగులగొట్టుకుని- గట్టిగా ఏడ్చినా, వచ్చేదిమాత్రం కన్నీళ్ళుకాదు మహర్షి, వస్తా [వెళ్ళబో యాడు- సత్యం బయటనుండి ఎదురయ్యాడు)

స : ఏమిటీ కన్నీటి కబుర్లు?

మ : కళాప్రతిష్ఠకు- కన్నీళ్ళే ఖరీదు. అంటుంటే యింకా యీ కాలం క్షమిస్తుందేమిటి అంటున్నావు? (గిరి లోపలనుండి వచ్చింది)

గీత : ఎంతసేపయ్యిందన్నయ్యా వచ్చి?

స : ఇప్పుడేనమ్మా!

గీత : మరి... వెళ్ళిన పని ...

రమ : మామూలే గీత! మనం ఉద్యోగాలకోసం... వెళుతుంటూ బయలు దేరితే నో వేకెన్సీ బోర్డులు-మన కెదురవుతాయ్. అంతే గదా?

స : అవున్రా! సర్టిఫికెట్ చూపినా - సత్యంపేరు వినగానే సరే - పోయిరా అంటున్నారు.

గీత : ఎందుకని?

స : అంతేనమ్మా! సత్యం కేవలం సత్యాన్ని రక్షించడానికే పని కొస్తాడట-

మహ: అంతే బావా! వ్యాపార సంస్థల్లో సత్యం చచ్చిపోయిందిగా-

రమ : ఫ్యాక్టరీల్లో కూడ-సత్యం పలిగిపోయింది గీతా!

గీత : చైర్మనుగారు...ఏమన్నారన్నయ్యా?

స : మొన్నటి మాటనిన్న-నిన్నటి మాట యీ రోజు- అంటూనే వుంటాడమ్మా! ఆయనకేం మహారాజు.

గీత : ఇకమనం ఎలా బ్రతకాలన్నయ్యా?

స : బోలెడు దుఃఖం వుందిగా గీతా, తృప్తిగా తాగి కడుపు నింపు కుందాం, అసలు మన కళ్ళలో కన్నీళ్ళు వుండాలేగాని. యీ జన్మకు కరువేలేదు గీతా,

గీత : అన్నయ్యా!

స : అవునమ్మా, అంతే అంతే.

మహ: కష్టపడి చదివి ... బియ్యేడిగ్రీ సంపాదించాడు బావ. ఇప్పుడు దాన్ని తాకట్టుపెట్టినా-కొనేవాడూ లేడు. పాపం అనేవాడూ లేడు.

రమ : సారా బట్టీలకూ- పాపిష్ఠి త్రాగుడుకూ- పరిశ్రమవుంది. గీతా. కాని....

చదువుకున్నవాడు ప్రతికథానికే-కవిసం చూపడానికూడా, ఒప్పు కోదీ దిక్కుమాలిన చట్టం.

వ : అందుకేరా-అందుకే.... ఎంతోమంది దౌర్భాగ్యులు నికృష్టులూ- యీ కసాయి మూకల కాళ్ళక్రింద నలిగిపోతున్నారు పదవుల విషాలో, మధువుల కుషిలో. మంచివి మానవతనూ-చిత్రవధ చేస్తున్నారు మానవతంగాలూ-మారణ హోమంతో, యీ రామరా జ్యాన్ని రాక్షస రాజ్యంగా మారుస్తున్నారు.

మహ: ఊడిగంచేసే వాళ్ళంటే-ఉపేక్షచూపని అధికారులు, ఊపిరితో వాళ్ళంటే, ఉలిక్కిపడతారు.

వ : అందుకె మహర్షి నాకు వుద్యోగం అక్కర్లేదు.

గీత : అదేమిటన్నయ్యా?

వ : అవునమ్మా, గుక్కెడు చైతన్యం తాగుతాను.

గీత : అన్నయ్యా

వ : బ్రాందీలూ, విస్కీలూ, తాగి, వదవి బాధ్యతలు విస్మరించి- ప్రజలన్నే మర్చిపోయిన, పాలకుల కళ్ళు తెరిపిస్తాను. ఈ దేశ పురోభివృద్ధికో, మెట్లునై, భావితరాల పేరులకు, చైతన్య ప్రసంతినై, అధికారపు మత్తులోవున్న పెత్తందార్ల నరనరాలో ప్రవహిస్తాను ఆ అహంకారుల అణువణువులోచేరి, అడుగడుగునా, అగాథం సృష్టిస్తాను.

గీత : అన్నయ్యా.

వ : ఆదేనేను చేయవలసిన పని గీతా. నాకు మిగిలిన పనికూడా అదే, ఆస్తులు అమ్ముకుని, అహోరాత్రులు శ్రమించి, చదివి సంపాదించిన విద్యకు తిగ్గి, నమ్మి చూసి, పదేపదే ఎగతాళిచేస్తుంటే, ఇంకా నేనెందుకు క్షమించాలి యీ పెద్దరికాన్ని? ఒరేయ్ తమ్ముడా. యీ కళలూ, కవితలూ: జీవితాన్ని వుద్ధరించలేవురా.

రాము : ఉద్ధరిస్తాయని కాదు బావా, ఇలాగే నాటకాలు ఆడీ ఆడీ, ఏవి రూలో చేరిపోతే....

న : అప్పుడుగాని — మిగిలివున్న మానవత, మంటగలిసిపోదు— ఒరేయ్ నాటకాలు ఆడి బాగుపడిన వాళ్ళు కవిత్వాలతో బ్రతుకుల్ని దిద్దుకున్నవాళ్ళు, మనదేశంలో లేరు వుండరుకూడ.

మహా: లేరనికాదు బావా. ఉన్నారు....కాని....

న : మహర్షి ఈ దేశంమీద, ఈ సంపదమీద, కనిపించే ప్రతివస్తువు మీద. వీటిని అనుభవించే హక్కు ప్రతిమనిషికీ వుంది. కాని... మనం... పశువులకన్నా హీనంగా బ్రతుకుతున్నాం, విసిరేసిన విస్తళ్ళలోని మెతుకులకోసం వెదికే కుక్కలు నయం మనకన్నా అరవచాకిరీ చస్తే...దానికి ప్రతిఫలం? అర్ధాకలి. ఒక్క కష్టజీవి కండల్లో స్రవించిన చెమటబిందువు ఖరీదు కన్నీటిబొట్టు ఒక్క కార్మికుని శ్రమకు ఫలితం? వేడి నిట్టూర్పు. కూటికోసం...కుల వనితల శీలాలు తాకట్టుపెట్టే పరిస్థితికి దిగజారినా కనీసన్యాయం చూడని యీ స్వార్థపరుల నికంటకత్వాన్ని ఎందుకు క్షమించాలి?

రాము : ఇలా గొంతెత్తి పెద్దగా అరిస్తే...వాళ్ళు విరగ్గొడతామంటున్నారు బావా - పోలీసులు.

మహా: అవును బావా. సమసమాజ స్థాపన కావాలన్నా. ఈ సంపదలో మాకూ భాగం వుండాలన్నా-తుపాకి తూటాలు దూసుకుపోతున్నాయ్ గుండెలో - ఎంతమంది మహనీయులు తమ పవిత్రమైన రక్తాన్ని చిందించలేదు? ఆ త్యాగమూర్తుల రక్తంలో నుండి - మళ్ళీ త్యాగం గానీ-రక్తంగానీ-చిగురించిందా? కనీసం మిగిలినవారి బ్రతుకుల్ని అయినా-పరిచేపించిందా?

న : ఈ మూఢ విశ్వాసులు ముందు విరగ్గొట్టాలి? కృతజ్ఞతలేని చట్టాల కోటగోడలు పడగొట్టాలి. మతాధికారంతో-రాజకీయాధికారంతో

బానిసలాల బాటలు చెరిపే - స్వతంత్రదార్ఢ్యమున్న అధికార భ్రష్టుల్ని చేయాలి సమధర్మం-సహభావం-వికసింపజేయాలి.

రమ : విప్లవం కావాలంటావా బావా?

ప : ఏదేశంలోనైనా విప్లవంతోనే సమత పుట్టిందిరా-

గీత : చూశన్నయ్యా. ఈ విప్లవాలవీ-ఉద్యమాలవీ బ్రతుకుల్ని చీకటి చేసుకుంటారా?

ప : ఏమిటమ్మా మవ్వనేది?

గీత : దేనికైనా అర్హత కావాలి. జేబులు కొట్టాలన్నా జైలుకు వెళ్ళాలన్నా తగినవాళ్ళే కావాలి. మనం పేదవాళ్ళం. మన జీవితాలు అరిటాకులు ముళ్ళ పొదల్లాంటి అధికారంమీద పడితే నష్టం మనకే-

ప : నిజమే గీతా! కాని.... ఈ బానిస బ్రతుకులు ఎంతకాలం ఈ ఆకలి బాధలు ఎన్నేళ్ళు? అందుకేనమ్మా విప్లవం కావాలంటున్నాను-

మహా: ప్రజా విప్లవం కావాలి

రమ : చైతన్యం విప్లవం కావాలి.

ప : శ్రమజీవుల బ్రతుకులు బంగారుమయంచేసే ప్రజావిప్లవం కావాలమ్మా

మహా: గీతా దేశప్రగతికి ప్రయోజనానికి రాచబాట విప్లవం అందుకే...

నా కలంలో చైతన్యం పోస్తాను-

రమ : నేమా నా గుండెలో-విప్లవజ్వాల వెలిగిస్తాను.

ప : ఆ జ్వాలను.... దేదీప్యమానంచేసి ఆకాశానికి ఎగురవేయండి. బానిస బంధాలలో - తరతరాల చీకటిలో - వెలుగుకోసం-వెదికే ఈ పేద ప్రజల కన్నీళ్ళు తుడవండి ఈ కసాయిపాలకుల కల్కాతాన్ని అందించడానికి-విప్లవఖడ్గం ధరించండి. గెచ్చపొందలా

అల్లుకుపోయిన స్వార్థపు పెడారుల్ని తెగనరకండి. అప్పుడేగాంధీ
అప్పుడే విముక్తి అప్పుడే శ్రమకు తగిన ఫలితం?

రమ : ప్రజావిప్లవం -

మహ: వర్థిల్లాలి.

వ : ప్రజావిప్లవం -

రమ:

మహ: వర్థిల్లాలి

గీత : ముందు భోజనాలకు రండన్నయ్యా

వ : పదమ్మా

రమ : బావా మూడ్‌లో అసలువిషయం చెప్పడమే మర్చిపోయాను.
ఇవ్వాళ నాకు సన్మానం మీరంతా రావాలి.

వ : అఘోరించావ్లే భోంచేసివెళ్లు. (లోపలికి వెళ్ళారు)

రమ : వద్దుబావా. అన్ని ఏర్పాట్లు అక్కడే చేశాను వస్తా. (చర చరా బయటికి వెళ్ళాడు. మహర్షి గీత లోపలికి వెళ్ళారు. తెల్లారింది.)

మూడవ రంగం

(అలంకరణ మొదటిరంగం మాదిరేవుంది. గీత జడ అల్లుకుంటూ బయటకొచ్చింది. అప్పుడే బయటినుండి వచ్చిన సూదన్ ఆమెను నిలువెల్లా చూస్తూ నిలబడి పోయాడు ఆమె అతన్ని అసహ్యంగా చూసి ఒక మూలకు వెళ్ళింది)

గీత. మళ్ళీ ఎందుకొచ్చావు?

సు. చెప్పానుగా వస్తానని?

గీత. దయచేసి యిక వెళ్ళు

సు. యిప్పుడేగా వచ్చింది?

గీత. చెప్పేది నీకే. మర్యాదగా వెళ్లు.

సు. (నవ్వాడు) వెళ్తాను. వచ్చిన పని పూర్తికానీ.

గీత. నా మనసు పరాధీనమైంది. నేను మరొకరికి అంకితమైపోయాను. నా జీవితాన్ని పాడుచేయకు వెళ్ళు.

సు. చూడు గీతా. అందంగాపుట్టిన ప్రతి ఆడది మొదట యెగిరెగిరిపడు తుంది వెర్రెక్కిన తర్వాత పరపాలయిచి మరిగిన తర్వాత ఒది గొదిగి వుంటుంది.

గీత. ముందు నువ్వు వెళ్తావా లేదా?

మ . నేనుచెప్పేది వార్తికాదు మరి.

గీత . యిక నువ్వేం చెప్పక్కరలేదు.

మ . చెప్పకపోతే నీకు అర్థం కావడంలేదుగా.

గీత . మదన్.

మ . తప్పించుకోవాలని నన్నే తప్పుడుమనిషిగా జమకట్టాలని ప్రయ
త్నించకు కసికసిగా మాట్లాడి నన్ను కైపెక్కించకు గీతా.

గీత . ఛీ! నీకు బుద్ధిలేదూ?

మ . యిప్పుడు తెలిసిందా నీకు?

గీత . అనవసరంగా మాట్లాడి బుద్ధి చెప్పించుకోకు

మ . నీలాటి బుద్ధిమంతురాలు యింతత్యాగానికి పూనుకుంటే నేనేం చేయ
గలను? రెడీ శిక్షేమిటో చెప్పు కౌగిలిలో బంధించడమేనా?

గీత . కాదు — కటకటాలలో

మ . (నవ్వాడు) చూడుగీతా. నువ్వు ఆడదానివి.

గీత . ఆదిశక్తివి గూడా.

మ . అందమైనదానివి కూడా.

గీత . నీ పాపం పండేదాకా.

మ . వలపుపండే శుభసమయంలో యివేం మాటలు గీతా.

గీత . ఆడవాళ్ళంటే ఏమిటి నీకి అలుసు?

మ . "పువ్వులన్ని పడతులకోసం - పడతులంతా పురుషులకోసం" అని
ఓ కవిరాశాడు గీతా చదువుకోలా?

గీత . చదివాను. నీలాంటి దుర్మార్గులకు త్వరలోనే నాశనం వుందనికూడ
చదివాను.

మ . గీతా, గీత రాముడు పుట్టినప్పుడే రావణుడు పుట్టాడు.

గీత : అందుకే సీత అగ్నిలో దూకింది.

మ . ధర్మరాజు పుట్టినప్పుడు కురురాజు పుట్టాడు.

గీత . అందుకే ద్రౌపది కురులు విరబోసుకుంది.

మ . పిచ్చిగీతా నువ్వెప్పుడు బాగుపడతావు?

గి . మీలాంటి నీచుల సమాధి కట్టిన తర్వాత

మ . గీతా నా మాటవిను. అనవసరంగా ఎందుకు చెడిపోతావు?

గీత . ముందిక్కడనుండి వెళ్ళిపో.

మ . చూడు గీతా పుట్టినప్పుడే భయాన్ని వదిలేశాను మంచి మానవతలు దూరం చేసుకున్నాను. వ్యక్తిత్వం వచ్చినతర్వాత నీతి- నిజాయితీలను ప్రక్కకునెట్టాను. అన్నీపోగా నాకు మిగిలింది కసి నీమీద కాదు. ఈ సమాజమ్మీద ఈ సంస్కృతిమీద. ఈ మానవమృగాలు సృష్టించిన సాంప్రదాయాల మీద అందుకే అందుకే గీతా. నిన్ను మర్యాదగా అడుగుతున్నాను.

గీత . యింతసేపు నేనూ మర్యాదగానే చెప్పాను.

మ . గీతా గుండెల్లో సుడులుతిరిగే కసిని, కన్నులలో మెరిసే కరకుతనాన్ని చూసి- యీ సంఘం యింతవరకూ నోరెత్తలేదు. యే చట్టం నన్ను బెదిరించలేదు.

గీత . అందుకే బరితెగించావ్.

మ , లేదుగీతా. చెడిపోయాను పూర్తిగా అగాధంలో పడిపోయాను. యిప్పుడు నాలో సహనం లేదు ఓర్పు అంతకన్నా లేదు రా గీతా. క్షమించి - కవ్వించి నన్ను మరీ పశువునుచేయకు నవ్వుతూ రా మధువులు కురిసే ఆ లేతపెదవులు ఒకసారి నోటికందించు సిగ్గుతో ఎరుపెక్కిన గులాబీలాంటి బుగ్గల్ని - ముద్దెట్టుకోనీ - ముగ్గుబుట్టకాని, నవ్వూ మురిసి ఈ లోకాన్ని మర్చిపో హాయిగా నా ఒడిలో నిదురపో రా గీతా. ఒక్కసారి (అంటూ చేయిపట్టుకుని మీదికి లాక్కున్నాడు. ఆమె విదిలించుకుని దూరంగా వెళ్ళింది)

గీత. ఛీ. నువ్వు మనిషివా? పశువ్వా?

మ. [నవ్వుతూ తమాషాగా] ఆ రెండూ కాదు. త్రాగుబోతుని విస్కీ బ్రాండీ జిన్నూ రమ్మూ త్రాగేవాణ్ని మాత్రం కాదు. నీలాటి అందమైన అమ్మాయిలు అందించిన యవ్వన మధువుల తృప్తిగా త్రాగినవాణ్ని. ఎంతోమంది స్త్రీలు తమ పవిత్రమైన శీలాలు మధు కలశాలలో నింపి పెదవులకందిస్తే కడుపారా తాగి కైపెక్కి కళ్లు తిరిగి పాపపుణ్యాల ప్రస్తావన వదిలేసి విలాసాల విషాలు వీధి వీధిన తిరుగుతున్నవాణ్ని గీతా. ఒక్క నిముషం కాలాన్ని వృథా చేసుకుంటే రేపటి అనంత సాగరంలో ఒక్క మధుకణాన్ని మట్టిపాలు చేసిన వాళ్ళమౌతాం రా [అంటూ కౌగలించుకుని ముద్దెట్టుకునే ప్రయత్నం చేసాడు ఆ పెనుగులాటలో ఆమె తప్పుకోబోయింది కాని, అతని చేతికి ఆమె జాకెట్ వెనకభాగం దొరికింది చిరిగింది. పైటచెంగుతో ఆ లోపాన్ని కప్పుతుంది.

గీత. మదన్! నీకు దణ్ణంపెడతాను వెళ్ళిపో!

మ. దణ్ణం దేవుడికిపెట్టు అందం నా కర్పించు.

గీత. వోర్కయ్!

మ. కోపంలోకూడా నువ్వెంత అందంగావున్నావో ఒక్కసారి నా కళ్ళలోకి చూసుకో గీతా [దగ్గరకు వెళ్ళాడు]

గీత. నీకు పుణ్యం వుంటుంది దయచేసి వెళ్ళిపో మదన్.

మ. వెళ్ళడానికే వచ్చాను గీతా.

గీత. నా బ్రతుకు నాశనం చెయ్యొద్దు వెళ్ళు.

మ. ఎవరికో ఒకరికి అర్పించవలసిందేగా నీ బ్రతుకు.

గీత. అందుకే నిన్ను వేడుకుంటున్నాను. నేనిదివరకే ఒకరికి అంకితమైపోయాను.

మ . నేను నిన్ను అంకితంకమ్మని అడగడంలేదు గీతా; ఒక్కసారి నా కోరిక తీర్చమంటున్నాను అంతే.

గీత . వీల్లేదు. మదన్! నీకు పుణ్యంవుంటుంది. వెళ్ళిపో.

మ . నాక్కావలసింది పుణ్యంకాదు. విరిసిన పువ్వులాంటి నువ్వు. నీ నవ్వుకావాలి.

గీత . భగవంతుడు నిన్ను క్షమించడు మదన్, క్షమించడు.

మ . అయినా, క్షమించమని అడిగేంత పాపం నేనేంచేశాను? ప్రేమించమన్నానా? పెళ్ళాడమన్నానా? అందంగా వున్నావుగనక, ఒక్క గుటక అనురాగం పంచియివ్వమన్నాను అదీ తప్పని భగవంతుడు అంటే నిజంగా ఆ దేవుణ్ణి శిక్షించే అధికారం నాకుంది— నా గీతా.

గీత : వీల్లేదు.

మ , ఒక్కసారేగా—

గీత . ఒక్క నిముషంగూడా నువ్విక్కడుండటానికి వీల్లేదు. వెళ్ళు.

మ . వెళ్ళకపోతే కసితో నా బుగ్గల్ని కొరికేస్తావా?

గీత . మదన్.

మ . [నవ్వుతూ] చూడుగీతా. బలవంతం చేయడం నా ఇష్టంలేదని ముందేచెప్పాను. ముచ్చటతీరందే, వచ్చినదారిన వెళ్ళటం, మదన్‌కు అలవాటు లేదనికూడా చెప్పానుగీతా. యిక ఏ అర్థింపులూ నాకక్కర్లేదు. మర్యాదగా నా మాటవింటే మంచిదానివని పించుకుంటావు.

గీత . చూడుమదన్. నీకు నేనేం అపకారం చేశాను?

మద : నువ్వు కళ్ళముందు నిలబడి నవ్విస్తూ, నవ్విస్తూ, వుంటే మనసుకి తాగినంత మైకంగావుంది, అందుకే గీతా, ఈ సుఖాన్ని కాదన్న అనది, దేశంలో యింతవరకూ లేదు గుండెమీద నిద్రపోకటం, పెదవులతో ముద్రవేయడం నేర్చుకున్న అధరాన్ని, ఎవ్వరూ

అనలేదు. అనలేదు, నువ్వు తృప్తిగా అనుభవించేటందుకని కలి నిముషాలు కళ్లుమూసుకున్న తర్వాత, ఈ అమర సుఖం అంతు తెలిసిన తర్వాత కైపెక్కడం, కౌగిలిలో ఒదిగి, కరిగిపోవడం, ఆడవాళ్ళకు ప్రత్యేక మయిన వరదా. గీతా. రా, నవ్వు చెప్ప గొట్టక, నిన్ను పిచ్చిగా అనుభవించే దౌర్భాగ్యం నాకు కలిగించక, ఆనందంగా రా, హాయిగా అనుభవించు, రా. (అంటూ పై కొంగు పట్టుకుని పైకి లాక్కున్నాడు. ఆమె చెంపమీద కొట్టింది. ఆ దెబ్బతో అతని పట్టుదల మరీ ఎక్కువయింది. తెప్పున అరిచినా, గావుకేకేసినా, అతనికి వినపడలేదు. బర బరా లోపలికి ఈడ్చుకు వెళ్ళాడు చీరలాగి బయటికి విసిరేశాడు. జాకెట్, బ్రాసరీ కూడా విసిరేశాడు. అంతే. ,,ఆమె పెద్దగా అరిచింది, గాజుల చిటపటలు ఏడ్పుల హూంకారాలు, విన్పించాయి. క్షణం పళ్ళద్దాం, చొక్కా గుండీలు పెట్టుకుంటూ, బయటికొచ్చాడు' పెదాలు తుడుచుకుంటూ, అంతకుముందు పెనుగులాటలో జారిపడిపోయిన. ఆమెతలలో పూలచెండుమీదుగా నడిచి వెళ్ళబోయి వంగి పూలచెండు అందుకు న్నాడు, ముద్దెట్టుకుని విసిరేశాడు, చీర జాకెట్, బ్రాసరీ నవ్వు కుంటూ లోపలికివిసిరాడు, బయటికి వెళ్ళిపోయాడు గీతమాత్రం వాడిన పువ్వులా బయటపడింది, గోడకు వ్రేలాడుతున్న వస్త్రం ఫోటోదగ్గరకు వెళ్ళింది. పిచ్చిగా నవ్వుకుంటూ)

గీత : అయిపోయిందన్నయ్యా. అంతా అయిపోయింది. ఇన్నాళ్ళూ మతం కాపాడుకొంటూ వచ్చిన మానవత. ఒక్క నిముషంలో మంటగలిసి పోయింది. నీ ముఖం ఎలా చూడన్నయ్యా? ఎలా జీవించను? అపవిత్రం అయిపోయిన ఈ బ్రతుకు నాకక్కరలేదు. పాపపంకిలమయిపోయిన, ఈ పాపిష్ఠి శరీరాన్ని ఏ గంగలో నయినా కలిపేస్తాను. ఈ పాపాన్ని యింతటితోనే కాల్చి బూడిద చేస్తాను. నేను బ్రతికి భారతజాతి మహిళలకు కళంకం తెసుకురా గూడదు. ఈ భయంకర మానవ మృగాలచేతుల్లో, నలిగిపోయిన

మొగవత్తిణి చేస్తే ఓగురించవగూడదు. వాడినవువ్వులు రాళ్ల పాలుకావ
లసిందే. [illegible] ల కాళ్ళక్రింద [illegible] లిగిపోయి పాడైపోతాయి, వర
మాలన్నీ [illegible] గావు. వెళ్ళిపోతాను. శాశ్వతంగా
వెళ్ళిపోతాను, [అంటూ రెండడుగులు వేసింది. బయటనుండి
మధు వస్తూ [illegible] ఆమె నిర్ఘాంతపోయింది, "మధూ" అంటూ అస్ప
ష్టంగా గొణిగింది]

మధు : దేవుడు [illegible] గీతా.

గీత : నన్ను [illegible] శాపించాడు మధూ.

మధు : గీతా.

గీత : ఇప్పుడు నేను బయటికి వెళ్ళాలి–

మధు : అదేమిటి గీతా.

గీత : జీవితం, అందమైన గులాబీ మధూ.

మధు : అవును. [illegible] వాటి ముళ్లుకూడా వుంటాయి.

గీత : అందాలను హత్యచేసేవాళ్లూ, గులాబీలను గొంతు కోసేవాళ్లు చాలామంది వున్నారు మధూ.

మధు : గీతా నేను ఏదో శుభవార్త చెబుతాను

గీత : నేను వెళ్ళాలి మధూ–

మధు : ఎక్కడికి?

గీత : మళ్ళీ తిరిగిరాలేనిచోటికి–

మధు : అసలేం జరిగింది?

గీత : చెప్పలేను–

మధు : నన్ను [illegible] వాడిగానే జమకట్టి, గుండెల్లో బాధను దాచుకుంటావా గీతా?

గీత : మధూ.

మధు : చెప్పు గీతా? నా ముఖంచూసి. ఒక్కనిజం చెప్పు–

గీత . ఎలా చెప్పను? ఏమని చెప్పను మధూ?

మ . అంటే—

గీత . నేను ఆరదాన్ని మధూ? యింతకాలం పెద్దలు సృష్టించిన హద్దులమీద నిలబడ్డాను. కాని, కాలం,

మ ఏం చేసింది?

గీత . మనిద్దరిమధ్య బరిగీచింది.

మ , ఆబరి తెగించడానికే, మనకు పెళ్ళి జరగాలి గీతా.

గీత . మనపెళ్ళి, దేవుడు మనకిచ్చిన అదృష్టాలన్నిటితో పెళ్ళి అపురూపమైంది, అపూర్వమైంది మధూ? కాని, కొందరికే ఆ అవకాశం కలిసివస్తుంది.

మ . అదేమిటిగీతా. మనపెళ్ళి జరగదనే అనుమానంగా వుందా?

గీత . జరగకుండా వుంటేనే మంచిది మధూ.

మ .గీతా.

గీత . నాకు అప్పుడే పెళ్ళిచేసుకోవాలని లేదు

మ . గీతా ఏమిటి నువ్వనేది॥

గీత . సంసారబాధ్యతలు స్వీకరించాలని నాకులేదు మధూ.

మ . ఎందుకిలా మాట్లాడుతున్నావు గీతా.

గీత . మళ్ళీ మళ్ళీ నాచేత ఎందుకుచెప్పించాలని ప్రయత్నిస్తావు మధూ.

మ . మరి నన్నెందుకిలా చేశావు?

గీత . నేనెందుకిలా అయ్యానో - నీకేం తెలుసు?

మ . నన్ను ప్రేమించినట్లు నటించావన్నమాట?

గీత . నటించడానికి ప్రేమించవలసిన అవసరం లేదు మధూ.

మ . పెళ్ళి చేసుకుందామని - చేతిలో చేయి వేయలేదా నువ్వు?

గీత . ఎదలో ఎదనుకూడా కలిపాను.

మ . ప్రేమపేరుతో వలపు ఊయల వూగించలేదా నన్ను?

గీత : ఊహలతో పాపిరాతక యిద్దరమూ పొగివలారివమూం వింటా
మధూ.

మధు : మరి ఎందుకిలా మారిపోయావు?

గీత : యిప్పుడు నేనేం చెప్పలేను మధూ.

మధు : మనసెళ్ళకి మాత్రం అభ్యంతరం చెప్పకుగీతా.

గీత : అలా జరగడానికి వీల్లేదు మధూ!

మధు : ప్రేమించినట్లు నమ్మించి- నటించి - నన్నెందుకు నవ్వులపాలు
చేశావు. నేనేం పాపం చేశాను?

గీత : మధూ మధూ.

మధు : చెప్పుగీతా. నా గుండెల్ని అగ్నిగుండాలుగా మార్చాలని ఎందుకు
ప్రయత్నిస్తున్నావు? నన్ను కావాలనుకునే దానివైతే ఈ ఒక్క
విజం చెప్పు గీతా.

గీత : ఏమిచెప్పలేని నిస్సహాయస్థితిలో వున్నాను మధు. నన్నిలా,
అడక్కు - దయచేసి వెళ్ళిపో.

మధు : గీతా!

గీత : వెళ్ళుమధూ. నామీద ఏమాత్రం గౌరవంవున్నా. వెంటనే వెళ్ళిపో

మధు : అలాగేగీతా కాని ... ఒక్కటిమాత్రం చెప్పివెళ్తాను.

గీత : ఏమిటి?

మధు : నిన్ను మొదటిసారిగా చూసినప్పుడు నా హృదయాన్ని పోగొట్టు
కున్నాను కాదుగీతా పగలగొట్టుకున్నాను. ఆశల చిగుళ్ళను చేతు
లా నరికివేస్తున్నావు.

గీత : మధు.

మధు : చూడుగీతా, ఎప్పుడొచ్చినా - నవ్వుతూ నవ్విస్తూ నన్ను పిలిచి
ఆహ్వానించేదానివి. "నన్ను స్వర్గానికి తీసుకువెళ్ళుగీతా" అనగానే
మధురంగా పాడేదానివి. ఆ పాటలోనే లోకాన్ని. జీవితాన్ని

ఇంతకాలం మర్చిపోయాను. మధురాను ముగ్ధుణ్నయ్యాను కాని,
గీతా విధి ఎదురుదెబ్బ తీసిందని నా హృదయం గాయంచేశావు,

గీత . నా గుండెలో రగులుతున్న అగ్నిగురించి నేనెవరికి చెప్పుకోను
మధూ ఎలా చెప్పుకోను.

మ . పోనీ.... ఒకపాట అయినా పాడగలవా?

గీత . జీవితం విషాదం అయిందని ఎలాపాడను మధూ.

మ . నేను వెళ్ళడానికైనా నువ్వుపాడాలిగా గీతా.

గీత . మధూ!

మ . నీతో స్నేహంచేసిన నేరానికి ఆఖరిసారిగా ఒక్కపాట అయినా
వినిపించలేవా గీతా?

గీత : పాడతాను మధు నీ కోసం ఆఖరిగీతం పాడతాను. (అంటూ విషా
దంగా పాడుతుంటూ ఓ ప్రక్కకువెళ్ళింది మధు చప్పట్లుకొట్ట
బోయి ఆగాడు)

మ . క్షమించుగీతా. జీవంలేని నవ్వులూ తాళంలేనిచప్పట్లు నిన్ను బాధ
పడితే క్షమించు వస్తా. (వెళ్ళబోయాడు)

గీత : మధూ

మ : యింకేం కావాలిగీతా?

గీత . చిన్న సహాయం చేయగలవా?

మ . (పెదాలమీద నవ్వాడు విరాళగా) అదేమిటిగీతా. అడగకపోయినా
మనసిచ్చాను నీకు ఇష్టంగా తృప్తిగా వున్నంతసేపు దాన్ని నీ
వద్దనే వుంచుకుని విసుగేసి విసరి వీధిలోపడేసినా విరిచిముక్కలు
చేసినా నిన్ను యేమన్నానా? చెప్పుగీతా ఏం కావాలి?

గీత , నన్ను నీచంగా చిత్రించకు మధూ.

మ . విచిత్రంగా ఆడుకుంటున్న ఆ భగవంతుడ్ని ఎలా ప్రశ్నించాలో
అర్థంగాని నాకు నిన్నెలా చిత్రించమంటావు గీతా?

గీత . మధూ.

మ. - వస్తాగితా. నీ మనసు తేలికయినప్పుడు - గుండెలు పూసిరిపేట్లు కున్నప్పుడు - నన్ను గుర్తుచేసుకో. అప్పటిదాకా నీ కోసమే ఎదురుచూస్తూ వుంటాను. (వెళ్ళిపోయాడు)

గీత : మమా [అంటూ సత్యంఫోటో దగ్గరకు వెళ్ళింది. యేడుస్తూ] అన్నయ్యా నన్ను కళామూర్తిని చేసిన ఆదర్శమూర్తి వెళ్ళి పోయాడన్నయ్యా. చీకటి కడుపున ఆదర్శజ్యోతి వెలిగించాలని తపించి- తపించి నా జీవితంలో వెలిగిన మహత్తర కళాతేజం ఒక్క నిముషంలో ఆరిపోయిందన్నయ్యా. ఆరిపోయింది! ఏడుస్తూ లోపిక వెళ్ళబోయింది - బయటనుండి రమణ మూర్తి వచ్చారు]

మూర్తి. మళ్ళీ ఏడుస్తున్నావా గితా?

గీత : లేదుబావా నేనెందుకేడుస్తాను?

మ . చూడుగితా. సత్యం వెలిగించిన సమిధలం మేము. ఈ చిన్నిసమి ధలు సమరజ్వాలలై స్వార్థపరుల హృదయంలో చిచ్చైపురాళ్ళుగా మారిన గుండెల్ని కాల్చివేసి మహోజ్వల జ్వాలలుగా మారడానికి నీ కన్నీరు చమురుగా పోశారు. త్యాగాన్ని సహనాన్ని పోసి సమసమాజ నిర్మాణానికి సమైక్యతా పునాదులు కట్టడానికి మా యిద్దర్ని వెలిగించు గితా.

గీత . నేనే చీకటిగా మిగిలిపోయాను బావా.

ర . చీకటిని చీల్చడానికి స్వార్థాన్ని కూల్చడానికి మేమున్నాంగితా, సత్యం జీవించాలి

గీత . అంటే.... అన్నయ్య కేమైనా....

మ . విప్లవజ్వాల ఆరడానికి వీల్లేదుగితా.

గీత . అంటే....

ర . మహోగ్రరూపం దాల్చిన మానవతాజ్వాల యీ దేశ నాశనానికి పూనుకున్న స్వార్థాన్ని మసిచేయాలి. చట్టాన్ని - శాసనాన్ని

పెద్దరికం పేరుతో పెత్తనపు దారులతో బిగించిన అధికారం అంత
రాంతరాల్లో చేరి- చైతన్యం వెలిగించాలి, అనంత అభ్యంతరాల్లో
ప్రచండజ్వాలగా ప్రభవిల్లాలి.

గీత . ఈ మాటలు నా కర్థంగావడం లేదు బావా?

మ . మనసత్యం అనంత విప్లవయజ్ఞానికి మహోగ్రరూపం ధరించాడు.

గీత . అధికారం కళ్ళుతెరిస్తే-

ర . అవును గీతా. అధికారం కళ్ళుతెరిస్తే.... సరియైన ప్రశ్న. మహర్షి
నేను వెదుకుతున్నాను. [రెండడుగులు వేసి)

మ . ఒరేయ్, ఎక్కడికి?

రమ. మూడ్‌లోకి వెళ్ళి సమాధానం వెతకుతాను (ఆలోచించాడు) ఆ...
వచ్చినది మహర్షి గీతవేసిన ప్రశ్నకు సరియైన సమాధానం
వచ్చినది. ఈ దేశంలో అధికారం కళ్ళుమూసి - యెన్నోఏళ్ళు
గతించినవి.

మ . అందుకే రమణా! ఎన్నోఏండ్లు గతించినవి- కానీ శ్మశానస్థలిన్.
కనుల్ మోడ్చిన మందభాగ్యుండు ఒక్కండును తిరిగి లేచి రాడిక
అన్నాడు విశ్వకవి జాషువా!

రమ. శాశ్వతంగా కనులుమూసినవారిని ఉద్దేశించి అన్నమాటలివి. కాని-
వీళ్లు? పెత్తందారులు.... నాయకత్వాన్ని గుప్పెట్లో బిగించి అంద
లాలమీద దొర్లుతున్న అధికార దురంధరులు. పదవులు పట్టుకొని
తరతరాలుగా వ్రేలాడుతున్న మహా మంత్రగాళ్ళు గాఢనిద్రలో
మునిగిపోయారు, వీళ్ళనులేపడానికి, ఎన్ని వేలకంఠాలా దిక్కులు
పిక్కటిల్లేలా అరచినా- లేవనే లేవరు-

మహ. గీతా వాళ్ళను లేపడానికి ఒక్కటే ఆయుధం,

రమ. అదే విప్లవజ్వాల, ఆ జ్వాలను చైతన్యంతో రగిలించి. గుండెల
లోతులలో అంటుకుపోయేలా మందవేస్తేనేగాని .. కనీసన్యాయం
జరగదు గీతా,

7

గీత : మీకోపం కారింపేదెవరో కూడా తెలుసా బావా?

రమ . ఎఱ్ఱటోపీలూ, బ్రహ్మీసాలూ, తుపాకులూ, తూటాలు.

గీత . మీకచ్చే బహుమానం కూడా తెలుసుగా–

మహ, తెలీకేం? సంకెళ్ళు. జైళ్ళు.

గీత . యిన్ని తెలిసి యెందుకిలా తయారయ్యారు

రమ . అవమానము క్షమించరాని మహాపరాధము. సత్యానికి నయూము సహోదరిపై చైతన్యస్రవంతిపై। పిరికిని మాలో ప్రవహింప జేయాలని ప్రయత్నం చేస్తున్న నీ అసహాయత సహించరానిది గీతా.

గీత . బావా.

మహ. అవును గీతా. మన భవిష్యత్తును బంగారం చేసుకోవడం.... మన వంతు కర్తవ్యంకాదా చెప్పు.

గీత . నిప్పును ముట్టుకుంటే నీచేయే కాలుతుంది బావా. (యింతలో బయటనుండి సత్యం వచ్చాడు)

స . ఏమిట్రా మీటింగ్?

రమ . అబ్బే ఏంలేదు బావా. చచ్చినవాళ్ళను లేపడానికి మందులున్నా యేమోగాని, ఈ బతికిచచ్చినవాళ్ళను మేల్కొలపడానికి ఎన్ని గొంతులు కావాలి అంటున్నాను అంతే.

స . ఏమ్మాగీతా. ఏమిటలా వున్నావు?

గీత. ఏం లేదన్నయ్యా? బావా చెపుతున్నాను.

స : నాకు తెలుసమ్మా? మ [illegible] వెదుక్కుంటూ వెళుతున్న భవిష్యత్తును గురించి నువ్వెంత కృంగిపోతున్నావో నాకు తెలుసు.

గీత . అన్నయ్యా.

స . అవునమ్మా. యికనేను మీతో కలిసి, ఆనందాన్ని పంచుకునే అంత కాలంలేదమ్మా.

గీత . ఏమిటన్నయ్యా నువ్వనేది?

త . ఏం జరిగింది బావా?

మ . ఏవరయినా వెదకుతున్నారా బావా?

న . చట్టమే వెదకుతుంది మహర్షి?

గీత. అన్నయ్యా?

న . అవునమ్మా? చట్టానికి లొంగిపోయి కర్తవ్యానికి ద్రోహం చేయ
లేను.

రమ: మరేంచేస్తావ్ బావా?

న . మీ అందరికీ కొన్నాళ్ళు దూరంగా వెళ్ళిపోతాను.

గీత . అన్నయ్యా

న , నేను పారిపోవడంలేదమ్మా? యిన్నాళ్లు నన్ను నమ్ముకున్న
మిత్రులని, కాపాడటానికి, నేను నమ్ముకున్న సిద్ధాంతాన్ని రక్షిం
చడానికి వెళ్ళకతప్పదు.

గీత . సమసమాజ స్థాపనకోసం -అర్పణచేసిన ప్రతిఅణువూ శరీరంలో
ప్రవహించే ప్రతినెత్తురుబొట్టుకూ ఫలితం యిదా అన్నయ్యా.

న . గీతా.

రమ. యుగయుగాల దోపిడిలో మిగిలిన తరతరాల చీకటిని చీల్చడానికి
చేపట్టిన విప్లవజ్వాల అడవుల్లో వెలిగిస్తావా బావా?

న . లేదు రమణా, ఈజ్వాల ఆరేదికాదు- యిది మనం వెలిగిస్తే వెలి
గేదికాదు. అందరూకలిసి- చైతన్యంపోసి వెలిగించే మహోజ్వల
జ్వాల - ఎన్నటికీ ఎడారులపాలు కాకూడదు. అసలు ప్రతి
మనిషిలోనూ ఒకజ్వాల రగలాలి. ప్రతి గుండె అగ్నిగుండంగా
మారాలి. ప్రతిచేయీ ఆకాశాన్నంటే ఎర్రకాగడా కావాలి.
అంతే రమణా, అంతే:

గీత , అయితే ... నేను... నేను ....

మ శా. మేమున్నాం గీతా. నీ భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ప్రాణాలైనా
అర్పిస్తాం.

న . చూడమ్మా నాలాంటి అన్నయ్యలు యింకెంతమంది తల్లులో—

పిల్లల్ని - చెల్లెళ్ళను వదిలేసి - సమరజ్వాలలై పోతున్నారో —
నీకు తెలీదు గీతా.

గీత . అన్నయ్యా.

స . అవునమ్మా సత్యానికి బాగస్తులైన వాళ్ళంతా చట్టానికి నేరస్తులుగా కనిపిస్తారు. త్యాగానికి వారసులైన వాళ్ళంతా - స్వార్థానికి బలి కాక తప్పదు, రమణా, మహర్షి నీకు బావే కాదు. యికనుండి నిజమైన అన్నయ్యలు కూడ. నిత్యం బ్రతికినంతకాలం సంస్కృతికి ఏ లోపం రాదు గీతా.

గీత . అయ్యో భగవాన్ [అనగానే బాయట విప్లవనినాదాలు వినిపించాయి రమణ, మహర్షి వాకిలిదాకా వెళ్ళి చూసివచ్చారు]

స . కర్తవ్యం పిలుస్తోంది గీతా, వస్తా [వెళ్ళబోతాడు]

గీత . అన్నయ్యా,

రమ . బావా సమాజవికాసానికి పూనుకున్న కర్తవ్యం కన్నా గీత భవిష్యత్తు బాగుచేయడం మా లక్ష్యం. నిశ్చింతగా వుండు బావా.

స . వస్తానమ్మా (వెళ్ళబోయాడు]

గీత . అన్నయ్యా అన్నయ్యా....

స . కర్తవ్యాన్ని కట్టవేసే దానికి కన్నీళ్ళు చాలవమ్మా. అభ్యుదయానికి అంతస్తులు నిర్మించడానికి మనమంతా పునాదులు వేయాలి. లేకపోతే ఈ దేశం బాగుపడదు గీతా. అందుకే నేను వెళ్ళాలి వస్తా [అంటూ గబగబా బయటికి వెళ్ళిపోయాడు]

గీత . అన్నయ్యా [బావురుమంది]

రమ. యిప్పుడు ఏడ్వటానికి సమయం కాదు గీతా,

గీత నాకు మిగిలింది ఏడుపు బావా.

మహ. ఏడుపు కొందరికి ఆ వాళ్ళకు ప్రత్యేకంగా భగవంతుడు ప్రసాదిస్తాడు గీతా. అందుకే నీ చీకటి జీవితాన్ని వెలిగిస్తాం.

గీత . నాకు అదృష్టం లేదు బావా.

మహా. అదేమిటి గీతా.

గీత . నేను అందరిలా పుట్టలేదు అగ్నిపరీక్షల్లో పుట్టాను చిన్నప్పుడే తల్లిని పోగొట్టుకున్నాను. బిట్టకట్టడం నేర్చినతర్వాత - తండ్రిని దూరం చేసుకున్నాను. కంటికి రెప్పలా కాపాడిన అన్నయ్య .... యిప్పుడు వెళ్ళిపోతాడు యిక నేనెవరికోసం బ్రతకాలి? ఎందుకు బ్రతకాలి?

రమ . చూడు గీతా, చావు కూడా అందరికీ అనుకున్నప్పుడూ కోరుకున్నప్పుడూ రాదమ్మా. మధు యెక్కడున్నాడో చెప్పు - అతనితో మాట్లాడి పెళ్ళి జరిపిస్తాం.

గీత . ఈ పెళ్ళి జరగదు బావా

రమ . గీతా.

గీత . జరగడానికి వీలులేదు.

మహా. యెందుకని గీతా?

గీతా : కారణం చెప్పడానిక్కూడా నోరు కట్టుబడిపోయింది బావా నన్నేమి అడగొద్దు,

రమ : గీతా నీకు మేము పరాయివాళ్ళం కాదు,

మహా: నీ కోసం ఏంచేయడానికైనా సిద్ధంగా వున్నాం గీతా,
కట్నాలూ కానుకలూ కావలసివస్తే...నా భాగం ఆస్తివుంది.
అమ్మి .. లక్షణంగా పెళ్ళి జరిపిస్తాం గీతా.

గీత : వద్దు బావా. మీరంతా త్యాగానికి పూనుకుని ఆత్మీయత మంచి తనంతో కట్టిపడెయ్యొద్దు. మీకు దణ్ణం పెడతాను దయచేసి నన్నేమీ అడక్కండి బావా! అంటూ లోపలికి వెళ్ళింది ఏడుస్తూ)

రమ : మ ర్షి గీత ఏడుస్తుంది మధు మోసం చేయలేదుకదా.

మహా: ప్రేమికులు విడిపోయారంటే అంతకిమించి మరొకటి వుండదు.
అసలా ప్రేమనుండి విడిపోవాలంటే పెద్ద భూకంపం రావాలి.

రమ : మరి గీత ఎందుకిలా మారింది!

మహా: పద తెలుసుకుందాం. (లోపలికి వెళ్ళారు. తెరపడింది)

నాలుగవ రంగం

[కరుణాకరంగారి రెండంతస్తులమేడ అందంగా ఆధునాతనంగా వుంది ముందుహాలో ఖరీదైన పర్నిచర్ వుంది డ్రాయర్ మీద పుస్తకాల దొంతర పూలకుండీ - ఫోను. ఫ్యానూ వగైరా వున్నాయి. పింక్ డోర్ కర్టన్స్ వాకిళ్ళకు వ్రేలాడుతున్నాయి, రెండు వాకిళ్ళ మధ్యభాగంలో రేడియోస్టాండ్ వుంది. గోడలకు దేశనాయకుల ఫొటోలు ప్రకృతి చిత్రాలు తగిలించినారు - గోడ గడియారం రాత్రి ఎనిమిది గంటలు మ్రోగింది. రత్నాలు లోపల్నుండి వచ్చి పర్నిచర్ శుభ్రంగా తుడిచి రేడియో ఆన్ చేశాడు రేడియోలో చక్కని సినిమాపాట వచ్చింది- ఇంతలో మేడదిగి గీత ముందుహాలో కొచ్చింది- రేడియో ఆపుచేసి ఓ కుర్చీలో కూర్చుని పేక్లి తిరగవేస్తూంది. రత్నాలు ఆమెను పంకరించాలని ప్రయత్నం చేశాడు]

రత్నా : అమ్మాయిగారూ

గీత : (తలెత్తి చూసింది)

రత్నా ; నాపేరు రత్నాలండి.

గీత : తెలుసు.

రత్నా : నేనీయింట్లో పనివాణ్ణి-

గీత : అదీ తెలుసు.

రత్నా : మీరీయింటికి రాకపూర్వం.... అయ్యగారికి....నేనే అమ్మాయి గారూ.

గీత : (చూసి ఏమీ అనలేకపోయింది)

రత్నా : చూడండి అమ్మాయిగారూ

గీత : నువ్వేమంటే పనిపాడివి. పసిపాడివి,...అంతేకాదు... అయ్యగారి మంచి చెడ్డలు చూడ్డానికి నీకన్నా-ఎవ్వరూ లేరు- అంతేగా?

రత్నా : మీకు కోపం వచ్చినట్లుంది?

గీత : లేదు రత్నాలు. లేదు.

రత్నా : ఎంత చల్లగా పిలిచారమ్మాయిగారూ నిజంగా మీ పిలుపులో ఎంత తీయదనం - ఎంత కమ్మదనం వుందో చెప్పడం చాలా కష్టం అమ్మాయిగారూ.

గీత : నువ్వు చదువుకున్నావా రత్నాలూ?

రత్నా : చదివానులెండి ఉద్యోగం చేయడానికి పనికొస్తుం దనుకున్నను కాని పూదిగం చేయడానికి వుపయోగపడింది. అయినా అమ్మాయి గారూ ఈ రోజులలో డిగ్రి సంపాదించినా లాభం లేదులెండి.

గీత : ఇంతకీ నువ్వు చెప్పేదేమిటి?

రత్నా : అయ్యగారికి నేనంటే చాలాయిష్టం అమ్మాయిగారూ,

గీత : ఆయన చాల మంచివారు

రత్నా : కాదమ్మాయిగారూ, మంచి హృదయం గలవారు. గుండెలనిండా ఆత్మీయత నిండినవారు

గీత : అవును

రత్నా : మిమ్మల్ని చూస్తుంటే నాకేమనిపిస్తుందో తెలుసా అమ్మాయి గారూ.

గీత : చెప్పకుండా ఎలా తెలుస్తుంది?

రత్నా : చెబితే అర్థం చేసుకోవడంలో అర్థం లేదమ్మాయిగారూ.

గీత : రత్నాలూ

రత్నా : మళ్ళీ పిలవండమ్మాయిగారూ.

గీత : నీకెవరూ లేరా?

రత్నా : ఇప్పుడెవరూ లేరండీ, కాని ఆ పిలుపులో దూరం అయిపోయిన నా చెల్లిగొంతు వినిపిస్తూంది నా చెల్లి అచ్చం మీలాగె వుండేది.

గీత : ఇప్పుడెక్కడుంది?

రతా : మనకు చాలా దూరంలో పిలిస్తే వినపడనంత దూరంలో వుందమ్మాయి గారూ.

గీత : అంటే, ఆమె...

రతా : చనిపోయిందమ్మాయిగారూ.

గీత : రత్నాలూ.

రతా : అమ్మాయిగారూ ఆమె పేరేమిటో తెలుసామీకు? ప్రగతి బాగుంది కదండి.

గీత : ప్రగతి, చాలా బాగుంది

రతా : అవునమ్మాయిగారూ. ప్రగతి చాలా బాగుండేది. కాని, కాని, ప్రగతిని, : మావూరి పెద్దమనిషి అంటే మా సమితి ప్రెసిడెంటు—

గీత : ఏం చేశాడు?

రతా : ఈ దేశంలో నాయకత్వం చేపట్టిన స్వార్థపరులు ప్రగతిని ఏం చేస్తారో తెలీదా అమ్మాయిగారూ. ప్రగతి పంతులమ్మగా పని చేస్తుండేది. పదినెలలు పనిచేసినా, జీతం యివ్వని అధికారాన్ని కోపగించుకుంది, ప్రగతి నోరెత్తిందనే కోపంతో, సమితి ప్రెసిడెంటు ప్రగతిని ఒంటరిగా చూశాడు. అధికార గర్వంతో అహంకారపు ఎత్తుగడలతో, స్వార్థం పెచ్చరిల్లిన కళ్ళతో ప్రగతిని చెరిచాడు అమ్మాయిగారూ, మానభంగం చేశాడు.

రతా : అవును రత్నాలూ. పదవుల మత్తులో, ప్రగతినిచూసి ఓర్వలేక పోయి వుంటాడు

రతా : అప్పుడు. నా ప్రగతి ఏంచేసిందో తెలుసా?

గీత : తెలుసు రత్నాలూ, ఆత్మహత్య చేసుకుంది, ప్రగతి ఆత్మహత్య చేసుకొంది అంతేగా—

రతా : అప్పుడే అమ్మాయిగారూ. నా ప్రగతి నన్ను దగ్గరకు పిలిచింది.

"ఓరేయ్ అన్నయ్యా నేను చచ్చిపోతున్నాను. ఈ నాయకుల చేతులలో నీ ప్రగతి నాశనమై పోయింది శిలంపోయిన ప్రగతి జీవించలేదు ప్రగతికోసం నువ్వెంత ఏడ్చినా లాభంలేదురా" అంటూ కన్నుమూసిందమ్మాయిగారూ.

గీత : నీ కెంత అన్యాయం జరిగింది రత్నాలూ.

రత్నా : అయినా నాకేం ఫర్వాలేదమ్మాయిగారూ ఇప్పుడు మీరున్నారుగా నా ప్రగతిని మీలో చూసుకుంటూ హాయిగా కాలం గడుపుతాను నా చెలిని మీ కళ్ళలో చూసుకుంటూ తృప్తిగా జీవిస్తానమ్మాయి గారూ.

గీత : అలాగే రత్నాలూ. అలాగే—

రత్నా : (కళ్ళు తుడుచుకున్నాడు) ఇప్పుడు చెప్పండమ్మాయిగారూ మీరి యింటి యజమానులు నేనీయింటి పనివాణ్ణి. నన్నేం చేయమం టారు?

గీత : ఏమీ చెయ్యొద్దు రత్నాలూ. నవ్వుతూ, నవ్విస్తూ వుంటే చాలు—

రత్నా : అదేమిటమ్మాయిగారూ అయ్యగారూ అంతే అసలు నేనీయింట్లో వుంది ... (ఇంతలో కరుణాకరు మేడదిగి హాలోకొచ్చారు)

కరు : మమ్మల్ని నవ్వించడానికి నవ్వులతోటలో నడిపించడానికి [గీత ఓ ప్రక్కకు వెళ్ళింది సిగ్గుగా]

రత్నా : బాబుగారూ.

కరు : విన్నావుగా గీతా ఇన్నాళ్ళు గుండెలనిండా విషాదాన్ని. కన్నుల నిండా నిరీక్షాన్ని—ఈ అమాయకుని నవ్వులతోనే వెలిగించాను. అతదిక్కులేని వాడు. దీపం వెలిగించే భాగ్యం కరువైన యీ మేడకూ, అదే జ్యోతిగా మిగిలిపోయాడు. ఇప్పుడు నీ రాకవలన, చీకటి విడిపోయింది, శూన్యమయమైన నా హృదయంలో వెన్నెల నిండిపోయింది, ఇదంతా నా అదృష్టం గీతా.

గీత : లేదండీ ఇదంతా నా అదృష్టం, జీవితంలో ఎన్నడూ వూహించని

కలలు, నన్ను స్వర్గసోపానాలమీదినుంచి ఆకాశమంత, అంతస్తులో
ప్రతిష్ఠింపచేశాయి. నేనే అదృష్టవంతురాలిని-

కరు . గీతా!

ర : బాబుగారూ?

కరు . ఏమిట్రా?

ర . అమ్మగారిని చూస్తుంటే చనిపోయిన లక్ష్మీదేవిగారు మళ్ళీ
మనింట్లో తారాడినట్లుంది గదండీ!

కరు . (గీతను వింపాదిగా చూశాడు) అవున్రా? నిజం చెప్పావు! లక్ష్మి
అందెలు ఘల్లు ఘల్లుమని మోగిన మనింట్లో ఇప్పుడు గీత కాలి
మెట్టెలు చప్పుడు చేస్తున్నాయి. ఇంతకాలం బ్రతుకుమీదరోత,
జీవితమ్మీద అసహ్యం పుట్టిన నాతో గీత క్రొత్త ఆశలు చిగురింప
జేసింది. ఒరేయ్ ఏనాడో చేసుకున్న పుణ్యంకొద్దీ మళ్ళీ మనింట్లో
లక్ష్మీదేవి వెలిసిందిరా.

గీత; ఎందుకండీ...నన్నిలా పొగుడుతారు?

కరు . ఇది పొగడ్తకాదుగీతా! ఆస్తికీ ఆడంబరాలకూ తరుగులేని వంశం
మాది విలాసాలకూ వినోదాలకూ అంతులేని కుటుంబంకూడా.
అయినా లక్ష్మి కన్నుమూసిన తోడువలన జీవితంలో అన్ని ఆశలూ
అనురాగాలూ కూడా కన్నుమూశాయ్. నువ్వొచ్చిన తర్వాత మళ్ళీ
నవ్యకాంతులు వెల్లివిరిశాయి నయనాల్లో ఎన్నో ఆశలు మెరిశాయి

ర . బాబుగారూ! తమరేమీ అనుకోనంటే ఒక్క మాట అడుగుతాను

కరు , అడుగు రత్నాలూ! ఒకటేమిటి? వంద అడుగు ఇన్నేళ్లూ
నాయింట్లో పనివాడివి నువ్వే అయినావు. నవ్వుల దివ్వెగా వెలిగిన
పువ్వుగా మళ్ళీ యింట్లోవుండి నన్ను బ్రతికించావ్. మళ్ళీ బ్రతు
కిచ్చావు. ఎన్నైనా అడుగు రత్నాలూ!

ర . ఏం లేదు బాబుగారూ! అమ్మగారు రేపిలోటు తీరిందిగా

కరు . ఏం చేయమంటావో చెప్పు-

ర . చినబాబును యింటికి తీసుకురండి బాబూ! అమ్మగారే స్వయంగా చూసుకుంటారు

కరు . ఆ త్రపత్నం విన్నానే చేశాను రత్నాలూ.

ర . బాబుగారూ.

కరు . చినబాబు యీరోజు యింటికొస్తున్నాడు

ర . అమృతం తాగినంత తీయని కబురు చెప్పారు బాబుగారూ. ఇక మనింట్లో ఏకొరతా వుండదు బాబూ, అలా బయటికి వెళ్ళొస్తాను.

కరు . వెళ్ళరా బిడ్డల కోర్కె తీర్చలేని తండ్రి తండ్రికాదురా జన్మ నిచ్చిన భగవంతుడే నన్ను మర్చిపోయాడు. జీవితాన్ని కసి కొద్దీ చీకటిలోకి నెట్టివేశాడు. విధికూడా పగతో నన్ను వక్రదారి పట్టించింది నువ్వేనాకు రెండుకళ్ళయి రెండో పెళ్ళిచేసి శూన్యమయమైన నా హృదయాన్ని యీ యింటిని దేవాలయం చేశావు. వెళ్ళు రత్నాలూ, వెళ్ళు.... ఇదిగో డబ్బు (అంటూ పర్సుతీసి పదిరూపాయలనోటు యిచ్చాడు)

ర . బాబుగారూ,

కరు . ఇంకో పది కావాలా రత్నాలూ.

ర . అక్కర్లేదు బాబుగారూ. ఎప్పుడూ మీదయవుండాలేగాని యీ పదులూ పాతికలూ నాకెందుకు? డబ్బుకన్నా విలువైనా మీ ఆత్మీయత చెరిగిపోకుండా కరిగిపోకుండా వుంటే చాలు బాబూ అదేపది వేలు.

కరు . ఒరేయ్. చేసినమేలు మర్చిపోయేంత కృతఘ్నుణ్ని కానురా నేను. వెళ్ళు (రత్నాలు నమస్కరించి బయటికి వెళ్ళాడు) నన్ను క్షమిస్తావా గితా

గితా . అంతమాట అనకండి.

కరు . ఇన్ని సంవత్సరాలూ సంస్కృతివున్నా నన్ను వెలుగు లోనికి నడిపించే యిల్లాలు పోయిన తర్వాత నేనేమీలేనివాణ్నయ్యాను. చినతరం చినబాబుకూడా యిల్లు విడిచి వెళ్ళాడు. తిరిగి వస్తాడనే ఆశ..

నన్నగిలి పోయింది. కాని గితా, మన పెళ్ళి జరిగిన మరునటి రోజే వచ్చాడు గితా.

గిత : ఈ విషయం ముందుగా నాతో ఎందుకు చెప్పలేదండి?

శరు . నేను చేసిన మొదటి పొరపాటు అదే గితా. చెప్ప డానికి నోరు రాలేదు అయినా నేని పెళ్ళి చేసుకుంది .. నాకో యిల్లాలు కావాలని మాత్రం కాదు గితా, ఈ యింట్లో జ్యోతికావాలని — ఇందులో నా తప్పేమన్నా వుంటే-క్షమించు.

గితా . అంతమాట ఎందుకులెండి.

శరు . జీవితంలో అన్ని సుఖాలు అనుభవించిన నేను-ఏ సుఖానికీ నోచుకోని నన్ను-నా యింటికి యిల్లాలుగా - ఒక తల్లిగా తీసు కొచ్చాను. వయసు రావక ముందే లక్ష్మిచనిపోయింది- ఉద్యోగస్తా డవి అశ్వడిన కొడుకు వూరు విడిచివెళ్ళి- రావటం మానేశాడు. ఇప్పుడు...నేను దారితప్పాను. ఒక్కసారి కాలుజారితే- తిరిగి తీసుకోలేనంత అవి నీతి బురదలో కూరుకుపోయాను. అప్పుడే... నువ్వు నాకారు క్రిందపడబోవటం నిన్ను యింటికి తీసుకు రావటం జరిగింది—నువ్వి యింట్లో అడుగుబెట్టగానే జ్యోతి వెలిగినంత పనయింది ఆ వెలుగు శాశ్వతంగా వుండాలనే నీ మెళ్ళోతాళి గట్టాను గితా, ఇల్లు విడిచివెళ్ళిన నా బాబుకూడా-నీ రాకతో యిం టికి చేరాడు నిజంగా నువ్వు దేవతవు గితా.

గిత . ఎందుకండీ నన్నలా పొగిడేస్తాడు?

శరు , తప్పు గితా, ఇందులో నా తప్పేమిటి? నేనెవరికి అన్యాయం చేశాను?

గిత లేదండీ మీరు ..ఎవరికీ జీవితంలో అన్యాయం చేయలేరు. ఎడా రిలో ఏ నుడిగాలికోరాలి, ఎండిపోతున్న ఓ గులాబీని చిగురిం పజేశారు కొత్త ఏగుళ్ళు మొలిపించారు. ఇందులో మీ తప్పేమీ లేదండి,

శత . చూడు గీతా! పాతికేళ్ళ న్యాయవాదిగా బాధ్యతకు నేనెప్పుడూ అన్యాయం చెయలేదు. తప్పులు చేసిన వాళ్ళకూ తప్పుడు సాక్ష్యాలతో ఉరికంబాలకు ఎక్కవలసిన వాళ్ళకు శిక్షకు బదులు, నా శక్తిమేరకు న్యాయం పంచిపెట్టాను కాని...దేవుడే నాకు అన్యాయం చేశాడు. న్యాయాన్ని రక్షించడానికీ- ధర్మాన్ని తూకం వేయ్యడానికి అనేకసార్లు నన్ను జీవిత పోరాటంలో ఓడిపోయేలా చేశాడు గీతా!

గీత . లేదండీ! న్యాయం ఎప్పుడూ ఎక్కడా ఓడిపోలేదు. న్యాయానికి ఓటమే జరిగితే ఈలోకమే చీకటైపోతుంది.

శత . గీతా. పెళ్ళి చేసుకోవాలని గుండె పగుళ్ళయే కొత్తచిగుళ్ళ మొలకెత్తని నేనెప్పుడూ అనుకోలేదు కాని.. గీతా!నిన్న మొన్నటి వరకు నా జీవనయోగక్షేమాలయినా- పట్టించుకొని నా చిన బాబు ఒక్కరోజు ముందు వచ్చివుంటే నేనే పరీక్షలోనూ ఓడిపోయే వాణ్ని కాదుగీతా

గీత . అన్నీ మనం ఆలోచించినట్లు జరిగితే యిక ఆ దేవుడితో పనేముంటుంది చెప్పండీ! అందుకే.. అప్పుడప్పుడూ... న్యాయానికి చిన్న చిన్న పరీక్షలు పెడుతూ వుంటాడు అంతమాత్రాన మనం ఓడిపోయినా న్యాయం ఓడిపోదండీ ఓడిపోగూడదు. ఓడిపోవడానికి వీల్లేదడి కూడా. ముందు మీ రెళ్ళి చిన బాబును యింటికి తీసుకురండి.

శత . అలాగే గీతా. నువ్వు బాబుకోసం స్వీట్లు తయారుచెయ్యి. వాడికి తీపిఅంటే చాలాయిష్టం. వస్తా (అంటూ బయటికివెళ్ళారు గీత విట్టూర్పి లోనికివెళ్ళింది. క్షణంనిశ్శబ్దం బయట కారుహారన్ మ్రోగింది. మధు డ్రైవర్ సహాయంతో ముందుకొచ్చాడు జేబులోనుంచి కొంతడబ్బుతీసి అతనికిచ్చాడు డ్రైవర్ లెక్కించిజేబులో పెట్టుకుని ఓనమస్కారంచెప్పి బయటికి వెళ్ళిపోయాడు. మధు

లోపికివెళ్ళేప్ర...త్నంలో ఒకుర్చీతగిలి పడబోయి తమాయించు కున్నాడు)

మ . రత్నాలూ, ఒరేయ్ రత్నాలూ? (కొంతస్థాయిపెంచి రెండుమూడు సార్లు పిలిచాడు. గీత బయటకొచ్చింది మధునిచూసి, కంపించి పోయింది. "మధూ" అనిపెద్దగా అరవబోయింది కాని...... మాట అంగిలిదాటిరాలేదు. కన్నీళ్ళువచ్చాయి. మధు గాకతో మనసు పిలి కలుతిరిగింది. చరచరా లోపికివెళ్ళబోయింది) వెళ్ళిపోతున్నావా రంగీ?

గీత . [కాళ్ళకు ఏదోబంధంపడ్డట్టు ఆగిపోయింది)

మ . గుడ్డివాణ్ణి అయితేమాత్రం గుర్తుపట్టలేననుకున్నావా?

గీత . మధూ- [అస్పష్టంగా గొణిగింది]

మ . కనులులేకపోతే, నీ కాళ్ళచప్పుడు పసిగట్టలేనవా? నాన్న యింట్లో వున్నాడా? రంగి, ముందునాన్నను పిలు.

గీత . మధూ-మధు (అదురుతున్న పెదాలతో అనుకుంది)

మ . మాట్లాడవేం రంగీ?

గీత . నేను రంగినికాను బాబూ [విషాదం గొంతులోచేరి కంఠాన్ని మార్చింది]

మ . రంగివికాదా నువ్వు?

గీత , కానుబాబూ, రంగినింపన్లోంచి తీశేశారు.

మ . యెందుకని?

గీత . పెళ్ళి చేసుకుంది.

మ . రంగికూడా పెళ్ళయిపోయిందా,

గీత ; పెళ్ళిళ్ళు దైవనిర్ణయాలు అంటారుగా బాబూ.

మ . యింతకీ నువ్వెవరు?

గీత . కొత్తగా పనిలో చేరాను బాబూ.

మ . చిన్నప్పట్నుంచి తరిగి యింటిపనులూ, వంటపనంతా చేస్తుండేది, తల్లిపోయిన తర్వాత నిజంగా తల్లిగాని తల్లిగా, ఎప్పుడేదికావాలో వెంటనేచేసేది. నవ్వించడానికి నమ్మకంగా పనిచేయడానికి తరిగి చాలా మంచిది. యింతకీ నీ పేరు చెప్పావుకాదు?

గిత . ఏపేరుతో పిలిచినా పలుకుతాను బాబూ.

మ . పిలవడానికి ఏదో ఒకపేరు కావాలిగా. అసలు మీ అమ్మా నాన్నా పేరుపెట్టకుండానే, పెంచారా నిన్ను?

గిత . లేదుబాబూ. అందరికన్నా చిన్నదాన్నని, అందరూ నన్ను "చిన్నమ్మా" అనేవారు-

మ . ఓ... నీ పేరు చిన్నమ్మ అన్నమాట.

గిత , అవునుబాబూ.

మ . నాకో సహాయంచేస్తావా చిన్నమ్మా.

గిత . ఎందుకుచేయను బాబూ. అసలునేను ఏదోఒకటి చేయడానికేగా పనిలో కుదిరింది? ఏంచేయమంటారు.

మ . నాకిప్పుడు కనులుపోయాయి చిన్నమ్మా.

గిత . లేదుబాబూ. నా రెండుకళ్ళూ మీవే అనుకోండి.

మ : ఒకసారి గితకూడా ఈ మాటేఅంది చిన్నమ్మా కాని...ఏంచేసిందో తెలుసా? చివరకు నా రెండుకనులూ పోవడానికి కారణమయింది-

గిత . చినబాబూ. [బావురుమంది]

మ . ఏడుస్తున్నావా చిన్నమ్మా ప్రాణానికి ప్రాణమై గుండెకు గుండై నన్ను దివ్యలోకాల్లో వెలకాంతుల్లో నడిచేలా చేసిన నా గిత నా కోసం ఒక కన్నీటిబొట్టు కార్చలేదు చిన్నమ్మా. కనీసం... ఒక నిట్టూర్పుఅయినా విడువలేదు.

గిత . లేదుబాబూ, ఆమె కళ్ళుకళ్ళు, కన్నీరంతా యింకేలా ఏడ్చి-ఏడ్చి జీవచ్ఛవంలా మిగిలిపోయింది బాబూ? [బాధపడింది]

మ . గిత నీకుతెలుసా చిన్నమ్మా.

గిత . బాగా తెలుసు,

మ . అయితే, యిప్పుడామె ఎక్కడుంది?

గిత . మీరు గుర్తుపట్టలేనంత దూరంలో-

మ . ఏమిటి చిన్నమ్మా నువ్వనేది? గితకేమైంది?

గిత . పెళ్ళయింది,

మ . చిన్నమ్మా [గతుక్కుమన్నాడు]

గిత . నిజమే బాబూ.

మ . గితకు పెళ్ళయిందా, కనులుపోయినా, ఆమెకోసమే జీవిస్తున్న నన్ను ఏంచేయాలని- లోకానికి తలొంచింది?

గిత . లోకానికి కాదు చినబాబూ, ఎగతాళికీ ఈ సంఘానికి తలొంచింది. అంతేబాబూ అంతే-

మ . ఈ గుడ్డివాడికి చివరకు తీపిగురుతులే మిగిల్చిందన్నమాట.

గిత . మీకు కళ్ళెందుకు పోయాయి చినబాబూ?

మ . కనులుండీ గుడ్డివారుగా మారిన - గితలాంటి వాళ్ళను చూడకుండా వుండేందుకే చిన్నమ్మా.

గిత . గిత మీరనుకునేంత పిచురాలు కాదులే బాబూ.

మ . ఆ ఉద్దేశ్యంతోనే గితకు నా బ్రతుకు అర్పణచేశాను. అంతేకాదు చిన్నమ్మా? గిత శ్రేయస్సుకోసం, నా సమస్తాన్ని మూనగాచేసి, ఓ మహాకళామూర్తిని చేసాను. చిన్నమ్మా కాలేజీలో చదువుతున్న రోజులలో... మా యిద్దరికి కళలమీద ఆసక్తి నటనమీద భక్తి కలిగాయి. ఓ మహాకవి రచించిన మహాశిల్పి నాటిక ఆడాలని అందులో గితకు ప్రధానమైన పాత్రనియమించి నా ప్రాణంపోసి ఆమె జీవించేలా చేశాను చిన్నమ్మా.

గిత . అవును చినబాబూ మీ గురించి గిత ఎప్పుడూ చెపుతూవుండేది.

మ . ఏమని చిన్నమ్మా?

గిత . మీరుబాగా నటిస్తారని, నటనలో జీవిస్తారని-

మ : ఏమో చిన్నమ్మా? ఈ కళలూ, కవితలూ నా కందించిన తల్లి ఆశ ఏమిటో తెలుసా? అభినందనలూ అంతత్వం.

గీత : చూడండి బాబూ.

మ : ఏమిటి చిన్నమ్మా?

గీత : మిమ్మల్ని ఒకమాట అడగాలని వుంది.

మ : అర్థమయింది చిన్నమ్మా గీతలేకుండా, మహాశిల్పిగా నటించి, ఆ పాత్రకు సరియైన న్యాయం చేకూర్చలేను.

గీత : మీకేమీ అభ్యంతరం లేకపోతే, ఆ పాత్రలో నేనుంటాను చిన బాబూ.

మ : చిన్నమ్మా?

గీత : ఒకసారి శిల్పిగా మిమ్మల్ని చూడాలనివుంది బాబూ

మ : అలాగే చిన్నమ్మా? నీ యిష్టప్రకారమే నటిస్తాను ఒక పాడుబడిన దేవాలయ ప్రాంగణంలో నిల్లరాతికి నవ్యతలు చెక్కే శిల్పిగా నన్ను చూడు చిన్నమ్మా నేను చెక్కుతున్న శిల్పం పేరేమిటో తెలుసా నీకు?

గీత . "మానవత"

మ . అవును చిన్నమ్మా "మానవతే" అదే ... నా మానవత, అక్కడికి నన్ను నడిపించుకు వెళ్ళు చిన్నమ్మా.

గీత . అలాగే చినబాబూ, అలాగే (అంటూ చేయి పట్టుకుని ఓ [పక్కకు నడిపించుకు వెళ్ళింది, మధు కూర్చున్నాడు]

మ . చిన్నమ్మా?

గీత . ఏమిటి బాబూ?

మధు: మానవత జీవించడానికి-ఉలితో నాలో వున్న ప్రాణాన్ని పోదాను

గీత : తెలుసు బాబూ!

మధు; అనదు పున్నమిరేయి

గీత : కాదు.... వెనెక్కిలరేయి

మధు: మానవతను గుళ్లో ప్రతిష్ఠింపజేయాలని పూజారులూ పురప్రముఖులూ సిద్ధమయ్యారు. మానవతను స్నానమాడించి-గుడికి పంపించారు-

గీత : కాని మిమ్మల్ని గుడికి దూరంగా నెట్టివేశారు

మ : ఎందుకో తెలుసా చిన్నమ్మా?

గీత : మానవతను సృష్టించారని-మానవతను బ్రతికించారని మానవతను బ్రతికించాలని బ్రతుకంతా అర్పణ చేశారని మానవతకు మరుజన్మ ప్రసాదించిన ఓమహాశిల్పి-కడజాతివాడని చినబాబూ!

మధు: సమతలూ—మమతలూ కలబోసి-కళాప్రతిభనంతా కరిగించి మానవతను మంచిని నేను కడజాతివాణ్ణయితే సంఘం ఒప్పుకోలేదు చిన్నమ్మా!

గీత , మిమ్మల్ని శిక్షించారు చినబాబూ!

మ . అవును చిన్నమ్మా! అప్పుడు దూరంనుండి కళ నన్ను పిల్చింది మానవత నన్ను కేకవేసింది అన్నయ్యా అంటూ గావుకేకపెట్టింది. ఏదీ ఆ పిలుపు? ఎక్కడ నా మానవతి నిలబడింది? ఆ గుడిలో దీనాలాపం? విషాదం నిండిన నా కళగొంతు నాకు విన్పించదేం? (అంటూ తడుముకుంటూ పడబోయి హాలంతా వెదికాడు అప్పుడు గీత ఓ ప్రక్క-నిలబడింది మానవతలా)

గీత . అన్నయ్యా!

మధు. తల్లీ! కళా! (అంటూ మానవత వేపునడవడానికి ప్రయత్నించాడు ఇబ్బందిగా)

గీత . నా కాళ్లు పగిలి పోతున్నాయన్నయ్యా.

మధు. నాగుండె పగిలిపోతుందమ్మా నా హృదయమే బ్రద్దలై పోతుంది వద్దు. నా కళను కాళ్ళు లేనిదానిగా చెయ్యొద్దు మానవతను మానభంగం చేయొద్దు. మీకు పుణ్యం వుంటుంది

గీత. పాపాన్ని నా ముఖమ్మీద చల్లుతున్నారన్నయ్యా

మధు. నేనెంత పొరపాటు చేశానమ్మా మానవత్వాన్ని యెప్పుడో మట్టి పాలు చేసిన యీ మనుషుల్లో నవతను కలిగించడానికి మూగలై ముగ్గలై పడి వున్న నీకు రూపమిచ్చి ప్రాణమిచ్చి జీవకళను ప్రసాదించి "మానవత" అని ముద్దుగా పేరుబెట్టి మూర్ఖుల చేతుల్లో బెట్టిన పాపినమ్మా నేను.

గీత. అన్నయ్యా నా గుండెలు పగిలిపోతున్నాయ్. నా ప్రాణం విలవిలా కొట్టుకుంటుంది. కొబ్బరికాయలు నా ముందే ప్రేక్షకులే కొట్టి ఆ పాపిష్ఠి నీళ్ళు అందంగా మెరిసి వెలిగిన పసిడి ముఖమ్మీద చల్లుతున్నారన్నయ్యా. నిన్ను తృప్తిగా చూసే నా కళ్లలో ఆ పాపాన్ని చిమ్ముతున్నారు నన్ను చీకట్లో బంధించారన్నయ్యా.

మధు. అవునమ్మా. నిన్ను చీకట్లోనూ నన్ను వాకిట్లోనూ బంధించారమ్మా ఈ కసాయివాళ్ళు నీకూ నాకూ అంతస్తుల తేడా కల్పించారమ్మా. కడజాతివాణ్ణని నన్ను నా మానవతకు దూరంగా నెట్టారమ్మా. నేను నీ దాకా రాలేను కదా. నువ్వే ఇంటికి రావాల్లి

గీత. తలుపులు బిగించారన్నయ్యా.

మధు. ఈ దుస్థితికి కారణం నేనమ్మా. పండు వెన్నెల నీడల్లో వేగడంలా మెరిసే నిన్ను ఈ పాపిష్టి మూకలపాలు చేశానమ్మా మానవతను చంపుకుని నన్ను వీధిలోకి నెట్టివేశారు కదా. అమ్మా కదా నువ్వే కదలిరా-కదలిరా.

గీత. రాలేనన్నయ్యా. తిరిగి నిన్ను చూడలేను. నేను చచ్చిపోతాను. చచ్చిపోతాను.

మధు. చావ కూడదమ్మా. నిన్ను చంపుకోవడానికా నేనింత శ్రమపడింది? మానవత చనిపోతే- యీ దేశం జన్మ జన్మలకూ బాగుపడదమ్మా మానవతను బ్రతికించడానికేనమ్మా యిన్నాళ్ళు కన్నీళ్లు దిగమింగి కష్టాలు భరించాను.

గీత, అన్నయ్యా! గబ్బిలాలు దేవుళ్ళమీద గింగుర్లు పెడుతున్నాయ్. సాలె పురుగు ముక్కుమీద చెక్కిళ్ళ మీద నాట్యం చేస్తున్నాయ్. ఈ హింస నేను భరించలేను. ఈ నరకం నేను భరించలేను. అన్నయ్యా నేను చచ్చిపోతాను. చచ్చిపోతాను.

మధు. వద్దు కళా వద్దు నువ్వు చావడానికి వీలు లేదు. అయ్యా పూజారి గారూ, మీకు దణ్ణం పెడతాను నా దరకంతా ముద్దచేసి ముద్దుగా మలిచిన మానవత చచ్చిపోతానంటోంది. ఒక్కసారి ఆ గుడి తలుపులు తెరవండి బాబూ కిందజాతివాణ్ణయితే కళానైపుణ్యం ఉండగూడదా? కళకూ కవితలకూ కులాలు మతాలు అడ్డంగా వున్నాయా? అయ్యా ప్రెసిడెంటుగారూ, మీరైనా చెప్పండి. అవతల నా మానవత చచ్చిపోతానంటోంది. సాలెపురుగులు మానవత వంటిమీద గాయాలు చేస్తున్నాయి. గబ్బిలాలు పొడుచుకుంటూ మానవత గుండెల్ని చీల్చి ఆడుకుంటున్నాయి. మున్సబుగారూ, మానవత చచ్చిపోతానంటోంది, తలుపు తీయండి బాబూ, తలుపు తీయండి.

గీత. అన్నయ్యా ఏడుస్తున్నావా? నీ కళ్ళనుండి కారే ఆ కన్నీరు దోసిలినింపి నా ముఖమ్మీద చల్లన్నయ్యా. ఈ మూర్ఖులు పులిమిన మురికిని కడుక్కుంటాను.

మధు. కళా

గీత. అవునన్నయ్యా. ఇప్పుడు నేను.... నువ్వు సృష్టించిన మానవతను కాను ఈ నరరూప రాక్షసుల చేతులలో నలిగిపోయిన పతితను. నీ చేతి వులితో నగిషీలు దిద్ది నవ్వొలికే పసిడిముద్దగా మలిచిన మానవతను కాను ఆ స్వార్థపరుల కులతత్వాల వూబిలో కూరుకుపోయిన కులటను నీ పవిత్రతను ప్రాణంపోసి పలుమార్లు నన్ను పరామర్శించిన మానవతను కాను. ఆ దుష్టుల ఆలోచన నెరవేరాలని కొనవూపిరి మిగిలిపోయిన కులస్తను, మూగనన్నయ్యా. మూగదాన్ని.

మ . వీల్లేదమ్మా! నేను మలిచిన మానవత మూగదైపోవటానికి వీల్లేదు మానవత మలినం కావడానికి వీల్లేదు ఎ జారిగారూ! మానవతను బ్రతికించండి, మానవత తన లోకంలో నేను జీవించలేను పాపాలకు ప్రతిరూపాలయిన మీమధ్య నా మానవత మరణిస్తుంటే చూస్తూ వూరుకోలేను. బ్రతికించండి. బ్రతికించండి బాబూ మీకు పుణ్యముంటుంది.

గీత . అన్నయ్యా! నాకు వూపిరాడటం లేదు, నేను మారిపోతాను.

మ . కళా,

గీత . ఆ దుర్మార్గులు చేస్తున్న దురంతాలుచూస్తూ నేను జీవించలేను. ఆ పాపిష్టిమూకల పరిహాసాలతో నా ప్రాణం నిలుపుకోలేను, నేను ఆ ముద్దల్ని పాపపుముద్దల్ని తిని బ్రతకలేనన్నయ్యా

మ . వద్దుకళా. నువ్వాపాపాన్ని తినొద్దు.

గీత . మరి నీ మానవత జీవించాలంటే నాకు నీతిని తినిపించాలి సత్యాన్ని త్రాగించాలి నిజాయితీలో స్నానమాడించాలి కాని ... వీళ్ళు కుళ్ళు కుతంత్రాలునిండిన కొబ్బరినీరు చలి మానవతను మచ్చలు చేస్తున్నారు అందుకే .. నాకు బ్రతకాలని లేదు. చచ్చిపోతాను. మూగదాన్నయిపోతాను. నేను మూగదాన్నయిపోతా నన్నయ్యా!

మ . కళా! కళా! కళా! (బాధగా పిలిచాడు మానవత మాట్లాడలేదు) అయ్యో భగవాన్ మానవత మూగదయిపోయిన తర్వాత నేను ఎవరికోసం బ్రతకాలి? కళా మాట్లాడుతల్లీ. నా వూపిరి నీలో వుంది. నా ప్రాణాల్లో నిన్ను మలిచి మానవతాన్ని మెరుగుపరిచిన యీ మానవ మృగాలకు మరల క్రొత్తజన్మ ధరించిన మానవతను ప్రకాశింపచేయాలని కలలుగన్నానమ్మా కాని .... ఈ కరకుగుండెలవాళ్ళు నీ కనులుపొడిచారు. నిన్ను గుడ్డిదాన్ని చేశారు, మూగదాన్ని చేశారు నా కళ్ళముందే నిన్నింత నీచంగా వికృతంగా బంధించి ఒడలు చిల్లులుపడేలా కొట్టికొట్టి నీ పవిత్రరక్తం చిందించి నవ్వుతూనిలబడితే నాకీ కళ్ళెందుకు? ఎవర్ని చూడాలి?

ఈ పాపాన్ని నేను మోయలేను ఈ పాపిష్ఠి ముఖాన్ని నేను చూడలేను అందుకే . అందుకే నాకీ కనులు వద్దు నేనూ గుడ్డివాణ్ణయి పోతాను నేనూ గుడ్డివాణ్ణయిపోతాను [అంటూ బాగా కాలుతున్న లాంతరు పాటి సాంబ్రాణి డబ్బా అందుకుని రెండు కనులు కాల్చుకున్నాడు "అబ్బా" అంటూ చేతులతో కనులు దాచుకున్నాడు. "చినబాబూ" అంటూ గీత పట్టుకుంది]

గీత . చినబాబూ చినబాబూ

మ . (తేరుకున్నాడు గతంనుండి] విన్నావుగా చినమ్మా. గీతకూ- నాకూ స్పర్థలువచ్చాక- నా మిత్రులకోరికపై మళ్ళీ ఈ నాటిక ఆడవలసి వచ్చింది. గీత నటించవలసిన పాత్రలో మరో క్రొత్త అమ్మాయి నటించడంవలన నిజంగానే నాకనులు పోయాయి చిన్నమ్మా.

గీత . మధూ [అంటూ బావురుమంది, బయటనుండి కరుణాకరం వచ్చాడు. గీత దుఃఖాన్ని దిగమింగి లోపలికి వెళ్ళింది]

కరు . ఎంతసేపయింది బాబూ వచ్చి?

మ . యిప్పుడే నాన్నా

కరు . నీకోసం... నేను ఆస్పత్రిదాకా వెళ్లాను,

మ . ఆ లోపలికివెళ్ళింది ఎవరునాన్నా?

కరు . అన్నట్టు చెప్పడమేమర్చిపోయాను, ఆమె నీపినతల్లి బాబూ

మ . మళ్ళీ మీరు పెళ్ళిచేసుకున్నారా నాన్నా?

కరు . అదే నేనుచేసిన తప్పు బాబూ

మ . తప్పేముందిలే నాన్నా యింటిలో జ్యోతిని వెలిగించారు.

కరు . చీకటి విడిపోవాలని- చీకూ చింతలు మాసిపోవాలని నేనీ పనిచేయలేదుబాబూ అయినా అమ్మను కరువుచేసుకున్న నీకు- మరో అమ్మనుతెచ్చి ఆలోటుతీర్చాలని నేనీ ప్రయత్నం చేయలేదు. తప్పయితే నన్ను క్షమించు మధూ.

మ . అంతమాట అనకండినాన్నా. అలామాట్లాడి ఈ గుడ్డివాడి గుండె

లలో మనుతను చంపకండి. [యింతలో గిత కాఫీ ట్రేతో వచ్చి టీపాయ్‌మీద పెట్టింది]

కరు . కాఫీ తీసుకో బాబూ! (అంటూ కాఫీకప్పు చేతికిచ్చి తనొకటితీసుకు న్నాడు యిద్దరూత్రాగి కప్పులు టీపాయ్‌మీదపెడితే, ఆవి తీసుకుని గిత లోపికి వెళ్ళబోయింది] చూడు గితా. మధును యికనుండి నువ్వే స్వయంగా చూసుకోవాలి. తల్లిని పోగొట్టుకుని యింత కాలం చీకట్లోనే ఆలంగడిపాడని, నేను తపించాను. కాని ఇప్పుడు ఈ ప్రపంచాన్నే చీకటి చేసుకున్నాడు యికమీదట ... నీ రెండు కళ్ళూ బాబుకిచ్చి, బ్రతుకును పూలబాటచేసే బాధ్యత, భారం నీదే.

గిత . అలాగేనండి ... అలాగే,

కరు . విన్నావా మధూ! గితకు నువ్వంటే ఎంత అభిమానమో-

మ . భగవంతుడు చాలా మేలుచేశాడు నాన్నా. నాకి లోకాన్నే చీకటి చేశాడు.

కరు . మధూ!

మ . అవునాన్నా. పాపాలనూ, మోసాలనూ చూడకుండా కళ్ళుతీశాడు, ఆత్మీయతనూ, అనురాగాన్ని పంచుకోవడానికి యింకా ప్రాణా లనుమాత్రం వుంచాడు.

కరు . మధూ,

గిత . చిన్నబాబును స్నానానికి తీసుకురండి. (లోనికి వెళ్ళింది)

కరు . పదబాబూ! విశ్రాంతి తీసుకుందువుగాని [అంటూ మధును లోనికి తీసుకెళ్ళాడు చేయిపట్టుకుని. క్షణంనిశ్శబ్దం. యేదో విషాదగీతం వినిపిస్తూవుంది, మధు తడుముకుంటూ బయటకొచ్చాడు గిత వెంటవచ్చింది)

గిత . యిలా అన్నంపిక్కూ మానేసి, నామీద పగ తీర్చుకుంటావా మధూ!

మ . ఏమిటి నాకు సగోషిటి?
గీత . అన్నం తినకుండా లేపావేం?
మ . ప్రాప్తం వుండాలిగా.
గీత , మధూ!

మ . దేవుడు చాలా తెలివయినవాడు గీతా.
గీత , అవును నిన్ను గుడ్డివాణ్ని నన్ను మూగదాన్ని చేశాడు.
మ . చాలా అదృష్టవంతురాలివి గీతా?
గీత . నామీద నీకు అసహ్యంగా లేదూ,

మ . (పెదాలమీద నవ్వాడు) ఎందుకు గీతా? ఆశలు నాలో పెంచి నిండా పోశావనా, మమతలు నా మనసులో నింపావనా? చేతికొచ్చిన హృదయాన్ని నేలవేసి విసిరికొట్టావనా? ఎందుకు నీమీద అసహ్యం.
గీత . నా పరిస్థితి నీ కర్థంకాలేదు మధూ?

మ . నీకు మాత్రం ఏమర్థమయిందని, యింత త్యాగానికి పూనుకున్నావు?
గీత , నేను చేసిన తెలివిమాలిన పనికి త్యాగం అని పేరుపెడుతున్నావా మధూ!
మ . అసలు నేను నీకేం అపకారం చేశానని, నన్నింత అన్యాయం చేశావు?
గీత , మధూ!

మ . నేనేం పాపం చేశానని నన్నిలా నవ్వులపాలు చేశావు?
గీత . లేదు మధూ? నేనేం చేయలేదు అంతా విధే చేసింది.
మ . విచిత్రమయిన విధివేటలో మనిద్దరం ఓడిపోయాం, నిన్ను నమ్ముకున్నందుకు నన్ను గుడ్డివాడిని చేశావు.

గీత . లేదు మధూ? అంత అభాండం మాత్రం నామీద వేయకు,
మ . మట్టిలా వున్న నిన్ను మణిని చేస్తే నన్ను మట్టిలోకి నెట్టివేశావు. యింత కఠినంగా శిక్షించడానికి... నేనేం ద్రోహం చేశాను?
త . పాపం చేసింది నేను మధూ, అందుకు తగిన శిక్ష నేననుభవించాలి.

క్షమించమని అడిగే అర్హతను కూడా పోగొట్టుకున్న నాకు శిక్ష కావాలి మధూ?

మ . ప్రేమపేరుతో మనతల్లి మందిరాలు కూలద్రోశావు, కాళ్ళకట్టించుకో వలసినదానివి తల్లివయి, నా కళ్ళముందే నిలిచావు? యింతకన్నా నీకు మరోశిక్ష ఏముంటుంది గీతా?

గీత . తల్లిని గాకపోయినా ఆస్థానంలో వున్నదానికి: మారుతల్లిననే అప వాదుమాత్రం నాకురాకుండా మధూ, నీకు పుణ్యముంటుంది-

మ : ఒకనిజం చెబుతావా గీతా?

గీత : ఎప్పుడయినా నీకు అబద్ధంచెప్పానా మధూ-

మ : పెళ్ళిచేసుకుందామని చెతిలో చెయివేసి, ఎదలో ఎదనుకలిపి, ఎందుకిలా దూరమయ్యావు?

గీత : మధూ.

మ : చెప్పుగీతా, ఇప్పుడయినా నిజంచెప్పు,

గీత . చెప్పలేను మధూ, ఇప్పుడు నేనేం చెప్పలేను.

మదు: అయితే నేనీఇంట్లో వుండటంకూడా నీకిష్టంలేదన్న మాట?

గీత . మధూ:

మదు. గీతా? నేనీయింట్లో వుండాలన్నా- తల్లిస్థానంలో వున్న నిన్ను గౌరవించాలన్నా- నాకి నిజం చెప్పితీరాలి.

గీత : అయ్యో భగవాన్?

మదు. నీమీద నాకున్న ప్రేమ విరిగిపోకముందే చెప్పుగీతా.

గీత : ఏమని చెప్పను మధూ? నాకు జరిగిన అన్యాయాన్ని దౌర్భా గ్యాన్ని నీకేమని చెప్పను? ఎలా చెప్పను

మధు: అంటే.... మనిద్దరమేమయినా తప్పుచేశామా?

గీత : నా మీద నమ్మకం లేదా నీకు?

మధు: మరేం మిగిలింది?

గీత . తోటలో అందాల గులాబీలు పరిమళాలు విరజిమ్మే విరిసిన మల్లెలుండయ్ అవి రాలిపోవడానికి వాటి రేకులు రాలిపోవడానికి - కారణం ఎవరంటావ్,

మధు: ఆడవాళ్ళు

గీత . నిజమే, ఆడవాళ్ళే కాని ఆడదాన్ని పువ్వులా వాడుకునేది మగవాళ్ళు కాదా మధూ?

మధు. అంటే నువ్వు?

గీత . నలిగిపోయాను మధూ పూజకు నివేదించవలసిన పువ్వు కామాంధుల కాళ్ళ క్రిందపడి నలిగిపోయింది. మధూ

మధు: గీతా

గీత అవును మధూ అపవిత్రం అయిన యీ శరీరాన్ని నీకు అర్పణ చేయలేక విషాదాన్ని నీకు మిగిల్చాను నిన్ను పెళ్ళాడి అన్యాయం చేసుకోవడం మోసమనే చీకటిని నీకు మిగిల్చాను.

మధు. అర్థమయింది గీతా ఇక నువ్వేం చెప్పకు-

గీత . వాడిన పువ్వు లేని పువ్వు తెచ్చి పెట్టుకుని పరమాత్ముని పాద పద్మం మీద పడితే దేవుడు క్షమిస్తాడా? పూజకర్హమైనవి చిన్న పువ్వులు చిందిస్తాడా చెప్పు మధూ. హృదయపూర్వకంగా నువ్వే చెప్పు

మధు. ఇంత అన్యాయం జరిగినా విషాదాన్ని గుండెలో ఎలా దాచుకున్నావ్ గీతా?

గీతా . చెప్పుకునే అవకాశంలేక,

మధు: చేతులారా నిండు బ్రతుకును అర్పణ చేశావన్నమాట

గీత : తలదాచుకోవడానికి ఏ చెట్టునీడయినా కావాలిగా మధూ!

మధు: గీతా!

గీత : దేవుడు మనల్ని శాపగ్రస్తులుగా సృష్టించాడు మధూ. అందుకే... చేదును మింగుతూ తీపి అనుకుంటూ నేను, చీకటి ముసుగు వేసుకుని, వెలుగు రేఖలే అనుకుంటూ నువ్వూ. ఇలా నలిగిపోయే వాళ్ళమే కాదు. ఈ మహిగోళంలో ఇలా కలుసుకునే వాళ్ళమే కాదు.

మధు: లేదు గీతా! మనిద్దరం నలిగిపోవటం వలన మంచికి దూరమై పోతున్నాం. నాన్నగారికి, మళ్ళీ వెలుగు బాట చూపించావు! నీ నిర్ణయంలో తప్పులేదు గీతా

గీత . నీకంతవరకే తెలుసు మధూ తాళి కట్టాడన్నమాటేగాని... ... హృదయంలో నాకింతచోటు ఇవ్వలేదు భార్యగా బాధ్యతలు నెరవేర్చడానికి, అవకాశం ఇవ్వలేదు మధూ

మధు: అదేమిటి గీతా! ఆయన నిన్ను కావాలనే చేసుకున్నాడుగా....

గీత. లేదు మధూ! గులాబి గాలికి, ఎగిరి ఎక్కడో పడుతుందని, ఓ గుడి ముంగిట వదిలేశాడు అంతే మధూ

మధు: నాన్నగారు... న్యాయానికి అన్యాయం చేయరు గీతా!

గీత . ఆ దేవునికి నేను అన్యాయం చేయలేను మధూ! అందుకే....

మధు: ఏం చేస్తావు?

గీత : కన్నీటిలో కలుషితాన్ని కలిపి, బ్రతుకును విషమయం చేసుకోలేను.

మధు. అంటే...

గీత . పవిత్రదేవాలయంలో పాద రేణువుగానైనా పనికిరాని నేను, పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకుంటాను.

మధు. పారిపోతావా?

గీత. దూరంగా వెళ్ళిపోతాను.

మధు. తాళికా? లోకానికా?

గీత. రెంటికీ-

మధు. నన్ను సుద్ధివాణ్ణి చేశావు? సుద్ధిగా నిన్ను పెళ్ళాడిన నాన్నగారిని మళ్ళీ త్రాగుబోతునే చేస్తావా గీతా?

గీత. మధూ

మధు. ఆయన సర్వనాశనానికే పునాది వేస్తావా?

గీత. మధూ- ధు

మధు. చెప్పు గీతా? ఏం చేస్తావు?

గీత. తాళికి తలొంచానుగాని...యీలోకానికీ, సంఘానికీ తలొంచి, మిగిలిన జీవితాన్ని యీదలేను మధూ నాకాశక్తిలేదు,

మధు, చూడు గీతా గతాన్ని మర్చిపోయినవాళ్ళు, తప్పొప్పులను దిద్దుకున్న వాళ్ళు ధన్యులని పెద్దలంటారు. అలాగే...మనిద్దరి మధ్య జరిగిందంతా ఓ పీడకలగా, చెరిగిపోనీ, అప్పుడు నాకు పరచ మై ప్రేమపాలు త్రాగించిన గీతవుకాదు నువ్వు. ఉగ్గుపాలు త్రాగించి, ఉయ్యాలలో నడుకోబెట్టి-జోలపాడి, జోకొట్టిన తల్లివినువ్వు-

గీత. మధూ

మధు రాగాలూ- అనురాగాల్లూ- వొలికించి- యెదలో యెవను పరిచిన గీతవుకాదు నువ్వు- మాతృత్వపు పాలలో అమృతాన్ని కలబోసి- బ్రతుకిచ్చిన మాతృమూర్తివి నువ్వు- అందుకే ....నువ్వు బ్రతకాలి-నూరేళ్ళు బ్రతకాలి.

గీత. ఎవరికోసం మధూ.

మధు. నాన్నగారికోసం ఇంటిగౌరవం మంట గలిసి పోకుండా వుండటం కోసం ఈ చీకటిని వెలుగులోనికి నడిపించడంకోసం

గీత . నాకు శిక్ష కావాలి మధూ శిక్షకావాలి.

మ : ఏ దేవుడయినా నిన్నింతకన్నా యింకెలా శిక్షించగలడు గీతా?
గీత : మధూ.

మ : నన్ను మేడమీదకు తీసుకువెళ్ళగలవా గీతా?

గీత : అలాగే మధూ, అలాగే (అంటూ చెయ్యిపట్టుకుని మేడమీదకి నడిపించుకువెళ్ళింది క్షణం నిశ్శబ్దం. మదన్ బయటినుండి వచ్చాడు. హాలంతాపరీక్షించాడు టీపాయిమీదున్న యాపిల్ పండు అందుకుని కూర్చున్నాడు. చెక్కరెండూ టీపాయిమీదపెట్టి పండును కత్తితో తరుగుతున్నాడు కరుణాకరం లోపలినుండి వచ్చి మదన్ని చూసి విభ్రాంతపోయాడు]

మద: యింటిదాకా వచ్చానని బాధగావుందా?

కరు : ఎందుకొచ్చావు?

మ : ఎందుకొస్తానో తెలుసుగా కూర్చోండి.

కరు : నాయింట్లో నాకు మర్యాదేమిటి?

మ : (నవ్వుతూ) నీయిల్లా? మా యిల్లు మనిల్లు అనండి, బావుంటుంది.
కరు : నోర్ముయ్.

మ : నోరుమూయించడం మదన్ కు అలవాటయినా- యిప్పటిదాకా నోరు మూసుకునే వూరుకున్నాడు. ఎందుకో తెలుసా.

కరు : [చూసి వూరుకున్నాడు)
మ : చెప్పలేవు కరుణాకరం, నీకోసం నీ క్షేమంకోసం-

కరు : యింతకీ నువ్వొచ్చిన పనిచెప్పు.

మ : నమ్మినవాడి నమ్మకం నమ్మినవాడికే వెక్కిరం ఎదుగుతూ వేస్తుందిగా.

కరు : అయినా నీకేం తక్కువచేశాను?

మ : ఏముందని- అసలు నాకేం మిగిలిందని?

కరు : మదన్

మ : చెప్పు కరుణాకరం. నాకేం మిగిల్చావు? తయారుచేసిన జీవితం, జీవితంలో పదిమందికి తలవంచుతూ- బ్రతుకమ్మ పదకం చేయిస్తు న్నావు వ్యక్తిత్వం లేకుండా చేస్తున్నావు. పట్టానికి తల వంచుతూ సంఘానికి తలొంచుతూ యిలా యెవరికి కాకుండా యేమీ లేనివాడిలా జీవిస్తున్న నా అభాగ్య జీవితానికి బాధ్య లెవరు? నువ్వు.... నువ్వు....

కరు : నన్నెందుకు మాటలతో చంపుతావు?

మ : కత్తులతో చంపటం యిష్టంలేక.

కరు : ఒకరికి అన్యాయం చెయ్యటం నాకిష్టంలేదు.

మ : యిప్పటిదాకా నువ్వు ఎవరికి న్యాయం చేశావు?

కరు : అందరికి అందరికి మదన్

మ : మరి నన్నెందుకిల చేశావు?

కరు : కొందరు చేతులారా బ్రతుకును బజారుపాలు చేసుకుంటారు.

మ : బజారుజీవితాలను బాగుచేసేవాళ్ళు కొందరుంటారుగా-

కరు : మదన్,

మ : చెప్పు కరుణాకరం నేనిలా బజారువిద్దగా బ్రతకటానికి కారణం యెవరు?

కరు : నేనుమాత్రం కాదు.

మ : నువ్వే నువ్వే నువ్వే

కరు : కాదూ కాదూ కాదు.

మ : నీతో వాదించి లాభంలేదని ఇదివరకే నిర్ణయించుకున్నాను.

కరు : అయితే ఇప్పుడెందుకొచ్చావు?

మ : తెగతెంపులు చేసుకుందామని.

కరు : నేను ఆలోచించుకోవాలి.

మ : ఏమిటి? ఏమిటి నువ్వాలోచించేది.

కరు : భవిష్యత్తును ఎలా బంగారంచేయాలా అని?

మ : కాదు నా నరనాడుల్లో ప్రవహించేది ఎవరి రక్తమోనని-

కరు : కాదు మదన్ అలా కానేకాదు.

మ : ఈ కత్తి తీసుకోండి. శరీరంలో ఎక్కడకావాలో కోసి చూడండి అణువణువులో నరనరాల్లో ఎవరిరక్తం గడ్డకట్టివుందో తెలుస్తుంది

కరు : నన్నెందుకురా చంపుతావ్.

మ : చంపడం నాకెంత సులువైనా- ఏ బంధానికో నా చేతులు కట్టబడి పోతున్నాయ్ కరుణాకరం, అందుకే. నువ్వింతకాలం బ్రతికావు ఇంకా బ్రతుకుతున్నావు. బ్రతుకుతావు గూడ త్వరలో.... ఆ నని చేస్తే....

కరు . ఎంతివ్వమంటావు?

మ . ఎంతిస్తే సరిపోతుందో నువ్వే ఆలోచించు.

కరు . పాతిక వేలిస్తాను వెళ్ళిపో.

మ . (నవ్వుతు హేళనగా) ఒక అమాయకురాలి శీలం ఖరీదు పాతిక వేలన్న మాట?

కరు : మదన్

మ : తొమ్మిది నెలలు మోసినందుకు కని చనుబాలిచ్చి జోకొట్టి జోల పాడినందుకు ఏమిస్తావు కరుణాకరం ఎంతిస్తావు?

కరు : మదన్.

మ : శీలానికి ఖరీదు కట్టావుగాని కన్నతల్లి మాతృత్వానికి వెలగట్ట లేదేం? ఆమె నిండు జీవితం కుండలా పగిలిపోయినందుకు ఎంతిస్తే సరిపోతుందో ఆలోచించు అందరిలా గుండెమీద చెయ్యేసుకుని నిండుగా బ్రతికే అవకాశాన్ని అదృష్టాన్ని కరువు చేసుకున్న నేరానికి నువ్విచ్చేదు. పాతికవేలా? నా బ్రతుకు ఖరీదు ఒక్క పాతికవేలా? చెప్పు కరుణాకరం,

కరు : మదన్, ఇప్పుడు నా మనసేం బాగుండలేదు, నన్ను ఆలోచించు కోని విశ్రాంతి తీసుకోనీ వెళ్ళు.

మ : చూడు కరుణాకరం నేను ఆస్తిపంచమని అడగడానికి రాలేదు ఆత్మీయత పంచిపెట్టు.

కరు : అదేనేను ఆలోచించుకోవాలి.

మ : కరుణాకరం నీ చేతిలోవున్న న్యాయ శాస్త్రాన్ని అస్త్రంలాగా మీద ప్రయోగించి నా అభాగ్య జీవితాన్ని ముక్కలు చేశావు బ్రతుకంతా మచ్చలు చేశావు ఈ కలుషితాన్ని కడిగివేసుకోవడానికి కాలం. కరుణించదని నాకు తెలుసు. అందుకే ... దారిమార్చుకున్నాను. నన్ను చూస్తే ఈ దిక్కుమాలిన సంఘం బెదిరిపోయేలా మారి పోయాను నేనూ మనిషినైనా సంఘంనన్ను వేలెత్తి చూపింది ఎగతాళి చేసింది. హేళనగా చూసింది గేలిచేసింది గోలచేసింది నాలో పగను పడింపులు చేసింది. అందుకే కరుణాకరం నేను మనిషికాని మనిషిగా మారిపోయాను, ఈ కత్తి నా చేతిలో వున్నంతకాలం చట్టానికి సమాజానికి న్యాయానికి ధర్మానికి భయ పడే దుస్థితి లేకుండా చేసుకున్నాను. అందుకే... అందుకే ... కరుణాకరం నా గుండె అగ్నిగుండంగా మారిపోయింది ఇప్పుడు

నా కర్తవ్యం ఐక్యసాధన మనిషికి మనిషికిమధ్య దేశానికి దేశానికిమధ్య వర్గానికి వర్గానికిమధ్య స్వార్థాన్ని అగాధాంలా చేసిన మీలాంటి న్యాయమూర్తుల కసాయితనాన్ని కత్తిరించి వేయడమే ప్రస్తుతం నేను చేయవలసిన పని ఇప్పుడు నేను ప్రశ్నించేవాణ్ని చేతులు కట్టుకుని బదులు చెప్పవలసిన వాడివి నువ్వు నేను శిక్షించేవాణ్ని నా యెదుట తలొంచే నేరస్తుడివి నువ్వు

కరు : కాదు ... నేను నేరస్తుణ్ని కాదు మదన్.

మ : ఎందుకాకాదు? అందరి అధికారం అహంకారం కలబోసిన న్యాయం అనే పేరుతో ప్రభుత్వ బలంతో నన్ను నేరస్తుణ్ణి చేసి. నాచుట్టూ విషవలయాన్ని పన్ని, నన్నిలాచేసిన నువ్వు... యింకేమవుతావ్,

కరు : మదన్

మ : చెప్పు కరుణాకరం? మనిద్దరి సమస్యగా కాకపోయినా-న్యాయమూర్తి ఒక నేరస్తునివల్ల చూపవలసిన కనీససానుభూతితో చెప్పు, ఇందులో నా తప్పేమిటో, అందుకు శిక్షేమిటోకూడా నువ్వే చెప్పు-

కరు : చెప్పలేను మదన్? ఇప్పుడు నేనేం చెప్పలేను నామనస్సునలిగి పోయింది, రగిలి పోతుంది-

మ : ఆ మాటలమీద ... నా సానుభూతిని కుమ్మరించ మంటావా?

కరు : వద్దు మదన్? ఇప్పటికే... పీనహానంతో నా బ్రతుకంతా తడిసి పోయింది.

మ : ఇంకేం చేయమంటావ్?

కరు : ప్రస్తుతం... యిక్కడనుండి వెళ్ళిపోవాలి.

మ : మళ్ళీ ఎప్పుడు రమ్మంటావు?
కరు : నేనే కబురుచేస్తాను?

మ : చూడు కరుణాకరం? ఆత్మీయతనూ, అభిమానాన్ని దూరం చేసుకుని నన్ను మానవతకు దూరం చేశావు? అయినా నిన్ను క్షమించాను. ఇంకా క్షమిస్తున్నాను నీ సుఖం, నీ ఆనందం, నీ తృప్తి కూడా కని, చరిత్రలో ఒక తీయని దుర్మార్గుడుగానే మిగిలిపోయావు నువ్వు నమ్ముకున్న న్యాయానికీ, ధర్మానికీ, నీ తప్పులకు ఎప్పుడో క్షమార్పణ చెప్పుకోవలసిన దుస్థితి, నీకూవస్తుంది, గుర్తుంచుకో, వస్తా. [వెళ్ళబోయిఆగాడు]

కరు : ఆగిపోయావేం?

మ : ఈసారి నేను యింటికి రావటం జరిగితే, బంధాలు తెంచుకోవటం, ఆస్తులు పంచుకోవటం జరిగితీరుతుంది,

కరు . అలాగే-

మ : వస్తా? (వెళ్ళబోయి, ఆగాడుమళ్ళ)

కరు : ఇంకేం కావాలి?

మ : ఒక్కసారి నువ్వు పెళ్ళాడిన తల్లి కాని తల్లిని పిలా చూసివెళ్తాను

కరు : మదన్

మ . నా తల్లిని ఆమె కళ్ళలోచూసి- తృప్తిగా విద్యార్థి వెళ్ళిపోతాను కరుణాకరం

కరు . మదన్?

మ . ఇన్నాళ్ళూ కరువైన మాతృత్వాన్ని- తల్లిప్రేమలో నిండిన ఆత్మీయతను, ఆ చల్లతల్లిని చూసి,వెళ్తాను-

మ : అలాగే మదన్, అలాగే, కాని... కాని... ఒక్క షరతు-

మ : నాకు తెలుసు కరుణాకరం మనిద్దరకున్న సంబంధం ఆమెకు తెలీ కూడదు. అంతేకదూ?

కరు : అంతే మదన్ అంతే. [ఇంతలో గీత బయటికొచ్చింది. మదన్ని చూసి, నిర్ఘాంతపోయింది: మదన్ కూడా ఓ రెప్పపాటు స్థాణువులా అయిపోయారు) అ... మదన్ ఈమె... ఈ మేనయ్యాన భార్య... గీత,

మ : గీత... బాగా పరిచయమైన పేరులావుంది.

గీత : ఏదే... ఏదేమంటి-(అంటూ పడిపోయింది. కరుణాకరానికి పరిస్థితి అర్థంగాక... ఆమెను సోఫాలో పడుకోబెట్టారు]

మ : కరుణాకరం పాపం ఆమెకు మూర్ఛరోగం వున్నట్టుంది. డాక్టర్ని పిలిచి చూపించు, వస్తా। [అంటూ చరచరా బయటివెళ్ళాడు]

కరు : గీతా గీతా ఏం జరిగింది? రత్నాలూ? ఒరేయ్ రత్నాలూ? (కంగారుగా పిలిచాడు, రత్నాలు వచ్చాడు) ఒరేయ్... ముందు గీతను లోనికి తీసుకు వెళ్దాంప-

ర : ఏమయింది బాబుగారూ? అమ్మగారెందుకిలా పడిపోయారు?

కరు : జీవితమే అరుగున పడిపోయింది రత్నాలూ? ముందు గీతను లోనికి తీసుకు వెళ్దాంపద; (అంటూ యిద్దరూ ఆమెను చేతులమీదగా యింట్లోకి తీసుకు వెళ్ళారు-హడావుడిగా కరుణాకరం ఫోను అందుకున్నాడు) హలో!...కరుణాకరం స్పీకింగ్? మీరు వెంటనే బయలుదేరిరావాలి...మా ఆవిడ అకస్మాత్తుగా పడిపోయింది అబ్బే.... జబ్బేంలేదండి, వూరికే పడిపోయింది. నో... నో... అలాటిదేమీ లేదూ. ప్లీజ్... వెంటనే రావాలి-"(రిసీవర్ పెట్టేసి-లోనికివెళ్ళాడు రత్నాలు బయటికొచ్చాడు. డాక్టర్ బయటినుండి రాగానే. ఆయన

చేతిలో బ్యాగ్ రత్నాలు అందుకున్నాడు ఇద్దరూ లోనికి వెళ్ళారు, క్షణం నిశ్శబ్దం డాక్టర్ బయటికొచ్చాడు. కరుణాకరం వెంటవచ్చాడు

డా : మరేం కంగారుపడకండి కరుణాకరంగారూ

కరు . ఏమయింది డాక్టర్?

డా షియీజ్ ఆల్‌రైట్ మిష్టర్ కరుణాకరం బట్...

కరు , బట్? బట్ హేపెన్డ్ వాట్ హేపెన్డ్ టుహర్? టెల్ మీ డాక్టర్ ప్లీజ్ టెల్‌మీ

డా : షియీజ్ ప్రెగ్నెంట్-

కరు . డాక్టర్ [నిర్ఘాంతపోయాడు.]

డా : యూ ఆర్ యే లక్కీ-ఫెలో కరుణాకరం (రత్నాలు బయటికొచ్చాడు,)

కరు . డాక్టర్ మరేం చెబుతున్నారు?

డా : త్వరలో మీరు... ఓ బిడ్డకు తండ్రి కాబోతున్నారు.

కరు : నో-డాక్టర్ అలా జరగడానికి వీలేదు-వీలేదు. డాక్టర్

డా : కరుణాకరంగారూ తండ్రికావటం మీకిష్టంలేదా?

ర. : డాక్టర్‌గారూ మా బాబుగారు తండ్రి కాబోతున్నారా?

డా : అవును రత్నాలు

ర : బాబుగారూ నిజమేనా? డాక్టర్ బాబు చెప్పేది నిజమేనా?

కరు : లేదు డాక్టర్ ఇది నిజం కాదని ఒక్క-మాట చెప్పండి.

డా : నిజాన్ని అబద్ధంగా మార్చడానికి-నేను పోలీసు అఫీసర్ని కాదు కరుణాకరం డాక్టర్ని ఐయాం ఏ డాక్టర్,

కరు : అయితే... గీత..

గా : త్వరలో ఒకమంచి బిడ్డను కనబోతుంది- శెలవు-

(అంటూ బయటికి వెళ్ళారు)

ర : బాబుగారూ చినబాబుగారికి... రత్నంలాటితమ్ముడు పుడతాడు,
కరు : లేదు రత్నాలూ గీత తల్లి కావడానికి వీలేదు.
ర : బాబుగారూ ఏమంటున్నారు?
కరు . నిజం... మాటికి మారుపాల్కు నిజం రత్నాలూ

ర . అదేమిటి బాబూ పసిబిడ్డ పారాడితే- ఇల్లంతా పచ్చగా ఉంటుందంటా బోసినవ్వులు కురిపిస్తే, మనసులు మమతలు సిరులతో నిండి పోతాయంటారే మీరు వద్దంటున్నారా? వెన్నెలాటి చల్లని ముద్దులు— వద్దంటున్నారా?

కరు . ఒరేయ్ నన్ను కాస్త విశ్రాంతి తీసుకోనీ-నీ వ్యక్తి నా గుండెల్ని గాయాలు చేయకు- వెళ్ళు—వెళ్ళరా-

ర : అలాగే బాబూ అలాగే ఆ తల్లి కడుపున చిన్నివ్వుల పంట పండితే తమ్ముల పండుగ్గా చూడాలనీ- ఎన్నో కలలు గన్నాను. ఇప్పుడా కలలన్నీ చంపివేసుకుని కళ్ళు మూసుకుని వెళ్ళి పోతాను బాబూ వెళ్ళిపోతాను [అంటూ బరువు కళ్ళతో లోనికి వెళ్లాడు ఏదో విషాద గీతం వినిపిస్తుంది, కరుణాకరం చెమటతో తడిసిపోయాడు బరువెక్కిన గుండెలమీద చెయ్యేసుకుని కూలబడిపోయాడు. తెర మున్నితంగా జారింది]

అయిదవ రంగము

[అలంకరణ మామూలుగానే వుంది. రమణ బయటనుండి వచ్చాడు గోడలకు తగిలించిన చిత్రాల వేపు మహానటుడులా పరీక్షగా చూశాడు. దాదాపు అతని వాలకం పౌరాణిక నాటకంలో మహారాజులా వుంది ఒకటి రెండుసార్లు అటూ యిటూ తిరిగాడు]

రమ. అహా ఏమి భవన రమణీయకము ఈ సుందర సౌధమ్ములో నివసించు వారలెంత ధన్యులు ఈ వయ్యారి భామ ఎవరై యుండును? ఓహో అజంతా శిల్ప సుందరి కాబోలు. యీమె యేకదూ. విషాదమ్నల కిన్నెరపాప, ఓహో ఈ అమ్మలమిన్న ఎవరై యుండును? [తలగోక్కుంటూ బాగా ఆలోచించాడు] తెలిసినది తెలిసినది. తెలుగు సంస్కృతి నిపుణికి పుట్టుకున్న నందూరివారి నెలవంక ఎంకి కాబోలు అర్ధనిమీలిత నేత్రాలతో అంచుననెన్నో కోరికలు నింపుకొని యెదురుచూస్తున్న యీ నయగారి ఎవరో? ఓహో... నవ్వులొల్కు ఉ వ్వరువరపాంపిన్న గ్లాసునిండా నింపి ఎర్రని బుగ్గలతో నాటు బోటికందించడానికి? ఉబలాటపడుతున్న సాకి కాబోలు. ...అహా.. ఏమి ప్రాభవమందలి నివసించువారలు గంధర్వులు కారుగదా ఓయీ నీవు ఎవ్వడవు? ఏకాంతంబున ఒంటిగా తపించు చున్నాడవు? ఓడి పోయిన మంత్రివి కాదుగదా ఏమనుచున్నాడవు? ఓడిపోయిన మొదట ఏకముగా వెంకటేశ్వరస్వామి సన్నిధికి ఏగువాడవని

ఉంటివా అవునవును ఐశ్వర్యం నాదిఅనుగ్రహించిన దీమాతాకే శ్రీ నమోహారులు. (ఇంతలో గీత బయటకొచ్చింది)

గీత : ఎవరూ?

తమ: ఎవరైనదీ అర్థం చేసుకోలేని నీ దౌర్భాగ్యమునకు నేనెంతయో చింతించు చుంటిని మిత్రమా ఏమీ మిత్రమా అని సంబోధించిన అవమానము కలుగునా? ఓయీ సిగ్గుచేటు. వేలకు వేలు దొంగ నోట్లు వెదజల్లి ఓట్లు కొనుక్కొని ప్రజల చేతుల్లో ఓడిపోయిన నిన్ను మిత్రమా అని సంబోధించిన వాతెలిని తక్కువతనానికి నేనే చింతించి చుంటిని నేనేచింతించుచుంటిని. [అంటూ ముక్కు చీదాడు]

గీత . వద్దురావా. నువ్వు చింతిస్తే నేను చూడలేను.

తమ. ఓ ఇంతసేపు నేను మాట్లాడినది..,, నీతోనా గీతా?

గీత . కాదు... గోడల మీదవున్న బొమ్మలతో.

తమ. బొమ్మల్లాంటి మనుషులతో మనసువిప్పి మతి మరి మమతలగోడు వినిపించే దానికంటే నోరులేని ఆ గోడమీద బొమ్మలే నయం గీతా,

గీత . బావా

తమ. బయాం పారి గీతా నిన్ను చూసిపోదామని యిక్కడ దాకా వచ్చాను కాని నీకన్నా ముందుగా గోడల నలంకరించిన యింతులు వింత వింతగాచూపి నన్ను పులకరించేలా చేశారు. ఆ ఇంతకీ మీవారు?

గీత . ఇప్పుడే బయటికి వెళ్ళారు. కాఫీ తెస్తాను. కూర్చో బావా [వెళ్ళిపోయింది]

తమ. ఆ.. గీతా. నేను కాఫీ త్రాగడం మానేశాను.

గీత . ఆదేమిటి బావా.

తమ. నేను జీవితంలో మొదటిసారిగా చేసిన మంచి పని అదే గీతా.

గీత . కాఫీ మానేయటంలో మంచితనం బయటపడదు బావా మనిషిలా బ్రతకాలి. మానవతను అందరికి పంచి పెట్టాలి అప్పుడు నువ్వు నిజంగా మారావనీ ఒక్క అడుగు ముందుకు వేశావనీ అనుకుంటాను.

తను ,నిజంగా ఆ ప్రయత్నమే చేశానుగీతా కాని పడిపోయాను, నను స్వల ప్రవంతింలో పూర్తిగా మునిగిపోయను.

గీత . ఏమిటి బావా నువ్వనేది?

త : ఇది వరకు నీతో ఎప్పుడూ అనని మాట అనలేని మాట.

గీత . అంటే

త . మత్తయిన కోరికలలో మెత్తని కౌగిలిలో పడ్డాను.

గీత : బావా

త : ఎన్నోసార్లు పడ్డానుగీతా. గుండెకు దెబ్బగానీ మనసుకు నొప్పిగాని తగలేదు. కాని ఇప్పుడు హృదయానికే బలమైన దెబ్బతగిలింది గీతా.

గీత . బావా.

త : ముక్కలై రెండు చెక్కలై మిగిలిందిగీతా.

గీత . ముందు చూపు లేకుండా ఎందుకలా చేశావు బావా.

త : ముందుచూపే అలా చేశాను. ముందుగా కలిపించే అందాలను చూసి తొందర పడటంలో తప్పేమీలేదుగా.

గీత : వద్దు బావా ఈ ప్రేమలూ ఆరాధనలూ బూటకాలు ప్రేమించటం తర్వాత తపించటంలేదు. సాధించేదేమీలేదు అందుకే ఎవ్వరినీ ప్రేమించకు ఈ ఆరాధనలో మనసుకు కావలసిన తపన విశ్రాంతి

హాహాకారువు చేసుకో వద్దు బావా. ఏమీలేనివాడిగా మిగిలిపోతావు

ర : నాకేమి మిగిలిందో తెలుసా గీతా?

గీత : తీరనిబాధ మాయనిగేయం

ర : గీతా,

గీత : బావా బావా.

ర : క్షమించు గీతా. అనవసరంగా గతాన్ని నీకళ్ళ ముందు పెట్టి నిన్ను కష్టపెట్టాను వస్తా. (వెళ్ళబోయాడు)

గీత : వెళ్ళిపోతున్నావా బావా?

ర : గుండెల్లో అగ్నిరగిలించడం నాకిష్టంలేదు గీతా

గీత : కనీసం .. భోజనంకూడా చేయకుండా వెళ్తావా?

ర : ఇంకా భోజనం యెందుకు గీతా? మనసువిప్పి నాతో మాట్లాడావు? అదిచాలు గీతా? అదిచాలు వస్తా [వెళ్ళబోయి ఆగాడు] చూడు గీతా ఇక్కడ నాటకాలెన్నోటిని జరుగుతున్నాయ్, అందు ప్రతిఒక్క మాదే. వింటుంటే లాగూడదమా?

గీత : నా బ్రతుకే ఒకనాటకం అయింది బావా?

ర : నువ్వెంత అదృష్టవంతురాలివిగీతా అసలు అదృష్టం అంటే నాకు నమ్మకం వుండేదికాదు. ఈ మధ్య నేను చిలకజోష్యం అడిగాను. వాడేంచెప్పాడో తెలుసా? నేనో పెద్ద కళాకారుణ్ణవుతానన్నాడు, నిన్ను చూస్తుంటే. నిజంగా నాకూ బ్రతుకుమీద ఆశ పెంపొందుతూవుంది. మనసంటాటి మహాలు. మధురమైనకోరికలు పూరించిన హృదయం, అవిశ్రాంతానికి, నీ మనసులు కాళ్ళ దానికి ఇష్టమైన భర్త. గీతా నువ్వు వసుపు కుంకాలతో కళ్ళగా కలకాలంపాటు వర్ధిల్లాలి. వర్ధిల్లాలి గీతా వస్తా? [అంటూ బయటికి వెళ్ళాడు]

గీత : బావా? బావా? [పెంబడించింది. కాని కళ్ళు ఆగలేదు. గీత నిలా

తగా వెన్నెల తొలగింది. ఇంతలో కరుణాకరం తూలుతూ ఎవరో
నుండి వచ్చాడు కూర్చోడానికి ప్రయత్నం చేశాడు మత్తులో]

కరు , ఇక్కడ కుర్చీలుండగా చేశారు. త్రాగుబోతు వెధవలు: [అంటూ
కుర్చీలో కూలబడి, జేబులోనుండి ఓ బాటిల్ తీసి, ఎత్తబోతాడు.
గిత ఆపుచేసింది]

కరు : ఎవర్నువు:

గిత . నేనండీ-గితను.

కరు , గిత.... జీవిలో గితవా? తలమీద రాతవా?

గిత . ఏమిటండీ మీ మాటలు? ఏమిటి మీరుచేస్తున్నపని?

కరు . త్రాగుతున్నాను.

గిత . ఎందుకు త్రాగుతున్నారు?

కరు . ఎందుకు త్రాగకూడదో తెలుసు కుందామని.

గిత . వీల్లేదండి.... మీరు త్రాగడానికి వీలులేదు.

కరు . త్రాగకుండా వుండటానికి...అంతకన్నా వీల్లేదు.

గిత . మళ్ళీ త్రాగుడుకు అలవాటుపడి. పాత జీవితంలోకి వెళ్ళడానికి
వీలేదు.

కరు . క్రొత్త జీవితంలో నేనేం సంపాదిస్తున్నాను?

గిత : ఏవంటి

కరు . చెప్పాగితా? ఇంట్లో దీపం వెలిగింది కాని...ఆ వెలుగును నేనె
ప్పుడు చూశాను? గుండెల్లో అనురాగం పొంగింది కాని నేనెప్పుడు
తృప్తిపడ్డాను?

గిత : మరి పెళ్ళెందుకు చేసుకున్నారు?

కరు : నీ అంతరాత్మ నిన్ను గతంలోకి నెట్టివేస్తుంటే. అల్లుడుగువ నతి
పోరాడనే సాహసాలతో భర్తనయ్యాను. మనశ్శాంతి కలిగించ
డానికి-

గిత : ఏమండి?

కరు ఇప్పుడిప్పుడే పీకదుపులో పూసిని పోసుకుంటున్నా, ఓ బిడ్డకు తండ్రి
కావడానికి గితా?

గీత . ఏమిటి మీరనేది?

కవి . నిజం...

గీత . ఏమిటా నిజం?

కవి . నామెళ్ళో మూడుముళ్ళు వేసిననిజం; మూడుముళ్ళముసాలైనా. ఏనాఁ డింతావికి కట్టివేయలేక పోయిన నిజం- మూడు నెలలుగా నీలో పెరుగుతున్న పవిత్రతకు తండ్రిని కాలేకపోయిన నిజం గీతా!

గీత : లేదండీ! మీ మాటలు నిజంకాదు.

కవి . పోనీ ...అబద్ధం ఎలావుంటుందో నువ్వుచెప్పు.

గీత . నేను గర్భవతినా

కవి : డాక్టర్ చెప్పినమాట.

గీత . మీ మాటలు నాకేమీ అర్థంకావటం లేదండీ

కవి . భవిష్యత్తులోకి మనిషిలో నడుగు వేయాలి. జీవితానికి క్రొత్త అర్థాలు తొడుక్కుంటే గతంయింకా నన్ను వెంటాడుతూనే వుంది గీతా!

గీత . ఒక్కనిజం చెప్పండి,

కవి . చెబుతాను గీతా! తప్పకుండా చెబుతాను ఎందుకో తెలుసా?విషం చేసుకున్నాను గనక. నిజం చెబితే-యింకెవరూ వినేవాళ్ళులేరు గనుక.

గీత . మదన్ మీకేమవుతాడు?

కవి , ఈవిషం నాకేమవుతుందంటావు గీతా!

గీత , ఏమండీ?

కవి . విషమయమైన...నా బ్రతుకు నాకేమవుతుంది?

గీత . ఏమండీ?

కవి . విషాన్ని. విషాదాన్ని. తృప్తిగా త్రాగిన తర్వాత. కైపెక్కిన అనుభూతి, అన్న మదనే గీతా! చెప్పు ఇకనువ్వు నన్నేం అనుకున్నా. నడుపు కాపేపు... గతాన్ని. లోకాన్ని మర్చిపోపి-
(అంటూ త్రాగేస్తున్నాం లేకాదు, ఆమె అడ్డుచేపింది)

గీత . నేను తెచ్చిన విస్కీని త్రాగనివ్వను.

కరు . నేను త్రాగినా- విస్కీ మాత్రం దాచనివ్వను గీతా. నువ్వు బ్రతకాలి. మారేటప్పుడు వచ్చేగా బ్రతకాలి. ఆ బ్రతుకులో పండువెన్నెల నిండాలి. న్యాయానికి ఏదేవుడైనా అన్యాయం చేస్తాడేమోగాని, ఈ కరుణాకరం, ఎప్పుడూ ఎవ్వరికీ అన్యాయం చేయడు గీతా! చేయలేదు... అందుకే.... నువ్వు- బ్రతకాలి. న్యాయంకోసమైనా బ్రతికితీరాలి. [అంటూ బయటికి వెళ్ళిపోయాడు]

గీత ; ఏమండీ! ఏమండీ! (అంటూ ఏడుస్తూ వెంబడించింది మధు బయట కొచ్చి అంతా విన్నాడు.)

మ . చిన్నమ్మా!

గీత . మధూ! (బావురుమంది)

మ . ఏమైంది చిన్నమ్మా?

గీత , అంతా చీకటైపోయింది మధూ!

మ . నాన్నగారు .... మళ్ళీ త్రాగుతున్నారా?

గీత . తప్పత్రాగుతున్నారు మధూ! తప్పిపోతున్నారు.

మ. ఆయన న్యాయవాది చిన్నమ్మా అందుకే... న్యాయమైన బాట వెదకుతున్నాడు.

గీత . మిమ్మెందుకిలా చిత్రవధ చేస్తున్నారు? నేనేం పాపం చేశానని చంపుతున్నారు?

మ . నువ్వెప్పుడో చనిపోతావుగా చిన్నమ్మా.

గీత . మధూ.

మ . అవును చిన్నమ్మా నిన్ను బ్రతికించాలని నీ బ్రతుకు మోడులా చిగురించాలని నేనూ నాన్నగారు... కోరుకోవటంలో తప్పేమీ లేదుగా-

గీత . లేదు మధూ మీ తప్పేలేదు. తప్పంతానాది. ఇంకా నేను జీవించి వుండటమే తప్పు ఈ విషాదాన్ని యింకా దాచుకుని ఈ అగ్నిని గుండెల్లో రగిలించుకుంటూ- బ్రతకటం నాదే తప్పు- [అంటూ తన వరండాలోనికి వెళ్ళింది.)

సు. చిన్నమ్మా చిన్నమ్మా [అంటూ తడుముకుంటూ వెళ్ళబోయి పడ బోయాడు అప్పుడే బయటనుండి వచ్చిన మదన్ పట్టుకున్నాడు] ఎవర్నువ్వు?

మద. నా పేరు మదన్.

సు. మదన్ నువ్వేనన్న మాట.

మద. లోగడే నా పేరు తెలుసా మీకు?

సు. తెలుసు. జీతాల్లో నిప్పులు పోస్తావని ఆ నిప్పుల్లో కాలిపోతూ బ్రతుకుల్ని చంపి నవ్వుతావని తెలుసు.

మద. మీకు తెలిసింది చాలతక్కువ.

సు. అవును చాలతక్కువే మీకు మానవత్వం లోపించిందని ఇప్పుడు తెలిసింది.

మద. అలక్ష్యంగా అర్థం చేసుకున్నావు.

సు. ఛీ నువ్వు మనిషివి కాదు.

మద. పశువును కూడా కాదు.

సు: ఎందుకిలా అకృత్యాలు చేస్తున్నావు,

మద. మంచిచేస్తే చూసేవాళ్ళులేరు గనుక.

సు. వెలుగును చూడ్డం ఇష్టంలేదా మీకు?

మద. బ్రతుకంతా చీకటిగానే మిగిలిపోయింది అందుకే వెదికి పోయాను ఆశలూ అన్నిచంపుకున్నాను, మమతా మానవతలూ అన్నిచంపుకున్నాను.

సు. నేను గీత తెలుసుకదూ?

మద. నాకు చాలామంది ఆడవాళ్ళు తెలుసు అందరితోనూ అంతో ఇంతో పరిచయంవుంది అందుబాటులోవున్న అందాలను అనుభవించి తాకి నేనెప్పుడూ వెనుకాడలేదు.

సు. నీ సుఖాన్ని నేనెప్పుడూ కాదనలేనుకాని గీతవట్టి అమాయకురాలు ఆమె జీవితంలో యెందుకు కలుషితాన్ని చల్లావు? ఆమె నెందుకిలా నరకంలో త్రోసివేశావు?

మద. దానికి కారణం మీనాన్న.

మ . ఏమిటి నువ్వనేది?

మద . అవును... నేనిలా చెడిపోవడానికి బజారు బిడ్డగా జీవించడానికి మీ నాన్నే కారణం.

మ . నో నేన్నమ్మను ఆయన చాల మంచివాడు — ఒకరికి అన్యాయం చేయడమంటే మానాన్నకిష్టంలేదు,

మద . చెబితే తీరనంత అన్యాయం నాకు చేశాడు.

మ . ఏం చేశాడు?

మద . మధూ. నేనూ మనిషిలా బ్రతకాలని మానవతను ఉద్ధరించాలని ఎన్నోసార్లు ప్రయత్నించాను, కాని మీనాన్న నన్ను బతుకుగా ఉండనీలేదు.... అందుకే, అందుకే,

మ . విషయంచెప్పు (ఇంతలో గీత బయటకొచ్చింది)

గీత . మధూ. మళ్ళీ ఎందుకొచ్చావు? ఇంకేం సాధించాలని యిక్కడి దాకా వచ్చావ్? మధూ. వీడే— వీడే మధూ వెలుగుతున్న నా బ్రతుకును ఆర్పింది వీడే మధూ.

మ . గీతా!

గీత . మధూ! ముందీ దుర్మార్గుణ్ని బయటికి వెళ్ళమను— బ్రతుకుల్ని అగాధంలో నెట్టి ఆనందంగా నవ్వుతూ తిరిగే యీ కసాయివాణ్ని వెళ్ళిపొమ్మని చెప్పు. వాడిమొహం చూస్తేనే మహాపాపం మధూ! మహా పాపం.

మద . అవును గీతా! నేను పాపిని కసాయివాడిని దుర్మార్గుడిని అంత వరకే తెలుసుమీకు కాని— నేనుమారడానికి నరకం అనుభవించడానికి— కారణం ఎవరు? మీరు మీరు మీరు?

మ . మదన్.

మద . అవును— మీరే మీరే మీరే మీరే.

గీత . వద్దు.... ఇకనువ్వేం చెప్పొద్దు. కల్లిబొల్లి మాటలతో మాకళ్ళు కప్పడానికి యింకా ప్రయత్నించవద్దు. దయచేసి వెళ్ళిపో [అంటూ లోపలికి పరుగుదీసింది.]

మ . మదన్. మళ్ళీ చెడిపోవడానికి కారణం మానాన్నా?

మద . అవును గీతను పాడుచేయడానికి నీకళ్ళు పోవడానికి కారణం ఎవరు? మీనాన్న:

మ . మదన్!

మద . అవును మధూ నువ్వు నమ్మలేవు పెద్దరికం పేరుతో న్యాయం అనే ముసుగు వేసుకుని నన్నెంత అన్యాయం చేశాడో నీకేం తెలుసు?

మ . మానాన్న యింత అపకారం చేశాడా?

మద . అంతా యింతా కాదు. అపెలిని పూడ్చుకోవడానికి, తన బ్రతుకంతా అర్పణ చేసినా తీరనిలోటే చేశాడు.

మ . ఏం చేశారు.

మద . నాకూ ఓతల్లి వుంది ఆతల్లి పట్టి అమాయకురాలు కల్లా కపటం ఎరుగని ఉత్తమ యిల్లాలు, మీనాన్నను నమ్మింది. లేదు— నమ్మించాడు. పెళ్ళాడుతానని ప్రమాణం చేశాడు ఆమె జీవితంలో ప్రవేశించాడు శీలం హరించి పెదాలు తుడుచుకున్నాడు. ఆతల్లని తల్లి తన సర్వస్వం మీనాన్నకే అర్పణచేసి పెళ్ళాడమని కాళ్ళ మీద పడింది. ఒక్కసారి తన మెడలో కట్టి యిల్లాలును చేయమని ప్రార్థించిందికాని— మీనాన్న ఏంచేశాడో తెలుసా మధూ?

మ . ఏం చేశాడు. మానాన్న ఏం చేశాడు? [ఇంతలో కరుణాకరం ఇంటినుండి వచ్చాడు.]

కరు . నేను చెబుతాను మధూ మిగిలిన కథ నేను చెబుతాను, అను సెలం గర్భవతిని నిరాకరించాను. సంఘం సాంప్రదాయం అడ్డొస్తాయని కులాలూ మతాలూ వెక్కిరిస్తాయని ఆమెను తిరస్కరించాను, ఆశ్రయం లేకుండా చేశాను.

మ . నాన్నా!

కరు . అవును మధూ. చేతులారా ఆమె జీవితాన్ని చీకటి పాలు చేసి మీ అందరి కళ్ళల్లో వెలుగును కరువుచేసిన కసాయివాడినినేనే బాబూ, నేనే.

మధు. ఆ పెద్ద మనిషి మోసం చివ్వాలనిస్తి తర్వాత ఆమె పుట్టింటికి చేరింది. కాని అక్కడా పుట్టగతులేకుండా చేశాడు గిరి తండ్రి. "నువ్వు చెడిపోయావే. నీకీ యింట్లో స్థానంలేదు. నీ ముఖం నాకు చూపించకు" అని తరిమేశాడు అప్పుడు అప్పుడు నన్నో చెట్టు నీడన కన్నది. ఆ చెట్టు కొమ్మలకు ఉయ్యాలవేసి నన్ను పడుకోబెట్టి జోలపాడింది. తన కడుపు దు నింపుకుని ప్రతియింట్లో ఊడిగంచేసి నన్ను బ్రతికించింది. ఇలా పదేళ్ళు గడిచాయి. ఒక రోజు ఆమె జ్వరంతో పడిపోయింది దిక్కుతోచని తన అక్కున చేర్చుకుని తనివితీరా ఏడ్చి ఏడ్చి ఏడుస్తున్న నా కళ్ళలో నీళ్ళు తుడిచి నీకూ ఒక తండ్రి వున్నాడు బాబూ ఆయన నిన్ను గొప్ప వాడిని చేస్తారు వెళ్ళు బాబూ అని అడ్రసు యిచ్చి కన్ను మూసింది. ఐదేళ్ళ పసివాడిని నడిరోడ్డున వదేసి బజారు బిడ్డగా తయారు చేసింది; కాని . మీనాన్న అప్పటికీ ఇప్పటికీ నేనే నీతండ్రిని అని ఒక్కమాట చెప్పలేదు. అందుకే కసితీర్చుకున్నాను మీ అం దమీద పగతీర్చుకున్నాను. చెప్పండి. నేను చేసిన తప్పేమిటో చెప్పు. నాకు జరిగిన అన్యాయంలో ఏ ఒకటైనా జరిగితే మీరేం చేస్తారో చెప్పండి

మధు. నేనేం చేస్తానో తెలుసా. తృప్తిగా నిన్ను అన్నయ్యా అని పిలుస్తాను.

మ : మధూ

మధు. అవునన్నయ్యా మళ్ళీ మళ్ళీ పిలుస్తాను కరువైన ఆత్మీయత నీతో నిండేంత వరకూ పిలుస్తానన్నయ్యా

మ . తమ్ముడూ

మధు. అన్నయ్యా

శర . చాలు బాబూ ఇప్పుడు నా మనసు చల్లబడింది. న్యాయం కాబట్టి నేను చేసిన నేరాలు క్షమించగలిగే యిద్దరు కొడుకులు నాకున్నారు ఇక

. నాకు చింతలేదు బ్రతుకు మీద ఆశలేదు. గీతా, గీతా [గీతలోప
లినుండి తూలుతూ వచ్చింది] ఏం జరిగింది గీతా?

గీత . ఏం లేదండీ మీ యిద్దరి కొడుకుల్ని చూసి ఆనందంతో హృదయం
పొంగిఏదో మైకం వచ్చింది

కరు. గీతా ఇటు చూడు నేనేం చేయబోతున్నానో చూడు. (అంటూ ఆమె
మెళ్ళో తాళి తెంచాడు)

గీత . నాకు తెలుసండి పసుపు కుంకాలతో నన్ను సాగనంపాలని ఆశపడు
న్నారు వద్దండీ...నాకేమీవద్దు. మీపాదాల చెంత యింత చోటిస్తే
చాలండి సంతోషంగా వెళ్ళిపోతాను [అంటూ ఆయన పాదాల
మీదపడింది కరుణాకరం లేపడానికి ప్రయత్నించాడు కాని...
ఆమె అప్పటికే చనిపోయింది "గీతా" అంటూ ఒక గావు కేకవేసి
కరుణాకరం పడబోయాడు. మన్ పట్టుకుని కుర్చీలో కూర్చో
బెట్టాడు అంతే...ఆయన కూడా యీ లోకాన్ని విడిచాడు.]

మ . నాన్నా [పెద్దగా పిలిచాడు]

మదు: అన్నయ్యా ఏం జరిగింది? నాన్నగారికి ఏం జరిగింది.

మ . నాన్న [బావురు మన్నాడు. ఇంతలో సత్యం నారే చీరె పూలు
తీసుకుని వచ్చాడు నిర్ఘాంత పోయాడు]

స . గీతా అమ్మా గీతా

మదు. గీతను చూసి పోదామని వచ్చావా సత్యం?

స . అవును వచ్చాను జైలునుండి విడుదలై సారే, చీరతీసుకుని పసుపు
కుంకాలతో సాగనంపడానికి వచ్చాను మీ పశుత్వానికి అమానుషా
నికి బలైపోయిన నా చెల్లిని కళ్ళారా చూసుకుందామని వచ్చాను.
అమ్మా గీతా నేనమ్మా, నీ అన్నయ్యను వచ్చాన్ని! నువ్వు బ్రతికి
నంత కాలం నా బ్రతుకంతా జైల్లోనే గడిపాను కాని నేను బయటి
కొచ్చాను. నువ్వు తిరిగి రానిమరో లోకానికి వెళ్ళిపోయావ్ నే
నెంత దౌర్భాగ్యుణ్ణి గీతా

మధు: గీతా మాట్లాడదు సత్యం మరోలోకపు హద్దులు దాటి వెళ్ళిపోయింది అక్కడ స్వార్థంలేదు. కసితో వేటాడే మానవమృగాలు లేవు. ఆకలిలేదు. నిద్రలేదు చీకటిలేని శాశ్వతమైన వెలుగులోకి వెళ్ళిపోయింది. ఆమెంతో అదృష్టవంతురాలు చాల అదృష్టవంతురాలు (రమణ మహర్షి వచ్చారు. ఒకరి చేతిలో పూలదండ మరొకరి చేతిలో కప్పువుంది.)

ర. నువ్వు వచ్చావా రావా? గీతా నేనే గెలిచాను ఉత్తమ నటుడుగా గెలిచాను ఎంత పెద్ద పూలదండ వేశారో చూడు. గీతా ఈ గెలుపు నిజంగా నాది కాదు నీదే అందుకే ఈ దండ నీ మెళ్ళో వేస్తాను గీతా గీతా నువ్వు నవ్వుతున్నావా [అంటూ నవ్వుతూ ఏడ్చారు]

మహ. గీతా నేను వ్రాసిన "శిలావికి శిక్ష" నాటకానికి ఉత్తమ రచన ఇచ్చారు గీతా ఇదిగో వెండికప్పు ఈ గెలుపు నీదే గీతా. తీసుకో [ఆమె చేతులో పెట్టాడు. బయట నుండి దానిమ్మ పండుతో తల్లాలు వచ్చారు.

ర. అమ్మాయిగారూ ఈ దానిమ్మ పండు తిని .. ఎర్రటి బుల్లాబ్బాయిగాని కనాలి .. తినండి

మధు గీత చనిపోయింది తల్లాలూ ఆమె ప్రాణవాయువులు అనంత విశ్వంలో కలిసి పోయాయ్

మ, గీత చావుకు కారణం నేను (అనగానే మధు రమణ మహర్షి తల్లాలూ స్టిల్ అయిపోతారు) మీరెవరూ ఆమె చావుకు కారకులు కారు నేను శిక్ష అనుభవిస్తాను ఇంతమంది మంచివాళ్ళ మధ్య ముఖం ఎత్తుకుని నేను తిరగలేను మీకు అన్యాయానికి శిక్ష అనుభవించి తీరాలి, అందుకే వెళ్తున్నాను. క్షమించమని అడిగే అర్హత కూడ పోగొట్టుకున్నవాడు శిక్షకావాలి, శిక్షకావాలి [అంటూ బయటికి వెళ్ళిపోయాడు, తెరజారింది]